www.andhrajyothy.com
సంపుటి: 58
సంచిక: 304
వెల: రూ. 6.00
విజయవాడ సిటీ

ఆంధ్రజ్యోతి

ఆదివారం 18-2-2018
పేజీలు: 18 +20 + 32
పేజీల ఆదివారం అనుబంధం

శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: తదియ తె. 5.17 తదుపరి చవితి; నక్షత్రం: పూర్వాభాద్ర మ. 12.46 తదుపరి ఉత్తరాభాద్ర; వర్జ్యం: రా. 10.42-12.24; దుర్ముహూర్తం: సా. 4.43-5.29; అమృత ఘడియలు: లేవు.; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.45; సూర్యాస్తమయం: 6.15

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



సామ్రాట్ విరాట్

17 కోహ్లీపై క్రికెట్ ప్రపంచం ప్రశంసలు



వర్మకు తలంటు

- క్షణక్షణం సినిమా చూపిన పోలీసులు
- జీపీసీకి తాను డైరెక్షన్ చేయలేదన్న ఆర్జీవీ
- మూడున్నర గంటలపాటు విచారణ
- శుక్రవారం మళ్లీ రావాలని ఆదేశం

13

పోలీసు పాత్రలో బాగా నటించా

ఎవరైనా నన్ను పెట్టి సినిమా తీసుకోవచ్చు

బింకం వదలని వర్మ

దేవి, మణికి క్షమాపణ

18

బాహుబలికి మహాభిషేకం

- కిక్కిరిసిన శ్రావణబెళగొళ
- తొలి కలశం వెల 11.61 కోట్లు
- వేలంలో కొన్న రాజస్థానీ



5 కోట్ల మంది ఆంధ్రుల తరఫున

అడుగుతున్నా!

అన్యాయం సరిదిద్దాల్సిన భారం మీదే.. బాధ్యతా మీదే

- కేంద్రానికి బాబు స్పష్టీకరణ.. ప్రజాగ్రహాన్ని గమనించాలని హితవు
- మనం ఒక్కటై పోరాడాలి.. టీడీపీ పుట్టిందే ఆత్మ గౌరవ నినాదంతో
- హక్కుల కోసం ఒత్తిడి పెంచుదాం.. విభజన హామీలన్నీ తీర్చాల్సిందే
- రాజీ ప్రసక్తే లేదు... ఏ త్యాగాలకైనా సిద్ధం.. సాయంపై చర్చకు రెడీ
- నాడు కాంగ్రెస్‌ది అన్యాయం.. నేడు బీజేపీ న్యాయం చేయడంలేదు
- సీఎం చంద్రబాబు ఆక్రోశం.. బహిరంగ వేదికపై తొలిసారి ధ్వజం

సీఎం చంద్రబాబు స్వరం పెంచారు. 'ఆత్మగౌరవ నినాదం' వెలికి తీశారు. రాష్ట్రానికి న్యాయం కోసం... కేంద్రంపై ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్‌కు ప్రజలు ఎలాంటి శిక్ష విధించారో గమనించాలి' అంటూ బీజేపీకి సునిశిత హెచ్చరికలు చేశారు.



కాకాని జేఎన్‌టీయూ కాలేజీకి శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు

నరసరావుపేట, ఫిబ్రవరి 17: విభజన హామీల అమలులో నిర్లక్ష్యంపై మండిపడుతున్న సీఎం చంద్రబాబు మొట్ట మొదటిసారిగా బహిరంగ వేదిక నుంచి కేంద్రంపై ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా నరసరావుపేట మండలంలో కాకాని వద్ద రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగించారు. "రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరఫున అడుగుతున్నా. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించటంతో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత కేంద్రానిదే. నాడు పార్లమెంటులో

మిగతా 3వ పేజీలో...

డెడ్‌లైన్ రాజకీయం! ఆర్కే కొత్త పలుకు 4లో

అవిశ్వాసం పెట్టాలి!



- హామీలు నెరవేర్చకపోవడం వల్లే సమస్యలు
- నాయకత్వ వైఫల్యమే ఇందుకు కారణం
- నాడూ, నేడూ ఎంపీల్లో భయమే
- తెలంగాణకిచ్చిన హామీలు నెరవేరుతున్నాయి: పవన్
- అందుకే ప్యాకేజీకి.. ఆ హామీనీ నిలుపుకోని కేంద్రం
- పవన్‌కు రాష్ట్ర సర్కారు 118 పేజీల సుదీర్ఘ నివేదిక

3

మోసం నిరుడే

- ఎల్‌ఓయూల జారీ, రెన్యువల్స్ అన్నీ 2017లోనే: సీబీఐ 13
- ముగ్గురి అరెస్ట్.. అడ్రస్‌లేని నీరవ్ మోదీ కంపెనీలు
- 90వేల పోస్టులకు రైల్వే నోటిఫికేషన్ 11



15

ప్రేమికులం... లేదు కులం

పెరుగుతున్న కులాంతర వివాహాలు

పది శాతం పెళ్లిళ్లకు కులం లేదు

- నాలుగేళ్లలోనే రెట్టింపయిన వైనం
- సాఫ్ట్‌వేర్ ఆఫీసుల్లో అంతర్రాష్ట్ర ప్రేమలు
- తల్లిదండ్రుల ఆలోచనల్లోనూ మార్పు
- 'హై సొసైటీ'లో ఆమోదం సాధారణం
- కింది స్థాయిలోనే పరువు సమస్యలు

'ఏ కులము నీదంటే, గోకులమూ నవ్వింది'... అని సప్తపది గీతం! 'మన కురు వంశము ఏనాడో కులహీనమైనది'... అంటూ దుర్యోధనుడి నిరసన గళం! నాడు సినిమాలకే పరిమితమైన గీతాలు, కుల నిరసన గళాలు ఇప్పుడు నవతరం గుండెల్లోకి ఎక్కుతున్నాయి. ఒక సర్వే ప్రకారం 2014లో మన దేశంలో 5 శాతం కులాంతర వివాహాలు జరిగాయి. అవి క్రమంగా పెరిగి ఇప్పుడు దాదాపు 10 శాతానికి చేరాయి.



నేను బ్రహ్మ.. నువ్వూ బ్రహ్మ!



Paramjyothi
పరంజ్యోతి

శంకర భగవత్పాదులు, వారి శిష్యులు రచించిన పుస్తకాల్ని అధ్యయనం చేస్తే అద్వైత వేదాంతం మనకు అర్థమవుతుంది. మనకు గోచరించేదంతా కేవలం బ్రహ్మమే. బ్రహ్మేతరమైనది ఏదీ లేదు. గుణాతీతమైన బ్రహ్మలో నామ రూపభూయిష్ఠమైన, స్థావర జంగమైన ఈ ప్రపంచాన్ని మనకు కనిపించేలా చేసేది మాయ. అది భ్రమలను పుట్టిస్తుంది. నేను నువ్వు ఒకటే అయినా, మనిద్దరి మధ్య భేదాన్ని పుట్టిస్తుంది. 'తార్కికంగా ఆలోచిస్తే భేదాన్ని నిరూపించడం అసంభవం' అనే ప్రతిపాదనలో అద్వైత వేదాంతం సిద్ధాంత రూపంలో పరాకాష్ఠను చేరుకుంటుంది. "మరి నేను, నా ఆస్తి, బ్యాంకు ఖాతా, మిత్రులు శత్రువులు, ఆరోగ్యం, రోగం ఇవన్నీ మనకు అనుభవం అవుతుంటాయి కదా, వాటి మధ్య ఉండే భేదాన్ని విస్మరిస్తే అసలు బతకడం పెద్ద సమస్య అయిపోదా?" అని అడగవచ్చు. నిత్యజీవితంలో మనకు అనుభవం అయ్యే విషయాల్ని వాటికి పరిమితమయిన నిజాల్ని అద్వైతవాదులు 'వ్యావహారిక సత్యాలు'గా పరిగణిస్తారు. మన నిత్యజీవితం వీటి మీద ఆధారపడి ఉంటుంది. వీటికి విరుద్ధమైనవి 'పారమార్థిక సత్యం'.. 'బ్రహ్మ సత్యం'. బ్రహ్మ ఒక్కటే నిజం. మిగతాదంతా భ్రమ! బ్రహ్మను సర్వత్రా అనుభవపూర్వకంగా గుర్తించిన మహాత్ములు సత్యంతో బేరమాడరు. వారి నిత్యాచరణలో పారమార్థిక వ్యావహారికాల మధ్య భేదం ఉండదు. బ్రహ్మజ్ఞానం అనుభవపూర్వకమైనవారికి మాత్రమే ఇది సాధ్యం.

-డాక్టర్ గుంటూరు వనమాలి



లోకం తీరు





ఆమ్రపాలి పెళ్లి కూతురాయెనే!

వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి పెళ్లి కూతురయ్యారు. ఆదివారం జమ్ములో ఐపీఎస్ అధికారి సమీర్ శర్మను ఆమె వివాహమాడనున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆమ్రపాలిని సంప్రదాయ పద్ధతిలో పెళ్ళికూతురుగా అందంగా ముస్తాబు చేశారు. ఎరుపురంగు పట్టు చీర, మెడలో బంగారు గొలుసు, తలపై పాపిట బిళ్లతో కూడిన ఆభరణాలు ధరించిన ఆమ్రపాలి.. తన సోదరితో కలిసి ఫొటోకు పోజిచ్చారు. - హన్మకొండ, ఆంధ్రజ్యోతి

పిల్ల కాలువలా గోదారి!



పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం వద్ద గోదావరి నది పిల్ల కాలువగా మారింది. ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్ నిర్మించే ప్రాంతం వద్ద గోదావరి ప్రవాహాన్ని తగ్గించి ప్రవాహాన్ని మళ్ళించే చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తూర్పు గోదావరి ఒడ్డు వరకు పూడ్చేశారు. దాంతో తూర్పు గోదావరి జిల్లా అంగులూరు గ్రామం వద్ద కేవలం 120 మీటర్ల వెడల్పులో మాత్రమే గోదావరి ప్రవహిస్తోంది. వర్షాకాలంలో గోదావరి మహోగ్ర రూపాన్ని చూసి భయభ్రాంతులైన స్థానికులంతా ప్రస్తుతం కేవలం 120 మీటర్ల వెడల్పులో వెళ్తున్న గోదావరి ప్రవాహాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. -పోలవరం

ఎంసెట్ నోటిఫికేషన్ ఎప్పుడు?

▸▸ ఆన్‌లైన్ ఏజెన్సీని ఖరారు చేసినా జాప్యమే

అమరావతి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఎంసెట్-2018 నోటిఫికేషన్ విడుదలలో అసాధారణ జాప్యం జరుగుతోంది. ఈ నెల మొదటి వారంలోనే జారీ చేయాల్సిన నోటిఫికేషన్‌పై ఇప్పటి వరకు చడీచప్పుడు లేదు. ఈ ఏడాది కూడా ఎంసెట్ నిర్వహణ బాధ్యతను జేఎన్‌టీయూకేకి అప్పగించారు. ఏప్రిల్ 22 నుంచి 25 వరకు ఎంసెట్ ఆన్‌లైన్‌లో నిర్వహించేలా జనవరి 8న ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ఆన్‌లైన్ ఏజెన్సీని ఖరారు చేస్తూ ఈ నెల 6న ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్‌పై స్పందించడం లేదు.

ప్రభుత్వ ఉద్యోగాల వైపు ఇంజనీర్లు

నరసరావుపేట రూరల్: ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆసక్తి చూపటం శుభ పరిణామమని ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పీ ఉదయ భాస్కర్ అన్నారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయస్థాయి సాంకేతిక, క్రీడా మహోత్సవం జుబిలేషన్ 2కే-18 ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ.. లక్ష్య సాధనకు క్రమశిక్షణ, అంకితభావం అవసరమని చెప్పారు.

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	16.4	33.8
కడప	18.0	37.0
విశాఖపట్నం	18.6	31.0
గుంటూరు	19.5	33.5
విజయవాడ	19.8	32.9
రాజమండ్రి	21.0	36.0

కోస్తాలో పాక్షికంగా మేఘాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనద్రోణి ప్రభావంతో వస్తున్న తేమగాలులతో కోస్తాలో పాక్షికంగా మేఘాలు ఆవరించాయి. వీటి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం లేదని, పొడి వాతావరణం నెలకొంటుందని వాతావరణ అధికారి తెలిపారు. రెండు మూడు రోజుల వరకు కొన్నిచోట్ల రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా రెండు, మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని తెలిపారు.

డీఈడీ పరీక్షలపై హైకోర్టుకు లేఖ

▸▸ కర్నూలు విద్యార్థుల ఫిర్యాదు.. సుమోటోగా విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఏపీలో డీఈడీ కోర్సుల్లో కనీస ప్రమాణాలు పాటించడం లేదని, వార్షిక పరీక్షలు నిర్ణీత కాలంలో జరపడం లేదని, అధికారుల ధనదాహమే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తూ కర్నూలు జిల్లాకు చెందిన ఎస్వీఎన్ డీఈడీ కాలేజీ విద్యార్థులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖరాశారు. పూర్తిస్థాయి సీట్లు భర్తీ కాలేదనే కారణంతో కాలేజీల యాజమాన్యాలు చేసిన ఒత్తిడికి పాఠశాల విద్యాశాఖ అధికారులు లొంగిపోయారని, దీంతో వార్షిక పరీక్షలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఫలితంగా డీఎస్సీ, టెట్ వంటి పోటీ పరీక్షలు రాసే అర్హత కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఈ లేఖను పరిశీలించిన హైకోర్టు పిల్ కమిటీ విచారణ చేపట్టాలని సిఫారసు చేసింది.

'టెట్' సెంటర్ల మార్పు

ఆప్షన్ మేరకు కేటాయింపు.. పేపర్లు, పరీక్ష తేదీలు కూడా..
అభ్యర్థుల విజ్ఞప్తులకు స్పందన.. లోటుపాట్లు దిద్దుబాటలో విద్యాశాఖ

అమరావతి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) నిర్వహణకు సంబంధించి తలెత్తిన లోటుపాట్లపై చర్యలు ప్రారంభమయ్యాయి. సెంటర్ల కేటాయింపు, హాల్‌టికెట్ల జారీలో పొరపాట్లు, పేపర్లు, తేదీల్లో మార్పులతో పాటు ఇతరత్రా సమస్యలకు సంబంధించి అభ్యర్థుల నుంచి వెల్లువెత్తిన అభ్యంతరాలు, విజ్ఞాపనల వ్యవహారాన్ని పాఠశాల విద్యాశాఖ ఓ కొలిక్కి తెచ్చింది. పూర్తి వివరాలతో శనివారం ప్రకటన విడుదల చేసింది. గతంలో సెంటర్ల కేటాయింపులో జరిగిన లోపాలను చక్కదిద్దింది. ఆప్షన్‌కు అనుగుణంగా తక్కువ దూరంలో సెంటర్లు కేటాయించాలని నిర్ణయించారు. గతంలో ఆప్షన్లు ఇవ్వకపోయినా రాష్ట్రేతర ప్రాంతాలైన.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై సెంటర్లు పొందిన 15,605 మంది అభ్యర్థులు ఆందోళనకు గురయ్యారు. దీంతో తాజాగా వారు ఇచ్చిన ఆప్షన్ల మేరకే సెంటర్లు కేటాయిస్తూ రివైజ్డ్ హాల్‌టికెట్లు జారీ చేస్తున్నారు. గతంలో ఇచ్చుకున్న ఆప్షన్లకు అనుగుణంగానే సెంటర్లు కేటాయించినా.. వివిధ కారణాలతో సమీపంలోని సెంటర్లు కేటాయించాలంటూ కోరుకున్న 185 మంది అభ్యర్థులకు కూడా కొత్తగా సెంటర్లు మారుస్తూ నూతన హాల్‌టికెట్లు జారీచేస్తున్నారు. మరో 160 మంది పేపర్-2 నుంచి పేపర్-3కి.. పేపర్-3 నుంచి పేపర్-2కి మార్చమని కోరుతుండగా, మరో 18 మంది పుట్టిన తేదీలో జరిగిన పొరపాటును సరిదిద్దాలని విజ్ఞప్తి చేసుకున్నారు. అలాగే నలుగురు గర్భిణులు, ముగ్గురు అంధులు గతంలో ఇచ్చిన సెంటర్లు తమకు దూరంగా ఉన్నందున వాటిని మార్చాలని కోరుతున్నారు. ఆయా అభ్యర్థుల విజ్ఞాపనలను ఆమోదించి సెంటర్లు కేటాయిస్తున్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు జారీ అయిన పలువురు అభ్యర్థులు తమ పరీక్ష తేదీలను మార్చాలని కోరారు. టెట్ రాసే తేదీలోనే డీఎడ్, కేంద్రీయ విద్యాలయ, ఎస్ఎస్ఏ పరీక్షలు ఉన్నాయని, ఈ కారణంగా తమకు నష్టం జరుగుతుందని అంటుండగా.. వారి అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు.

93% మందికి హాల్‌టికెట్లు

ఈ నెల 21 నుంచి జరగనున్న 'టెట్'కు దరఖాస్తు చేసుకున్న 4,46,833 మంది అభ్యర్థుల్లో ఇప్పటి వరకు 4,15,576(93%) మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని 'టెట్' కన్వీనర్ ఎ.సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 184 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఒక కామన్ సెషన్‌తో కలిపి.. పేపర్-1 , పేపర్ -2లు 8 సెషన్లలో, పేపర్-3 మాత్రం 3 సెషన్‌లలో జరుగుతుందన్నారు. మార్చి 2న సెకండ్ సెషన్‌లో వీరికి పరీక్ష నిర్వహించేలా రివైజ్డ్ హాల్‌టికెట్లు జారీచేశామన్నారు. వీరిలో ఇప్పటి వరకు 11,196(89%) మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు.

1,345 విజ్ఞప్తులు

సబ్జెక్టు, పేపర్‌లో మార్పులు, సెంటర్లలో మార్పులు, ఇతర పరీక్షల కారణంగా అదే రోజు ఉన్న టెట్ తేదీ మార్పు, అదే జిల్లాలో సెంటర్ కేటాయించాలంటూ గర్భిణులు, పీహెచ్‌సీ అభ్యర్థుల నుంచి తమకు విజ్ఞప్తులు అందాయని సుబ్బారెడ్డి తెలిపారు. 151 మంది అభ్యర్థులు వేర్వేరు/మల్టిపుల్‌గా దరఖాస్తుచేసుకున్నారని, వారికి విడిగా సెషన్ కేటాయిస్తూ రివైజ్డ్ హాల్‌టికెట్లు జారీచేశామని తెలిపారు. 'టెట్'కు సంబంధించిన విజ్ఞాపన పత్రాలను ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకు సమర్పించవచ్చని సూచించారు.



రాజకీయ హత్యలను ఆపండి

హత్య, హింస అనేవి సామాజిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. శాంతి నెలకొనకుండా అభివృద్ధి సాధ్యం కాదు. కాబట్టి రాజకీయ హత్యలకు చరమగీతం పాడండి. హింసకు కారకులను కేరళ ప్రజలు గుర్తించాలి. ప్రతీది ఓటే నిర్ణయిస్తుంది. ఎందుకంటే తూటా కంటే ఓటే శక్తిమంతమైనది.

- కేరళలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

వ్యవసాయం బాగుంది.. పరిశ్రమే!

▸▸ సామాజిక ఆర్థిక సర్వే తయారీపై యనమల



అమరావతి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి):ఆర్థిక వృద్ధి రేటుకు అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అధికారులకు సూచించారు. శనివారం విజయవాడలో 2017-18కు సంబంధించిన సామాజిక ఆర్థిక సర్వే తయారీపై ప్రణాళిక శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధి రేటు బాగుందని, పరిశ్రమల వృద్ధి రేటు దేశవ్యాప్తంగా మందగించిందని తెలిపారు. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వృద్ధిరేటు సాధించలేకపోయామని అధికారులు మంత్రికి తెలిపారు. సేవారంగంలో వృద్ధి రేటు ఆశాజనకంగా ఉందన్నారు. మధ్య, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తున్నదని.. వాటివల్ల ఎక్కువ ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశాలున్నాయని, వాటిపై దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా భారీస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, దీనివల్ల నిర్మాణ రంగ పరిశ్రమలు అభివృద్ధి చెంది తద్వారా సేవారంగాల్లో వృద్ధి రేటు పెరుగుతుందని మంత్రి తెలిపారు.



మోదీ ఒత్తిడితోనే విలీనం

అన్నాడీఎంకేని పరిరక్షించేందుకు మోదీ కలిసిపోమన్నారు. పార్టీ పదవి చాలంటే మంత్రి పదవి తీసుకోవాలనీ సూచించారు. పళని వర్గంలోని ఇద్దరు మంత్రులు కూడా మంత్రి పదవి స్వీకరించాలనే చెప్పారు. అందుకే మంత్రిగా ఉన్నాను.

-పన్నీరు సెల్వం, తమిళనాడు ఉప ముఖ్యమంత్రి

మేము రాగానే వాళ్లు జైలుకే

▸▸ అధికారులపై విజయసాయి ధ్వజం

▸▸ రాజ్యసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17:ఉత్తరాంధ్రలో కళావెంకటరావు, రాయలసీమలో టీజీ వెంకటేశ్‌తో పాటు, ప్రిన్సిపల్ సెక్రటరీ సతీశ్‌చంద్ర, అడిషనల్ డీజీ వెంకటేశ్వరరావులు వైసీపీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టే పనిలో ఉన్నారని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం చంద్రబాబు భరోసాతో అధికారులు విధులు సైతం పక్కనపెట్టి వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో కలిపే పనిలో ఉన్నారన్నారు. చట్టం గొప్పదని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అడ్డదారులు తొక్కిన అధికారులను జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో శనివారం పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని చెప్పారు.

'సెల్‌ఫోన్ వెలుగులో చికిత్స'పై రేపు నివేదిక

అమరావతి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో సెల్‌ఫోన్ వెలుగులో శస్త్రచికిత్స చేసిన సంఘటనపై నియమించిన కమిటీ సోమవారం ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఘటనపై వైద్య విద్య డైరెక్టర్‌తో ప్రభుత్వం కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చిన ఈ ఘటనపై గురువారం నుంచి కమిటీ సభ్యులు విచారణ జరుపుతున్నారు. డీఎంఈ సుబ్బారావు గురు, శుక్ర, శని వారాలు ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులతోనూ మాట్లాడారు. ప్రభుత్వానికి సోమవారం ఆయన నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. కొంతమంది వైద్యులు ఉద్దేశ పూర్వకంగా ఈ పని చేశారనే భావం వ్యక్తమయ్యేట్టు నివేదిక ఉండనుందని సమాచారం. నివేదిక సమర్పించిన తర్వాత ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

సీమకు హైకోర్టు వచ్చే వరకు ఉద్యమం: జేఏసీ

కర్నూలు(లీగల్), ఫిబ్రవరి 17: రాయలసీమలో హైకోర్టు ఏర్పాటయ్యే వరకు ఉద్యమించాలని రాయలసీమ హైకోర్టు సాధన సమితి జేఏసీ తీర్మానం చేసింది. శనివారం కర్నూలులో రాయలసీమ న్యాయవాదుల ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో జేఏసీ కన్వీనర్ మస్తాన్‌వలి మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమలో హైకోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కో-కన్వీనర్ వి.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ హైకోర్టు సాధన కోసం న్యాయవాదులు గత 27 రోజులుగా ఉద్యమిస్తున్నా..ఈప్రాంతపు బిడ్డ అయి ఉండీ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పాలూరి రవిగువేరా , నాలుగు జిల్లాల కోకన్వీనర్లు ఏ.రామిరెడ్డి (అనంతపురం), రవికాంత్‌రెడ్డి (చిత్తూరు), జి.శ్రీనివాసులు (కడప), జేఏసీ నాయకుడు భరత్‌భూషణ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈసందర్భంగా.. కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని మార్చి 9వ తేదీ వరకు కొనసాగించాలని, 22వ తేదీన అనంతపురం జిల్లాలోని పెనుకొండలో ముఖ్యమంత్రి జరిపే అధికారిక కార్యక్రమాలను అడ్డగించాలని, 26వ తేదీ అన్ని జిల్లాల్లో తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించాలని, మార్చి 1వ తేదీన అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించాలని, మార్చి 6వ తేదీన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించారు.

వర్గీకరణపై వైఖరేంటి?

▸▸ జగన్‌ను అడ్డుకున్న ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్

కందుకూరు, ఫిబ్రవరి 17: ఎస్సీల వర్గీకరణ విషయంలో వైసీపీ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు జగన్ పాదయాత్రను అడ్డుకున్నారు. ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం పోకూరు బస్టాంట్ సెంటర్‌లో శనివారం ఈ పరిణామం చోటుచేసుకుంది. మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎంఎస్ఎఫ్) రాష్ట్ర నాయకులు జలదంకి నరసింగరావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) జిల్లా ఇన్‌చార్జి గోపాటి నరసింహం ఆధ్వర్యంలో కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. మాదిగల న్యాయమైన వర్గీకరణ డిమాండ్‌కి మద్దతివ్వటంలో ప్రతిపక్ష వైసీపీ కూడా తగురీతిలో స్పందించటం లేదని విమర్శించారు. అయితే, ఆందోళనకారులను పోలీసులు పక్కకు నెట్టాక జగన్ ముందుకు సాగారు తప్ప... వర్గీకరణపై నోరు మెదపలేదు.



యాత్రకు అడ్డుగా బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నేతలు



ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం పోకూరు ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్

డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తా!

▸▸ మాఫీ డబ్బు మహిళల చేతికే

▸▸ మేమొస్తే కరువుకు చెక్ : జగన్

కందుకూరు, ఫిబ్రవరి 17: "పొదుపు గ్రూపుల మహిళలు రుణాలు చెల్లించవద్దు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తాం. ఆ మాఫీ సొమ్ము కూడా నేరుగా మహిళలకే చేరేలా చూస్తాం. అప్పుడు వారే బ్యాంకుల్లోని తమ బకాయిలను తీర్చుకోవచ్చు" అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలో ప్రజా సంకల్పయాత్రలో భాగంగా, వలేటివారిపాలెం మండలం బంగారక్కపాలెం నుంచి గాంధీనగర్, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, కూనిపాలెం, పోకూరు గ్రామాల మీదుగా బడేవారిపాలెం ఎస్సీ కాలనీ దాకా ఆయన పాదయాత్ర సాగించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, వృద్ధులు, రైతులను ఆయన పలకరించారు. తీవ్ర కరువు పరిస్థితులతో ఆరేళ్లుగా పంటలు సరిగా పండక పనులు దొరక్క అవస్థలు పడుతున్నామని కొందరు ఆయనకు వివరించగా, 'మన ప్రభుత్వం వస్తే కరువుని తీసేస్తాం. మీ సమస్యలన్నీ తీరిపోతాయ'ని చెప్పి జగన్ ముందుకు సాగారు. పొగాకు తోటల్లో పని చేస్తున్న కూలీల వద్దకెళ్లి గిట్టుబాటు ధరలు, దిగుబడులు, కూలీల ఇబ్బందులను తెలుసుకున్నారు.

సర్వదర్శనానికి 8గంటలు

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దాదాపు 75 వేల మంది శ్రీవారిని దర్శించుకున్నారు. సర్వదర్శనానికి 8 గంటలు, దివ్యదర్శనానికి సుమారు 2 గంటల సమయం పడుతోంది. సోమవారం సేవలకు సంబంధించి విజయాబ్యాంకులో ఆదివారం లాటరీ ద్వారా జారీచేసే టిక్కెట్లు.. కల్యాణోత్సవం:80, డోలోత్సవం:25, అభిషేకం: 16. ఆన్‌లైన్‌లో రూ.300 టిక్కెట్లు పొందడానికి www.ttdsevaonline.comలో సంప్రదించాలి.

- ఆంధ్రజ్యోతి, తిరుమల

హార్మోన్ల మార్పుతో స్త్రీలకు ఆస్తమా

లండన్, ఫిబ్రవరి 17: మహిళల సెక్స్ హార్మోన్లలో హెచ్చుతగ్గుల వల్ల అలర్జీలు, ఆస్తమా పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. రజస్వల అయినపుడు గానీ, మెనోపాజ్ దశలో గానీ హార్మోన్ల ప్రభావంతో ఈ సమస్యలు ఉత్పన్నమవుతాయని వెల్లడించారు. దాదాపు 5లక్షల మంది స్త్రీలపై పరిశోధనలు చేశామని వివరించారు. అయితే, హార్మోన్ల మార్పు వల్ల ఆస్తమా, అలర్జీలు రావడానికి గల కారణాలు తెలియరాలేదని పేర్కొన్నారు.

క్లీనింగ్ స్ప్రేలతో ఊపిరితిత్తులపై ప్రభావం

లండన్, ఫిబ్రవరి 17: ఇళ్లు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచేందుకు, సువాసన వచ్చేందుకు వాడే క్లీనింగ్ స్ప్రేలతో మహిళల ఊపిరితిత్తులపై చెడు ప్రభావం పడుతుందట. స్ప్రేలలోని రసాయనాలతో శ్వాస సంబంధ సమస్యలు తలెత్తి, ఆస్తమాగా మారే ప్రమాదం ఉందని నార్వేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ బర్గెన్ శాస్త్రవేత్తలు తెలిపారు.



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి, వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు

సవాళ్లకు సన్నద్ధం కండి!

ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

'ఆదిత్య'లో ముగిసిన గో-కార్ట్ రేస్.. హైదరాబాద్‌కు రెండో స్థానం

జగ్గంపేట/గండేపల్లి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులంతా రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని మాజీ ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) వ్యవస్థాపక డైరెక్టర్ కె. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న గో-కార్ట్ రేస్ చాంపియన్‌షిప్-2018 విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటువంటి విద్యాసంస్థల ద్వారా ప్రతిభ ఉన్న విద్యార్థుల సృజనాత్మకశక్తి ద్విగుణీకృతం అవుతుందని చెప్పారు. ఫైనల్లో కర్ణాటకలోని పుత్తూరుకు చెందిన వివేకానంద కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (హైదరాబాద్) విద్యార్థులు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఎండ్యూరెన్స్ విన్నర్ అవార్డు ఆదిత్య కళాశాలకు లభించింది. పోటీలను విజయవంతంగా నిర్వహించిన వారి ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి అభినందించారు.

అవిశ్వాసం పెట్టాలి!

- హామీలు నెరవేర్చకపోవడం వల్లే సమస్యలు
- నాడూ, నేడూ ఎంపీల్లో భయమే : పవన్‌కల్యాణ్
- ముగిసిన జేఎఫ్‌సీ రెండు రోజుల సదస్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): విభజన హామీల అమలుపై టీడీపీ, వైసీపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఎందుకు అవిశ్వాసం పెట్టడంలేదో తెలియడంలేదని జనసేన అధిపతి పవన్ కల్యాణ్ అన్నారు. రాజీనామాల విషయమై ఎంపీలు ఏం కాలపరిమితి పెట్టుకున్నారో కూడా తెలియదన్నారు. ఏపీకి కేంద్రం ఇచ్చిన నిధుల లెక్క తేల్చేందుకు ఏర్పాటైన సంయుక్త నిజ నిర్ధారణ కమిటీ (జేఎఫ్‌సీ) రెండు రోజుల సమావేశం శనివారం ముగిసింది. సమావేశం అనంతరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, సామాజికవేత్త ప్రమోద్‌రెడ్డితో కలిసి పవన్ మీడియాతో మాట్లాడారు. "హామీలు అమలు చేయనందునే తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఇప్పుడు... నవ్యాంధ్ర విషయంలోనూ అదే జరుగుతోంది. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని విభజన సమయంలో చెప్పి... మభ్యపెట్టారు. రాష్ట్ర ఎంపీలు సరిగా పనిచేయకపోవడం వల్లే హోదా రాలేదు. ఇది ఎవరి వ్యక్తిగత సమస్య కాదు. కేంద్రాన్ని నిలదీసేందుకు ఎంపీలు ఎందుకు భయపడ్డారో తెలియడంలేదు" అని పవన్ వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో కూడా ఎంపీలు సరిగా స్పందించలేకపోయారన్నారు. వ్యక్తిగత సమస్యలు, ఆశలు, అవకాశాలు దక్కవేమోనన్న భయంతో కేంద్రాన్ని ఎదిరించి మాట్లాడే ధైర్యం చేయలేదని ఆరోపించారు. దీనివల్ల రాజకీయ నాయకులు లబ్ధి పొందుతారేమో కానీ, ప్రజలు మాత్రం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జేఎఫ్‌సీ నివేదిక వచ్చాక నిజానిజాలు తెలుస్తాయని పవన్ అన్నారు. "గతంలో విడివిడిగా ఉన్న రెండు రాష్ట్రాలను కలిపారు. ఎలా కలిసి ఉండాలి అనే విషయమై రకరకాల వాగ్దానాలు చేశారు. వాటిని అమలు చేయకపోయేసరికి జై ఆంధ్రా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలు వచ్చాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ సమస్య సమసిపోయిందని అందరూ అనుకున్నారు. కానీ... అది నివురు గప్పిన నిప్పులా ఒక్కసారిగా బద్ధలైంది" అని పవన్ పేర్కొన్నారు. రాజకీయ నాయకుల వైఫల్యం వల్లే ఇలా జరిగిందని, ఇంకోసారి ఆ తప్పు జరగకుండా చూసేందుకే కచ్చితమైన ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఇందులో జేఎఫ్‌సీ మొదటి అడుగు అని తెలిపారు. విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేరుస్తోందన్నారు. కాగా, ఎంపీల రాజీనామాల వల్ల నిరసన మాత్రమే తెలుపగలరని... అదే అవిశ్వాస తీర్మానం పెడితే పార్లమెంటులో చర్చకు అవకాశం ఉంటుందని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. జేఎఫ్‌సీ రెండు రోజుల సమావేశం అనంతరం తాము సవ్యమైన దారిలో వెళ్తున్నామనే విశ్వాసం కలిగిందని చెప్పారు.




జేఎఫ్‌సీ సమావేశంలో పవన్ కల్యాణ్

14న గుంటూరులో జనసేన సభ?

అమరావతి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): జనంలోకి వెళ్లాలని జనసేన యోచిస్తోంది. వచ్చే మార్చి 14 నాటికి జనసేన పార్టీ ఆవిర్భవించి నాలుగేళ్లవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సమస్యలపై స్పష్టమైన విధివిధానాలతో ముందుకు వెళ్లాలని ఆ పార్టీ యోచిస్తోంది. తమ పార్టీ ఐదో వార్షిక ఆవిర్భావ వేడుకలను వచ్చే నెల 14వ తేదీన గుంటూరు జిల్లా నాగార్జు వర్సిటీ సమీపంలో నిర్వహించాలని పవన్ భావిస్తున్నారని సమాచారం. అయితే, ఈ సందర్భాన్ని ప్లీనరీ నిర్వహణ రూపంలో జరుపుకోవాలా లేక భారీ బహిరంగ సమావేశం ఏర్పాటుచేయాలా అనేదానిపై ఆయన ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. భారీ బహిరంగ సభ ఏర్పాటుకే పవన్ ఎక్కువగా మొగ్గు చూపుతారని భావిస్తున్నారు.

జేఎఫ్‌సీకి రిటైర్డు జడ్జి సాయం!



హైదరాబాద్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగపరమైన అంశాలని అధ్యయనం చేసి, పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జేఎఫ్‌సీకి సలహాలు, సూచనలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ముందుకు వచ్చారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి ఏం రావాల్సి ఉంది, కేంద్రం ఇచ్చిన హామీలకు ఏం చట్టబద్ధత ఉంటుంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు రాజ్యాంగ కోణంలో వాటిని ఎలా చూడాలనే అంశాలపై ఆయన సలహాలు ఇవ్వనున్నారు. ఆయన శుక్రవారం జరిగిన జేఎఫ్‌సీ తొలి సమావేశానికి హాజరయ్యారు.

అందుకే ప్యాకేజీకి..

ఆ హామీనీ నిలుపుకోని కేంద్రం.. పవన్‌కు రాష్ట్ర సర్కారు నివేదిక

అమరావతి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కేంద్రం నుంచి రాష్ట్రానికి నాలుగేళ్లుగా అందిన విభజన నిధులు, ఇచ్చిన హామీలు, ఇంకా రావాల్సిన నిధుల వివరాల సమగ్ర నివేదికను జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలోని జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (జేఎఫ్‌సీ) పరిశీలన కోసం ఈ నివేదికను ప్రభుత్వం తరపు దూత అందజేశారు. రాష్ట్ర విభజన నుంచి హామీల దాకా సాగిన నాలుగేళ్ల కేంద్రం అన్యాయాన్ని 118పేజీల ఈ నివేదికలో సుదీర్ఘంగా విశ్లేషించారు. విభజన చట్టంలోని అంశాలు, ప్రత్యేక ప్యాకేజీ హామీల వివరాలు, కేంద్ర బడ్జెట్‌కు ముందు సాయంపై ప్రధానికి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన వివరాలు.. ఇలా మొత్తం మూడు సెట్ల నివేదికను పవన్‌కల్యాణ్‌కు చేర్చారు. హైదరాబాద్ జనసేన కార్యాలయంలో పవన్ అందుబాటులో లేకపోవడంతో, అక్కడున్న ఆయన వ్యక్తిగత సిబ్బందికి నివేదికను అందించారు. ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీకి ఎందుకు సీఎం చంద్రబాబు ఒప్పుకోవాల్సి వచ్చింది, ప్రత్యేక ప్యాకేజీపై అప్పట్లో అరుణ్‌జైట్లీ చేసిన ప్రకటనలు, ఇప్పటివరకు వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు, ఇంకా రావాల్సిన నిధుల వివరాలను ఆ నివేదికలో పొందుపరిచారు.

నివేదిక సారాంశమిది...

అశాస్త్రీయంగా రాష్ట్రవిభజన చేసిన కారణంగా మూడున్నరేళ్ల తర్వాత 2016-17 ఆధారంగా ఆయా రంగాల్లో జీవీఏ/జీఎస్‌డీపీ/జీడీపీ అంచనాలు ఉత్తరాదితో పోల్చితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువగా నమోదయ్యాయి. పట్టణీకరణ జరగకపోవడంతో ఏపీలో సేవారంగం అభివృద్ధి కాలేదు. విభజన సమయంలో 58 శాతం జనాభాకు 46 శాతం ఆదాయం కేటాయించడంతో ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో పడింది. రాష్ట్రాన్ని రూ.1.30 లక్షల కోట్ల అప్పులతో మా చేతిలో పెట్టారు. విభజన సమయంలో ప్రత్యేక కేటగిరి రాష్ట్రం/ప్రత్యేక సహాయక చర్యలపై పార్లమెంట్‌లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేబినెట్ మీటింగ్‌లో ఐదేళ్ల పాటు ప్రత్యేక కేటగిరి అమలు చేయాలని నిర్ణయించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం.. ఇప్పటివరకు రెవెన్యూ లోటు కింద రాష్ట్రానికి అరకొర న్యాయమే చేసింది. పోలవరంపై 1941నాటి ప్రతిపాదనలు 2005 నాటికి గానీ ఆచరణలోకి రాలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం.. ఈ ప్రాజెక్టు ముంపు మండలాలను ఏపీలో విలీనం చేసింది. అంతే.. ఆ తరువాత నుంచి ఈ ప్రాజెక్టు విషయంలో అంతగా కలిసి రావడంలేదు. రైల్వే జోన్, అమరావతి, దుగరాజపట్నంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు. అసెంబ్లీ సీట్ల పెంపుదల, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖపట్నం, విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టు హామీలకు అతీగతీ లేదు.

ప్రజాగ్రహాన్ని గమనించండి!

- నాడు కాంగ్రెస్‌ను తుడిచిపెట్టేశారు
- అన్యాయంపై ఆక్రోశిస్తున్నారు
- 'ది హిందూ' సదస్సులో సీఎం

బెంగళూరు, ఫిబ్రవరి 17: "తమకు జరిగిన అన్యాయంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఈ విషయాన్ని గమనించండి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి సూటిగా చెప్పారు. శనివారం బెంగళూరులో 'ది హిందూ' సంస్థ ఏర్పాటు చేసిన 'ది హడిల్' సదస్సులో ఆయన పాల్గొన్నారు. "ఏపీ ప్రజలకు భావోద్వేగాలు అధికం. తమకు అన్యాయం చేసిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పారు. రాష్ట్రం నుంచి ఆ పార్టీని తుడిచిపెట్టేసి శిక్షించారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గమనించాలి" అని సునిశితంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు ఆగ్రహంగా ఉన్నారా అని ప్రశ్నించగా... "ఔను. నవ్యాంధ్ర ప్రజలు గాయపడిన సైనికుల్లా ఉన్నారు. తగిన న్యాయం చేయకపోతే.. ఆ గాయాలు మరింత బాధిస్తాయి. ప్రస్తుతం ప్రజల ఆలోచనా ధోరణి ఇలాగే ఉంది. అందువల్ల... కేంద్రం తగిన న్యాయం చేయాలి" అని తెలిపారు. ఎన్డీయే నుంచి వైదొలగడం లేదన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రపంచంలోని ఐదు అత్యుత్తమ నగరాల్లో ఒకటిదా ఈ నగరాన్ని తీర్చిదిద్దుతామని... భారత్‌లోని నగరాలతో పోలిక లేకుండా ఉంటుందని తెలిపారు.

విభజన చట్టాన్ని శాస్త్రీయంగా మార్చండి

- మేమూ మద్దతిస్తాం: జైరాం రమేశ్

తిరుపతి అర్బన్, ఫిబ్రవరి 17: 'మేము తీసుకొచ్చిన విభజన చట్టం అశాస్త్రీయమైనదని పదేపదే చెప్పడం కన్నా... గ్రేట్ సైంటిస్టులైన టీడీపీ, బీజేపీ నేతలకు దమ్ముంటే దానిని శాస్త్రీయంగా మార్చండి. మేమూ మద్దతిస్తాం' అని కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ జైరాం రమేశ్ అన్నారు. వాస్తవానికి విభజన శాస్త్రీయంగానే జరిగిందన్నారు. వాళ్లకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే విభజన హామీలను నెరవేర్చలేకపోతున్నారని ఆరోపించారు. తిరుపతిలో మాజీ ఎంపీ డాక్టర్ చింతా మోహన్ అధ్యక్షతన 'ఏపీ విభజన చట్టం హామీలు-అమలు' అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీడీపీ డ్రామా పార్టీగా మారడం వల్లే ప్రధానిపై ఒత్తిడి తీసుకు రాలేకపోతోందని విమర్శించారు. ఏపీలో జరిగిన అభివృద్ధి, పునాదిరాళ్లన్నీ తాము తీసుకొచ్చిన విభజన చట్టంలోని హామీలేనని జైరాం రమేశ్ చెప్పారు. కాగా, 2019 ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కాబోతున్నారని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కాపు నాయకుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని చింతా మోహన్ జోస్యం చెప్పారు.

హోదా కోసం యుద్ధభేరి

- నేడు విజయవాడలో రౌండ్‌టేబుల్: రామకృష్ణ

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 17: 'ప్రత్యేక హోదా సాధన కోసం ఢిల్లీలో యుద్ధభేరి మోగిస్తాం. మార్చి 6 నుంచి దేశ రాజధానిలో నిరవధిక ఆందోళనలు నిర్వహిస్తాం. ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో ఈమేరకు కార్యాచరణ రూపొందిస్తున్నాం.' అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఆదివారం విజయవాడలో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. 'ఏం మాట్లాడుతున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబుకే తెలియట్లేదు. ఒకసారి ప్రత్యేక ప్యాకేజీ చాలంటారు. మరోసారి ప్రత్యేక ప్యాకేజీ రాలేదంటారు. ఇలా కన్ఫ్యూజన్‌లో పడిపోయారు. విభజన హామీలన్నీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చిన ఆనాటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు' అని ఆరోపించారు. పవన్ కల్యాణ్ ఏర్పాటు చేసిన జేఎఫ్‌సీ సమావేశంపై మాట్లాడుతూ.. 'ఆయన చొరవ తీసుకుని కమిటీ ఏర్పాటు చేయడం వల్ల అన్ని లెక్కలు బయటకు వస్తాయి. మేం పవన్ కల్యాణ్‌తో కలిసి వెళ్లినా, ఆయన మాతో కలిసి వచ్చినా.. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ కానేకాదు. ప్రత్యేక హోదా కోసం మోదీకి ఎదురొడ్డి పోరాడేవాడే యోధుడు, మొనగాడు' అని స్పష్టం చేశారు.

నిధులపై బ్లూప్రింట్ కావాలి: సోము

శ్రీకాకుళం, పాలకొండ టౌన్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రాజధాని నిర్మాణానికి ఇప్పటివరకు కేంద్రం ఇచ్చిన రూ.1,600 కోట్లకు సంబంధించిన ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం బ్లూప్రింట్ విడుదల చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వంపై అదేపనిగా సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమల స్థాపన కోసం కేంద్రం 30 శాతం రాయితీ కల్పిస్తున్నా, ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మిత్రపక్షంగా ఉంటూ ప్రధాని మోదీపై బురదజల్లే యత్నాలు మానుకోవాలని టీడీపీ నాయకులకు సూచించారు. అన్నివిధాలా ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం ఆదుకుంటుంటే రాజీనామాల పేరుతో వైసీపీ, టీడీపీలు కొత్త నాటకాలాడుతున్నాయని ఆయన విమర్శించారు.

కేంద్ర పథకాలు హైజాక్: ఎంపీ గంగరాజు

ఆచంట, ఫిబ్రవరి17: కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం దారుణమని నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలంలో పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆపై పెదమల్లంలో విలేకర్లతో మాట్లాడుతూ..ఇటీవల ఆచంట నియోజకవర్గంలో కోట్ల రూపాయలు వెచ్చించి రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అక్కడి శిలాఫలకాలపై పసుపురంగు వేసి, దాని పక్కనే చంద్రన్న బాట అని బోర్డులుపెట్టి కేంద్ర పథకాలను హైజాక్ చేశారని విమర్శించారు.

ఆంధ్రుల తరఫున అడుగుతున్నా!

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందే' అని కేంద్రాన్ని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. తెలుగు జాతి అంతా ఏకతాటి పైకొచ్చి కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని చంద్రబాబు కోరారు. 'విభజన హామీల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచుతాం. ఇప్పటికే పార్లమెంట్‌లో గట్టిగా పోరాటం చేశాం. రాష్ట్రానికి కేంద్రం ఏమిచ్చిందో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాను. హక్కుల సాధన విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదు' అని స్పష్టం చేశారు.

న్యాయం కోసమే...

రాష్ట్రానికి న్యాయం జరుగుతుందనే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు చెప్పారు. 'ఆనాడు రాష్ట్రాన్ని అసంబద్ధంగా విభజించి కాంగ్రెస్ అన్యాయం చేసింది. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ న్యాయం చేయడంలేదు. విభజన చట్టంలో ఉన్న ప్రతి అంశాన్నీ అమలు చేసి తీరాల్సిందే' అని డిమాండ్ చేశారు. విభజన హామీల అమలుకు 29 సార్లు ఢిల్లీవెళ్లి అందరినీ కలిసినా, చివరకు ప్రధానమంత్రిని కోరినా ఫలితం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధానే చెప్పారు...

తెలుగు వారి ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీ ఏర్పాటైనట్లు ప్రధాని మోదీ స్వయంగా అంగీకరించారని చంద్రబాబు గుర్తుచేశారు. 'చేయని తప్పులకు ప్రజలను శిక్షించడం సరికాదు. కేంద్రం రాష్ట్రానికి పూర్తి సహకారం


బీజేపీతో పొత్తుపై మంత్రి మాణిక్యాలరావుతో సరదాగా సీఎం చంద్రబాబు, మంత్రులు

అందించ లేదన్న భావన రాష్ట్ర ప్రజల్లో ఉంది. ఈ పోరాటంలో వెనక్కితగ్గేది లేదు' అని చంద్రబాబు పేర్కొన్నారు. కొందరు రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎజెండాలను రూపొందించు కోవటం సరికాదన్నారు. 'ఏపీని దేశంలోనే ఉత్తమంగా తయారు చేయాలన్నదే నా లక్ష్యం. ఇందుకు కేంద్రం కూడా సహకరించాలి' అని కోరారు.

ప్రజలు అండగా నిలవాలి: స్పీకర్

రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని ప్రయత్నం చేద్దామని స్పీకర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర హక్కులను, నిధులను, ప్రయోజనాలను సాధించుకొనే వరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, మాణిక్యాలరావు, సిద్దా రాఘవరావు, నక్కా ఆనందబాబు, ఎంపీ రాయపాటి సాంబశివరావు, మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, జేఎన్‌టీయూకే వైస్ చాన్స్‌లర్ కుమార్ పాల్గొన్నారు.

జేఎఫ్‌సీకి ఓకే, కానీ..

- రాష్ట్రం కోసమే పవన్ ఉద్యమించాలి: టీడీపీ

అమలాపురం, విజయవాడ, విశాఖ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): "విభజన హామీల అమలుకోసం పవన్‌కల్యాణ్ జేఎఫ్‌సీ ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ పరిణామం. అయితే రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేలా పవన్ ఉద్యమం కొనసాగాలి" అని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. అవసరమైతే బీజేపీతో తెగతెంపులు చేసుకునేందుకు కూడా తమ పార్టీ అధినేత చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అమలాపురంలోని ఆయన స్వగృహంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాగా, సీరియల్ కిల్లర్ చార్లెస్ శోభారాజ్‌ను మించిన ఘనుడు జగన్ అని ...ఆయన కనుక బతికి ఉంటే జగన్ దగ్గర శిష్యరికం చేసి ఉండేవాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య విజయవాడలో అన్నారు. పవన్ జేఎఫ్‌సీ లక్ష్యాలు బాగున్నా, ఆ కమిటీలో నియమించిన ముగ్గురు ఐఏఎస్ అధికారుల విషయంలో మరోసారి ఆలోచించాలని వర్ల కోరారు. "ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన వ్యక్తి ఐవైఆర్ కృష్ణారావు. పద్మనాభయ్య ఢిల్లీకి పరిమితమైన వ్యక్తి. జగన్‌కు తోట చంద్రశేఖర్ అనుచరుడు. ఇలాంటివారితో కమిటీని వేయడంద్వారా రాష్ట్ర ప్రజలకు ఏమని సమాధానం చెబుతారు" అని ఆయన ప్రశ్నించారు. కాగా, అధిష్ఠానాన్ని సమర్థిస్తే, ఏపీలో అధోగతి పాలవుతామనేది బీజేపీ రాష్ట్ర నేతలు గుర్తించాలని అనకాపల్లి టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ విశాఖలో అన్నారు.



■ ఆర్కే RK

కొత్తపలుకు

డెడ్‌లైన్ రాజకీయం!

"ఎంపీల రాజీనామా ప్రకటనతో ప్రజలలో మా పార్టీ గ్రాఫ్ పెరిగింది" అని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ముఖ్యుడు ఒకరు వ్యాఖ్యానించగా, ఆ పార్టీకి కౌంటర్‌గా "ఏప్రిల్ ఆరో తేదీ లోపే మేము ఏదో ఒక నిర్ణయం తీసుకుంటాం" అని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఒకరు చెప్పుకొచ్చారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేస్తున్న విషయం పక్కకు పోయి రాజకీయం రంగప్రవేశం చేసినట్టయింది. ఎంపీలు రాజీనామా చేసినంత మాత్రాన, కేంద్ర మంత్రిమండలి నుంచి తెలుగుదేశం మంత్రులు వైదొలిగినంత మాత్రాన, లేదా భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం తెగదెంపులు చేసుకున్నంత మాత్రాన రాష్ట్రానికి న్యాయం జరుగుతుందా? అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతోంది. ఏప్రిల్ 5వ తేదీ లోపు కేంద్రం దిగివచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే తమ పార్టీ ఎంపీలు ఆరో తేదీన రాజీనామాలు చేస్తారని ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ముందుగా ప్రకటించి రాజకీయానికి తెర లేపారు. రాజీనామాలకు ఏప్రిల్ ఆరో తేదీని ఎంచుకోవడంలోనే రాజకీయం ఉందనుకోండి! ఎందుకంటే పార్లమెంట్ సమావేశాలు ఏప్రిల్ 5తో ముగుస్తాయి. ఆ తర్వాత ఎంపీలు ఎవరైనా రాజీనామాలు చేసినా మళ్లీ ఆగస్టు నెలలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడే సదరు రాజీనామాలపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. ఒకవేళ అప్పుడు రాజీనామాలు ఆమోదించినా ఎన్నికలకు ఆరేడు మాసాల వ్యవధి మాత్రమే ఉంటుంది కనుక ఉప ఎన్నికలు జరగవు. రాజీనామాలు చేయాలనుకుంటే ఏప్రిల్ అయిదులోపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడే చేయవచ్చు. అలా చేస్తే వెంటనే రాజీనామాలు ఆమోదం పొందే అవకాశం లేకపోలేదు. లెక్కలన్నీ వేసుకుని సరిచూసుకున్న తర్వాతే జగన్మోహన్‌రెడ్డి ఏప్రిల్ ఆరును ఎంచుకున్నారని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో తెలుగుదేశం పార్టీ ఆత్మరక్షణలో పడిపోయిందని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సహజంగానే సంబరపడిపోతున్నారు. దీంతో మామూలుగానే ఆవేశపరుడైన మంత్రి ఆదినారాయణరెడ్డి "మీ డెడ్‌లైన్ ఏప్రిల్ ఆరు అయితే మా పార్టీ డెడ్‌లైన్ మార్చి అయిదే! అప్పటికల్లా రాష్ట్రానికి న్యాయం చేయకపోతే కేంద్రం నుంచి మా పార్టీ మంత్రులు వైదొ

ఏప్రిల్ 5వ తేదీలోపు కేంద్రం దిగివచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే తమ పార్టీ ఎంపీలు ఆరో తేదీన రాజీనామాలు చేస్తారని ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ముందుగా ప్రకటించి రాజకీయానికి తెర లేపారు. రాజీనామాలు చేయాలనుకుంటే ఏప్రిల్ అయిదులోపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడే చేయవచ్చు. అలా చేస్తే వెంటనే రాజీనామాలు ఆమోదం పొందే అవకాశం లేకపోలేదు. లెక్కలన్నీ వేసుకుని సరిచూసుకున్న తర్వాతే జగన్మోహన్‌రెడ్డి ఏప్రిల్ ఆరును ఎంచుకున్నారని దీన్నిబట్టి స్పష్టమవుతోంది.

లుగుతారు" అని చెప్పుకొచ్చారు. నిజానికి ఈ రాజీనామాలు, డెడ్‌లైన్ ప్రకటనలన్నీ రాజకీయ క్రీడలో భాగమే! ఈ కారణంగానే మరుగునపడిపోయిన ప్రత్యేక హోదా అంశాన్ని జగన్మోహన్‌రెడ్డి మళ్లీ తెర మీదకు తెచ్చారు. రాజీనామాలతో ప్రత్యేక హోదా రాదని అందరికీ తెలుసు. అలా అయితే రాష్ట్ర విభజన 2014 కంటే ముందే జరిగేది లేదా ఆగిపోయి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయనందుకు నిరసనగా అప్పట్లో కేంద్ర మంత్రి పదవులకు కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఆలె నరేంద్ర రాజీనామాలు చేశారు. కేసీఆర్ అయితే తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు వెళ్లారు. తమ పార్టీ శాసనసభ్యులతో రెండు పర్యాయాలు రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలను ఎదుర్కొని చేదు అనుభవాలను కూడా చవిచూశారు. కేంద్ర మంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా చేసినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా సీమాంధ్రకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా పత్రాలు ఇచ్చినంత మాత్రాన విభజన ఆగిపోలేదు. ఆనాడు విభజనకు వ్యతిరేకంగా రాజీనామాలు చేసినవారిలో జగన్మోహన్‌రెడ్డి కూడా ఉన్నారు. అప్పుడు వారు చేసిన రాజీనామాలు కూడా ఆమోదం పొందలేదు. రాజకీయంగా తప్పదనుకున్నప్పుడే రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ పార్టీ అంగీకరించింది. ఇది చరిత్ర! ఇప్పుడు వర్తమానం

లోకి వస్తే, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా గెలిచే బలం లేదు. తెలుగుదేశం–వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోరు కేంద్రీకృతమైనందున ఎవరో ఒకరితో జత కట్టడం మినహా బీజేపీకి ప్రత్యామ్నాయం లేదు. ఇప్పుడు మిత్రపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీని కాదనుకుని ఎన్నికలకు ముందే వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు తక్కువ. అలా జరిగితే తెలుగుదేశం పార్టీ లాభపడుతుంది. అందుకే ఎన్నికల తర్వాత 'మనం మనం ఒక్కటే' అన్న అభిప్రాయానికి బీజేపీ–వైసీపీ నాయకులు వచ్చారన్న కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ ప్రచారం నిజమైతే తెలుగుదేశం పార్టీ నుంచి ఎంత ఒత్తిడి వచ్చినా నరేంద్ర మోదీ– అమిత్ షా ద్వయం బేఖాతరు చేయవచ్చు. అలా కాకుండా వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీతోనే కలిసి ఉండాలని వారు ఇరువురూ నిర్ణయం తీసుకుంటే రాష్ట్రానికి కొంతవరకైనా న్యాయం చేయడానికి అంగీకరిస్తారు. ఏపీలో నష్టపోయినా తెలంగాణలోనైనా రాజకీయంగా లాభం పొందవచ్చునన్న ఉద్దేశంతోనే నాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనకు పూనుకుంది. తెలంగాణలో కూడా అధికారంలోకి రావడం లేదని తెలిస్తే కాంగ్రెస్ వైఖరి ఎలా ఉండేదో ఊహించుకోవచ్చు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, వైసీపీ ఎన్ని ఎత్తులు– పైఎత్తులు వేసినా భారతీయ జనతా పార్టీ ఎవరివైపు మొగ్గుతుందనేదే ముఖ్యం. ఎన్నికల తర్వాత వైసీపీ మద్దతు పొందడమా? లేక ఎన్నికలకు ముందే తెలుగుదేశం పార్టీతో కలిసి వెళ్లడమా? అన్నది బీజేపీ నిర్ణయం తీసుకోవలసి ఉంది. జాతీయ స్థాయిలో వెల్లడవుతున్న సర్వే వివరాలను బట్టి దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలుకుబడి సన్నగిల్లుతోంది. దీన్నిబట్టి సాధారణ ఎన్నికల తర్వాత కేంద్రంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుచేయాలంటే ఇతరుల మద్దతు బీజేపీకి అవసరం. ఆ ఇతరులు ఎవరనేదే ఇప్పుడు తేలవలసి ఉంది. ఏపీలో మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 25 మాత్రమే! ఎవరికి ఎక్కువ, ఎవరికి తక్కువ అన్న విషయం పక్కనపెడితే తెలుగుదేశం, వైసీపీ ఈ 25 స్థానాలనే పంచుకోవలసి ఉంటుంది. ఈ 25 స్థానాలలో గరిష్ఠంగా సీట్లను పొందిన పార్టీ ఎన్నికల తర్వాత కీలకంగా మారుతుంది. ఈ నేప

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, వైసీపీ ఎన్ని ఎత్తులు పైఎత్తులు వేసినా భారతీయ జనతా పార్టీ ఎవరివైపు మొగ్గుతుందనేదే ముఖ్యం. ఎన్నికల తర్వాత వైసీపీ మద్దతు పొందడమా? లేక ఎన్నికలకు ముందే తెలుగుదేశం పార్టీతో కలిసి వెళ్లడమా? అన్నది బీజేపీ నిర్ణయం తీసుకోవలసి ఉంది. జాతీయ స్థాయిలో వెల్లడవుతున్న సర్వే వివరాలను బట్టి దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలుకుబడి సన్నగిల్లుతోంది. దీన్నిబట్టి సాధారణ ఎన్నికల తర్వాత కేంద్రంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఇతరుల మద్దతు బీజేపీకి అవసరం. ఆ ఇతరులు ఎవరనేదే ఇప్పుడు తేలవలసి ఉంది.

థ్యంలోనే ఎంపీల రాజీనామా ప్రకటన చేసి ప్రజలలో మైలేజీ పొందడానికి జగన్మోహన్‌రెడ్డి వ్యూహరచన చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే తమ పార్టీ లోక్‌సభ సభ్యులు రాజీనామాలు చేస్తారని ప్రకటించిన జగన్మోహన్‌రెడ్డి, రాజ్యసభలో తమ ప్రతినిధి విజయసాయిరెడ్డి రాజీనామా గురించి మాత్రం చెప్పలేదు. లోక్‌సభ సభ్యులు రాజీనామాలు చేసినా విజయసాయిరెడ్డి మాత్రం రాజీనామా చేయరట! ఎందుకంటే ఆయన రాజీనామా ఆమోదం పొందితే ఆ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ గెలుచుకుంటుంది. అయినా ఎన్నికలకు ఇంకా ఏడాది వ్యవధి మాత్రమే ఉన్నప్పుడు రాజీనామాలు చేయడం అన్నది నిరర్థకం! సభలో ఉండి పోరాడాల్సిన వారు రాజీనామాలు చేసి తప్పుకొంటే కేంద్ర ప్రభుత్వానికి వెసులుబాటు కలుగుతుంది. అయితే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముక్తకంఠంతో శపిస్తున్న విషయం వాస్తవం. ఇది గమనించిన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కూడా సహచర మంత్రులు పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్‌తో మాట్లాడుతూ, 'జమ్మూకశ్మీర్, తమిళనాడు రాష్ట్రాలు ఇప్పటికే ఢిల్లీకి దూరమయ్యాయి. ఇప్పుడు ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కూడా చేరకుండా ఉండాలంటే మీ శాఖలకు సంబంధించిన విషయాలలో ఎంతో కొంత చేయండి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా నచ్చజెప్పండి' అని సూచించారట!

తలెత్తుకు బతికే నైజం

ఈ నేపథ్యంలో మళ్లీ మార్చి అయిదున పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యేలోపు సానుకూల ప్రకటన వస్తుందని ఆశిస్తున్నామని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ మౌనంగా ఉండలేదు. ఎందుకంటే వైసీపీ అనుసరిస్తున్న ఎత్తుగడల వల్ల తెలుగుదేశం పార్టీపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ కారణంగా తెలుగుదేశం నాయకులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం విషయంలో దూకుడుగా వ్యవహరించాలని ఒక వర్గం అభిప్రాయపడుతుండగా, మరో వర్గం దూకుడు వద్దని వారిస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి న్యాయం చేస్తుందన్న నమ్మకం ప్రజలలో కలగనంతవరకు తెలుగుదేశం–బీజేపీ మధ్య బంధం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో చేసిందని చెప్పడానికి బీజేపీ నాయకులు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు హరిబాబు రెండు దఫాలుగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి, రాష్ట్రానికి 'అవి చేశాం– ఇవి చేశాం' అని చెప్పుకొచ్చారు. అయితే వారు చెబుతున్న విషయాలను ఆలకించే పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు లేరు. తమకు అన్యాయం జరిగిందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ప్రజలలో ఈ అభిప్రాయం పోవాలంటే ప్రత్యేక ప్యాకేజీ కింద ఏమి చేస్తారనే దానిపై విస్పష్ట ప్రకటన మాత్రమే చేయవలసి ఉంటుంది. లేని పక్షంలో రాష్ట్ర ప్రజల దృష్టిలో బీజేపీ దోషిగా మిగిలిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర సహాయం తప్పనిసరి. కేంద్రంతో మనకేమి అవసరం– పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్రంతో సఖ్యతగా లేకపోయినా మనుగడ సాగించడం లేదా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఆవేశంలో ఉన్నప్పుడు ఇలాంటి ప్రశ్నలే వస్తాయి. పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలు కొత్తగా ఏర్పడినవి కావు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అలా కాదు. రాజధాని కూడా లేకుండా ఆర్థిక లోటులో మునిగిన రాష్ట్రం ఇది! అంతేకాదు–



వైసీపీ ఎంచుకున్న ఎంపీల రాజీనామాల అస్త్రానికి విరుగుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతివ్యూహాన్ని రచించకుండా ఉండలేరు. ఈ మేరకు ఆయనకు ఇంటా బయటా కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం మార్చి అయిదున పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యేలోపు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన రాని పక్షంలో పార్లమెంట్ సమావేశాల తొలి రోజునే కేంద్రంలో తెలుగుదేశం తరఫున మంత్రులుగా ఉన్న అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి రాజీనామాలు చేసే అవకాశం ఉంది. ఈ ఇరువురి రాజీనామాల తర్వాత కూడా కేంద్రం వైఖరిలో మార్పు రాని పక్షంలో భారతీయ జనతా పార్టీతో మైత్రీ బంధానికి చెల్లుచీటీ ఇచ్చే అవకాశాలే కనిపిస్తున్నాయి.

పిండి కొద్దీ రొట్టె అని సరిపెట్టుకునే మనస్తత్వం ఉన్న ప్రజలు కాదు ఆంధ్రులు. పొరుగు రాష్ట్రాలతో దీటుగా తలెత్తుకుని బతకాలనే కోరుకుంటారు. గతంలో ఏర్పాటైన ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ వంటి వెనుకబడిన ప్రాంతం కాదు సీమాంధ్ర. అక్కడి ప్రజలతో ఇక్కడి ప్రజలను పోల్చలేం. ఆంధ్రప్రదేశ్ పేద రాష్ట్రమైనా ప్రజలు పేదవాళ్లు కాదు. ఇప్పటిదాకా హైదరాబాద్‌తో అనుబంధం ఏర్పరచుకున్న కారణంగా తమకు కూడా అలాంటి రాజధానే ఉండాలని కోరుకుంటారు. మిగతా దక్షిణాది రాష్ట్రాలతో దీటుగా తాము కూడా నిలబడాలని ఆశిస్తారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు అక్కడి ప్రజల ఇష్టం మేరకు విడిపోయాయి. ఈ కారణంగా తమకు అది కావాలి, ఇది కావాలి అని వారు పెద్దగా కోరుకోలేదు. ఏపీ అలా కాదే! ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఏర్పడిన రాష్ట్రం. హైదరాబాద్‌లో ఉన్న వసతులు, సంస్థలు తమకు కూడా కావాలని కోరుకుంటారు. ఈ కారణంగానే ఎప్పుడో ఏర్పడిన రాష్ట్రాలకు ఇంకా ఇవ్వని వాటిని కూడా ఈ నాలుగేళ్లలోనే ఏపీకి ఇచ్చామని బీజేపీ నాయకులు చెబుతున్నా ప్రజలు సంతృప్తి చెందడం లేదు. ఏపీలో ఉన్న రాజకీయపక్షాలేవీ కూడా రాష్ట్ర విభజనను కోరుకోలేదు. ఈ అంశాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం విధిగా పరిగణనలోకి తీసుకోవాలి. ఇంతకుముందు ఏర్పాటుచేసిన రాష్ట్రాలతో పోల్చిచూడటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. మసిపూసి మారేడుకాయ చేయాలనుకుంటే సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది. గతంలో ఏర్పడిన రాష్ట్రాలలో జాతీయ పార్టీల ప్రాబల్యం ఉంది. ఏపీలో అలా కాదు. రెండు ప్రాంతీయ పార్టీలు పరస్పరం కత్తులు దూసుకుంటున్నాయి. ఈ కారణంగా ప్రజాప్రయోజనాలు– రాజకీయ ప్రయోజనాలు మిళితం అయ్యాయి. ఇవేమీ గమనించకుండా ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలను మంచం కింద ఒకరిని, తలుపు చాటున ఒకరిని దాచిపెట్టి కేంద్ర ప్రభుత్వం నాటకాలు ఆడదామనుకుంటే అది ఎంత మాత్రం క్షంతవ్యం కాదు. 'రాజకీయ పార్టీలు ఏ గంగలో కలిస్తే మాకెందుకు? మా సంగతి మాకు ముఖ్యం' అని ఏపీ ప్రజలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వమే కాదు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా ఆచితూచి వ్యవహరించవలసి ఉంటుంది. ప్రతిపక్షం నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగానో, ప్రజలలో నెలకొన్న ఆగ్రహావేశాలను దృష్టిలో పెట్టుకునో తెలుగుదేశం పార్టీ దుందుడుకు నిర్ణయాలు తీసుకున్నా, కేంద్రం కూడా అంతే మొండిగా వ్యవహరించినా అంతిమంగా నష్టపోయేది ప్రజలే! కేంద్ర ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన అనేక పథకాలు ఇప్పుడు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. ఇవి ఏపీకి మాత్రమే ప్రత్యేకం కాకపోవచ్చు గానీ సదరు పథకాల అమలు సజావుగా సాగాలంటే కేంద్రం సహాయం తప్పనిసరి! ఏ కారణం వల్లనైనా తెలుగుదేశం– బీజేపీ మధ్య మైత్రీబంధం తెగిపోతే దాని ప్రభావం రాష్ట్రంపై పడుతుంది. భారతీయ జనతాపార్టీతో ఇంకెందుకు? బయటకు వచ్చేయండి అన్న నోళ్లు రేపు అదెందుకు జరగడం లేదు– ఇదెందుకు జరగడం లేదు అని విమర్శిస్తాయి. రానున్న ఎన్నికలలో ప్రయోజనం పొందడానికి తీసుకునే నిర్ణయాలు, విసిరే సవాళ్లు వేరు. దీర్ఘకాల రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవలసిన నిర్ణయాలు వేరు. ఎన్నికల తర్వాత కూడా కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైనా సహాయం కోసం రాష్ట్రం ఎదురుచూడవలసిందే! అలా అని పిల్లి కదా అని గదిలో బంధించి కొడితే ఎదురుతిరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి పరిస్థితి ఎదురవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత మోదీ–షాల ద్వయంపైనే ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటివరకు విధేయుడిగా ఉండి ఉండవచ్చు గానీ, ఇకపై అలా ఉండాలనుకున్నా ఉండలేని పరిస్థితి ఆయనకు ఎదురవుతున్నది. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజా జీవితంలో ఉన్నవారు నడుచుకోవలసిందే! పరిస్థితులు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకంత మొండిగా ఉంటున్నారో తెలియదు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఆయన అలా వ్యవహరిస్తూ ఉండవచ్చు గానీ అంతిమంగా అది నష్టం చేస్తుంది. పరీక్షలు రాసే పిల్లలకు కౌన్సెలింగ్ పేరిట కొన్ని గంటలు కేటాయించిన మోదీ, అయిదు కోట్ల ప్రజల సమస్యపై అందులో సగం సమయం కూడా కేటాయించలేకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పిల్లలకే కాదు తాను కూడా ఎన్నికలనే పరీక్షను ఎదుర్కోబోతున్నట్టు ప్రధాని చెప్పుకొన్నారు. నిజమే! ఎన్నికల పరీక్షలో నెగ్గాలంటే మెజారిటీ సాధించాలి కదా? మబ్బులను చూసుకుని చెంబులోని నీళ్లు ఒలకబోసుకున్నట్టు కొత్త వారిని వెతుక్కుంటూ జతగా ఉన్నవారిని వదులుకోవడం తెలివితక్కువతనం కాదా? నిజానికి పరీక్షలు రాసే విద్యార్థుల కంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే కౌన్సెలింగ్ ఎక్కువ అవసరం అని అనిపిస్తోంది. అయితే దురదృష్టవశాత్తూ ఆయనకు కౌన్సెలింగ్ ఇవ్వగలిగేవారు ఇప్పుడు భారతీయ జనతా పార్టీలో ఎవరూ లేరు. రాజకీయాలలో ఎవరి వ్యూహాలు వారివి. వైసీపీ ఎంచుకున్న ఎంపీల రాజీనామాల అస్త్రానికి విరుగుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతివ్యూహాన్ని రచించకుండా ఉండలేరు. ఈ మేరకు ఆయనకు ఇంటా–బయటా కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం మార్చి అయిదున పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యేలోపు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన రాని పక్షంలో పార్లమెంట్ సమావేశాల తొలి రోజునే కేంద్రంలో తెలుగుదేశం తరఫున మంత్రులుగా ఉన్న అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి రాజీనామాలు చేసే అవకాశం ఉంది. ఈ ఇరువురి

రాజీనామాల తర్వాత కూడా కేంద్రం వైఖరిలో మార్పు రాని పక్షంలో భారతీయ జనతా పార్టీతో మైత్రీ బంధానికి చెల్లుచీటీ ఇచ్చే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాష్ట్రానికి న్యాయం జరుగుతుందా? లేదా? భారతీయ జనతా పార్టీ– తెలుగుదేశంపార్టీల మైత్రీ బంధం కొనసాగుతుందా? లేదా? అన్నది మార్చి చివరినాటికి తేలిపోతుంది. తెలుగుదేశం నుంచి వచ్చే ఈ ఒత్తిళ్లకు కేంద్రం తలొగ్గి రాష్ట్రానికి న్యాయం చేస్తే ఆ క్రెడిట్ తమ ఖాతాలోకే వస్తుందన్నది తెలుగుదేశం నాయకుల అంచనా! ఒకవేళ కేంద్రంలో కదలిక లేకపోయినా తెలుగుదేశం పార్టీ గట్టిగా పోరాడిందన్న ఖ్యాతి మిగులుతుందని ఆ పార్టీ నాయకులు అంచనా వేసుకుంటున్నారు. వైసీపీ విధించిన గడువు ఏప్రిల్ ఆరు కనుక తెలుగుదేశం పార్టీ ఆలోపే అమీతుమీ తేల్చుకుంటుంది. అప్పుడు ఏప్రిల్ ఆరున వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేసినా పూర్వపక్షం అవుతుంది. సభలో ప్రధానమంత్రిని నిలదీయకుండా, సమావేశాలు ముగిశాక రాజీనామాలు చేస్తే ప్రయోజనం ఉండదు. ఇలా చేయడం వల్ల తనపై

ఇప్పుడు తేలాల్సింది ఒక్కటే! రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమేం రావాలి? ఎప్పటిలోగా ఇస్తారు? అన్నది మాత్రమే! రాష్ట్రానికి కేంద్రం న్యాయం చేసిందని పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కమిటీ చెప్పగలదా? లేక కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని చెబుతారా? ఆంధ్రప్రదేశ్‌కు ఏదో చేయాలన్న తపనతో పవన్ కల్యాణ్ ఏదో చేస్తున్నారు.

ఉన్న కేసులకు భయపడి సభలో ప్రధానమంత్రిని నిలదీయలేకపోతున్నారన్న విమర్శలను జగన్మోహన్‌రెడ్డి ఎదుర్కోవలసి వస్తుంది. తెలుగుదేశం, వైసీపీ వ్యూహాల వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందా? లేదా? అన్నది వేచి చూడాలి. భారతీయ జనతా పార్టీకి చంద్రబాబునాయుడు గుడ్‌బై చెప్పే పక్షంలో జాతీయ స్థాయి రాజకీయాలలో కూడా అనూహ్య పరిణామాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. జాతీయ స్థాయిలో చంద్రబాబుకు ఉన్న పరిచయాలు, పరపతి దృష్ట్యా బీజేపీకి వ్యతిరేకంగా విశాల ఫ్రంట్ ఏర్పాటుకు చొరవ తీసుకోవలసిందిగా ఆయనపై ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉంది. తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ వంటివాళ్లు చంద్రబాబుతో జట్టు కట్టే అవకాశం లేకపోలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలవవచ్చు. అదే జరిగితే ఈ కూటమికి దాదాపు వంద సీట్ల బలం చేకూరుతుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం చోటుచేసుకుంటే అది అంతిమంగా నరేంద్ర మోదీ అధికారానికే ముప్పు తెచ్చే ప్రమాదం ఉంది.


పవన్.. సరికొత్త ప్రేమ!

ఇదిలా ఉండగా, రాష్ట్రానికి అందిన సహాయం విషయంలో నిజానిజాలు తేల్చడానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏర్పాటుచేసిన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ రెండు రోజుల సమావేశం ముగిసింది. నిజానికి ఎవరి లెక్కలు నిజం, ఎవరి వాదనలో పస ఉందో తేల్చడం ఇప్పుడు అప్రస్తుతం. ఇప్పుడు తేలాల్సింది ఒక్కటే! రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమేం రావాలి? ఎప్పటిలోగా ఇస్తారు? అన్నది మాత్రమే! నిజనిర్ధారణ కమిటీలు అన్నవి జరిగిన సంఘటనలపై ప్రజలలో అనుమానాలు, అపోహలు ఉన్నప్పుడు మాత్రమే ఏర్పాటు అవుతాయి. ఇప్పుడు రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలెవ్వరికీ అపోహలు, అనుమానాలు లేవు. రాష్ట్రానికి న్యాయం చేశామని స్థానిక బీజేపీ నాయకులు మాత్రమే చెప్పుకొంటున్నారు. వారి మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదు. ఈ కారణంగా నిజం ఏమిటన్నది అప్రస్తుతం. రాష్ట్రానికి కేంద్రం న్యాయం చేసిందని పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కమిటీ చెప్పగలదా? లేక కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని చెబుతారా? ఆంధ్రప్రదేశ్‌కు ఏదో చేయాలన్న తపనతో పవన్ కల్యాణ్ ఏదో చేస్తున్నారు. ఈ కమిటీ పాత్రపై అవగాహన ఉన్నందునే కాబోలు జయప్రకాశ్‌నారాయణ్ మాట్లాడుతూ, తమపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దని స్పష్టంచేశారు. మొత్తంమీద పవన్ కల్యాణ్ ఏర్పాటుచేసిన కమిటీ వల్ల ఖాళీగా ఉన్న కొంతమందికి చేతి నిండా, నోటి నిండా పని లభించింది. అయినా ఆంధ్రప్రదేశ్ గురించి ఏర్పాటైన కమిటీ హైదరాబాద్‌లో సమావేశం అవ్వడం ఏమిటన్న విమర్శలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఏపీలో నివసిస్తున్నవారు కూడా ఈ సమావేశంలో పాల్గొనడానికి హైదరాబాద్ వచ్చారు. ఈ పరిస్థితి ఆంధ్రప్రదేశ్ దుస్థితికి అద్దం పట్టడం లేదా? హైదరాబాద్‌ను వదలకుండా ఇక్కడే నివసిస్తూ ఏపీలో రాజకీయాలు చేయాలనుకునే వారి వల్ల ఆ రాష్ట్రానికి లాభమా? నష్టమా? అన్నది ప్రజలే ఆలోచించుకోవాలి. ప్రత్యేకమైన సమస్యపై అధ్యయనం చేసే కమిటీకి లోగో ఎందుకో అర్థంకాని పరిస్థితి. నిజ నిర్ధారణ కమిటీకి లోగో ఆవిష్కరించడం ఇప్పుడే చూస్తున్నాం. స్పందించే హృదయం ఉందని చెప్పుకొనేవారు ఆలోచించడం కూడా నేర్చుకోవాలి. అయినా పవన్ కల్యాణ్ వంటివారిని అర్థం చేసుకోవడం కష్టం! అన్నట్టు రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు ఈ మధ్య పవన్ కల్యాణ్‌పై కొత్త ప్రేమ పుట్టుకొచ్చిందనీ, అందులో భాగంగానే ఆయన పవన్ కల్యాణ్‌ను ఇటీవల రెండు మూడు పర్యాయాలు కలిశారనీ బలంగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవాల్సిందిగా గవర్నర్ నరసింహనే పవన్ కల్యాణ్‌కు సూచించారని కూడా చెబుతున్నారు. నరసింహన్– పవన్ కల్యాణ్ సమావేశాలు నిజమైతే అందులోని చిదంబర రహస్యం ఏమిటో వెల్లడి కావలసి ఉంటుంది! ■

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం
http://www.youtube.com/abntelugutv

గూగీ తెలుగు అనుబంధం

ఇరవై రెండేళ్ల తర్వాత మళ్లీ భారత పర్యటనకు వచ్చినప్పుడు, కిక్కిరిసిన కార్యక్రమం ఉండి కూడ, ఈ సభకు రాగలరా అని అడగగానే– హైదరాబాద్‌కు, సాయిబాబా అనువాదం చేసిన పుస్తకావిష్కరణకు రావడం తనకు సంతోషమని, జైల్లో సాయిబాబాను కలవడం సాధ్యమైతే నాగపూర్ కూడ వెళతానని యువకుడిలాగ ఉత్సాహపడిన ఎనభై ఏళ్ల మహా రచయిత గూగీకి తెలుగునేల స్వాగతం పలుకుతోంది.



గూగీ వా థియోంగో. అమెరికాలో ప్రవాసం ఉంటున్న సుప్రసిద్ధ కెన్యన్ నవలా రచయిత. ఆయన ఇరవై ఏళ్ల తర్వాత భారతదేశానికి వస్తున్నారన్న వార్త ఎందరికో ఉత్తేజకరమైన, ఉద్వేగభరితమైన వార్త అయింది. సీగల్ బుక్స్ అనే కలకత్తా ప్రచురణ సంస్థ ఆహ్వానం మీద ఆయన కలకత్తా, బెంగళూరు, ఢిల్లీలలో సాహిత్య సమావేశాల్లో పాల్గొనడానికి భారతదేశం వచ్చారు. ఆ పది రోజుల పర్యటనలో హైదరాబాద్‌ను కూడ చేర్చడానికి మిత్రులు, అభిమానులు చేసిన ప్రయత్నం ఫలించి హైదరాబాద్‌లో ఈ రోజు గడపనున్నారు. ఆయన ఆత్మకథలో మొదటి భాగమైన 'డ్రీమ్స్ ఇన్ ఎ టైమ్ ఆఫ్ వార్'ను ప్రస్తుతం నాగపూర్ సెంట్రల్ జైలులో అండాసెల్ లో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఖైదీ ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మూడు సంవత్సరాల కింద అదే జైలులో విచారణ ఖైదీగా ఉండగా అనువాదం చేశారు. మలుపు బుక్స్ ప్రచురణగా వెలువడిన 'యుద్ధకాలంలో స్వప్నాలు' అనే ఆ బాల్య జ్ఞాపకాల పుస్తకావిష్కరణ సభలో గూగీ పాల్గొననున్నారు. ఉగాండాలోని మకెరెరె విశ్వవిద్యాలయంలో గూగీ సహవిద్యార్థి, గూగీ రాసిన మొదటి నాటకం 'ది బ్లాక్ హెర్మిట్' (1963) లో ప్రధాన పాత్రధారి ప్రొ. సూజీ థారు ఆ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు.

గూగీ రాసిన ముప్పై పుస్తకాలలో నాలుగు మాత్రమే తెలుగులోకి అనువాదమయ్యాయి గాని ఆయన గత ముప్పై సంవత్సరాలుగా తెలుగు పాఠకులకూ ప్రజలకూ తమ రచయితే నన్నంత ఆత్మీయులయ్యారు. ఆయన రాసిన కెన్యా, గికుయు ప్రజల జ్ఞాపకాలతో తెలుగు ప్రజాజీవన జ్ఞాపకాలు సరిగ్గా సరిపోతాయి. అక్కడ ఆయన చిత్రించిన పోరాటాలతో ఇక్కడి పోరాటాలకు పోలిక కనబడుతుంది. అక్కడి గెరిల్లా పోరాట యోధుడు డెడాన్ కిమాతి ఊహాత్మక విచారణ (ట్రయల్ ఆఫ్ డెడాన్ కిమాతి –1976)పై ఆయన రాసిన నాటకం మన అల్లూరి సీతారామరాజునూ, కొమరం భీమునూ జ్ఞాపకం చేస్తుంది. ప్రజారచయితగా ఆయన అనుభవించిన నిర్బంధం తెలుగు రచయితలపై అమలైన నిర్బంధాన్ని గుర్తు తెస్తుంది.

కెన్యా జీవితం, అందులోనూ తన జన్మస్థలమైన కామిరితు, లిమురు పట్టణ పరిసరాల ప్రజల జీవితం, వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమాలు, గెరిల్లా పోరాటం, వలసానంతర నల్లదొరల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న కడగండ్లు, ప్రపంచ ద్రవ్య సంస్థల, దళారీల పాలన, పాతకాలపు గెరిల్లా యోధులు తిరిగి రావాలని ప్రజల ఆకాంక్ష వంటి ఆయన ప్రధాన నవలా వస్తువులన్నీ తెలుగువారికి పరిచితమైనవీ, ఆత్మీయమైనవీ గనుక ఆయన అక్షరాలను తెలుగు పాఠకులు తమ హృదయానికి దగ్గరివిగా హత్తుకున్నారు. ఆ నవలల్లో అత్యధిక భాగం పాత్రల పేర్లు, స్థలాలు మార్చి చదువుకుంటే మన జీవితం లాగనే ఉండడంతో తెలుగు పాఠకులు ఆ రచనలతో మమేకమయ్యారు. నిజానికి ఆయన రాసిన ఏడు నవలల్లో రెండు, జైలు జ్ఞాపకాలు, ఆత్మకథ మొదటిభాగం మాత్రమే ఇప్పటికి తెలుగులో వెలువడ్డాయి. 'డెవిల్ ఆన్ ది క్రాస్' (1980) నవలను వరవరరావు 1986–89 మధ్య చంచల్‌గూడ జైలులో ఉండగా అనువదించగా, 'మట్టికాళ్ల మహారాక్షసి' పేరుతో స్వేచ్ఛాసాహితి 1992లో ప్రచురించింది. 'మాటిగారి' (1989) నవలకు కె. వెంకటేశ్వర రావు (వ్యోమ) అనువాదం అదే పేరుతో, 'డిటెయిన్డ్ – జైలు డైరీ' (1981) కి వరవరరావు అనువాదం 'బందీ' స్వేచ్ఛాసాహితి ప్రచురణగా 1996లో వెలువడ్డాయి. ఇప్పుడు నాలుగో పుస్తకంగా 'యుద్ధకాలంలో స్వప్నాలు' వెలువడుతున్నది. ఆయన నవలల్లో అద్భుతమైన, మహాకావ్యాలుగా చెప్పదగిన 'పెటల్స్ ఆఫ్ ది బ్లడ్' (1977), 'విజార్డ్ ఆఫ్ ది క్రో' (2004), ఆయన వ్యాసాలు, నాటకాలు, కథలు ఇంకా తెలుగులోకి రావలసే ఉంది. ఒక గెరిల్లా యోధుడి తమ్ముడిగా, కుటుంబ సభ్యుడు గెరిల్లాగా ఉన్నందువల్ల వలస సైనికుల, పోలీసుల చేతుల్లో నిర్బంధాలకు, చిత్రహింసలకు, వేధింపులకు గురైన కుటుంబంగా చిన్ననాటినుంచే గూగీ రాజ్య నిర్బంధాన్ని అనుభవించారు. కెన్యా, ఉగాండా, బ్రిటన్‌లలో చదువుకుని నైరోబీ విశ్వవిద్యాలయంలో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా చేరారు. మొదటి రెండు మూడు పుస్తకాలు జేమ్స్ గూగీ పేరుతో ఇంగ్లిష్‌లోనే రాసినప్పటికీ, వలస దేశాల్లో దోపిడీ పీడనల మాధ్యమంగా ఇంగ్లిష్ నిర్వహించిన పాత్రను విశ్లేషించి, తాను పనిచేస్తున్న ఇంగ్లిష్ శాఖను రద్దు చేయాలనే సంచలనాత్మక ప్రకటన చేశారు. స్థానిక, ప్రాంతీయ, దేశీయ భాషలలో సాహిత్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. 'ఇక నుంచి ఇంగ్లిష్ లో రాయను, నా మాతృభాష గికుయులోనే రాస్తాను, మీకు అవసరమనుకుంటే అనువాదం చేసుకోండి' అని ఆత్మగౌరవ ప్రకటన చేసి ముప్పై ఏళ్లకు పైగా గికుయులోనే రాస్తున్నారు. స్థానిక సంస్కృతులను ధ్వంసం చేసి ఆ ప్రజల మీద తమ భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను రుద్దిన వలసాధిపత్యాన్ని తోసివేస్తూ తన పేరులోని వలస వాసన తొలగించుకోవడానికి ఇకనుంచి జేమ్స్ గూగీని కానని ప్రకటించారు. గికుయు సంప్రదాయం ప్రకారం గూగీ వా థియోంగో (థియోంగో కొడుకైన గూగీ) అని రాయడం మొదలుపెట్టారు. తనది మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథమని స్పష్టంగా ప్రకటించుకున్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఎట్ అర్వైన్ లో తులనాత్మక సాహిత్యాల, దృశ్యకళల అధ్యయనాల శాఖలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. ప్రవాసానికి ముందు మూడు నవలలు, రెండు కథా సంపుటాలు, మూడు నాటకాలు, ఒక వ్యాస సంపుటం ప్రచురించిన గూగీ, ఆ తర్వాత నాలుగు నవలలు, ఒక నాటకం, తొమ్మిది వ్యాస సంపుటాలు, నాలుగు ఆత్మకథ జ్ఞాపకాల సంపుటాలు, మూడు పిల్లల పుస్తకాలు ప్రచురించారు. పది సంవత్సరాలకు పైగా ప్రతి సంవత్సరం నోబెల్ సాహిత్య బహుమతికి ఆయన పేరు ప్రతిపాదన వస్తూనే ఉంది. బహుశా రాజకీయ కారణాల వల్ల వెనుకకు పోతున్నది. తెలుగులో వెలువడిన గూగీ పుస్తకాలు నాలుగింటిలో రెండు (డెవిల్ ఆన్ ది క్రాస్, డిటెయిన్డ్ – జైలు డైరీ) ఆయన జైలులో ఉండగా రాసినవే. వీటిలో గికుయులో తొలి ఆధునిక నవలగా పేరు పొందిన డెవిల్ ఆన్ ది క్రాస్ ను జైలులో తనకు ఇచ్చే టాయిలెట్ పేపర్ మీద రహస్యంగా రాశారు. కాగా తెలుగు అనువాదాల్లో మూడు ఇక్కడి జైళ్లలోనే, రెండు హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో, ఒకటి నాగపూర్ జైలులో జరగడం విశేషం.

అప్పటికి దశాబ్దానికి పైగా గూగీ రచనలు తెలుగులోనూ, ఇంగ్లిష్‌లోనూ చదువుతూ, ఉత్తేజం పొందుతున్న ఆయన అభిమానులు, ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం (ఎఐపిఆర్ఎఫ్) 1996 ఫిబ్రవరి 16–19 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించిన 'జాతుల సమస్యపై అంతర్జాతీయ సదస్సు'లో ఆయన పాల్గొనాలని కోరుకున్నారు. వీసా సమస్యల వల్ల ఒకరోజు ఆలస్యంగా వచ్చినప్పటికీ ఆయన ఆ సదస్సులో నేషనాలిటీ క్వశ్చన్ ఇన్ ఆఫ్రికా, డికాలనైజింగ్ ది మీన్స్ ఆఫ్ ఇమాజినేషన్ అనే రెండు అద్భుతమైన ప్రసంగాలు చేశారు (అవి రెండూ ఆ తర్వాత ఎఐపిఆర్ఎఫ్ ప్రచురించిన 'సింఫనీ ఆఫ్ ఫ్రీడం' పుస్తకంలో ప్రచురణ అయ్యాయి). ఆ సదస్సు తర్వాత ఆయన, తన సహచరి జీరి తో సహా హైదరాబాద్ కు వచ్చారు. హైదరాబాద్ లో విప్లవ రచయితల సంఘం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొన్నారు. అప్పటికి సుప్రసిద్ధమైన హుస్నాబాద్ అమరవీరుల స్తూపాన్ని చూడడానికి వెళుతూ దారిలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉపన్యసించారు. హుస్నాబాద్ స్తూపం చూసి, 'మా దగ్గర జరిగిన ప్రజా ఉద్యమాలలో కూడ ఎందరో వీరయోధులు మరణించారు. వారిని తలచుకోవడానికి ఇలా స్మారకచిహ్నం నిర్మించుకునే అవకాశం కూడ మాకు దక్కలేదు' అన్నారు. కాని ఆయన అలా అన్న కొన్ని సంవత్సరాలకే హుస్నాబాద్ స్తూపాన్ని డైనమైట్లతో పేల్చి, కూల్చివేసిన రాజ్యం ఇక్కడ కూడ మరణించినవారిని తలచుకునే అవకాశం లేదని రుజువు చేసింది. ఆ తర్వాత తాను రాసిన 'విజార్డ్ ఆఫ్ ది క్రో' నవలలో విప్లవోద్యమాన్ని, అజ్ఞాత విప్లవకారులను, రాజ్య నిర్బంధాన్ని చిత్రించడానికి హైదరాబాద్, వరంగల్, హుస్నాబాద్ పర్యటనలలో తాను విన్నవీ చూసినవీ అనుభవించినవీ ఉపయోగపడ్డాయని, హైదరాబాద్ తన హృదయానికి చాల దగ్గరి నగరమని, 2008లో ఆయనను అర్వైన్ లో కలిసినప్పుడు నాతో అన్నారు.

ఢిల్లీ సదస్సుకు తనను ఆహ్వానించినవారిలో ఒకరైన జి.ఎన్ సాయిబాబా నాగపూర్ జైలులో తన పుస్తకాన్ని తెలుగు చేశారని విన్నప్పుడు ఆయన సంతోషించి ముందుమాట కూడ రాశారు. ఇరవై రెండేళ్ల తర్వాత మళ్లీ భారత పర్యటనకు వచ్చినప్పుడు, కిక్కిరిసిన కార్యక్రమం ఉండి కూడ, ఈ సభకు రాగలరా అని అడగగానే హైదరాబాద్‌కు, సాయిబాబా అనువాదం చేసిన పుస్తకావిష్కరణకు రావడం తనకు సంతోషమని, జైల్లో సాయిబాబాను కలవడం సాధ్యమైతే నాగపూర్ కూడ వెళతానని యువకుడిలాగ ఉత్సాహపడిన ఎనభై ఏళ్ల మహా రచయిత గూగీకి తెలుగునేల స్వాగతం.

■ ఎన్. వేణుగోపాల్

(నేడు 'యుద్ధకాలంలో స్వప్నాలు' ఆవిష్కరణ)



వైభవంగా కైలాసగిరి ప్రదక్షిణ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17: మహాశివరాత్రి వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. గంగాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబదేవి ఉత్సవమూర్తులకు అలంకార మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించాక చప్పరాలపై కైలాసగిరి ప్రదక్షిణకు తీసుకెళ్లారు. పట్టణంలోని భేరివారి మండపం వద్ద భేరికులస్థులు ఇచ్చిన నాగవల్లిని అమ్మవారికి ధరింపజేసి పూజలు చేశారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై, అమ్మవారు సింహవాహనంపై పురవీధుల్లో ఊరేగారు.



తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వరుని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ శనివారం రాత్రి దర్శించుకున్నారు.



అనంతపురం జిల్లా హిందూపురం బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన వార్షికోత్సవంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు పాల్గొన్నారు. విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు.

ఫాతిమాను విడిపించాలని.. లోక్ అదాలత్‌లో పిటిషన్

చీరాల: పొట్టకూటి కోసం ఖతర్ వెళ్లి అక్కడ ఏజెంట్ చేతిలో బందీ అయిన ప్రకాశం జిల్లా వేటపాలెం మండలం వినాయకపురానికి చెందిన ఫాతిమాను విడిపించాలని కోరుతూ ఆమె కుటుంబ సభ్యులు శనివారం లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి కృష్ణన్‌కుట్టికి పిటిషన్ అందజేశారు.

'బొమ్మరిల్లు' రాజారావు అరెస్ట్



మచిలీపట్నం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బొమ్మరిల్లు విల్లాస్ అధినేత రాయల రాజారావు(రాజా)ను సీఐడీ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఆయనకు కృష్ణా జిల్లా మచిలీపట్నం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సీఐడీ పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడికి చెందిన రాజారావు మరికొంతమంది డైరెక్టర్లతో కలిసి బొమ్మరిల్లు విల్లాస్ పేరుతో రియల్ ఎస్టేట్, చిట్స్, సేవింగ్స్ తదితర పథకాల పేరిట ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిపాజిట్లు సేకరించారు. విశాఖపట్నం ప్రధాన కార్యాలయం కాగా, ఆదిలాబాద్, విజయనగరం, శ్రీకాకుళం, టెక్కలి, హైదరాబాద్, మచిలీపట్నంలలో బ్రాంచీలు తెరిచారు. 2014 జనవరిలో మచిలీపట్నం బ్రాంచి బోర్డు తిప్పేయడంతో ఏజెంట్లు స్థానిక చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. ఈ ఏరియాలో దాదాపు కోటీ 50 లక్షల వసూలు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు రాజారావును మాత్రం అరెస్టు చేయలేదు. దీంతో ఏజెంట్లు, డిపాజిట్‌దారులు ఆందోళనలు చేపట్టారు. దీంతో ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో రాజాను విజయవాడ సీఐడీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగప్రసాద్ బృందం అరెస్ట్‌చేసి మచిలీపట్నం జిల్లా కోర్టుకు హాజరుపరిచారు. న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో బందరు తహసీల్దారు నారదముని ఎదుట సరెండర్ చేయగా 14 రోజుల పాటు రిమాండ్ విధించి సబ్‌జైలుకు తరలించారు. రాజాను బందరుకు తీసుకువచ్చారన్న విషయం తెలుసుకున్న ఏజెంట్లు, డిపాజిట్ దారులు తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని ఆందోళన నిర్వహించారు.

▸▸ పారిశ్రామికవేత్తలకు..

ఎర్ర తివాచీ



ఈ నెల 24 నుంచి పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు

▸▸ **భాగస్వామ్య సదస్సుకు విశాఖ సర్వసన్నద్ధం**

▸▸ **సీఎం, మంత్రుల ప్రచారంతో తరలిరానున్న కంపెనీలు**

అమరావతి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన జరిగాక ముచ్చటగా మూడో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు నిర్వహణకు విశాఖ మహా నగరం సన్నద్ధమవుతోంది. ఈ నెల 24 నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సును విజయవంతంగా నిర్విహించేందుకు వీలుగా విశాఖలో ఆదివారం ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు నేతృత్వంలో సన్నాహక సమావేశం జరగనుంది. సదస్సులో పాల్గొనేందుకు అంగీకరించిన పలు దేశాల వాణిజ్య శాఖల మంత్రులు, పరిశ్రమల గురించి ఈ సమావేశంలో సమీక్షిస్తారు. 2016 జనవరిలో నిర్వహించిన సదస్సులో 4,65,000 కోట్ల రూపాయల మేర అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు లేవు. తాత్కాలిక సచివాలయమూ సిద్ధం కాలేదు. సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను హైదరాబాద్ నుంచే చేయాల్సి వచ్చింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆశించినట్లుగా రూ.4,65,000 కోట్ల మేర పెట్టుబడి ఒప్పందాలను చేసుకోగలిగింది. రెండో ఏడాది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు ఉత్సాహం చూపాయి. ఏకంగా రూ.10,00,000 కోట్ల మేర పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. మొదటి, రెండో దశ పెట్టుబడి ఒప్పందాలు కార్యరూపం దాల్చుతున్నాయి. మొదటి రెండు సదస్సులను నిర్వహించిన అనుభవంతో మూడో ఏడాది కూడా విశాఖలోనే సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు పారిశ్రామికవేత్తలను, పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ స్విట్జర్లాండ్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, సింగపూర్, దుబాయ్ దేశాల్లో పర్యటించారు. ఐటీశాఖ మంత్రి లోకేశ్ దావోస్, అమెరికాల్లో పర్యటించారు. పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథరెడ్డి జర్మనీ, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించారు. ఈ పర్యటనలు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ఈ దఫా నిర్వహించే సదస్సులో పాల్గొనేందుకు పలు దేశ విదేశీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రపంచ బ్యాంకు ఇస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌లో ఏపీ నంబర్‌వన్ స్థానంలో నిలవడం, పారిశ్రామిక అనుకూల వాతావరణం నెలకొనడంతో పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొస్తున్నాయి. సీఐఐ ఆధ్వర్యంలో ఈ నెల 24న విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో ఉదయం పది గంటలకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రఖ్యాత కంపెనీల సీఈవోలతో ద్వైపాక్షిక, బృంద సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మూడో రోజు ప్రముఖ కంపెనీలతో సీఎం చంద్రబాబు ద్వైపాక్షి సమావేశాలు నిర్వహిస్తారు.

ప్రత్యేక ఆకర్షణగా కియ

24 నుంచి జరిగే సదస్సుకు దక్షిణ కొరియాకు చెందిన 'కియ' కార్ల కంపెనీ ప్రత్యేక ఆకర్షణ కానున్నది. భారీగా పెట్టుబడులు పెడుతున్న కియ.. అనంతపురం జిల్లాలో శరవేగంగా నిర్మాణ పనులు చేపడుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 22న కియ ప్లాంటు పనులను పరిశీలించనున్నారు. తమ కంపెనీ ఏర్పాటు విషయంలో ఏపీ పరిశ్రమల శాఖ ఉన్నతాధికార వర్గాలు అందించిన సహకారం గురించి దక్షిణ కొరియాలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కియ వివరించింది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆ కంపెనీలకు సూచిస్తోంది. కియ అనుబంధ సంస్థలు 18 వరకూ అనంతపురంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.



జనాద్రీయా ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ వేదిక

సౌదీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ దినోత్సవం

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో సౌదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న జనాద్రీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా భారతీయ ఎంబసీ ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రియాద్‌లోని ఏపీ ఎన్నార్టీ కో-ఆర్డినేటర్ అంథోని ఆంధ్రప్రదేశ్ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెట్టుబడి, పర్యాటక రంగంలో ఉన్న అవకాశాల గురించి సందర్శకులకు వివరించారు. సౌదీ అరేబియా రాజు సల్మాన్ గతవారం ప్రారంభించిన జనాద్రీయ ఉత్సవాలకు కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్ కూడా ప్రత్యేకంగా హాజరైన సంగతి తెలిసిందే. భారత్‌కు కేటాయించిన ప్రత్యేక స్థలంలో శనివారం ఆంధ్రప్రదేశ్ దినోత్సవాన్ని నిర్వహించారు. భారతీయ రాయబారి అహ్మద్ జావెద్ ఇతర సీనియర్ దౌత్యవేత్తలు, సౌదీ అరేబియా అధికారులు, ఆంధ్రపదేశ్ వేదికను సందర్శించి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యోగా గురువు మృతి!

నర్సీపట్నం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న యోగా గురువు విశాఖ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు... కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన వీరిశెట్టి వీరవెంకట సత్యనారాయణ(54) మూడు నెలలుగా ఆకివీడులో యోగా శిక్షణ ఇస్తూ పతంజలి యోగా కేంద్రంలో ఉంటున్నారు. శివరాత్రి రోజున నర్సీపట్నం శివార్లలోని పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆయన ఇక్కడకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ఆయన్ను ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టింది. సత్యనారాయణ తలపై నుంచి టైర్ వెళ్లడంతో మృతిచెంది ఉంటారని సీఐ అనుమానం వ్యక్తం చేశారు. ముక్కలైన తల భాగాలను పందులు పీక్కుని తినడం చూసిన కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి జేబులో లభించిన వివరాల ఆధారంగా రేణిగుంటలోని అతని కుమార్తెకు సమాచారం అందించారు.

కేన్సర్ చికిత్సకు స్క్రీనింగ్ డిజిటల్ వాహనం

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి):కేన్సర్ చికిత్సకు సంబంధించిన స్క్రీనింగ్ డిజిటల్ వాహనాన్ని దేశంలోనే తొలిసారిగా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేస్తున్నామని ఎంపీ మురళీమోహన్ తెలిపారు. తన ఎంపీ నిధుల నుంచి రూ.1.30 కోట్లతో సామాగ్రి కొనుగోలు చేయగా జీఎస్ఎల్ యాజమాన్యం సుమారు రూ.75 లక్షలతో వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వాహనంలోనే లేబొరేటరీ, డిజిటల్ సిస్టంలో ఎక్స్‌రే, కార్డియాలజీ, స్కానింగ్ సౌకర్యాలు ఉంటాయన్నారు. ఏ గ్రామానికైనా ఈ వాహనాన్ని తీసుకెళ్లి రోజుకు వంద మందికి పరీక్షలు చేయవచ్చన్నారు.

'ఒమర్' సుబ్రహ్మణ్యానికి బెయిలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఐఎస్ సానుభూతిపరుడనే ఆరోపణలపై హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన కొనకళ్ల సుబ్రహ్మణ్యం అలియాస్ ఒమర్ శనివారం బెయిలుపై విడుదలయ్యాడు. ఐఎస్ సానుభూతిపరుడిగా ఉంటూ దాడులకు కుట్ర పన్నుతున్నాడన్న ఆరోపణలపై పోలీసులు ఒమర్‌ను నిరుడు టోలిచౌకిలో అరెస్ట్ చేశారు.



మహావృక్షానికి నిప్పు.. లక్ష జరిమానా

ఎర్రావారిపాలెం(చిత్తూరు), ఫిబ్రవరి 17: మొక్కలను పెంచండి, చెట్లను కాపాడండి అని ప్రభుత్వాలు మొత్తుకుంటున్నాయి. అయితే, వాస్తు సెంటిమెంట్‌తో ఓ వ్యక్తి తన ఇంటికి ఈశాన్యంలో ఉన్న ఓ మహావృక్షానికి నిప్పుపెట్టి కూల్చేశాడు. ఐదు వందల ఏళ్లనాటి మహావృక్షానికి నిప్పు పెట్టి కాల్చి కూల్చివేసిన వ్యక్తిపై చిత్తూరులోని చింతగుంట గ్రామపంచాయతీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతనికి లక్ష రూపాయల జరిమానా విధించింది. చిత్తూరు జిల్లా ఎర్రావారిపాలెం మండలం చింతగుంట పంచాయతీ నాగినేనివారి పల్లెలో రోడ్డుపక్కనే రెండు మహావృక్షాలు ఉన్నాయి. వీటి వయసు దాదాపు 500 సంవత్సరాలు. ఈ చెట్లు రోడ్డు పక్కనే ఉండడం, అక్కడే బస్టాపు కూడా ఉండడంతో ఎంతో మంది ప్రయాణికులు ఈ చెట్ల నీడలో సేదతీరుతారు. ఎన్నో పక్షులకు ఈ చెట్లు ఆవాసాన్ని కల్పిస్తున్నాయి. ఈ వృక్షాలకు దగ్గరే ఇల్లు కట్టుకున్న మార్కొండయ్య అనే వ్యక్తి తన ఇంటికి ఈశాన్యంలో చెట్లు ఉండకూడదనుకుని వాటిని ఎలాగైనా కూల్చివేయాలనుకున్నాడు. ఎవరూ లేని సమయంలో చెట్టుచుట్టూ చెత్తవేసి, వాటిలో కొన్ని రసాయనాలు పోసి నిప్పు పెట్టాడు. వీటిలో ఓ చెట్టుకు పెద్ద తొర్ర ఉండడంతో చెట్టు కాలిపోయి మహావృక్షం కూలిపోయింది. ఈ సంఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు స్థానిక సర్పంచ్ లోకేశ్ సమక్షంలో పంచాయతీ పెట్టారు. వృక్షాన్ని కూల్చివేసిన మార్కొండయ్యకు రూ.లక్ష జరిమానా విధించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది.

నెల్లూరు బాబా

దోపిడీ వెనుక మహిళ?

▸▸ **ముందుగానే ఆశ్రమం నుంచి మాయం**

▸▸ **తడ దగ్గర అరెస్ట్ చేసినట్లు ప్రచారం**

▸▸ **ప్రముఖులకు ఆశ్రమంలో ఏకాంత సేవలు?**

▸▸ **ఒక మీడియా ప్రతినిధి పాత్రపై అనుమానం**

▸▸ **ఆశ్రమంలో పోలీసుల తనిఖీలు**



వాసవి

నెల్లూరు రూరల్ ఫిబ్రవరి 17: నెల్లూరు సుధాకర్ మహరాజ్ అనే బురిడీ బాబా దోపిడీ కేసులో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. బాబాకు సన్నిహితంగా మెలిగిన వాసవి అనే మహిళ కీలక పత్రాలను మాయం చేసినట్లు అనుమానిస్తున్నారు. ఆశ్రమానికి చెందిన నగదు, నగలు, విలువైన వస్తువులను ముందుగానే రహస్య ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. దోపిడీలో సూత్రధారి వాసవేనని పోలీసులు సందేహిస్తున్నారు. కానుకలు, నగదును సొంత ఖాతాలో జమ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆధ్యాత్మిక సదస్సుల పేరిట సుధాకర్.. వాసవితో సహజీవనం చేసేవారని ఆరోపణలున్నాయి. ఓ మాజీ మంత్రి, ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు, ఓ అదనపు ఎస్పీ, సినీ నిర్మాతలు తరచూ ఆశ్రమంలో ఏకాంత సేవలు పొందేవారని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో నెల్లూరుకు చెందిన ఓ మీడియా ప్రతినిధి కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యాయత్నం చేసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుధాకర్ మహరాజ్ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, వాసవిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. విదేశాలకు పారిపోవాలని చూస్తుండగా తడ దగ్గర అరెస్ట్ చేశారని చెబుతున్నారు. పోలీసులకు దాదాపు 170 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. తమ లెక్కల్లో రూ.2.50 కోట్లు భక్తులు మోసపోయినట్లు తెలుస్తోందని సీఐ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

బ్లాక్‌లో సర్వదర్శన టోకెన్ల అమ్మకం

తిరుమల, ఫిబ్రవరి 17: ధర్మ దర్శనానికీ ధర పెట్టారు. శ్రీవారి సర్వదర్శన టోకెన్లను బ్లాక్‌లో అమ్మేస్తున్నారు. సర్వదర్శనం (ఉచిత దర్శనం) క్యూలైన్‌లోకి ప్రవేశించే భక్తులు సర్వదర్శన కాంప్లెక్స్‌లోకి వెళ్లాలి. అక్కడ రాయితీ లడ్డూలతో కూడిన టోకెన్ తీసుకొనికంపార్టుమెంట్‌లోకి వెళ్లి, గేట్లు తెరిచాక క్యూలైన్‌లో ఆలయంలోకి వెళ్లాలి. దీనిని కొందరు దళారులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. సామాన్య భక్తుల్లా వీరు కాంప్లెక్స్‌లోకి వెళ్లి టోకెన్లు తీసుకుంటారు. తర్వాత నుంచి బయటకు వస్తారు. భక్తులకు స్పెషల్ దర్శనమని చెప్పి ఒక్కో టోకెన్‌ను రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తారు. శనివారం విజిలెన్స్ తనిఖీల్లో 13 మంది చెన్నై భక్తులను విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. తిరుపతి బాలాజీ ట్రావెల్స్ ద్వారా రూ.300 దర్శన టిక్కెట్ల కోసం చెన్నైకి చెందిన 13 మంది భక్తులు నగదు చెల్లించారు. దర్శన టిక్కెట్లను బుక్ చేయడం ఈ ట్రావెల్స్‌కు సాధ్యం కాలేదు. ఈ విషయం చెప్పకనే స్పెషల్ దర్శనం కల్పిస్తామని, ఒక్కొక్కరు రూ.700 ఇవ్వాలని ట్రావెల్స్‌కు చెందిన రాజా, మురుగనందన్ బేరం పెట్టారు. దీనికి ఆ భక్తులు అంగీకరించారు. కిషోర్ అనే దళారీ ద్వారా సర్వదర్శన టోకెన్లు తీసుకున్నారు. వీటితో 13 మంది భక్తులను దర్శనానికి లోపలకు పంపారు. అదే సమయంలో విజిలెన్సు అధికారులు మోసాన్ని గ్రహించి... రాజా, మురుగనందన్,కిషోర్‌లనుఅదుపులోకి తీసుకున్నారు.

ఆవుల దొంగలు అరెస్ట్

▸▸ **రెండు వాహనాలు స్వాధీనం**

అనంతపురం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా కేంద్రంలో సంచలనం రేకెత్తించిన ఆవుల అపహరణ యత్నం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కాగా, ఇదే ముఠాలోని మరో 14 మంది పరారీలో ఉన్నారు. అనంతపురం ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపిన వివరాలు.. గత నెల 26న అర్ధరాత్రి ఆవులు దొంగిలించేందుకు ఈ ముఠా ప్రయత్నం చేసి, వెంబడించిన పోలీసువాహనాన్ని ఢీకొట్టి, రాళ్లురువ్వి పరారైంది. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృందం దొంగలు వినియోగించిన వాహనం నెంబరు ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసింది. కర్ణాటక రాజధాని బెంగళూరు నగర శివారులోని ఇస్లాంపూర్‌కు చెందిన షేక్ అజ్జర్‌పాషా, టుముకూరుకు చెందిన సుల్తాన్‌ఖాన్, జహీద్‌పాషా నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేసి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి సేకరించిన సమాచారం మేరకు ఈ దొంగల ముఠాలో మొత్తం 17 మంది సభ్యులున్నట్టు గుర్తించారు. వీరందరిదీ హరియాణా. అయితే వీరిలో కొందరు బెంగళూరులో స్థిరపడ్డారు. ఈ ముఠా గత రెండేళ్లుగా ఆవుల దొంగతనాలకు పాల్పడుతోంది. అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు బళ్లారి, మదనపల్లి, చిత్తూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఆవులను దొంగిలించారు.

అక్కడ బీసీ.. ఇక్కడ ఓసీ

▸▸ **సాఫ్ట్‌వేరే కారణం.. ఇబ్బందుల్లో పొలనాటి వెలమలు**

కళింగపాలెం(ఆకివీడు రూరల్), ఫిబ్రవరి 17: పొలనాటి వెలమలకు పెద్ద సమస్య వచ్చి పడింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా నివసించే వీరిని ఆ ప్రాంతంలో బీసీగా పరిగణిస్తారు. మిగతా ప్రాంతాల్లో మాత్రం ఓసీగా చూస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఆయా ప్రాంతాల్లో స్థిరపడినవారు బీసీల నుంచి ఓసీలుగా మారుతున్నారు. మైగ్రేషన్ సర్టిఫికెట్ తెచ్చుకుంటే గతంలో చేతిరాతతో బీసీ-డీగా కుల ధ్రువీకరణపత్రం మంజూరు చేసేవారు. ఇప్పుడు చేతిరాతతో కుల ధ్రువీకరణ పత్రాలను అంగీకరించడం లేదు. కంప్యూటర్ ద్వారా వచ్చిన వాటినే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు మినహా మిగతా చోట్ల కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లో పొలనాటి వెలమలను ఓసీలుగా చూపిస్తుండటమే ఈ సమస్యకు కారణం. దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref.C1/38/18, తేది: 16.02.2018

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపడబడిన పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం **బెడదనూరు H/o ఆర్.గణపవరం** గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్ట పరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నం. జె-12011/ 74/2005-1ఎ1, తేది: 25.10.2005 ప్రకారం జారీ చేయబడినది. ఈ భూసేకరణ వలన సుమారు 181 కుటుంబాలు నిర్వాసితులగుదురు.

ఈ ప్రాజెక్ట్ వలన పైన పేర్కొన్న గ్రామం ముంపునకు గురిఅగుటవలన అందలి 181 కుటుంబాలు నిర్వాసితులగుతున్నారు.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధికల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకునిగా నియమించుచూ ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నం.1, ఇరిగేషన్-సి.ఎ.డి (పిడబ్ల్యుఆర్-ఆర్-ఎ-2) డిపార్టుమెంటు తేది: 02.01.2015 నందు ప్రకటించబడెను.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి ప్రత్యేక కలెక్టరు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్-15ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60(అరవది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: పశ్చిమగోదావరి మండలం: బుట్టాయిగూడెం గ్రామం: బెడదనూరు H/o ఆర్.గణపవరం

క్ర. సం.	సర్వే నం./ స.డి నం.	ప్లాట్ నం.	సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా	చెట్టు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	5	7	
1	576/2	1	గుడి	--	గుడి
2	576/2	2	మడకం సత్యనారాయణ తండ్రి రామన్న	మామిడి-2, బొప్పాయి-2 బత్తాయి-2, జామ-1 గులాబి-2, పనస-1 అరి-1, గానుగ-1, వేప-2	బంగాళా పెంకుటిల్లు ఎసి షీట్ పందిరి ఆర్ సిసి బాత్ రూమ్
3	576/2	3	కురసం వీరాస్వామి తండ్రి లక్ష్ముడు	మామిడి-2, కొబ్బరి-1 జామ-1, సపోట-1 వేప-1	ఎసి షీట్ ఇల్లు, వంట షెడ్
4	576/2	4	కురసం నాగేశ్వర రావు తండ్రి వీరాస్వామి	--	ఎసి షీట్ ఇల్లు
5	576/2	5	కణితి రాముడు తండ్రి వెంకప్ప	అరటి-1, మామిడి-1 కొబ్బరి-3	తాటాకు ఇల్లు, జి.ఐ.షీట్ బాత్రూమ్ తాటాకు పందిరి, తాటిఆకుల వంటపాక
6	576/2	6	సోయం చిన బుచ్చమ్మ భర్త రాముడు	మామిడి-3 కొబ్బరి-1 నిమ్మ-1	ఆర్‌సిసి పైకప్పు
7	576/2	7	సోయం బాబూరావు తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు బాత్రూమ్
8	576/2	8	సోయం శ్రీను తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు
9	576/2	9	కూరం ఆదిలక్ష్మీ భర్త రాముడు	కొబ్బరి-1, మామిడి-1 అరటి	తాటిఆకులు ఇల్లు, తాటి ఆకులు వంట పాక బాత్ రూమ్
10	576/2	10	పూనెం వెంకటేశ్వరరావు తండ్రి బొజ్జి	--	తాటాకుల పందిరి
11	576/2	11	కొర్సా కమలమ్మ భర్త శ్రీరాములు	వేప-2, జిల్లేడు-1 చింత-1, గానుగ-1	ఎసి.షీట్ ఇల్లు బాత్రూమ్
12	576/2	12	కొర్సా శ్రీను తండ్రి శ్రీరాములు	నేరేడు-1, మామిడి-3 జామ-2, జామూన్-1 సపోటా-1	ఎసి.షీట్ ఇల్లు
13	576/2	13	ఇరపా సావిత్రి భర్త ఊసారావు	గానుగ-2, వేప-1 సీతాఫలం-5 మామిడి-1	తాటాకుల ఇల్లు, తాటాకు పందిరి, తాటాకు గోడలతో కూడిన వంటపాక
14	576/2	14	కొర్స బాలకృష్ణ తండ్రి శ్రీరాముడు	మామిడి-2, పనస-1 బందారు-1,	ఆర్‌సిసి బిల్డింగ్, ఆర్‌సిసి స్థంబాలతో కూడిన ఎసి షీట్ పందిరి, బాత్‌రూమ్ వంట షెడ్
15	576/2	15	కొర్స వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్ముడు	తాడి-1	జిఐ షీట్ రూఫ్(బేరన్)
16	576/2	16	ఇరపా లక్ష్మణరావు తండ్రి రాముడు		జిఐ షీడ్ రూఫ్(బేరన్)
17	576/2	17	ఇరపా బోడియ్య తండ్రి దూలప్ప	గానుగ-1, నిమ్మ-1, సీతాఫలం-3, చింత-1 జామ-1, మామిడి-3	బంగాళా పెంకుటిల్లు, బాత్‌రూమ్, వంట పందిరి, తాటాకు పందిరి
18	576/2	18	కూరం ఆదిలక్ష్మీ భర్త సుబ్బారావు	కొబ్బరి-2, మామిడి-4 నిమ్మ-2, సీతాఫలం-2 వేప-1, మేడి-1, గానుగ-3	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి
19	576/2	18ఎ	సోయం బోడియ్య తండ్రి బోడియ్య	మామిడి-1, కొబ్బరి-1 సీతాఫలం-2, వేప-2 గానుగ-3, టేకు-7 ఉసిరి-1, సపోట-1	బంగాళా పెంకుటిల్లు, జిసి షీట్ బాత్రూమ్, 4 స్థంబాలతో కూడిన ఎసి షీట్ రూఫ్, ఎసి షీట్ వంట షెడ్
20	576/2	19	పూనెం రాజారావు తండ్రి బక్కయ్య	కొబ్బరి-1, మామిడి-1 జామ-1, బొప్పాయి-1, నేరేడు-2	తాటాకు ఇల్లు, తాటాకు వంటపాక, తాటాకు పందిరి, బాత్ రూమ్
21	576/2	19ఎ	కుర్సం నాగమ్మ భర్త సీతప్ప	వేప-1, సీతాఫలం-1 జామ-1, మునగ-1	బంగాళా పెంకుటిల్లు 4 స్థంబాలతో కూడిన ఎసి షీట్ పందిరి, బాత్‌రూమ్
22	576/2	20	కూరం సోమరాజు తండ్రి సీతయ్య	ఎసి షీట్ ఇల్లు	
23	576/2	21	కూరం ముత్తమ్మ భర్త పెద నర్సయ్య	గానుగ-1	ఆర్‌సిసి బిల్డింగ్, తాటాకు వంటపాక
24	576/2	22	కూరం దుర్గమ్మ భర్త దుర్గారావు	సీతాఫలం-4 కొబ్బరి-1 మామిడి-3	ఆర్‌సిసి బిల్డింగ్, బాత్ రూమ్, ఎసి షీట్ షెడ్, పశువుల షెడ్, వంట పాక నీళ్ళతొట్టె
25	576/2	23	కొర్సా దుర్గమ్మ భర్త పెద వెంకటేశ్వరరావు	ఉసిరి-1 బొప్పాయి-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ బాత్ రూమ్, ఎసి షీట్ పందిరి,తాటాకు పైకప్పుతో వంట షెడ్
26	576/2	24	కారం రాముడు తండ్రి కాముడు	మామిడి-3, జామ-2 సీతాఫలం-1, ఉసిరి-1 గానుగ-1	జిఐ షీట్ ఇల్లు, తాటాకు వంటపాక,ఆర్‌సిసి బాత్‌రూమ్
27	576/2	25	కారం శ్రీరాములు తండ్రి లక్ష్ముడు	మామిడి-1 కొబ్బరి-1 నేదేరు-10	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ బాత్ రూమ్, తాటాకు పందిరి, తాటాకు గోడలతో వంటపాక
28	576/2	26	కూరం రామారావు తండ్రి సోమన్న	కొబ్బరి-1 గానుగ-1	ఎసీ షీట్ ఇల్లు తాటాకు పందిరి, తాటాకు వంటపాక, ఎసి షీట్ బాత్ రూమ్
29	576/2	27	కూరం బేబి భర్త శ్రీను	సీతాఫలం-1 జామ-1	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ బాత్ రూమ్ ఎసి షీట్ వంట షెడ్
30	576/2	28	కూరం బేబి భర్త శ్రీను	--	ఎసి షీట్ ఇల్లు
31	576/2	29	కూరం బేబి భర్త శ్రీను	--	ఎసి షీట్ ఇల్లు తాటాకు షెడ్
32	576/2	30	పూనెం వెంకటేశ్వరరావు తండ్రి బుజ్జి	మామిడి-3 నిమ్మ-2 జామ-2 వేప-1	బంగాళా పెంకుటిల్లు సిసి ఫ్లోరింగ్‌తో కూడిన జిఐ షీట్ వరండా, తాటాకు పందిరి ఎసి షీట్ బాత్‌రూమ్
33	576/2	31	రామాలయం	--	రామాలయం
34	576/2	32	ఇరపా చెల్లాయమ్మ భర్త నాగేశ్వరరావు	మామిడి-1	ఆర్ సిసి బిల్డింగ్ ఆర్ సిసి బాత్‌రూమ్
35	576/2	33	కురసం శేఖర్ తండ్రి కన్నయ్య	--	ఎసి షీట్ ఇల్లు, ఇనుప గేటు
36	576/2	34	కురసం కన్నయ్య తండ్రి వీరాస్వామి	కొబ్బరి-1, బత్తాయి-1	బంగాళా పెంకుటిల్లు, ఎసిషీట్ పందిరి, బాత్‌రూమ్, ఎసిసీట్ షెడ్-2,తాటాకు పందిరి, తాటాకు వంటపాక
37	576/2	35	కూరం అదెమ్మ భర్త భీముడు	నిమ్మ-1, జాం-1, మామిడి-10, టేకు-11, నేరేడు-1	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి బాత్ రూమ్
38	576/2	36	కూరం చంద్రరావు తండ్రి పెద ఎర్రప్ప	మామిడి-3,బొప్పయి-1, సీతాఫలం-3, జామ-1, వేప-1, గానుగ-1	ఆర్ సిసి ఇల్లు ఎసిషీట్ షెడ్ (ఫస్ట్ ఫ్లోర్)
39	576/2	37	సరియం ముత్తమ్మ భర్త వెంకటేశ్వర రావు	నిమ్మ-1, జామ-1, సీతాఫలం-1, కొబ్బరి-1, మామిడి-1, గానుగ-1	ఎసిషీట్ ఇల్లు
40	576/2	38	బరగడ వెంకటేశ్వరరావు తండ్రి కన్నయ్య	కొబ్బరి-1, జామ-2, సీతాఫలం-1, రామాఫలం-1, సపోట-1, గానుగ-1, నేరేడు-1	బంగాళా పెంకుటిల్లు ఎసిషీట్ రూఫ్, ఆర్ సిసి బాత్ రూమ్, తాటాకు పందిరి, ప్రహరి గోడ, ఐరన్ గేటు
41	576/2	39	కూరం లక్ష్ముడు తండ్రి ఎర్రప్ప	--	బంగాళా పెంకుటిల్లు బాత్ రూమ్, తాటాకు పందిరి
42	576/2	40	కూరం రాజేష్ తండ్రి నాగేశ్వరరావు	కొబ్బరి-1, జామ-1, మామిడి-10, సీతాఫలం-1, బొప్పాయి-1, నేరేడు-1	ఆర్ సిసి బిల్డింగ్, ఆర్ సిసి బాత్ రూమ్, ఎసి షీట్ పందిరి
43	576/2	41	ఇరపా కన్నయ్య తండ్రి రాముడు	బొప్పాయి-1 మామిడి-1, సపోట-1, వేప-1, గానుగ-2	ఎసిషీట్ ఇల్లు, తాటాకు వంటపాక, బాత్ రూమ్
44	576/2	42	కురసం రమాదేవి భర్త లక్ష్మణరావు	బొప్పాయి-2, బాదం-1	తాటాకు ఇల్లు, బాత్ రూమ్
45	576/2	43	ఇరపా కన్నయ్య తండ్రి రాముడు	--	తాటాకు ఇల్లు, బాత్ రూమ్
46	576/2	44	కూరం చిరంజీవి తండ్రి పెద బోడియ్య	కొబ్బరి-1	తాటాకు ఇల్లు, ఎసిషీట్ బాత్ రూమ్
47	576/2	45	కారం గంగులు తండ్రి కాముడు	జామ-1, సీతాఫలం-2, కొబ్బరి-1, మామిడి-1, గానుగ-1	ఎసిషీట్ ఇల్లు
48	576/2	46	కారం రాధ భర్త భీముడు	గులాబి-5, లిల్లీ-2, వేప-1	తాటాకు ఇల్లు, బాత్ రూమ్
49	576/2	47	కూరం గంగమ్మ భర్త పుల్లారావు	మామిడి-1, కొబ్బరి-2	ఆర్ సిసి బిల్డింగ్ తాటాకు పందిరి, తాటాకు వంటపాక ప్రహరి గోడ, ఐరన్ గేటు
50	576/2	48	కాకి దుర్గారావు తండ్రి రాఘువులు	జామూన్-3, అరటి-2, జామ-2, నిమ్మ-1, మామిడి-2, వేప-1	ఆర్ సిసి బిల్డింగ్ వంటపాక
51	576/2	49	పాయం సంకురుడు తండ్రి కృష్ణమూర్తి	జామా-1,మామిడి-1, పనస-1, సీతాఫలం-2 కనకాంబరం-10	తాటాకు ఇల్లు, ఎసి.షీట్ బాత్రూమ్, తాటాకు పందిరి
52	576/2	50	కూరం చినభీముడు తండ్రి బొర్రప్ప	కొబ్బరి-2, జామ-1 జామూన్-1, మామిడి-1 బొప్పాయి-1, సపోట-1, గానుగ-1, వేప-1, నేరేడు-1	ఆర్.సిసి బిల్డింగ్, తాటాకుల పందిరి, తాటి ఆకుల వంటపాక
53	576/2	51	కూరం చిన బోడియ్య	కొబ్బరి-1, మామిడి-5, బొప్పాయి-1	తాటిఆకుల పైకప్పు
54	576/2	52	సరియం సంకురమ్మ భర్త నాగేశ్వర రావు	నిమ్మ-2, జామ-3, కొబ్బరి-2, జామూన్-1, మామిడి-2, వేప-2, నేరేడు-1	ఆర్.సి.సి బిల్డింగ్, ఆర్.సి.సి. బాత్రూమ్, తాటాకు షెడ్, తాటాకు వంటపాక
55	576/2	53	కణితి చెల్లమ్మ భర్త నాగేశ్వర రావు	జామ-1, సీతాఫలం-4, కొబ్బరి-1, వేప-1, బొప్పాయి-1	ఆర్ సిసి ఇల్లు ఎసి. షీట్ బాత్రూమ్ తాటాకు షెడ్
56	576/2	54	కణితి భీముడు తండ్రి లక్ష్ముడు	మునగ-1, నిమ్మ-1, కొబ్బరి-1, సీతాఫలం-1, మామిడి-2, జామ-2, ఎర్రచందనం-2, వేప-1	తాటిఆకుల పైకప్పు వంట షెడ్
57	576/2	55	కూరం రమేష్ తండ్రి ఎర్రప్ప	జామ-1, అనాస-4, మామిడి-2, సీతాఫలం-1, కొబ్బరి-2	తాటి ఆకుల పైకప్పు బ్లూ షీట్
58	576/2	56	కూరం రాంబాబు తండ్రి బుచ్చన్న	జామూన్-1, సీతాఫలం-1, నిమ్మ-1, నేరేడు-1	ఎసి.షీట్ ఇల్లు, ఆర్.సిసి. బాత్రూమ్
59	576/2	57	కూరం గంగాధర రావు తండ్రి బుచ్చన్న	నిమ్మ-1, జామూన్-1	పూర్తి కాని బిల్డింగ్
60	576/2	58	కూరం రాజన్న భర్త బుచ్చన్న	అరటి-3, పనస-1, మామిడి-3	ఆర్.సి.సి. పైకప్పు బాత్రూమ్-1 తాటాకుల షెడ్-1
61	576/2	59	కలుం ముత్తమ్మ భర్త నాగేశ్వర రావు	మామిడి-4, కొబ్బరి-1, దానిమ్మ-2, నిమ్మ-1, సీతాఫలం-6, జామ-5, వేప-1, తాడి-1, గానుగ-1	ఎసి.షీట్ ఇల్లు, తాటి ఆకుల వంట షెడ్, జిఐ షీట్, బాత్రూమ్
62	576/2	60	కారం సోమరాజు తండ్రి గంగులు	సీతాఫలం-1, మామిడి-2, నిమ్మ-1, జమాయిల్-1, వేప-1,	ఆర్.సి.సి. బిల్డింగ్ బాత్‌రూమ్
63	576/2	61	కలుము వెంకన్న బాబు తండ్రి గంగరాజు	టేకు-1, పచ్చఆరి-1	ఎసి.షీట్ రూఫ్
64	576/2	62	కలుము లక్ష్మి భర్త గంగరాజు	నేరేడు-1, టేకు-1	ఆర్.సి.సి. బిల్డింగ్ ఎసి. షీట్‌షెడ్, ఆర్.సి.సి. స్థంబాలు-6, పశువుల పాక
65	576/2	63	పాయం దుర్గారావు తండ్రి ముత్యాలరావు	జామాయిల్-1	ఎసి.షీట్ ఇల్లు
66	576/2	64	పాయం వెంకమ్మ భర్త లక్ష్ముడు	--	ఎసి.షీట్ పైకప్పు
67	576/2	65	పాయం వెంకమ్మ భర్త లక్ష్ముడు	--	ఆర్.సి.సి బిల్డింగ్ తాటాకుల షెడ్ బాత్రూమ్
68	576/2	66	కణితి కన్నమ్మ భర్త గంగులు	నిమ్మ-1, దానిమ్మ-1, కొబ్బరి-3, గానుగ-1, వేప-1	ఆర్.సి.సి. బిల్డింగ్ ఎ.సి.సి. షీట్ షెడ్ తాటాకుల వంటపాక
69	576/2	67	కణితి శ్రీరామ మూర్తి తండ్రి గంగరాజు	అరటి-1, జామ-1, గానుగ-1, నేరేడు-1	స్థంబాలతో కూడిన ఎసి.షీట్ పైకప్పు
70	576/2	68	కాకి నాగదివ్య తండ్రి గంగరాజు	కొబ్బరి-1	తాటి ఆకుల ఇల్లు తాటాకుల షెడ్ B/u షీట్ టాయిలెట్
71	576/2	69	పాయం ముత్యాలరావు తండ్రి బక్క లక్ష్ముడు	బొప్పాయి-1, సీతాఫలం-1	ఆర్.సి.సి.బిల్డింగ్ జిఐ షీట్ బాత్రూమ్ తాటాకు షెడ్
72	576/2	70	కట్టం బోడియ్య తండ్రి బొండు	సీతాఫలం-2, జామ-2	తాటి ఆకుల పాక
73	576/2	71	కట్టం బోడియ్య తండ్రి బొండు	మామిడి-1, అరటి-6, కొబ్బరి-1, జామ-1, నిమ్మ-1, సీతాఫలం-2, ద్రాక్ష-1, అరి-1	ఎసి.షీట్ ఇల్లు బాత్రూమ్
74	576/2	72	కూరం బుజ్జి తండ్రి గంగరాజు	మామిడి-1 శీతాఫలం-2 సపోట-1, ఆరటి-2 బొప్పాయి-1, గానుగ-1	ఆర్.సి.సి. బిల్డింగ్ ఎసి షెడ్ ఎసి.షీట్ బాత్రూమ్ తాటి ఆకులషెడ్
75	576/2	73	పాయం శ్రీను తండ్రి ముత్యాలరావు	మునగ-1 జామ-1 మామిడి-1 శీతాఫలం-2 బొప్పాయి-1	జి.ఐ.షీట్ ఇల్లు B/u షీట్ పైకప్పు బాత్రూమ్
76	576/2	74	పాయం దుర్గమ్మ భర్త రాజులు	శీతాఫలం-2 బొప్పాయి-2	ఎసి.షీట్ ఇల్లు
77	576/2	75	పాయం దుర్గమ్మ భర్త రాజులు	మునగ-1 కొబ్బరి-2 అరటి-7	ఆర్.సి.సి. బిల్డింగ్ బాత్రూమ్ పశువులపాక
78	576/2	76	కణితి ప్రతాప్ కుమార్ తండ్రి వీరభద్రరావు	మామిడి-2 నిమ్మ-2 జామ-2 తాడి-6	ఎసి.షీట్ షెడ్ B/u షీట్ బాత్రూమ్
79	576/2	77	కారం మల్లేశ్వరరావు తండ్రి రాయుడు	--	తాటిఆకుల పాక
80	576/2	78	కణితి బుచ్చిరాజు తండ్రి గంగరాజు	జామ-1, మామిడి-2 వేప-2, తాడి-2	ఆర్.సి.సి. పైకప్పు బాత్రూమ్ తాటిఆకుల పాక
81	576/2	79	కణితి వెంకటేశ్వరరావు తండ్రి నాగులు	ఆరటి-2, మామిడి-2 జామ-2, బొప్పాయి-2 ఉసిరి-2, నారింజ-2 వేప-1, ఉసిరి-2	తాటి ఆకుల ఇల్లు B/u షీట్ బాత్రూమ్
82	576/2	80	కణితి దుర్గారావు తండ్రి వెంకప్ప	కొబ్బరి-1, మామిడి-2 కనకాంబరం-2 గులాబి-2	తాటి ఆకుల ఇల్లు B/u షీట్ బాత్రూమ్
83	576/2	81	కణితి వెంకప్ప తండ్రి బుచ్చన్న	వేప-1, జామ-1 మామిడి-3, కొబ్బరి-1 బంతిపువ్వు-2 సీతాఫలం-1, గులాబి-1	తాటి ఆకుల ఇల్లు B/u షీట్ బాత్‌రూమ్ వంట పాక
84	576/2	82	కణితి వసంతరావు తండ్రి వెంకప్ప	మామిడి-4 నిమ్మ-3 జామ-2 ఆరటి-1 గులాబి-4 నందివర్ధనం-2	ఆర్.సి.సి. బిల్డింగ్ ఫ్లోరింగుతో కూడిన ఎసి.షీట్ తాటాకు షెడ్, తాటాకు వంటపాక, ఎ.సి. షీట్ బాత్రూమ్
85	576/2	83	కణితి ముత్యాలరావు తండ్రి వెంకప్ప	ఆరటి-8, మామిడి-1 మునగ-1 సీతాఫలం-1, బొప్పాయి-1 గులాబి-3 కనకాంబరం-2 మల్లెచెట్టు-1	తాటాకు ఇల్లు తాటాకుషెడ్
86	576/2	84	కట్టం రాముడు తండ్రి బోడియ్య	జామ-2, మునగ-2 పనస-1, కమలాఫలం-1 గులాబి-3 కనకాంబరం-4 మామిడి-2, ఉసిరి-1 వేప-1, నేరేడు-1	ఆర్.సిసి పైకప్పు తాటాకు వంటపాక ఎసిసి షీట్ బాత్ రూమ్
87	576/2	85	కుంజా ముత్యాలరావు తండ్రి పాపారావు	సీతాఫలం. మామిడి-3 బొప్పాయి-1 గులాబి-2 మల్లెచెట్టు-1, నేరేడు-1	తాటాకు పాక బ్లూ షీట్‌తో కూడిన బాత్ రూమ్ తాటాకు షెడ్
88	576/2	86	కొర్సం జయరాజు తండ్రి సహదేవుడు	గులాబి-5 కలబంద-2	ఎసి షీట్ ఇల్లు, ఎసి షీట్ షెడ్, ఫ్లోరింగుతో కూడిన ఎసి షీట్ షెడ్, ఎసి షీట్ బాత్ రూమ్, ఆర్.సిసి. స్థంబాలు-3
89	576/2	87	కొర్సా వెంకటేశ్వరరావు తండ్రి వెంకప్ప	--	పూర్తి కాని తాటాకు ఇల్లు
90	576/2	88	కూరం కాంతమ్మ భర్త శ్రీరాములు	సీతాఫలం-4 నేరేడు-1 ఆరటి-1, మామిడి-2 పనస-1, బొప్పాయి-1 జామ-1, కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు ఎసి షీట్ పందిరి తాటాకుల వంట షెడ్
91	576/2	89	ఇరపా బుల్లెమ్మ భర్త ఊసారావు	టేకు-1, కొబ్బరి-2 మామిడి-1,జామ-2 సీతాఫలం-2 దానిమ్మ-1	తాటాకుల ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్, గోడలు లేనితాటాకుల ఇల్లు
92	576/2	90	కూరం లక్ష్ముడు తండ్రి బోడియ్య	బత్తాయి-1, మామిడి-2 మునగ-1	ఆర్ సిసి బిల్డింగ్,ఎసి షీట్ పందిరి, గోడలు లేని ఎసి షీట్ వంట షెడ్
93	576/2	91	కూరం పెంటయ్య తండ్రి పెద్దప్ప	వేప-1, మామిడి-4 జామ-2, కొబ్బరి-2	ఆర్ సిసి బిల్డింగ్ జిఐ షీట్ బాత్ రూమ్
94	576/2	92	కూరం ముత్యాలరావు తండ్రి సింగప్ప	బత్తాయి-1, జామ-3 పనస-1, మామిడి-7 నిమ్మ-2 సీతాఫలం-1 కొబ్బరి-2	ఆర్ సిసి బిల్డింగ్, గోడలు లేని తాటాకు పందిరి
95	576/2	93	కూరం రాజమ్మ భర్త మునియ్య	నిమ్మ-1 కొబ్బరి-1	ఎసి షీట్ ఇల్లు బాత్ రూమ్
96	576/2	94	కురసం సంకురు తండ్రి వెంకన్న	నేరేడు-1, సీతాఫలం-1 జామ-1, బొప్పాయి-2 మామిడి-6	ఆర్ సిసి ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్ తాటాకుల ఇల్లు
97	576/2	95	కురసం లక్ష్మణరావు తండ్రి వెంకన్న	నేరేడు-1, సీతాఫలం-12 గానుగ-1, కొబ్బరి-2 మామిడి-3, రామాఫలం-1 జామ-2 బాదం-1	ఎసి షీట్ ఇల్లు, తాటాకుల ఇల్లు, తాటాకు షెడ్
98	576/2	96	సరియం రాజమ్మ తండ్రి లక్ష్ముడు	వేప-6 సీతాఫలం-2 కొబ్బరి-2	తాటాకుల ఇల్లు, ఎసి షీట్ బాత్ రూమ్, ఎసి షీట్ షెడ్
99	576/2	97	కూరం పెద బోడియ్య తండ్రి బొర్రయ్య	వేప-1, నేరేడు-1 జామ-1, సీతాఫలం-1 రామాఫలం-1, కొబ్బరి-1 మామిడి-1	తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ (నిర్మాణంలో) ఉంది తాటాకు పందిరి
100	576/2	98	కూరం రమేష్ తండ్రి నాగేశ్వరావు	--	ఎసి షీట్ షెడ్ ఎసి షీట్ పైకప్పు
101	576/2	99	కూరం నాగేశ్వరరావు తండ్రి ఎర్రయ్య	--	ఆర్ సిసి ఇల్లు
102	576/2	100	కూరం జయ భర్త వసంతరావు	-	ఆర్ సిసి ఇల్లు, ఎసి షీట్ బాత్ రూమ్, నుయ్యి
103	576/2	101	బరగడ కన్నయ్య తండ్రి లక్ష్ముడు	వేప-1 గానుగ-2 కొబ్బరి-2	గోడలు లేని తాటాకుల ఇల్లు, బాత్ రూమ్
104	576/2	102	కారం గంగమ్మ భర్త కన్నయ్య	జామాయిల్-2 గానుగ-2 చింత-2, నేరేడు-2 తడ-2, అరటి-1 ఖర్జూరం-1 సీతాఫలం-6,మామిడి-8 కొబ్బరి-2, జామ-3 మునగ-1, పనస-1 అరెంజ్-2	ఎసి షీట్ ఇల్లు ఆర్.సిసి.బాత్ రూమ్, ఎసి షీట్ పందిరి,తాటాకు గోడల వంట షెడ్
105	576/2	103	అంగన్‌వాడీ కేంద్రము	--	అంగన్ వాడీ కేంద్రము
106	576/2	104	కూరం చిన రామారావు తండ్రి బోడయ్య	సీతాఫలం-1	ఆర్ సిసి బిల్డింగ్, ఆర్ సిసి బాత్ రూమ్, తాటాకుల ఇల్లు
107	576/2	105	కూరం శ్రీను తండ్రి నరసింహులు	జామ-2 మామిడి-1	ఎసి షీట్ ఇల్లు, ఎసి షీట్ బాత్ రూమ్, వంట షెడ్
108	576/2	106	పడకం మహాలక్ష్మీ భర్త బుచ్చియ్య	జామ-1 వేప-1	తాటాకుల ఇల్లు, వంటపాక
109	576/2	107	కూరం దుర్గారావు తండ్రి వెంకన్న	బందారు-1 నేరేడు-1, కొబ్బరి-8 పనస-4, సపోట-1 మామిడి-6, అరెంజ్-2 బొప్పాయి-3, సీతాఫలం-2	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకుల షెడ్, ఆర్ సిసి బాత్ రూమ్, తాటాకుల ఇల్లు
110	576/2	108	మాణికల గనిరాజు తండ్రి రామన్న	రావి-1, సీతాఫలం-4 మామిడి-1, నిమ్మ-1	బంగాళా పెంకుటిల్లు, ఆర్ సిసి బాత్ రూమ్, తాటాకు షెడ్
111	576/2	109	కురసం కృష్ణమూర్తి తండ్రి లక్ష్మణరావు	గానుగ-1 వేప-1, కొబ్బరి-2 సీతాఫలం-2 మామిడి-1, నిమ్మ-1	తాటాకు ఇల్లు-2, ఎసి షీట్ బాత్ రూమ్, తాటాకు షెడ్, బోరు
112	576/2	110	ఇరపా దుర్గారావు దూలప్ప	వేప-1, నేరేడు-1 కొబ్బరి-1 మామిడి-6, జామ-2 సీతాఫలం-2, పనస-2	ఆర్ సిసి ఇల్లు, తాటాకు షెడ్ తాటాకు ఇల్లు ఆర్ సిసి బాత్ రూమ్ నీళ్ళతొట్టె
113	576/2	111	మడకం మల్లేశ్వరరావు తండ్రి రాముడు	రేగు-1 నిమ్మ-1, జామ-1	తాటాకు ఇల్లు జిఐ షీట్ బాత్రూమ్
114	576/2	112	మడకం మల్లేశ్వరరావు తండ్రి రాముడు	--	ఎసి షీట్ ఇల్లు తాటాకు షెడ్ తాటాకు పందిరి
115	576/2	113	కూరం సూర్యారావు తండ్రి వీరప్ప	టేకు-1, వేప-1, దానిమ్మ-2, మామిడి-3, కొబ్బరి-3, సపోట-1, ఆరెంజ్-1, జామ-1, బొప్పాయి-1	ఆర్.సి.సి. బిల్డింగ్, తాటాకు పాక, జిఐ షీట్, బాత్రూమ్
116	576/2	114	మాణికల వెంకట దుర్గారావు తండ్రి గనిరాజు	మామిడి-2, సీతాఫలం-2, మునగ-2, నేరేడు-1	తాటాకు ఇల్లు,తాటాకు పాక, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్రూమ్
117	576/2	115	మాణికల రామారావు తండ్రి గనిరాజు	మామిడి-6, సీతాఫలం-3, రావి-1 వేప-1	ఆర్‌సిసి బిల్డింగ్ ఎసి షీట్ వరండా, జిఐ షీట్ బాత్ రూమ్
118	576/2	116	మాణికల సత్యనారాయణ తండ్రి గనిరాజు	సీతాఫలం-5	తాటాకు ఇల్లు, తాటాకు వంట షెడ్, జిఐ షీట్ బాత్ రూం
119	576/2	117	మాణికల వీర్రాజు తండ్రి సుబ్బారావు	జామాయిల్-1, బందారు-2 సీతాఫలం-30, నిమ్మ-2, జామ-3	ఎసి షీట్ షెడ్, తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
120	576/2	118	కుంజం వెంకమ్మ భర్త వెంకటేశ్వరరావు (లేటు)	జామాయిల్-1 వేప-1, గానుగ-1, మామిడి-4, జామ-1, నిమ్మ-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
121	576/2	119	కూరం దుర్గారావు భర్త దుర్గారావు	ఆరి-1, వేప-1 మామిడి-2, జామ-1 మేడి-1, గులాబి-1 కలబంద-2,మల్లెచెట్టు-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి జిఐ షీట్ బాత్ రూమ్
122	576/2	120	కూరం ముత్యాలు తండ్రి పాట్టియ్య	సీతాఫలం-7 కొబ్బరి-2 మామిడి-4 ఖర్జూరం-1 జామ-1 బంతిచెట్టు-1 గులాబి-2	ఆర్‌సిసి బిల్డింగ్, ఎసి షీట్ వరండా, తాటాకుల ఇల్లు, తాటాకుల షెడ్, జిఐ షీట్ బాత్ రూమ్
123	576/2	121	మాణికల వెంకటలక్ష్మి భర్త దుర్గారావు	వేప-1 గానుగ-2 టేకు-7, బందారు-1 జామూన్-1 సీతాఫలం-8 జామ-3, మామిడి-15 కొబ్బరి-2, నిమ్మ-2 ఆరెంజ్-2	తాటాకుల ఇల్లు తాటాకుల పందిరి ఆర్‌సిసి బాత్ రూమ్
124	576/2	122	మాణికల వెంకటేశ్వరరావు తండ్రి దుర్గారావు	నేరేడు-1, జామ-1 సీతాఫలం-13 జామూన్-1, మామిడి-6 కొబ్బరి-5, నిమ్మ-5	ఎసి షీట్ ఇల్లు
125	576/2	123	పైదా సూర్యలక్ష్మి భర్త కన్నపరాజు	నేరేడు-1, మామిడి-5 జామూన్-2 మునగ-1, సీతాఫలం-1 గులాబి-2	ఆర్‌సిసి బిల్డింగ్, జిఐ షీట్ బాత్ రూమ్
126	576/2	124	మోతుకూరి శ్యామలరావు (షాపు)	-	తాటాకు పాక బడ్డీ కొట్టు
127	576/2	125	పూనెం బాబూరావు తండ్రి బొజ్జి	ఎర్రచందనం-1 గానుగ-1, అరటి-5 పనస-1, మామిడి-7 కొబ్బరి-4, మల్లెచెట్టు-1 బొప్పాయి-2, సీతాఫలం-2 గులాబి-2, అనాస-2 జామ-1	ఆర్‌సిసి బిల్డింగ్ తాటాకు పాక ఆర్‌సిసి బాత్ రూమ్
128	576/2	126	సోయం దుర్గారావు తండ్రి సింగరాజు	వేప-1 బందారు-1, మామిడి-3 జామ-2, కొబ్బరి-3	ఆర్‌సిసి పై కప్పు
129	576/2	127	సోయం సింగరాజు తండ్రి ఎర్రప్ప	వేప-1, బందారు-1 మామిడి-4, జామ-1 పనస-1, సీతాఫలం-5 సపోట-1, నిమ్మ-1 కొబ్బరి-1 మల్లెచెట్టు-2	ఎసి షీట్ షెడ్డు, తాటాకుల ఇల్లు
130	576/2	128	సోయం సింగరాజు తండ్రి ఎర్రప్ప	టమాటా-1 వంగచెట్టు-1	-
131	576/2	129	సోయం గంగాదేవి భర్త ఎర్రయ్య	జామ-3, నిమ్మ-1 అరటి-3, మామిడి-3 గ్రీన్ లీఫ్-1, మల్లెచెట్టు-2 గులాబి-3, కలబంద-2	తాటాకుల ఇల్లు, తాటాకుల పందిరి
132	576/2	130	సోయం బజారమ్మ భర్త దుర్గారావు	జామాయిల్-2 మామిడి-2 కొబ్బరి-1, జామ-2	ఆర్‌సిసి ఇల్లు, తాటాకుల ఇల్లు
133	576/2	131	సోయం లక్ష్మణరావు తండ్రి దుర్గారావు	టేకు-6, వేప-1, అరటి-4, కొబ్బరి-3, నిమ్మ-1, సీతాఫలం-4, మల్లెచెట్లు-3,మందారం-1, నందివర్ధనం-3	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకు వంట షెడ్, జిఐ షీట్ బాత్రూమ్
134	576/2	132	నాగు సత్యన్నారాయణ తండ్రి నరసయ్య	వేప-1, జామ-2, నేరేడు-1,మామిడి-2, జామూన్-1, నిమ్మ-1	ఎసి షీట్ షెడ్
135	576/2	133	కురసం బోడమ్మ భర్త రాముడు	గానుగ-2, సీతాఫలం-7, మామిడి-7,జామ-2, కొబ్బరి-1, పనస-1, బొప్పాయి-1,జామూన్-1, మల్లెచెట్లు-2, మందారం-3	ఆర్ సిసి ఇల్లు, తాటాకు పాక జిఐ షీట్ బాత్ రూమ్ ఎసి షీట్ వరండా
136	576/2	134	కూరం శ్రీను తండ్రి రామారావు	నేరేడు-1, కొబ్బరి-2, జామూన్-1	ఎసి షీట్ పైకప్పు
137	576/2	135	మాణికల రామారావు తండ్రి సుబ్బారావు	సీతాఫలం-1, జామ-2, బొప్పాయి-1, నంది వర్ధనం-2	తాటాకుల ఇల్లు-1
138	576/2	136	మాణికల సుబ్బారావు తండ్రి రామారావు	సీతాఫలం-3, నిమ్మ-1, మామిడి-1, జామ-1	ఎసి షీట్ ఇల్లు, తాటాకుల పాక, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
139	576/2	137	కూరం సంకురమ్మ భర్త రాముడు	గానుగ-1, వేప-1, మామిడి-10, కొబ్బరి-2, నిమ్మ-2, మందారం-1, కలబంద-1, సీతాఫలం-1	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకు పాక, జిఐ షీట్ బాత్ రూమ్
140	576/2	138	బల్లే రవికుమార్ తండ్రి సత్యనారాయణ	సీతాఫలం-1, పనస-1, జామ-2, మునగ-1, మల్లెచెట్లు-1,బాదం-1	ఎసి షీట్ షెడ్, ఎసి షీట్ పైకప్పు
141	576/2	139	ఇరపా దుర్గమ్మ భర్త సత్యనారాయణ	మామిడి-1, జామ-1, సీతాఫలం-1	బంగాళా పెంకుటిల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
142	576/2	140	పూరం రజని భర్త జగ్గారావు	సపోట-1	తాటాకు పాక
143	576/2	141	కుంజ పోతురాజు తండ్రి లక్ష్మణుడు	గులాబి-1	ఎసి షీట్ షెడ్
144	576/2	142	పూరం పార్వతి భర్త రాంబాబు	జామాయిల్-8, బంతిచెట్టు-10, నందివర్ధనం-5	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
145	576/2	143	ఇరపా లక్ష్మణరావు తండ్రి రాముడు	వేప-3, గానుగ-1, ఎర్ర చందనం-4, ఇరుగుడు చేవ-1	ఎసి షీట్ ఇల్లు, నీళ్ళ తొట్టె
146	576/2	144	ఇరపా లక్ష్మణరావు తండ్రి రాముడు	మామిడి-10, జామ-8, సీతాఫలం-4, నిమ్మ-1, ద్రాక్ష-1, కొబ్బరి-1, కనకాంబరం-3, నందివర్ధనం-5	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకు వంట షెడ్, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
147	576/2	145	పాయం దుర్గారావు తండ్రి కృష్ణమూర్తి	నిమ్మ-1, నందివర్ధనం-4, బంతిచెట్టు-2, జామ-1, సీతాఫలం-1, గులాబి-4, కలబంద-10	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
148	576/2	146	కూరం శింగరాజు తండ్రి బోడయ్య	కనకాంబరం-2, గులాబి-2, నందివర్ధనం-4	తాటాకు ఇల్లు
149	576/2	147	కూరం సూరమ్మ భర్త బోడియ్య	కనకాంబరం-4, గులాబి-1, నందివర్ధనం-4	తాటాకు ఇల్లు
150	576/2	148	ఇరపా వెంకన్న తండ్రి రాముడు	బంతిచెట్టు-4, కనకాంబరం-2	తాటాకు ఇల్లు
151	576/2	149	చర్చి	--	చర్చి
152	576/2	150	కారం ముత్యాలరావు తండ్రి లక్ష్మణుడు	బొప్పాయి-2, గులాబి-5	ఎసి షీట్ ఇల్లు
153	576/2	151	పూరేటి పెద సోమయ్య తండ్రి చిన సుబ్బయ్య	గులాబి-2	తాటాకు ఇల్లు
154	576/2	152	కూరం నరసింహులు తండ్రి బోడియ్య	మామిడి-1, వేప-1, మల్లెచెట్లు-2, గులాబి-4, కనకాంబరం-4, జామ-2,బంతిచెట్టు-6, కలబంద-6	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
155	576/2	153	కూరం సోమరాజు తండ్రి రామారావు	వేప-2, సీతాఫలం-5, మామిడి-3, మల్లెచెట్టు-3, జామ-2, లిల్లీ-1,బంతిచెట్లు-5, నందివర్ధనం-5	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
156	576/2	154	మడకం లక్ష్ముడు తండ్రి రామారావు	బందారు-1, మామిడి-2, జామ-1, సీతాఫలం-2, గులాబి-4,కనకాంబరం -7, బంతిచెట్లు-2, మల్లెచెట్టు-3, నంది వర్ధనం2, అనాస-3	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
157	576/2	155	ఆర్‌సిఎమ్ పి స్కూల్	-	ఆర్‌సిఎమ్‌పి స్కూల్
158	576/2	156	ఆర్‌సిఎమ్ పి స్కూల్	జామ-1	ఆర్‌సిఎమ్‌పి స్కూల్
159	576/2	157	కురసం సంకురు తండ్రి వెంకన్న	నేరేడు-1, వేప-1 మామిడి-1, బొప్పాయి-3,జామ-1	ఎసి షీట్ పైకప్పు బాత్ రూమ్
160	576/2	158	కురసం బుల్లెమ్మ భర్త లక్ష్మణరావు	బొప్పాయి-1	తాటాకు ఇల్లు
161	576/2	159	కురసం శ్రీరామ మూర్తి తండ్రి వెంకన్న	ఆరి-1, గానుగ-1, సీతాఫలం-1, మల్లెచెట్టు-3 కనకాంబరం-3 రేగు-1, మందారం-1, మామిడి-2	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకు పందిరి, తాటాకు వంటషెడ్, జిఐ షీట్ బాత్‌రూమ్
162	576/2	160	మడకం గోపిరాజు తండ్రి పుల్లారావు	-	ఎసి షీట్ పైకప్పు
163	576/2	161	మడకం పుల్లారావు తండ్రి వెంకట రాముడు	గానుగ-1,నేరేడు-1, టేకు-2,తడ-1, ఆరి-1, నిమ్మ -2, అరటి-1, జామ-2, మామిడి-3, సీతాఫలం-2 చింత-1, కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు, తాటాకు పందిరి తాటాకు షెడ్ బాత్ రూమ్
164	576/2	162	కారం ముత్యాలరావు తండ్రి లక్ష్ముడు	వేప-1,మామిడి -4, సీతాఫలం-10 ఖర్జూరం-1, చామంతి -5, కొబ్బరి-1	బంగాళా పెంకుటిల్లు, తాటాకు వంట పాక, జిఐ షీట్ బాత్ రూమ్
165	576/2	163	మాణికల సుబ్బారావు తండ్రి రామన్న	వేప-1, సీతాఫలం -10, మామిడి-10 పనస-3, చింత-2 నిమ్మ-2	తాటాకు ఇల్లు, తాటాకు పందిరి
166	576/2	164	కూరం రాఘువులు తండ్రి నరసింహులు	గానుగ-1,వేప-1 నేరేడు-1, జామ-1 మామిడి-4	తాటాకు ఇల్లు, తాటాకు వంట షెడ్, ఆర్‌సిసి బాత్ రూమ్
167	576/2	165	కొర్సా వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్ముడు	-	ఎసి షీట్ పైకప్పు
168	576/2	166	కొర్సా నవీన్ కుమార్ తండ్రి వెంకటేశ్వరరావు	వేప-3	తాటాకు ఇల్లు, జిఐ షీట్ బాత్ రూమ్
169	576/2	167	కూరం సింగరాజు తండ్రి నరసింహులు	వేప-1,నిమ్మ-3, అరటి-7, మందారం-1 పనస-2, మునగ-1, జామ-4, సీతాఫలం-3, కొబ్బరి-3 మామిడి-2, గులాబి-3	ఎసి షీట్ పైకప్పు తాటాకు ఇల్లు, తాటాకు పందిరి
170	576/2	168	కూరం ముత్యాలమ్మ భర్త శ్రీరాములు	సింధుగ-1, వేప-1, మామిడి-3, జామ-3	తాటాకు ఇల్లు
171	576/2	169	కురసం చిట్టెమ్మ భర్త రాముడు	గానుగ-1,జామ-2, నిమ్మ-1, బొప్పాయి-1 సీతాఫలం-4, మామిడి-1	తాటాకు ఇల్లు
172	576/2	170	ఇరపా బుల్లెమ్మ భర్త సత్యనారాయణ	సీతాఫలం-3, మామిడి-2	ఎసి షీట్ షెడ్, తాటాకు పందిరి, జిఐషీట్ బాత్‌రూమ్
173	576/2	171	సున్నం శ్రీను తండ్రి రాజు	మామిడి-8, జామ-3, సీతాఫలం-3, బొప్పాయి-1 నిమ్మ-1, కలబంద -1, చామంతి-4 కనకాంబరం-4 కొబ్బరి-1	ఆర్ సిసి బిల్డింగ్, తాటాకు పాక, తాటాకు పందిరి, జిఐ షీట్ బాత్ రూమ్
174	576/2	172	కట్టం వీర్రాజు తండ్రి బొడియ్య	వేప-1, మామిడి-7, జామ-4,	ఎసి షీట్ పైకప్పు వంటపాక

(మిగతా 13వ పేజీలో)

■ సండే సెలబ్రిటీ

రాశీ ఖన్నా...
సెట్స్‌లో ఫ్రెండ్లీగా ఉంటారు.
సినిమాల్లో బబ్లీగా ఉంటారు.
వ్యక్తిగతంగా చాలా పాజిటివ్‌గా ఉంటారు.
ఇప్పుడు 'తొలిప్రేమ' సక్సెస్‌మీదున్నారు.
ఇలా.. 'నవ్య' పాఠకులకు ఈ వారం
అందుబాటులోకి వచ్చారు.



అవన్నీ స్టుపిడ్ రూమర్స్



రైట్ టైమ్‌లో రైట్ సక్సెస్ పడితే ఆ ఆనందమే వేరబ్బా.. అని అనుకుంటున్నారా?

హా.. అవునండీ. సినిమా కథను నమ్మి చేశాను. కానీ కేరక్టర్ జనాల్లోకి వెళ్లింది. మరీ ముఖ్యంగా ఫిమేల్ ఫ్యాన్స్‌కి చేరువైంది. చాలా మంది కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు తెరమీద తమని తాము పోల్చుకుని చూసుకుంటున్నారు. ఎందుకంటే ఆ డ్రెస్సింగ్, ఆలోచనలు.. అవన్నీ వాళ్లకు బాగా రిలేటెడ్‌గా ఉన్నాయి. 'మేం వరుణ్ కోసం సినిమా చూడాలనుకున్నాం. కానీ మేం 'వర్ష' (తొలిప్రేమలో రాశీ పాత్ర పేరు) కోసం రిపీటెడ్‌గా సినిమా చూస్తున్నాం' అని ఒకమ్మాయి ట్వీట్ చేసింది. ఆ మాటను నేను మర్చిపోలేను. ఈ సినిమాతో ట్విట్టర్‌లో చాలా విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిందనే విషయం కూడా అర్థమైంది.

ఇందులో గుండ్రటి కళ్లజోడుతో ఆకట్టుకున్నారు. నిజ జీవితంలోనూ మీకు కళ్లజోడు ఉండేదా?

ఉందండీ. నేను చిన్నప్పటి నుంచి విపరీతంగా చదివేదాన్ని. దాంతో నాకు చదువుకునే రోజుల్లోనే స్పెక్ట్స్ వచ్చేశాయి. షార్ట్ సైట్ అన్నమాట. తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు కళ్లజోడు పెట్టుకుని స్కూలుకు వెళ్లేదాన్ని. ఇప్పుడు కూడా చదువుకునేటప్పుడు పెట్టుకుంటా.

ఐఏయస్ కావాలనుకున్నారట కదా?

అవునండీ. మనం ఒకటి అనుకుంటే భగవంతుడు ఇంకొకటి అనుకుంటాడు అని అంటే అది ఇదేనేమో... ఐఏయస్ కావాల్సినదాన్ని యాక్సిడెంటల్‌గా నటినయ్యా. ఒకరోజు ఓ మాల్‌లో ఫ్రెండ్స్‌తో కూర్చుని పిజ్జా తింటున్నాను. అక్కడ ఒకబ్బాయి నా దగ్గరకు వచ్చి 'సదనా' మ్యాగజైన్ కవర్‌పేజ్ మీద ఫోటో వేసుకుంటానని అడిగారు. సరేనన్నా. మేగజైన్‌లో కవర్ ఫోటో ప్రచురించారు. ఆ తర్వాత ఒకదాని తర్వాత ఒకటి వరుసగా యాడ్స్ రాసాగాయి. ఆ తర్వాత 'మద్రాస్ కేఫ్' సినిమా వచ్చింది. ఇక మీకు తెలిసిందే.

ఐఏయస్‌కి ఏ సబ్జెక్టులు ప్రిపేర్ అవుదామనుకున్నారు?

నేను డిగ్రీలో బీఏ ఇంగ్లిష్ ఆనర్స్ చదివా. సో ఒక సబ్జెక్ట్‌గా ఇంగ్లిష్ ఫిక్స్. రెండో సబ్జెక్ట్ కోసం మాస్టర్స్‌లో సైకాలజీ చదవాలనుకున్నా. అప్లై కూడా చేశా. అంతలో సినిమా షూటింగ్స్ మొదలు కావడంతో చదువు అటకెక్కేసింది. కాలేజీలో చదవలేదు కానీ వ్యక్తిగతంగా సైకాలజీ పుస్తకాలను విపరీతంగా చదువుతుంటా.

ఎదుటివారి మనసులను చదివేయగలరన్నమాట?

(నవ్వుతూ).. హా.. అవును.

మానసికంగా మీరు ఎంత దృఢంగా ఉంటారు?

నేను గట్టిదాన్నే. (నవ్వుతూ) స్పిరిచ్యువల్ పర్సన్‌ని. జీవితంలో ప్రతి చిన్న విషయాన్నీ బ్యాలన్స్ చేయడం చాలా బాగా తెలుసు. నా భావోద్వేగాలతో ఎవరూ అంత తేలిగ్గా ఆడుకోలేరు.

ఇంత స్ట్రాంగ్‌గా ఉండటం ఎప్పటి నుంచి అలవాటైంది?

నా స్కూలు రోజుల నుంచి అలవాటైంది. మా అమ్మమ్మ చాలా స్ట్రాంగ్ పర్సన్. దేనికీ అంత తేలిగ్గా తొణికేరకం కాదు. ఆమె రామాయణం, భారతం చాలా బాగా చదివింది. నాక్కూడా చిన్నప్పటి నుంచి అవి నేర్పిస్తూ ఉండేది. ఆ కథలు విని నేను ఇన్స్పయిర్ అవుతూ ఉండేదాన్ని. నా కళ్ల ముందు ఆ కేరక్టర్లన్నీ తిరుగుతూ ఉండేవంటే నమ్మండి. వాటన్నిటినీ తెలుసుకున్నాక జీవితం అంటే తాత్కాలికం.. దీనికోసమో.. అర్రులు చాచడం వ్యర్థం అని బోధపడింది. అంత తెలిసిన తర్వాత స్ట్రాంగ్ కాక మరేమవుతాం!

చిన్నప్పుడు బాల సాహిత్యం చదివేవారా?

నాకు మైథలజికల్ బుక్స్ చాలా ఇష్టం. మైథాలజీ, హిస్టరీ, సైకాలజీ పుస్తకాలు ఇప్పటికీ నా దగ్గర చాలా భద్రంగా ఉంటాయి.

మైథలాజికల్‌గా ఏ పాత్రకి ఎక్కువగా కనెక్ట్ అవుతారు?

సీత, ద్రౌపది పాత్రలకు చాలా కనెక్ట్ అయ్యాను. ఆ రెండింటినీ భిన్నమైన దృక్కోణం నుంచి చూస్తాను. గ్రీక్ మైథాలజీ కూడా చాలా ఇష్టం.

అది ఎలా అలవాటైంది?

కాలేజీలో అలవాటైంది. గ్రీక్ మైథాలజీలోనూ మన పాత్రల్ని పోలిన పాత్రలే ఉంటాయి. అయితే అందులో పురుషులకే ప్రాధాన్యం ఎక్కువ. మహిళల పాత్రలు చాలా తక్కువ. అక్కడి సాహిత్యం చదివేటప్పుడు అమ్మాయా? అబ్బాయా? అని ఎప్పుడూ ఆలోచించలేదు. జస్ట్... నాకు ఆ థాట్ ప్రాసెస్ చాలా ఇష్టం.

హిస్టారికల్ పాత్రల్లో ఏది ఇష్టపడతారు?

ఝాన్సీ లక్ష్మీభాయ్ పాత్ర చాలా ఇష్టం. ఆమె సింగిల్ మదర్‌గా ఎంత కష్టపడిందో నాకు తెలుసు. మోస్ట్ ఇన్స్పయిరింగ్ కేరక్టర్.

మీ దినచర్య అంతా క్రమశిక్షణాభరితమేనా?

(నవ్వేస్తూ) హా.. హా.. అంటే ఉండాలి కదండీ. రోజూ ఉదయం ఆరు గంటలకు నిద్రలేస్తాను. సాయంత్రం ఆరింటి వరకు అక్కడే ఉంటా. ఇంతకు ముందు రోజుకు రెండుసార్లు జిమ్‌కి వెళ్లేదాన్ని. ఇప్పుడు మాత్రం సాయంత్రం ఆరు తర్వాత గంటన్నర సేపు జిమ్‌లో గడుపుతున్నా. అక్కడి నుంచి ఇంటికి వస్తే ఇక ప్రపంచంతో పని ఉండదు. అప్పుడప్పుడూ ఫ్రెండ్స్‌తో గడుపుతా. నా దృష్టిలో ఈ ప్రపంచంలో నా స్వర్గం నా ఇల్లే.

ఇంటిని అంతగా ప్రేమించే మీరు ఢిల్లీ ఇంటిని మిస్ అవుతున్నారా?

లేదండీ. హైదరాబాద్ ఇంటిని మరింతగా ప్రేమిస్తున్నా. ఎందుకంటే నేను యాక్ట్రస్‌గా ఎదిగింది ఇక్కడ. అభిమానుల్ని సంపాదించుకుంది ఇక్కడ. వాళ్ల ఆదరణతో మరిన్ని సినిమాలు చేసింది ఇక్కడ. ఆ డబ్బుతో ఇల్లు కొన్నదీ ఇక్కడే. సో నాకు హైదరాబాద్ ఇంటితోనే అటాచ్‌మెంట్ ఎక్కువ. ఢిల్లీలో ఇప్పటికీ బంధువులు, స్నేహితులు ఉన్నారు. అయినా రెండు రోజులు అక్కడుంటే ఇప్పుడు హైదరాబాద్ మీద బెంగ వచ్చేస్తుంది.



ఢిల్లీ ఇంటిని ఖాళీ చేసినప్పుడు జాగ్రత్తగా ప్యాక్ చేసుకున్న వస్తువులేంటి?

పుస్తకాల్ని.. దగ్గరుండి ప్యాక్ చేయించా. ఇప్పుడు కూడా మా ఇంట్లో దాదాపు 200కి పైగా పుస్తకాలున్నాయి. ఏమాత్రం సమయం దొరికినా తప్పకుండా చదువుతా. అందులో ఉన్న కిక్ ఇంకెందులోనూ ఉండదు.

షాట్ గ్యాప్స్‌లో పుస్తకాలతో కనిపిస్తారన్నమాట?

ప్రస్తుతం తమిళ్ సినిమాల షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఆ భాష కొత్తగా ఉండటం వల్ల ఎక్కువ టైమ్ డైలాగుల మీదే పెడుతున్నా. అందువల్ల టైమ్ పెద్దగా ఉండటం లేదు. ఒకవేళ ఉంటే మాత్రం తప్పకుండా చదువుతా.

మీ లైబ్రరీలో ఏ కలెక్షన్ ఎక్కువ?

నాకు ఫిక్షన్, థ్రిల్లర్స్ చదవడం కూడా ఇష్టమే. అన్ని రకాల పుస్తకాలూ కొంటాను.

ఏ తరహా పుస్తకాలు మీదగ్గర ఎక్కువగా ఉంటాయి.

సైకలాజికల్, మైథాలజీ, స్పిరిచ్యువల్ బుక్స్ ఉంటాయి. నాకు స్టోరీస్, థ్రిల్లర్స్ చాలా ఇష్టం. పొలిటికల్ బుక్స్ కూడా చాలా ఇష్టం. నాకు పాలిటిక్స్ మీద ఎప్పుడూ ఇంట్రస్ట్ ఉంటుంది.

రాశీ.. సొసైటీకి సాయం చేస్తుంటారు. కానీ బయటకు చెప్పరని అంటారు. ఎంత నిజం?

నిజమే. ఎందుకంటే మా అమ్మ నాతో ఒక మాట చెబుతుంటారు. నువ్వు కుడి చేత్తో చేసే సాయం.. ఎడమ చేతికి కూడా తెలియకూడదని! అందుకే దాని గురించి మాట్లాడటం నాకు ఇష్టం ఉండదు.

'తొలిప్రేమ'కు ముందు కూడా మీరు ఇంత పెర్ఫార్మ్ చేయగలరని ఎవరూ నమ్మి ఉండరు. పైగా అప్పట్లో లావుగా ఉన్నారని కామెంట్స్ వచ్చాయి.. అలాంటి మానసిక ఒత్తిడిని ఎలా తట్టుకుంటారు?

నాకు నా మీద నమ్మకం ఎక్కువ. నేను ఏదైనా సులువుగా చేయగలననే నమ్మకం నాకు ఉండేది. మన మీద మనకు తప్పకుండా నమ్మకం ఉండాలి. నేను పెర్ఫార్మ్ చేయగలనని నాకు తెలుసు. సరైన టైమ్‌లో 'తొలిప్రేమ' రావడం నా అదృష్టం. నాకు తెలిసింది అంతా... జస్ట్ వర్క్ హార్డ్! అంతకు మించి నేను ఇంకేమీ చేయలేను. నా యాక్టింగ్ గురించి హార్ట్ వర్క్ చేస్తాను. మిగిలిందంతా నేను దేవుడికి వదిలేస్తాను.

గాసిప్స్‌ని ఎలా తీసుకుంటారు?

గాసిప్స్‌ని నేనెప్పుడూ చదవను. అందులో నిజం ఉన్నా, అబద్ధం ఉన్నా ప్రజలకు తెలుస్తుంది. ఇక నేను చదివి రియాక్ట్ ఎందుకు కావాలి?

మరి, దర్శకుడు అనిల్ రావిపూడితో వచ్చిన గాసిప్స్ గురించి?

అది చాలా చెత్త. నాకు దర్శకుడు అనిల్ రావిపూడి అంటే చాలా గౌరవం. 'రాజా ది గ్రేట్' సినిమాలోని పాటలో అతిథిగా కనిపించింది అనిల్ కోసమే కాదు, రవితేజగారి కోసం కూడా చేశాను. 'సుప్రీమ్' టైమ్‌లోనే అనిల్ తన తర్వాత సినిమాలో నేను స్పెషల్ థింగ్ చేయాలని మాట తీసుకున్నారు. అలాగే నేనూ చేశాను. నిజంగా మా మధ్య ఏమైనా ఉండి రాస్తే.. ఓకే. కానీ ఏమీ లేకుండా రాయడం... స్టుపిడ్ రూమర్స్ అవన్నీ. ఇలాంటివి అమ్మ వరకు ఇప్పుడు తీసుకెళ్లడం లేదు. అసలు గాసిప్స్ గురించి మేం మాట్లాడటం లేదు. ఇంటికి వస్తే నేను హీరోయిన్‌ని కాదు. వాళ్లకి బిడ్డనే. తలకు అమ్మ నూనె పెడుతుంది. తల దువ్వుతుంది.

మీ మనసుకు నచ్చిన పాత్ర?

'సుప్రీమ్' సినిమాలో చేసిన బెల్లం శ్రీదేవి పాత్ర నాకు చాలా ఇష్టం. పోలీస్ కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. కానీ ఆ కాస్ట్యూమ్స్ నాకు చాలా బాగా సూట్ అయ్యాయి.

నాకు పాజిటివ్ విషయాల గురించి అంతగా తెలియదు. కాకపోతే బ్యాలన్స్‌గా ఉంటాను. నాలో ఆ లక్షణాన్ని బాగా ఇష్టపడతాను. నాలో నాకు ఇష్టం లేనివి... ఆ....ఆ...... తెలియదండీ. కొన్నిసార్లు నాకు కోపం వస్తుంటుంది. నా చుట్టూ ఉన్న కొందరు టైమ్‌కి వేల్యూ ఇవ్వకపోతే నాకు నచ్చదు. ఎందుకంటే నేను చాలా వేల్యూ ఇస్తాను. అలాంటప్పుడు వారిని చూస్తే కోపం వస్తుంది.

• డా. చల్లా భాగ్యలక్ష్మి
ఫొటోలు: ఎం.గోపీకృష్ణ

ఆ లెటర్ అమ్మ చేతిలో పెట్టా

❖ మీ దృష్టిలో ప్రేమంటే..?

ప్రేమంటే... ప్రేమ. అంతకన్నా మాటల్లో ఏం చెప్పగలం. ప్రేమను గురించి చెప్పడానికి 'ప్రేమ'ను మించిన పదం ఉందా? ఉంటే అది ఇంకా స్వచ్ఛమైనది అనే అర్థంలో ఉండాలి. నా దృష్టిలో ప్రేమంటే ప్రేమ. స్వచ్ఛమైన ప్రేమంటే చాలా నిజాయతీగల భావోద్వేగం అని అర్థం.

❖ మీరు అందుకున్న తొలి ప్రేమ లేఖ?

నేను స్కూల్లో ఉన్నప్పుడు నా సీనియర్ రాశారు. ఒక రోజా పువ్వు, ప్రేమ లేఖ తెచ్చిచ్చారు. నా దగ్గరకు వస్తున్నారని తెలిసి నేను పరుగులు తీశా. అయినా తరుముతూ వచ్చి లవ్ లెటర్ ఇచ్చేశారు. బేసిగ్గా నేను చాలా ఓల్డ్ స్కూల్ ఫాలో అవుతా. నాకు లవ్‌లెటర్స్ చాలా ఇష్టం. ఆ విషయం తనెలా తెలుసుకున్నాడో నాకు తెలియదు కానీ నాకు లవ్ లెటర్ రాశాడు. రాసినందుకు ఆనందంగా అనిపించింది. అది చాలా రొమాంటిక్ ఎక్స్ పీరియన్స్.

❖ ఆ లెటర్‌ని ఎవరికైనా చూపించారా?

ఆ.. వెంటనే ఇంటికెళ్లి మా అమ్మకు చూపించాను. నా దృష్టిలో ప్రతి తల్లి తన పిల్లలను అలాగే పెంచాలి. లవ్ లెటర్ రాగానే ఏ కూతురూ దాన్ని తల్లి నుంచి దాయకూడదు. తల్లికి నేరుగా చూపించగలగాలి. ఆ ధైర్యాన్ని తల్లే కూతురికి ఇవ్వాలి. ఆ విషయంలో నేను చాలా లక్కీ.

❖ ఫస్ట్ టైమ్ లవ్‌లెటర్ తీసుకురాగానే మీ అమ్మ ఎలా స్పందించారు?

'నీకు ఆ అబ్బాయి అంటే ఇష్టమేనా' అని అడిగారు. 'లేదు లేదు లేదు' అని చెప్పా. 'ఒకవేళ ఇష్టపడ్డా నో ప్రాబ్లమ్ చెప్పు..' అన్నారు. 'లేదమ్మా.. నా ధ్యాసంతా చదువుమీదే' అని చెప్పా. నిజంగానే నేను చాలా మంచి స్టూడెంట్‌ని. చదువు తప్ప ఇంకేమీ వద్దనుకునేదాన్ని. డిస్ట్రాక్షన్స్ ఇష్టపడేదాన్ని కాదు.

❖ మీకు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు.ప్రపోజల్స్ వస్తూనే ఉంటాయి. మీరు ఇంట్రస్టింగ్గా ప్రపోజ్ చేసిన ఫ్యాన్ ఎవరైనా ఉన్నారా?

ఒకబ్బాయి ఉన్నాడండి. నాకు అతని పేరు కూడా గుర్తులేదు. 'సుప్రీమ్'లో నా కేరక్టర్ పేరు బెల్లం శ్రీదేవి. నా ఫ్యాన్ ఆ సినిమా చూసొచ్చి 'నాకు బెల్లం శ్రీదేవి చాలా నచ్చింది. మీరు నిజంగా పోలీస్ అయితే జీవితాంతం నేను మీ జైల్లో ఖైదీగా ఉండటానికే ఇష్టపడతాను' అని కామెంట్ పెట్టాడు. ఆ మాటను నేను మర్చిపోలేకపోతున్నా. నా ఫ్రెండ్స్ తోనూ చాలా సార్లు ఆ మాట చెప్పాను.

■ పేరెంటచ్



వేరుగా ఉంటే... ఆదుకునేదెవరు?

కొంత మంది పిల్లల్లో 'ఒకరితో నాకేం పని' అనే ధోరణి కనబడుతుంటుంది. అలాంటి పిల్లలు ఎవరితోనూ పెద్దగా కలవరు. తానుండే వీధిలో గానీ, తన క్లాసు లేదా స్కూళ్లోగానీ ఎవరితోనూ సన్నిహితంగా ఉండరు. తల్లిదండ్రులో, బాబాయిలో, తోబుట్టువులో వీళ్లకు అవసరమైన సమస్తమూ సమకూర్చడం... ఏ విషయంలోనూ మరెవరి సాయం అడగాల్సిన అవసరమెప్పుడూ రాకపోవడం వంటివి వీళ్లలో ఈ తత్వం పాతుకుపోవడానికి కారణం. అయితే అయినవాళ్లు అన్నివేళల్లోనూ, అన్ని సార్లూ అందుబాటులో ఉంటారన్న గ్యారెంటీ ఏదీ లేదుకదా! అప్పుడు ఏంటి పరిస్థితి? దీనివల్ల చిన్న వయసులోనే ఏదో పెద్ద విపత్తు వచ్చి పడుతుందని కాదు గానీ, ఈ తత్వమే అలా పెరుగుతూ పోతే పెద్దయ్యాకయినా ఎప్పుడో ఒకప్పుడు అలాంటి విపత్తులేవో రావచ్చు. అప్పుడిక ఆదుకోవడానికి ఎవరూ ముందుకు రారు. ఎంత మంది కుటుంబ సభ్యులున్నా, బాగా సంపన్న కుటుంబమే అయినా అనుకోని రీతిలో కొన్నిసార్లు అన్నీ ప్రతికూల పరిస్థితులే ఎదురవుతాయి. మహా చిక్కుల్లో పడిపోయి దిక్కుతోచని పరిస్థితిలో పడిపోవచ్చు. అదే జరిగితే తన అభ్యర్థనను మన్నించి తనకు అండగా నిలబడటానికి ఎవరూ ముందుకు రారు.

బాగున్నప్పుడు ఎవరినీ పట్టించుకోకుండా తిరిగి, ఏదో బాధ వచ్చినప్పుడు తను చేసే ఆర్తనాదాలు ఎవరికీ వినిపించవు. ఎన్నడూ పలకరించనివాడు ఎవరికైనా పరాయి మనిషిలాగే అనిపిస్తాడు. తన వారిని ఆదుకునే సమయమే లేని ఈ రోజుల్లో పరాయి వాళ్లకోసం ఆలోచించడం అనేది చాలా దూరపు మాట. అందుకే "మా పిల్లాడు చాలా బుద్ధిమంతుడు. తన చదువేమో, తానేమో అంతే తప్ప ఎవరి జోలికీ పోడు" అంటూ ఏ తల్లిదండ్రులైనా గర్వపడితే, ఏదో ఒక దశలో అయిన వాళ్లందరికీ దూరంగా ఒక అనాథగా నిలిచే స్థితి ఎదురవుతుంది. అందుకే తమ పిల్లాడు తోటిపిల్లకు దూరంగా తిరగడాన్ని గొప్ప విషయంగా భావించకుండా, పెద్ద తప్పు జరిగిపోతోందనే విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే వారికి అంత మంచిది.

నానబెడితే సో బెటర్!



■ హెల్దీఫుడ్

బాదం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విషయం తెలిసిందే. కాకపోతే, ఎండువి తినాలా? నానపెట్టినవి తినాలా? అంటే... ఎవరికి తోచింది వారు చెబుతుంటారు. శాస్త్రీయంగా చూస్తే నానపెట్టినవే ఉత్తమమనే విషయం స్పష్టమవుతోంది.

ఏ పద్ధతిలో...

అరకప్పు నీళ్లల్లో పిడికెడు బాదం గింజలు వేసి 8 గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత వాటి మీద పొట్టు తొలగించి, వాటిని ప్లాస్టిక్ కంటేనర్‌లో నిలువ చేసుకోవాలి. ఇవి వారం రోజుల దాకా తాజాగానే ఉంటాయి. వీటివల్ల కలిగే ప్రయోజనాల్లో ప్రధానంగా......

- నానవేసిన బాదం గింజల్లోంచి విడుదలయ్యే ఎంజైములు జీర్ణశక్తిని పెంచుతాయి. ప్రత్యేకించి, వీటిలోని లిపేస్ ఎంజైములు, కొవ్వు సైతం జీర్ణమయ్యేలా చేస్తాయి.
- వీటిలోని పేరుకునే గుణం లేని మోనో-సాచురేటెడ్ ఫ్యాట్స్, తొందరగా కడుపునిండిన అనుభూతిని కలిగించి, తక్కువ తినేలా చేస్తాయి. పరోక్షంగా, చిరుతిండ్ల మీదికి మనసు పోకుండా కూడా చేస్తాయి.
- వీటిల్లో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డిఎల్) ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డిఎల్) ను పెంచే గుణాలున్నాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- నానవేసిన బాదం గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఒక ప్రధాన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే ఇ-విటమిన్, అకాల వృద్ధాప్యానికి దారి తీసే హానికారక ఫ్రీ ర్యాడికల్స్‌ను నియంత్రిస్తుంది.
- బాదంలోని బి-17 కేన్సర్‌తో పోరాడే శక్తినిస్తుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్‌కు కణుతుల పెరుగుదలను అడ్డుకునే శక్తి ఉంది.
- గ్లూకోజ్ నిలువల్ని నియంత్రించడం ద్వారా మధుమేహాన్ని, ఒత్తిళ్లను తగ్గించడం ద్వారా అధిక రక్తపోటును అదుపు చేసే అంశాలు బాదంలో సరిపడా ఉన్నాయి.
- నీటిలో నానవేసిన బాదం గింజల్లోని ఫోలిక్ యాసిడ్‌లో పుట్టుకతో వచ్చే కొన్ని రకాల లోపాలను నియంత్రించే శక్తి కూడా ఉంది.










శ్రియ

బాయ్‌ఫ్రెండ్ రిచ్చో... రిచ్!

బ్రిటన్ బేబీ, హాట్ స్టార్ అమీ జాక్సన్ ప్రేమలో పడ్డారని గుసగుస! ప్రేమలోంచి ఒక అడుగు ముందుకేసి లండన్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి జార్జ్ పనయివోటుతో డేటింగ్‌లోకి దిగారట! అట.. గుసగుస... ఏంటి? గుట్టు చప్పుడు వంటివి ఏం లేకుండా అతడితో కలిసి దిగిన ఫొటోలను అమీ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారు. నిజం చెప్పాలంటే... బ్రిటన్ బేబీకి స్నేహితులు, పార్టీలు ఎక్కువ. స్నేహితులలో కలిసి విదేశాలకు విహారహాత్రలకు వెళ్తుంటారు. అందరితో కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అందువల్ల మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. పదే పదే జార్జ్ పనయివోటుతో షికార్లుకు వెళ్తుండడం, ప్రేమికుల రోజును కూడా అతనితోనే జరుపుకోవడంతో జనాలకు అనుమానం వచ్చింది. కథేంటని ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. ఇద్దరూ ప్రేమలో ఉన్నారని! అమీ మంచి రిచ్ పార్టీని పట్టిందని లండన్‌లో లేడీస్ కామెంట్స్ చేస్తున్నారట! జార్జ్ ఎంత రిచ్ అంటే... అతడితో కలిసి అమీ ఎక్కడికైనా విహారయాత్రకు వెళ్లాలనుకుంటే హోటల్ బుకింగ్స్ గట్రా చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే... అతడికి యూరప్ అంతా లగ్జరీ హోటల్స్ ఉన్నాయి మరి!!



టి ఫర్ ట్విట్టర్! టి ఫర్ ట్రెండ్ సెట్టర్స్! టి ఫర్ తెలుగు హీరోస్!

అవును... తెలుగు హీరోల్లో కొందరు ట్విట్టర్‌లో నయా ట్రెండ్ సెట్ చేస్తున్నారు. నయా సినిమాలు, తమ మనసులో భావాలు... ట్విట్టర్‌లోని అభిమానులతో పంచుకోవడానికి మన హీరోలు ఎప్పుడూ సిద్ధమే. కానీ, ఇంకొకరిని ఫాలో కావడం మాత్రం కలే! వెరీ వెరీ స్పెషల్‌గా ట్విట్టర్ ఎకౌంట్స్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నారు. వెరీ వెరీ స్పెషల్ పర్సన్స్‌ని మాత్రమే ఫాలో అవుతున్నారు! వాళ్ళంటే ఎందుకంత స్పెషలో మరి!!

ట్రెండ్ సెట్టర్స్!

...నాట్ ఫాలోయర్స్



మోదీ అనుచరుడు

నాగార్జున
@iamnagarjuna
1 FOLLOWING 4.91M FOLLOWERS

అవునండీ... అక్కినేని నాగార్జున మనదేశ ప్రధాని నరేంద్రమోదీ అనుచరుడు! అయితే... ఆయన రాజకీయాల్లో అనుచరుడు కాదు. ట్విట్టర్‌లో మాత్రమే! ట్విట్టర్‌లో నాగార్జున ఫాలో అవుతున్న ఏకైక సెలబ్రిటీ మోదీ ఒక్కరే! చలనచిత్ర ప్రముఖులు, అభిమానులు, ప్రేక్షకులతో కలిపి సుమారు ఐదు లక్షలమంది నాగార్జునను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నారు. ఆయన మోదీని తప్ప ఎవర్నీ ఫాలో కావడం లేదు. తనయులు నాగచైతన్య, అఖిల్, కోడలు సమంత, ఇతర కుటుంబ సభ్యులతో సహా అందరూ ఆయన్ను ఫాలో కావాల్సిందే!

బావగారు ఒక్కరే

మహేశ్‌బాబు
@urstrulymahesh
1 FOLLOWING 5.58M FOLLOWERS

తండ్రి కృష్ణ అడుగుజాడలను అనుసరిస్తూ చిత్రసీమలోకి అడుగులు వేసిన మహేశ్‌బాబు ట్విట్టర్ సీమలో ఎవర్ని అనుసరిస్తారో తెలుసా? గల్లా జయదేవ్ ఒక్కర్నే! ఆయనెవరు? అనుకుంటున్నారా! టీడీపీ ఎంపీ, మహేశ్‌బాబుకు పెద బావ. కృష్ణ పెద్ద కుమార్తె, మహేశ్ అక్క పద్మావతిని జయదేవ్ వివాహం చేసుకున్నారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం గళం విప్పి వార్తల్లో నిలిచిన ఆయన ఒక్కర్నే మహేశ్ ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నారు.



ట్రెండ్ సెట్ చేస్తా

'నేను ట్రెండ్ ఫాలో కాను. ట్రెండ్ సెట్ చేస్తా'... 'గబ్బర్‌సింగ్'లో పవన్‌కల్యాణ్ చెప్పిన డైలాగ్ ఇది! ట్విట్టర్‌లోనూ ఆయనది అదే ఫిలాసఫీ. ఎవర్నీ ఫాలో కాకుండా నయా ట్రెండ్ సెట్ చేస్తున్నారు. పవన్‌కు రెండు ట్విట్టర్ ఖాతాలున్నాయి. ఒకటి... ఆయన పేరుతో క్రియేట్ చేసిన 'పవన్‌కల్యాణ్'. ఇందులో ఎక్కువగా రాజకీయాలకు సంబంధించిన అంశాలు ట్వీట్ చేస్తారు. రెండోది... సినిమాల కోసం క్రియేట్ చేసిన 'పీకే క్రియేటివ్ వర్క్స్'. ఈ రెండు ఖాతాలకు ఫాలోయర్లు తప్ప, వాటి నుంచి పవన్ ఎవర్నీ ఫాలో కావడం లేదు!

పవన్‌కల్యాణ్
@pawankalyan
0 FOLLOWING 2.38M FOLLOWERS

లైక్ నాగార్జున!

అల్లు అర్జున్ @alluarjun
1 FOLLOWING 1.93M FOLLOWERS

ట్విట్టర్‌లో అల్లు అర్జున్‌ది సేమ్ టు సేమ్ నాగార్జున పాలసీనే! ప్రధాని నరేంద్ర మోదీని తప్ప మిగతావాళ్ళు ఎవర్నీ ఫాలో కావడం లేదు. సొంత సినిమాల గురించి తప్ప మిగతా అంశాల గురించి అరుదుగా ట్విట్టర్‌లో ప్రస్తావించే అల్లు అర్జున్ అప్పుడప్పుడూ మోదీ ట్వీట్స్‌ని రీట్వీట్ చేస్తుంటారు.

ప్రతిరోజూ ట్విట్టర్‌లో బోల్డన్ని టాపిక్స్ ట్రెండ్ అవుతుంటాయి. అలాగే... పలువురు సెలబ్రిటీలు సమకాలిన రాజకీయ, సామాజిక, సినిమా సమస్యల గురించి, అంశాల గురించి స్పందిస్తుంటారు. అటువంటి ట్విట్టర్‌లో హీరోలు ఒక్కొక్కరికీ లక్షల్లో ఫాలోయర్లు ఉన్నారు. వాళ్ళల్లో చాలామంది కొన్ని ప్రత్యేక అంశాల గురించి హీరోల స్పందన తెలుసుకోవాలని ప్రయత్నిస్తూ ప్రతిరోజూ ట్వీట్లు చేస్తుంటారు. కానీ, హీరోలు మాత్రం ఎక్కువగా సొంత సినిమాలు, కుటుంబ సభ్యుల సినిమాలు, తమ సన్నిహితులు, తమతో పని చేసిన దర్శక-నిర్మాతల సినిమాల గురించి, తాము చెప్పదలుచుకున్న అంశాల గురించే మాత్రమే ట్వీట్లు చేస్తుండడం గమనర్హం. ఇంకా గమ్మత్తు ఏంటంటే... కొందరు హీరోలు నేరుగా ట్వీట్స్ చేయరు. తమ సిబ్బంది చేత చేయిస్తుంటారు. చాలామంది హీరోలు తమ ట్విట్టర్ ఖాతాలను మెయిన్‌టైన్ చేయడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుంటున్నారు.

జై జక్కన్న

ట్విట్టర్ రాజ్యంలో ఎన్టీఆర్ జై కొట్టింది ఒక్క జక్కన్నకు మాత్రమే! జక్కన్న అంటే రాజమౌళి. ఎన్టీఆర్‌కి ఇష్టమైన దర్శకుడు! ముద్దుగా 'జక్కన్న' అని పిలుస్తుంటారు. ఆయన ఒక్కర్నే ఎన్టీఆర్ ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నారు. ఎన్టీఆర్, రాజమౌళి కాంబినేషన్‌లో 'స్టూడెంట్ నెం1', 'సింహాద్రి', 'యమదొంగ' సినిమాలు వచ్చాయి. త్వరలో మరో సినిమా చేయడానికి సిద్ధమవుతున్నారు.



ఎన్టీఆర్
@tarak9999
1 FOLLOWING 1.84M FOLLOWERS

✧ సత్య పులగం

భానుమతా... జమునా!?

ఫ్లాష్‌బ్యాక్

హాలీవుడ్ నటి ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్ నటించిన 'ది విజిట్' చిత్రంలోని హీరోయిన్ పాత్ర స్ఫూర్తితో 'పండంటి కాపురం' సినిమాలో రాణీ మాలినీదేవి కేరెక్టర్ సృష్టించారు కథకుడు, నటుడు డా.ఎం.ప్రభాకరరెడ్డి. అందులో ప్రేమించిన వ్యక్తి హీరోయిన్‌ను మోసం చేసి, మరో యువతిని పెళ్లి చేసుకొంటాడు. దాంతో పగబట్టిన హీరోయిన్ తనకు అన్యాయం చేసిన వాడిపై కక్ష తీర్చుకొంటుంది. ఈ పాయింట్‌కు ఫ్యామిలీ సెంటిమెంట్, అన్నదమ్ముల అనుబంధం అంశాలు జోడించి 'పండంటి కాపురం' కథ తయారు చేశారు ప్రభాకర రెడ్డి. ఈ చిత్రంలో రాణీ మాలినీదేవి పాత్రకు మొదట అనుకొన్న నటి జమున కాదు.. భానుమతి. ఆమెకు కథ చెప్పడం, చేస్తానని అంగీకరించడం జరిగాయి. డేట్స్ మాత్రం ఇవ్వాలి. అయితే భానుమతితో పడలేమనీ, ఇబ్బంది పడతారనీ శ్రేయోభిలాషులు పదేపదే చెప్పడంతో భానుమతి బదులు జమునను తీసుకొందామని నిర్ణయించుకొని, ఆమెను సంప్రదించారు కృష్ణ. కథ నచ్చి, జమున నటించడానికి అంగీకరించారు. వెంటనే 'రాణీ మాలినీదేవి'గా జమున నటించనున్నట్లు ప్రకటించారు కృష్ణ. దాంతో భానుమతికి కోపం వచ్చి 'పండంటి కాపురం' చిత్రానికి పోటీగా 'ది విజిట్' కథను యథాతథంగా తీయడానికి నిర్ణయించుకొన్నారు. గుమ్మడికి ఫోన్ చేసి, తన సినిమాలో వేషం వేయమని అడిగారు. ఆమెకు కాదని చెప్పలేక 'ఇలాంటి వేషాన్నే 'పండంటి కాపురం' లో చేస్తున్నాను. మళ్లీ అదే వేషం మీ సినిమాలో చేస్తే వాళ్లేమైనా అనుకోవచ్చు. నాకు కొంచెం వ్యవధి ఇవ్వండి. ఆలోచించుకొని చెబుతా' అన్నారు గుమ్మడి. ఇది జరిగిన కొన్ని రోజులకు 'పండంటి కాపురం' షూటింగ్ స్పాట్‌లో కృష్ణ, ఎస్వీ రంగారావు, ప్రభాకరరెడ్డి తదితరులు కూర్చొని మాట్లాడుకొంటున్నప్పుడు ఈ విషయం చెప్పారు గుమ్మడి. అది వినగానే ఎస్వీ రంగారావు కోపంతో అంతెత్తున లేచి 'ఏమిటయ్యా ఆలోచించుకొని చెప్పేది? ఇక్కడ చేస్తున్న వేషం మళ్లీ అక్కడ ఎలా చేస్తావు.. అయినా హేమాహేమీలైన నటీనటులు ఇంత మంది చేస్తున్న సినిమాను మళ్లీ భానుమతి తీస్తుందా.. ఆ షూటింగ్ ఎలా సాగుతుందో చూద్దాం' అన్నారు. అలా అనడమే కాదు 15 రోజుల పాటు 'మందు' జోలికి వెళ్లకుండా అనుకొన్న దానికంటే ముందే 'పండంటి కాపురం' చిత్రం పూర్తవడానికి ఎంతో సహకరించారు రంగారు. మిగిలిన ఆర్టిస్టులు కూడా కోపరేట్ చేయడంతో సినిమాకు త్వరగా గుమ్మడికాయ కొట్టేశారు. దాంతో భానుమతికి తన ప్రయత్నాన్ని వాయిదా వేసుకోక తప్పలేదు.



'బిగ్‌బాస్-2'కు ఎన్టీఆర్ నో !

'బిగ్‌బాస్' షో కాస్త క్లిష్టమైన కాన్సెప్ట్. అయినా సరే, తెలుగులో ఈ షో పెద్ద హిట్ అయింది. దీనికి హీరో జూనియర్ ఎన్టీయార్ హోస్ట్‌గా వ్యవహరించడం ఈ షోకి బాగా కలిసి వచ్చింది. బిగ్‌బాస్ మొదటి సీజన్ అయిపోయింది. ఇప్పుడు 'సీజన్-2' లో కంటెస్టెంట్స్ ఎవరు? అసలు ముఖ్యంగా హోస్ట్ ఎవరా? అని బుల్లితెర ప్రేక్షకులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. 'బిగ్‌బాస్'- సీజన్ 2'కు కూడా తారక్ హోస్ట్‌గా వ్యవహరించనున్నారనీ, ఈ మేరకు లాంఛనంగా 'స్టార్-మా' టీవీ ఛానెల్‌కు తారక్ ఓకే చెప్పారనీ వార్తలు వచ్చాయి. తాజా కబురు ఏమిటంటే- 'బిగ్‌బాస్'- సీజన్ 2'కి హోస్ట్‌గా ఆయన చేయడం కుదిరేలా లేదు. ఆ విషయాన్ని షో నిర్వాహకులకు ఆయన స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో తారక్ నటిస్తున్న సినిమా షూటింగ్ మార్చిలో మొదలుకానుంది. ఆ సినిమాలో ఫిట్‌గా కనిపించడానికి బరువు తగ్గే ప్రయత్నాలు ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ ప్రారంభించారు. ఆ చిత్రం తరువాత రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్‌తో మల్టీస్టారర్ సినిమా ప్రారంభం అవుతుంది. దీనికోసం కనీసం నెల రోజులు హోంవర్క్ చెయ్యాలని రాజమౌళి అడుగుతున్నారట. వరుసగా రెండు సినిమాలతో పాటు కుటుంబపరమైన కొన్ని కమిట్‌మెంట్స్ కూడా ఉండడంతో 'బిగ్‌బాస్'- సీజన్ 2'కు తగిన సమయం కేటాయించడం కష్టమనే ఆలోచనకు తారక్ వచ్చారనీ, అందుకే షో నుంచి తప్పుకోవాలనే నిర్ణయం తీసుకున్నారనీ భోగట్టా. ఈ నేపథ్యంలో, తారక్‌లా ఈ షోను రక్తికట్టించే సామర్థ్యం ఉన్న మరో స్టార్ హీరో కోసం 'బిగ్‌బాస్' నిర్వాహకులు వెతుకులాట మొదలెట్టారు.



టీవీ దృశ్యం

మళ్లీ రియల్ షో!

అది హైదరాబాద్‌లోని ఓ ప్రాంతంలోని పెట్రోల్ బంక్. సాధారణంగానే రద్దీగా ఉంటుంది. కానీ ఈ సారి మరీనూ! పెట్రోల్ కోసం వచ్చినవాళ్లే కాకుండా మిగతా జనాలు కూడా బోల్డెంత మంది ఉన్నారు. ఆ గందరగోళంలోనే కొంత మంది వెళ్లి పెట్రోల్ కొట్టించుకోవడానికి పోటీ పడుతున్నారు. అక్కడ పనిచేస్తోంది అమ్మాయి. సెల్ఫీలు కూడా దిగుతున్నారు. ఆమె ఏమైనా సెలబ్రిటీనా? అని మీకు సందేహం రావచ్చు. అవును నిజమే! ఆమె ఎవరో కాదు. కథానాయిక అనుష్క. ఏదో సినిమా షూటింగ్ కోసమేమోనని ఆలోచన రావచ్చు. కానీ కాదు. ఓ టీవీ రియాలీటీ షో షూటింగ్ కోసమే రియల్‌గా పెట్రోల్‌బంక్‌లో పనిచేశారు. అయితే అక్కడ పెట్రోల్ ఉచితం మాత్రం కాదు! కాస్త ఎక్కువే ఖర్చవుతుంది. పెట్రోల్ రేటు చాలా ఎక్కువగానే ఉంది. అయితే ఇదంతా ఓ మంచి పని కోసమే! అంధుల పాఠశాల నెలకొల్పడానికి ఓ కుటుంబం పడుతున్న కష్టానికి తన శ్రమతో అనుష్క మరింత తోడ్పాటు అందించారు. 'మేము సైతం' సీజన్ 2లో ఇదంతా ప్రసారం కానుంది. ఈ సీజన్-2కు సంబంధించిన తొలి ఎపిసోడ్‌లో కథానాయిక అనుష్క కనిపించనున్నారు. నటి లక్ష్మి మంచు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ షో సమాజానికి ఉపయోగపడే కాన్సెప్ట్ కావడంతో హిట్ టాక్ సొంతం చేసుకుంది. 'సీజన్ 1'లో రకుల్ ప్రీత్‌సింగ్, అఖిల్, పోసాని కృష్ణమురళి వంటి నటులు పాల్గొని షోకి క్రేజ్ తీసుకొచ్చారు. ఇప్పుడు మళ్లీ ఈ 'సీజన్-2'లో కూడా వారు, ఇంకా పలువురు ప్రముఖులు కనిపిస్తారట. గత సీజన్‌లో రకుల్ కూరగాయలు అమ్మితే, ఈ రెండో సీజన్‌లో మొబైల్ క్యాంటీన్‌లో దోసెలు వేశారు. రానున్న రోజుల్లో ఈ షోలో నాగార్జున, బాలకృష్ణ, జయసుధ, రానా, సాయిధరమ్‌తేజ్‌లు పాల్గొంటారని జెమినీ టీవీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఆదివారం(ఫిబ్రవరి 18) నుంచి ఈ షో ప్రసారం కానుంది.



డైలీ సుడోకు - 110

	2	6	4				3	
								2
			7	8			4	6
6	3				8	2	9	
		8				3		
	5	2	3				6	8
5	8			1	4			
4								
	1				9	4	8	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 109 సమాధానం

[illegible]









ఆశాకు అరుదైన సత్కారం



జాకీ ష్రాఫ్, ఆశాభోస్లే, విద్యాసాగర్‌రావు, రేఖ, టి.సుబ్బరామిరెడ్డి, పరిణీతి చోప్రా

ఏడు దశాబ్దాల సినీ సంగీత ప్రస్థానం.. ఇరవై భాషలు.. పదకొండు వేలకు పైగా పాటలు.. ఈ ఘనత మధుర గాయని ఆశాభోస్లే సొంతం. 84 ఏళ్ల ఆశ శుక్రవారం యశ్‌చోప్రా మెమోరియల్ నేషనల్ అవార్డ్‌ను అందుకొన్నారు. ముంబైలో జరిగిన ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు, టి.సుబ్బరామిరెడ్డి, నటి రేఖ, జయప్రద, పూనమ్ ఢిల్లాన్, అల్కా యాగ్నిక్, జాకీ ష్రాఫ్, పరిణీతి చోప్రా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పది లక్షల నగదును కూడా ఆశకు అందజేశారు. ఆశాభోస్లేకు అభినందనలు తెలియజేస్తూ, ఆమెకు పాదాభివందనం చేసి రేఖ తన అభిమానాన్ని చాటుకొన్నారు. 2012లో మరణించిన దర్శకనిర్మాత యశ్‌చోప్రా జ్ఞాపకార్థం టి.సుబ్బరామిరెడ్డి, అను రంజన్, శశి రంజన్ కలసి ఈ వార్డ్‌ను నెలకొల్పారు. ఇంతకుముందు ఈ అవార్డ్‌ను లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, షారుఖ్ ఖాన్ అందుకొన్నారు.

ఇప్పటికైతే మార్పు లేదు

"దక్షిణాది థియేటర్లలో మార్చి 1 నుంచి సినిమాల ప్రదర్శనలను నిలిపివేసే విషయంలో ఇప్పటికైతే ఎలాంటి మార్పు లేదు" అని సదరన్ ఫిల్మ్ ఇండస్ట్రీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. "సదరన్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ జాయింట్ యాక్షన్ కమిటీ, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు ఈ నెల 16న చెన్నైలోని సౌత్ ఇండియన్ ఫిల్మ్ చాంబర్‌లో సమావేశమయ్యారు. పరిశ్రమలోని పలు సమస్యలు గురించి చర్చించారు. తుది నిర్ణయాన్ని తీసుకోవడానికి ఈ నెల 23న (శుక్రవారం) మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించారు. అందులో ఏమైనా కీలక నిర్ణయాలు తీసుకుని ప్రకటిస్తే తప్ప, మార్చి 1 నుంచి థియేటర్లలో చలనచిత్రాల ప్రదర్శనను ఆపేయాలనే నిర్ణయంలో మార్పులేదు" అని ఆ ప్రకటనలో చెప్పారు.

హీరోగా చక్రవర్తి మనవడు



రాజేశ్ శ్రీచక్రవర్తి, ప్రియాంక శర్మ

సంగీత దర్శకుడు చక్రవర్తి మనవడు, శ్రీ తనయుడు రాజేశ్ శ్రీచక్రవర్తి హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'శివకాశీపురం'. ప్రియాంక శర్మ హీరోయిన్. పవన్ శేష స్వరకర్త. సాయిహరేశ్వర ప్రొడక్షన్స్ పతాకంపై హరీశ్ వట్టికూటి దర్శకత్వంలో మోహన్‌బాబు పులిమిడి నిర్మించిన ఈ సినిమా పాటలు, ప్రచార చిత్రాలను దర్శక-నిర్మాత గుణ్ణం గంగరాజు హైదరాబాద్‌లో విడుదల చేశారు. "నేను దర్శకత్వం వహించి, నిర్మించిన తొలి చిత్రం 'లిటిల్ సోల్జర్' చిత్రానికి 'శ్రీ' మంచి సంగీతానిచ్చాడు. తన కుమారుడు హీరోగా పరిచయం కావడం హ్యాపీ. మంచి హీరోగా ఎదగాలని కోరుకుంటున్నా" అన్నారు గుణ్ణం గంగరాజు. "గ్రామీణ నేపథ్యంలో అందమైన ప్రేమకథతో రూపొందించిన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రమిది. రాజేశ్ అనుభవమున్న నటుడిలా చేశాడు" అన్నారు హరీశ్ వట్టికూటి. ఈ కార్యక్రమంతో హీరో తల్లి అరుణ, వందేమాతరం శ్రీనివాస్, సునీల్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారాయ్... రాణాకు రావోయ్!



వర్మ

ఏది చెత్త?
నీలి చిత్రం తీయడమా!?
తీశారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన మహిళలను 'మీ బతుకు చెత్త' అనడమా!?
ఏది సంస్కారం?
శృంగారంపై సమాజంలో ప్రజలకు అవగాహన కల్పించే పేరుతో నీలి చిత్రం తీయడమా?
ఇటువంటి చిత్రాలతో సమాజానికి మీరు ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని ప్రశ్నించిన మహిళలతో సభ్యత లేకుండా మాట్లాడడమా?

నలుగురిలో మాట్లాడే సమయంలో నోరు అదుపులో పెట్టుకోవాలి! ఏది చెత్త? ఏది సంస్కారం? అనేది తెలుసుకుని మాట్లాడాలి! లేదంటే దర్శకుడు రామ్‌గోపాల్ వర్మలా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సి వస్తుంది. టీవీ ఛానళ్లలో జరిగిన చర్చా కార్యక్రమాల్లో తనను దూషించారని సామాజిక కార్యకర్త దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణకు పిలవడంతో శనివారం వర్మ పోలీసుల ముందు హాజరై వివరణ ఇచ్చారు. అసలు, వర్మను దేవి ఏమన్నారు? ఆమెను కించపరిచేలా వర్మ ఏమన్నారు?



మియా మాల్కోవా

అమెరికన్ పోర్న్ స్టార్ మియా మాల్కోవా ముఖ్యతారగా వర్మ తీసిన శృంగారచిత్రం 'గాడ్... సెక్స్ అండ్ ట్రూత్' (జీఎస్టీ). నెట్టింట్లో విడుదల చేసిన ఈ చిత్రంపై మహిళా సంఘాలు భగ్గుమన్నాయి. పాశ్చాత్య దేశాలలో నీలి చిత్రాల సంస్కృతి తప్పేమీ కాదు. చాలామంది మహిళలు నీలి చిత్రాల్లో నటించడాన్ని వృత్తిగా ఎంచుకుంటారు. విదేశీయులు చూస్తారు కూడా! మన దేశంలోనూ ఎందరో నీలి చిత్రాలను చాటుమాటుగా తీస్తున్నారు! చూస్తున్నారు! అయితే... మెయిన్‌స్ట్రీమ్ చిత్రాలు తీసే ఒక దర్శకుడు సృజనాత్మకత పేరుతో నీలి చిత్రం తీయడంతో 'గాడ్... సెక్స్ అండ్ ట్రూత్'కి విపరీతమైన ప్రచారం లభించింది. ఈ పరిణామంపై పెద్ద ఎత్తున టీవీల్లో చర్చలు జరిగాయి.

కొన్ని చర్చా కార్యక్రమాల్లో దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, సామాజిక కార్యకర్త దేవి ఇద్దరూ పాల్గొన్నారు. అటువంటి ఒక చర్చా కార్యక్రమంలో 'పోర్నోగ్రఫీ ఒక చెత్త. ఒక విషం. విముక్తి పేరుతో దరిద్రాన్ని సమాజంపై రుద్దుతున్నారు' అని దేవి వ్యాఖ్యానించారు. బదులుగా 'నేను దేవిగారిని చాలాసార్లు చూశా. నా ఉద్దేశంలో ఆవిడ చాలా చెత్తగా బతుకుతున్నారు. అటువంటి వాళ్ళకు అన్నీ చెత్త చెత్తగా కనిపిస్తాయి' అని వర్మ దురుసుగా మాట్లాడారు. అదే కార్యక్రమంతో 'బట్టలు వేసుకుని శృంగారం చేయాలా?' అని ప్రశ్నించారు! మరో టీవీ చర్చలో వర్మ తీరును ఐద్వా మహిళానేత మణి తప్పుబడితే... 'ఈసారి మిమ్మల్ని పెట్టి తీస్తా. జీఎస్టీ పార్ట్2 ఆవిడతో తీస్తా. మియా మాల్కోవా కన్నా ఆవిడ ముఖం అందంగా ఉంది' అని కించపరిచేలా వర్మ బదులిచ్చారు. ఇటువంటి వాఖ్యలపై, వర్మ తీరుపై ఆగ్రహం చెందిన దేవి ఫిర్యాదు చేశారు. పోలీసులు వర్మను 'రాణాకు రావోయ్' అని పిలిచారు.

దిల్‌లో ఏముందో.. దొరకబుచ్చుకుంటే!



తమన్నా

"ప్రపంచంలో ప్రతి ఒక్కరూ.. ప్రతి విషయాన్ని తమ దృష్టితోనే చూస్తారు. అదే ఎదుటివారి మనసుతో ఒక్క క్షణం ఆలోచిస్తే సగానికి పైగా సమస్యలు పురుడుపోసుకోవు" అని అంటున్నారు తమన్నా. ప్రస్తుతం తెలుగులో ఆమె 'నా నువ్వే', 'క్వీన్'తో పాటు, సందీప్ కిషన్ చిత్రంలో నటిస్తున్నారు. తమన్నా మాట్లాడుతూ "నాకు కమర్షియల్ చిత్రాలంటే చాలా ఇష్టం. ప్రేక్షకురాలిగా వాటినే చూడ్డానికి మొగ్గుచూపుతాను. నటిగానూ అంతే. కాకపోతే అప్పుడప్పుడూ వైవిధ్యమైన చిత్రాల్లో నటించాలని ఉంటుంది. ఆ మాకొస్తే నా దృష్టిలో నటన అనేది దర్శకులను బట్టి మారుతుంది. సినిమాలోని కథను, అందులోని పాత్రలను దర్శకుడు ఎలా తెరమీద ఆవిష్కరించాలనుకుంటున్నాడనేది చాలా కీలకం. వాళ్ల మనసులో ఏముందో తెలుసుకోగలిగితే మాత్రం తప్పకుండా నటించడం తేలికవుతుంది. నేను గమనించినంత వరకు ఏ క్లోజ్ షాట్‌ని ఎంత మేర తెరపై ఉంచాలనేది కూడా దర్శకుడి అభిప్రాయమే. నా దృష్టిలో అది చాలా కరెక్ట్. అందుకే దర్శకుడు చెప్పిన విషయాన్ని దాటి నేనెప్పుడూ వేరుగా చేయాలనుకోను" అని తెలిపారు.



అలా అనడం అవమానంగా అనిపించింది

– ప్రశాంత్ వర్మ



"ఓ సెక్షన్ ఆడియెన్స్‌ని దృష్టిలో ఉంచుకుని తీసిన సినిమా ఇది. తెలివితో కూడిన కథ కావడంతో అన్ని వర్గాల ప్రేక్షకులకి నచ్చుతుందని అనుకోలేదు. రెండు మూడుసార్లు చూస్తేగానీ ఎక్కదు అనుకున్నా. కానీ సినిమా విడుదలయ్యాక స్పందన బావుంది" అని ప్రశంత్ వర్మ అన్నారు. ఆయన దర్శకత్వంలో కాజల్, నిత్యామీనన్, రెజీనా, అవసరాల శ్రీనివాస్, ప్రియదర్శి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'అ!'. నాని నిర్మాత. ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిందీ సినిమా. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "ఇంజనీరింగ్ రెండో సంవత్సరం నుంచే లఘు చిత్రాలు చెయ్యడం మొదలెట్టా. 'అ' కథతో చాలామందిని కలిశా. తమిళంలో తీసి తెలుగులో డబ్బింగ్ చెయ్యమన్నారు. నాకు చాలా అవమానంగా అనిపించింది. దాంతో నేనే నిర్మాతగా తక్కువ బడ్జెట్‌లో సినిమా చేద్దామనుకున్నా. ఇందులో చేప వాయిస్ కోసం నానిని కలిశా. స్క్రిప్ట్ మొత్తం విని సినిమాను తన భుజాలపై వేసుకున్నారు. నానికి ఓ మార్కెట్, ప్రత్యేక శైలి ఉన్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని ఆయన క్రెడిబిలిటీ పాడు చెయ్యకుండా కమర్షియల్ అంశాలతో సినిమా తీసే ప్రయత్నం చేశా. నాని చక్కని సలహాలిచ్చారు. కొత్తవాళ్లతో చెయ్యాలనుకున్న సినిమా ఇది. కథ నచ్చడంతో కాజల్, నిత్యా, రెజీనా ముందుకొచ్చారు. ఇందులో రెజీనా క్యారెక్టర్ కీలకమైనది. ఆమె పాత్ర కోసం చాలా కేర్ తీసుకున్నాం. టాటూల కోసం 12 గంటల సమయం పట్టేది. కొన్ని సందర్భాల్లో ఆమె స్నానం కూడా చెయ్యకుండా షూటింగ్‌కు వచ్చిందామె. డిప్రెషన్ లాంటి సమస్యల గురించి చెప్పే ప్రయత్నం చేశాం. దానివల్ల మహిళల్లో అవగాహన పెరుగుతుందని అలా చేశాం. మొదట చూసిన వారికి సినిమా అర్థం కావడం కష్టమే. రెండుసార్లు చూస్తే పక్కాగా సినిమా థీమ్ అర్థమవుతోంది. ప్రస్తుతానికైతే స్పందన బావుంది. జనరల్‌గా సినిమా నచ్చితే అందరూ బావుంది అంటారు. కానీ ఈ సినిమా చూసి 'మంచి సినిమా చూపించినందుకు థ్యాంక్స్' అని చెబుతున్నారు. మున్ముందు కూడా ఇలాంటి కథలతో సినిమాలు చేస్తా. నా దగ్గర 20, 30 కథలు రెడీగా ఉన్నాయి. 'స్క్రిప్ట్‌విల్' పేరుతో ఆ కథల్ని అమ్ముతున్నా. నా కథలకు సమాజంలో సంఘటనలే స్ఫూర్తి" అని అన్నారు.

ఎన్నెన్ని వింతలో..!



గగన్ విహారి, నందు

నందు, గగన్ విహారి, సౌమ్య వేణుగోపాల్, పూజా రామచంద్రన్ కీలక పాత్రధారులుగా వరప్రసాద్ వరికూటి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఇంతలో ఎన్నెన్ని వింతలో'. ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహనరావు ఇప్పిరి నిర్మాతలు. యాజమాన్య సంగీతం అందించిన ఈ చిత్రం పాటల్ని ఇటీవల హైదరాబాద్‌లో విడుదల చేశారు. నందు మాట్లాడుతూ "రేపు హీరో పెళ్లి అనగా ఈ రోజు సాయంత్రం నుంచి రేపు సాయంత్రం వరకు ఆ పెళ్లి నేపథ్యంలో ఏం జరిగిందనేది కథ. నాలుగు పాత్రలు మధ్య ఆద్యంతం ఉత్కంఠగా నడిచే చిత్రమిది. చక్కని వినోదాన్ని కూడా పంచుతుంది" అని అన్నారు. "యాజమాన్య సంగీతం అందించిన పాటలు సంగీత ప్రియులను అలరిస్తున్నాయి. మార్చి 2న సినిమాను విడుదల చేస్తాం" అని నిర్మాత తెలిపారు.

సస్పెన్స్ థ్రిల్లర్...



సత్యదేవ్, పూజాఝావేరి

సత్యదేవ్, పూజాఝావేరి, రోషిని ప్రకాష్ ప్రధాన పాత్రధారులుగా ప్రదీప్ మద్దాలిని దర్శకుడిగా పరిచయం చేస్తూ టైటిల్ కార్డ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రం '47 డేస్'. "ది మిస్టరి అన్ ఫోల్డ్స్" అనేది ట్యాగ్ లైన్. దబ్బార శశిభూషన్ నాయుడు, రఘుకుంచె శ్రీధర్ మక్కువ, విజయ్ శంకర్ డొంకాడ నిర్మాతలు. రఘు కుంచె స్వరపరచిన 'క్యా కరూన్' పాటను ఇటీవల పూరి జగన్నాథ్ విడుదల చేశారు. నిర్మాతలు మాట్లాడుతూ "సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రమిది. ఇందులో చక్కని లవ్, మెలోడీ పాటను పూరి జగన్నాథ్ విడుదల చెయ్యడం ఆనందంగా ఉంది. గోవా, వైజాగ్, అరకు, లక్కవరం, హైదరాబాద్‌లోని అందమైన ప్రదేశాల్లో షూటింగ్ చేశాం. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో సినిమాను విడుదల చేస్తాం" అని అన్నారు.

ఆకలి, ఆశ, ఆక్రోశం



జారా షా, నీరజ్

ఇంద్రనీల్ సేన్‌గుప్తా, జారా షా, అభిషేక్, కర్తవ్య శర్మ, నీరజ్, మృణాల్, మృదాంజలి కీలక పాత్రధారులుగా రాజ్ మాదిరాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఐతే 2.ఓ'. ఫర్మ్ 9 పతాకంపై కె.విజయరామరాజు, హేమంత్ వల్లపురెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో రాజ్ కందుకూరి, దర్శకురాలు నందినీరెడ్డి ఈ చిత్రం మోషన్ పోస్టర్, టీజర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాజ్ మాదిరాజు మాట్లాడుతూ "ఇంజనీరింగ్ పూర్తి చేసి నిరుద్యోగంతో ఉన్న నలుగురు యువకులు ఆకలికీ, ఆశకి లొంగక ఆక్రోశానికి బలై క్రిమినల్స్‌గా ఎలా మారారు అన్న పాయింట్‌కు నేటి టెక్నాలజీ, సోషల్ మీడియా, హ్యాకింగ్ వంటి అంశాలను కీలకంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రమిది. ప్రస్తుతం ఇంటర్‌నెట్ వలలో ఇరుక్కుపోయిన జనాలకు ఈ సినిమా ద్వారా చక్కని సందేశం ఇస్తూ ఓ హెచ్చరిక కూడా ఇస్తున్నాం. పూర్తిగా ప్రయోగాత్మక చిత్రమిది" అని చెప్పారు. నిర్మాత మాట్లాడుతూ "యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం చక్కని వినోదాన్ని కూడా పంచుతుంది. త్వరలో ట్రైలర్‌ను, పాటల్ని విడుదల చేసి మార్చి 16న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీధర్ నల్లమోతు, నీరజ్, జారా షా తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: కౌశిక్ అభిమన్యు, ఎడిటింగ్: కార్తీక్ పల్లె, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్ నాయర్, మాటలు, పాటలు: కిట్టు విస్సాప్రగడ, సంగీతం: అరుణ్ చిలువేరు.

'జైనాబ్' నిందితుడికి

4 సార్లు ఉరి శిక్ష



లాహోర్, ఫిబ్రవరి 17: ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి, గొంతు నులిమి దారుణంగా చంపి, చెత్త బుట్టలో పారేసిన కేసులో నిందితుడు ఇమ్రాన్ అలీ(24)కి ఉరి శిక్ష పడింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో గత నెలలో జైనాబ్ ఫాతిమ అమీన్(6)ను ఈ కామాంధుడు దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే. శనివారం లాహోర్ కేంద్ర కారాగారంలో యాంటీ టెర్రరిజం కోర్టు న్యాయమూర్తి విచారణ చేపట్టి.. ఈ దారుణానికి ఒడిగట్టినందుకు నిందితుడికి నాలుగు సార్లు ఉరిశిక్ష విధిస్తున్నట్లు తీర్పునిచ్చారు. బాలిక శవాన్ని దాచినందుకు రూ.19.31లక్షల జరిమానా విధించారు. బాధితురాలి కుటుంబానికి, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు రూ.6లక్షల పరిహారం ఇవ్వాలని నిందితుడిని ఆదేశించారు. తన కూతురిని హత్యాచారం చేసిన ఆ మానవ మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలని జైనాబ్ తల్లి డిమాండ్ చేశారు. కాగా, ఇమ్రాన్‌కు కిడ్నాపింగ్, రేప్, హత్య, టెర్రరిజం సంబంధిత కార్యకలాపాల్లో సంబంధం ఉన్నట్లు పాకిస్థాన్ జాతీయ పత్రిక డాన్ ప్రచురించింది.

'ఆర్టీసీ ఉద్యోగం' పేరిట టోకరా

- కడపలో వెలుగుచూసిన మోసం
- రాష్ట్రవ్యాప్తంగానూ నిరుద్యోగులకు వల
- పోలీసులకు ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు

అమరావతి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తామంటూ కొన్ని ముఠాలు నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నాయి. కడపలో వెలుగుచూసిన ఓ ఉదంతంతో అప్రమత్తమైన ఆర్టీసీ అధికారులు విజయవాడలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప జిల్లా వేంపల్లెకు చెందిన షేక్ చాంద్ బాషా నిరుద్యోగి. ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని అదే జిల్లాకు చెందిన ఓ వ్యక్తి చాంద్‌బాషాను నమ్మించాడు. బుట్టలో పడటంతో భారీగా డబ్బులు తీసుకుని పర్సనల్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా రూ.15వేల జీతం అంటూ గత ఏడాది జూలై 6న ఉద్యోగ నియమాక పత్రం ఇచ్చాడు. ఎక్కడా అనుమానం రాకుండా నిబంధనలు, హెచ్‌ఆర్ ఏ, డీఏ తదితర వివరాలూ పొందుపరిచాడు. విద్యార్హత, ఇతర సర్టిఫికెట్లన్నీ పరిశీలించామని, మెడికల్ టెస్ట్‌కు హైదరాబాద్‌లోని తార్నాక ఆర్టీసీ ఆసుపత్రి లేదా విజయవాడ బస్టాండ్లోని డిస్పెన్సరీకి రావాల్సి ఉంటుందని ఆర్డర్ కాపీలో పేర్కొన్నారు. వైద్య పరీక్షలు ఎప్పుడో త్వరలో తెలియజేస్తామని, అవి పూర్తయ్యాక 2018 మే 31న డ్యూటీలో చేరాల్సి ఉంటుందని వివరించారు. అయితే ఎంతకూ జాయినింగ్ రిపోర్ట్ రాకపోవడంతో వెలగపూడి సచివాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న చాంద్ బాషా సోదరుడు అక్కడి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో విచారించాడు. ఇది తప్పుడు నియామకంలా ఉందనడంతో, వారి సూచన మేరకు ఆ కాపీని ఆర్టీసీ ఎండీ కార్యాలయానికి పంపాడు. దాన్ని చూసి వీసీ అండ్ ఎండీ కార్యాలయ ఓఎస్‌డీ షాకయ్యారు. ఎందుకంటే నియామక పత్రంలో వీసీ అండ్ ఎండీ సంతకం కూడా ఉంది. వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించారు. విజయవాడలోని కృష్ణలంక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆర్టీసీ అధికారులు..నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ ఉద్యోగాల పేరుతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మోసగాళ్లు నిరుద్యోగులకు వల వేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అందులో పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగ నియమాకాలు పత్రికా ప్రకటన ఇచ్చి ప్రణాళికబద్ధంగా, పారదర్శకంగా చేపడుతుందని సంస్థ ఈడీ ఏవీ రావు వివరించారు.

90 వేల పోస్టులకు రైల్వే నోటిఫికేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: రైల్వేలో కొలువుల జాతర ప్రారంభమైంది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(ఆర్‌ఆర్‌బీ) మొత్తం 90 వేల పోస్టులను భర్తీ చేయనుంది. పలు పోస్టులకు ఈ నెల 3న నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. తాజాగా మరికొన్ని పోస్టుల భర్తీకి ఆర్‌ఆర్‌బీ నిర్ణయం తీసుకుంది. 62 వేల పోస్టులు గ్రూప్-సీ లెవెల్-1 కేటగిరీలో ఉన్నాయి. ఈ కేటగిరీ పరిధిలో ఎలక్ట్రికల్, సివిల్, బ్రిడ్జ్, ట్రాక్ మెషిన్, వర్క్స్, మెకానికల్, సిగ్నల్, టెలీకమ్యూనికేషన్ సహాయకుల పోస్టులున్నాయి. మిగతా పోస్టులు గ్రూప్-సీ లెవెల్- 2 (అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నీషియన్)లో ఉన్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు లెవెల్-2 పోస్టులకు మార్చి 5, లెవెల్-1కు మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌ఆర్‌బీ ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు.



వధువు కావలెను



★ రెడ్డి / విడో /30y /5'5" / B.Tech / 10 కోట్ల ప్రాపర్టీ గల అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7893895763 AJH-134

★ వెలమ / విడో /32y /5'4" / ట్రావెల్స్ బిజినెస్ / 8 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9603059815 AJH-134

★ రెడ్డి, రెండవ సంబంధము, 41సం॥, 5.6 Fair గల వరుడుకి వధువు కావలెను. 45 to 55లోపు స్థిరమైన వ్యాపారం ఉన్న, ఇల్లరికం వస్తాను. కులప్రసక్తి లేదు. డైరెక్ట్ నెంబర్ : 8977407383. AJG-448587

★ వైశ్య 50 డైవర్సీ నెలకు 30,000/- సంపాదన, కుల ప్రసక్తిలేదు. 1, 2 సంబధాలు నో బ్రోకర్స్ డైరెక్ట్‌పార్టీ సంప్ర॥ 7032511099 AJG-849

★ BC : 25y, H : 5.3, Short filem's వరునికి Fresh/widow/Divorce గల Rich/well settiled Below 30 y, వధువు పెళ్ళి/తోడుకై కావలెను. (ఇల్లరికం ok) డైరెక్ట్ సం.ప్ర.: 8297452855. AJR-433021

★ నో బ్రోకర్ మేరు 61 అందం ఆస్థి చదువు పలు వ్యాపారవగాహన అనుభవ సద్భావ ప్రవర్తన అ॥ ఐ॥ భార్య మ॥ వరుడికి కుల FC, BC వధువు గృహ సౌకర్య ఆదాయ వ్యవహార వనరులు నచ్చిన ఇల్లరికం వ॥ 8309232606 AJK-430042

★ Telaga / Age 48 yrs / Late Marriage / Pvt. Job / Medical Business. Cell: 9440830575 AJV-435735

★ కుల పట్టింపు లేదు / BC / లేట్ మ్యారేజ్ / Age : 42, H.5.4, E.B.A ఆస్తులు లేవు. ప్రైవేట్ జాబ్ & పాటల రచయితకి మంచి మనసున్న ఆర్థికంగా స్థిరపడిన వధువు కావలెను. విడో, లేట్, డైవర్స్ అయినా OK. ఫోన్ : 9000709397 AJH-450088

★ కుల పట్టింపు లేదు(2వ పెళ్లి) /45y /5'3" / B.Sc నర్సింగ్ Govt. హాస్పిటల్‌లో స్టాఫ్ నర్స్ 30 వేలు PM. స్వంత ఇల్లు గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8978894173 / 8790045436 AJH-134

★ బలిజ కాపు /39y / విడో / 5'4" / MICA INDUSTRY MARINE SEA FOOD EXPORTS BUSINESS గల వధువుకు వరుడుకావలెను. ఫోన్: 7674033348 AJH-134

★ రెండవ పెళ్ళి / విడో / 45y /5'5" / భీమవరం / Govt. టీచర్ / 50,000/- P/M Own ల్యాండ్ (లీజ్) వెల్ సెటిల్డ్ / వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912038880 AJH-134

★ కుల ప్రసక్తి లేదు /38y /5'4" / Govt. నర్సు / 50,000/- P/M / సొంత ఊరు తెనాలి / Own House ల్యాండ్స్ (లీజ్) వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912916046 AJH-134

★ SC మాల /విడో /45y /5'4" / M.A.(English) / Govt. టీచర్ రూ. 50,000/- P/M / సొంత ఊరు / భద్రాచలం / Own House (Rents) వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9948070006 AJH-134

★ రెండవ పెళ్ళి /డైవర్సీ / 53y /5'4" / Hyd లో Own House (Rents) 50,000/- P/M / ఫైనాన్స్ బిజినెస్ / 1 Lack P/M /వెల్ సెటిల్డ్ FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912753645 AJH-134

★ విడో /59y / కుల పట్టింపులేదు/5'4" / డిగ్రీ / ఫ్యామిలీపెన్షనర్ / సొంత బిజినెస్ / 2 ఇళ్ళు / 5 ఎకరములు కల సాంప్రదాయ వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. ఫోన్:8686310368 AJH-134

★ కాపు / నాయుడు /విడో/51y / M.Com / 5'4" / చామనఛాయ / ప్రైవేట్ జాబ్ / సొంత ఇల్లు / 60k వధువుకు వరుడు కావలెను. ఫోన్:9573380048 AJH-134

★ కాపు / 48y / విడో / PG / Govt Job / సొంత బిజినెస్ / రెంట్స్ / 12 ఎకరముల పొలము / 2 LAC Income / 18 Cr. ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయ వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్:9989394054 AJH-134

★ కమ్మ / విడో / 46 / 5'4" / MSc / కాస్మొటిక్ డిస్ట్రిబ్యూటర్ & ఫ్యాషన్ డిజైనర్ / 1 LAC ./ P/M FC/BC వరుడు కావలెను. ఫోన్:7330865089 AJH-134

★ వెలమ / విడో / 42y / Degree / స్టీల్ ఐరన్ ఫ్యాక్టరీ 9 కోట్లు ఆస్తి కల్గిన వధువుకి వరుడు కావలెను. నో బ్రోకర్స్. ఫోన్: 9985035976 / 9703247793 AJH-427129

★ రాజులు / లేట్ మ్యారేజ్ / 41y / 5'3" Fair / 10th వ్యవసాయ పొలాలు, రైస్ మిల్లు, 10 కోట్లు ఆస్తి కల్గిన వధువుకి వరుడు కావలెను. ఫోన్:9703238657 / 7731867654 AJH-427129

★ కులపట్టింపు లేదు/ 48y / 5'4" / విడో /PG/ Govt.Job / VRS Own House, Own బిజినెస్ / 2L PM / 12 కోట్ల ప్రాపర్టీ ఉన్న అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 8187873088 AJH-71

వరుడు కావలెను



★ గౌడ్స్ /డైవర్సీ/ 29y / 5'5" / Govt. రైల్వే ఎంప్లాయి / 10 కోట్లు ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్: 6300684935 AJH-134

★ నాయుడు /డైవర్సీ/ 30y / 5'4" / Govt. నర్స్ / 7 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్:9121598208 AJH-134

★ కుల, ఆస్తి ప్రసక్తి లేదు /37y / విడో / 5'5" / Own బిజినెస్ / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7893575126 AJH-134

★ కాపు నాయుడు /24y /5'4" / B.Tech/ SWE / 40,000/- PM / Hyd లో Own House / 10 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 8340826530 AJH-134

★ కమ్మ / డైవర్సీ /41y /5'4" / P.G./A.P. డైరీలో Junior Manager 4L P/M విజయవాడలో పొలాలు / 12 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7993507466 AJH-134

స్నేహా మ్యారేజ్ బ్యూరో
(కమ్మవారికి మాత్రమే)

గత 20 సంవత్సరముల నుండి దేశ విదేశాలలో ఉన్న వేలాది కమ్మ జంటలను కలిపిన అత్యుత్తమ కమ్మ వివాహ వేదిక www.snehamarriage.com.



H.O: D.No.11-160, గద్దం రత్నయ్యవీధి, Near Time హాస్పిటల్, అశోక్‌నగర్, VJA-7: 92465 12689, 92461 82689.
B.O: పద్మావతి ప్లాజా, 3rd floor, Shop No. 424, Kphb Main Road, కూకట్‌పల్లి, Hyd: 040-48540511, 9951032647, Rjy : 99121 04761, Vsp : 92985 55658, Khm : 98480 79629, 83745 39819 (whatsapp)

వరుడు కావలెను

కమ్మ 30, 5.3, MD (డెర్మటాలజీ), 40Cr ★ 31, 5.9, MD(GM), 30Cr ★ 28, 5.4, MD(Gyn), 20Cr ★ 28, 5.7, MD (రేడియాలజీ), 10Cr ★ 29, 5.2, MS(GS), 5Cr ★ 98480 79629

కమ్మ 26, 5.8, MD(GM), 25Cr ★ 27, 5.5, MS(OBG), ఫెలోషిప్, 15L/A, 20Cr ★ 26, 5.4, MBBS, 10Cr ★ 26, 5.5, MD (అనస్తీషియా), 4Cr ★ 27, 5.8, MD (కార్డియాలజీ), 4 Cr ★ 99894 76375

కమ్మ 29, 5.8, MS, $120K, 70Cr ★ 26, 5.8, MS, $90K, 50Cr ★ 28, 5.7, MS, $85K, 25Cr ★ 31, 5.1, MS, $110K, 3Cr ★ 32, 5.6, MS, $110K, 6Cr ★ 98485 79629

కమ్మ 28, 5.2, BE, $100K, 10Cr ★ 28, 5.8, MS, $90K, 8Cr ★ 26, 5.6, MS, $107K, 6Cr ★ 29, 5.7, MS, $120K, 10Cr ★ 24, 5.2, MS, $60K, 4Cr ★ 99510 32647

కమ్మ 33, 5.8, BE (MBA), 36L/A (బొంబాయి), 80Cr ★ 32, 5.8, MBA, 27L/A, 50Cr ★ 30, 5.3, MBA, 22L/A, 10Cr ★ 26, 5.6, MBA, 6L/A, 10Cr ★ 27, 5.4, MBA, 21L/A, 8Cr ★ 98480 79629

కమ్మ : 28, 5.4, IIM, 15L/A, 6Cr ★ 24, 5.2, IIIT, 25Cr ★ 23, 5.3, IIT, 8L/A, 10Cr ★ 26, 5.7, IIT, 17L/A, 6Cr ★ 26, 5.4, IIIT, 18L/A, 4Cr ★ 99894 76375

కమ్మ 25, 5.5, CA(CS), 10Cr ★ 26, 5.7, M.Arch, 10Cr ★ 27, 5.1, M.Arch, 10Cr ★ 31, 5.4, M.Arch, 15Cr ★ 34, 5.7, B.Arch, 20L/A, 20Cr ★ 98480 79629

కమ్మ 28, 5.3, MDS, 40Cr ★ 28, 5.5, M.Pharm, 20Cr ★ 24, 5.2, BDS, 6Cr ★ 24, 5.5, BDS, 20Cr ★ 23, 5.7, BDS, 20Cr ★ 27, 5.4, Pharm.D, 5L/A, 2Cr ★ 99894 76375

కమ్మ 26, 5.8, M.Tech, 10L/A, 10Cr ★ 27, 5.6, M.Tech, 6L/A, 15Cr ★ 24, 5.3, M.Tech, 6Cr ★ 27, 5.5, M.Tech, 5L/A, 10Cr ★ 34, 5.5, M.Tech, 26L/A, 3Cr ★ 98485 79629

కమ్మ 23, 5.5, BE, 8L/A, 10Cr ★ 23, 5.3, BE, 5L/A, 10Cr ★ 23, 5.7, BE, 6L/A, 8Cr ★ 24, 5.5, BE, 6L/A, 15Cr ★ 24, 5.6, BE, 3L/A, 15Cr ★ 99510 32647

కమ్మ 30, 5.4, BE (డిజైనర్), 25L/A, 50Cr ★ 25, 5.5, BE, 6L/A, 15Cr ★ 24, 5.4, BE (VIT), 5L/A, 10Cr ★ 27, 5.4, BE, 7L/A, 5Cr ★ 28, 5.7, BE, 8L/A, 7Cr ★ 98480 79629

కమ్మ(డైవర్సీ): 30, 5.3, MD(GM), 10L/A, 40Cr ★ 30, 5.6, MS, 15L/A, 20Cr ★ 28, 5.7, MBA, 7L/A, 20Cr ★ 28, 5.3, BE, 9L/A, 1Cr ★ 31, 5.6, M.Tech, 5L/A, 10Cr ★ 99894 76375

వధువు కావలెను

కమ్మ 26, 5.8, MD (రేడియాలజీ), 30 Cr ★ 29, 5.10, MS(GS), 15Cr ★ 29, 5.11, MD(EM), 10L/A, 25Cr ★ 31, 5.11, MD(GM), 5Cr ★ 31, 5.10, MS (ఆర్థో), 10L/A, 15Cr ★ 98480 79629

కమ్మ 27, 6, MS(GS), 10Cr ★ 30, 5.11, MD(GM), 5Cr ★ 31, 5.8, MD(EM), 16L/A, 3Cr, ★ 31, 5.9, MD (రేడియాలజీ), 1Cr ★ 32, 5.9, MS(GS), 15L/A, 20Cr ★ 99894 76375

కమ్మ 26, 6, MS(Bits), $120K, 50Cr ★ 30, 6.2, MS, $100K, 50Cr ★ 31, 6, MS, $120K, 40Cr ★ 27, 6, MS, $90K, 15Cr ★ 28, 5.11, MS, $100K, 15Cr ★ 98485 79629

కమ్మ 28, 6.3, MS, $140K, 5Cr ★ 29, 6.2, MS, $80K, 7Cr ★ 31, 5.11, MS, $120K, 10Cr ★ 32, 5.11, MS, $130K, 5Cr ★ 33, 5.11, MS, $120K, 10Cr ★ 99510 32647

కమ్మ 28, 6, BBM, 50L/A, 100Cr ★ 24, 5.10, MS, 20L/A, 50Cr ★ 27, 5.10, M.Arch, 1.5Cr/A, 50Cr ★ 28, 6.1, ACM, 25L/A, 50Cr ★ 29, 5.5, MS, 20L/A, 40Cr ★ 98480 79629

కమ్మ : 31, 6, IIT(IIM), 70L/A, 10Cr ★ 32, 5.9, IIM, 42L/A, 3Cr ★ 29, 5.11, IIT(Ph.D), 1Cr ★ 31, 5.11, CA, 16L/A, 4Cr ★ 30, 5.11, CA, 12L/A, 10Cr ★ 99894 76375

కమ్మ 27, 6.1, BE(MBA), 7L/A, 10Cr ★ 30, 5.9, BE(MBA), 24L/A, 25Cr ★ 30, 5.9, BE(MBA), 12L/A, 15Cr ★ 31, 5.11, BE(MBA), 1Cr/A, 15Cr ★ 32, 6, BE(MBA), 13L/A, 8Cr ★ 98480 79629

కమ్మ 26, 6, M.Tech, 12L/A, 25Cr ★ 27, 5.11, M.Tech, 10L/A, 2Cr ★ 27, 5.11, M.Tech, 5L/A, 4Cr ★ 28, 5.8, M.Tech, 7L/A (Govt), 1Cr ★ 30, 5.7, M.Tech, 8L/A, 8Cr ★ 99894 76375

కమ్మ 24, 6, BE, 24L/A, 8Cr ★ 27, 6, BE, 24LA, 4Cr ★ 27, 5.11, BE, 24L/A, 15Cr ★ 27, 5.9, BE, 16L/A, 10Cr ★ 29, 6, BE, 25L/A, 8Cr ★ 98485 79629

కమ్మ 29, 6, BE, 6L/A, 10Cr ★ 29, 5.11, BE, 9L/A(Govt), 2Cr ★ 31, 6, BE, 13L/A, 5Cr ★ 31, 6, BE, 20L/A, 15Cr ★ 31, 6, BE, 18L/A, 1Cr ★ 99510 32647

కమ్మ(డైవర్సీ): 31, 6, MBA, 20L/A, 100Cr ★ 31, 5.8, MBA, 25L/A, 100Cr ★ 30, 5.10, M.Sc, 25L/A, 150Cr ★ 31, 5.11, MBA, 20L/A, 70Cr ★ 30, 5.11, MBA, 25L/A, 50Cr ★ 98480 79629

★ చౌదరి / 50y / 5'4" / B.Sc / Central Govt. Job VRS / Own House / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8096757854 AJH-71

★ కులపట్టింపు లేదు / 48y / 5'4" / PG / Govt. Job VRS / ఫ్యామిలీ పెన్షన్ Own House వధువుకు FC/BC వరుడు తోడు కావలెను. ఫోన్: 9121954252 AJH-71

★ రాజుల అమ్మాయి / 45y / డైవర్సీ / 5'4" / B.Com / Govt. Job / VRS / Own House / Own బిజినెస్ / 10 కోట్ల ప్రాపర్టీగల వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 8187873088 AJH-71

★ రెడ్డి / 34y / 5'5" / విడో/ ఫెయిర్/ గవర్నమెంట్ టీచర్ / 40,000 P/M. 2 Yrs పాప / 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7337508942 AJH-411637

★ కమ్మ / 29y / 5'5" / డైవర్స్ / ఫెయిర్ / సొంత వెయిట్ లాస్ సెంటర్ (Weigh Loss) / 4 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8790527332 AJH-411637

★ కాపు / 29y / 5'4" / లేట్ మ్యారేజ్ / ఫెయిర్ / సొంత ఫైనాన్స్ బిజినెస్ / 3 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7997913167 AJH-411637

★ రెడ్డి / 31y / 5'5" / విడో / ఫెయిర్ / సొంత ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ / 2 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8686683575 AJH-411637

★ రెడ్డి / లేట్ మ్యారేజ్ / 38y / 5'3" / డిగ్రీ / లేడీస్ కార్నర్ / ఫైనాన్స్ బిజినెస్ /మంచి ఆస్తిగల వధువుకి వరుడు కావలెను. (కుల ప్రసక్తి లేదు) ఫోన్: 9849435205 / 9177300345 AJH-16184

fairlinks matrimony.com
We Link Lives

తిరుపతి - 9395566113, విజయవాడ - 9395566114
హైదరాబాద్ - 9395566115, వైజాగ్ - 9391166116,
నెల్లూరు - 9394466117 Whatsapp - 9393432112

Download Android Mobile App from GOOGLE PLAYSTORE

వధువు కావలెను

యాదవ:29/5'10"/Fair/B.Tech, MBA/ BHEL, Hyd/12 LPA / 5Crores Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992604

పద్మశాలి:30/5'8"/Fair/M.Tech(IIT)/ MNC, B'lore/ 22LPA / 2 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9100559969

ఎస్సీ మాల:31/5'10"/Fair/B.Tech/ Wipro, B'lore/ 12LPA / 2 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466116

ముస్లిం:27/5'9"/Fair/MBA/ Govt Job, Chennai / 4LPA / 2 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466116

ఎస్సీ ఎరుకుల:30/5'10"/Fair /MBA/ central Govt.Job/5LPA / 3 Crores Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992604

క్షత్రియ:30/5'11"/V.Fair/MBBS.,MS., M.Ch/ 6LPA / 10 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466119

కాపు:27/5'10"/V.Fair/B.Tech/ Asst. Manager/ Andhra Bank/8LPA / 3 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 8106168806

రెడ్డి:28/6'0"/V.Fair/B.Tech/ M.S./ SWE, USA/ /$90K PA/ 5 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466117

బలిజ:27/6'0"/V.Fair/M.Tech/ Wipro,Hyd/ 15LPA/ 8 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466117

రెడ్డి:30/5'11"/Fair/B.Tech, MS/ SWE, USA/ $130K PA / 40 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9396655166

కమ్మ:30/5'10"/Fair/M.Tech/TCS,B'lore/ 20LPA / 15Cr Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. తిరుపతి-సం॥ 9299992601

కమ్మ:27/6'0"/V.Fair/M.Tech/ Wipro, B'Lore/ 23L PA / 5Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992602, విజయవాడ

కాపు:27/6'0"/Fair/M.Tech/Tech Mahindra, Hyd/ 24LPA/ 10 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. విజయవాడ -సం॥ 9618129221

CNBడైవర్సీ:33/5'10"/Fair/B.Tech/ MNC, Hyd / 15LPA/ 3 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9395566114

కాపు:29/5'8"/V.Fair/B.Tech, MBA(IIM)/ MNC, B'lore / 30LPA/ 10 Crores Property/ వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9395566115

వరుడు కావలెను

పద్మశాలి:27/5'4"/Fair/ CA, MNC,Hyd/ 4LPA/ 50L property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9100559969

యాదవ:27/5'4"/Fair/M.Tech/ HCL, B'lore/ 7 LPA/ 2 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992604

ST ఎరుకుల :26/5'4"/V.Fair/B.Tech/ Banking, Govt./ 5.5Lakhs PA/ 2crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992604

SC మాల:26/5'5"/B.Tech./ IBM, Chennai / 6 LPA/ 1 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466116

ముస్లిం:25/5'4"/Fair/B.Tech./ MNC,B'Lore / 4LPA/ 1 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466116

కమ్మ:28/5'5"/V.Fair/ B.Tech./ HCL Chennai / 7 LPA/ 1 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992604

విశ్వబ్రాహ్మణ:25/5'3"/Fair/B.Tech./ CTS, B'lore/ 4LPA/ 50L property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992604

కమ్మ:22/5'4"/V.Fair/B.Tech./ CTS, Chennai/ 5LPA/ 5 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992601

కమ్మ:25/5'6"/Fair/B.Tech., MBA/TCS, Hyd/ 10LPA/ 3 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9299992602, విజయవాడ

ఎస్సీ మాల:25/5'3"/Fair/B.Tech./ Central Govt. Job / 7.2LPA/ 1 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9704521575

కాపు:25/5'5"/V.Fair/B.Tech.,MBA/ Deloitte, B'lore / 9LPA/ 4 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 8106168806

క్షత్రియ:25/5'5"/V.Fair/B.Tech./ MBA(IIM) / MNC, Hyd/ 15LPA/ 10 Crores property వైశ్య కుమార్తె వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466119

రెడ్డి:25/5'6"/V.Fair/MBBS, MD/ 5.0LPA/ 20 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9396655166

క్రిస్టియన్:23/5'4"/Fair/MBBS, MD/ 5 Crores property వున్న వైజాగ్ వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9391166116

బ్రాహ్మణ:22/5'6"/V.Fair/B.Tech./TCS,Hyd/ 6LPA / 3 Crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 7386515931

★ వైశ్యాస్ 25y Fair 5'.4", డిగ్రి, wellsettled కోట్ల (వ్యాపార సంస్థలు) గల సంప్రదాయ వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph/Whatsapp : 8125504157 AJA- 444479

★ హిందూ మాల: 23Y, B.Tech, SWE, Infosys (Hyd) జాబ్ జీతం : 60వేలు గల వధువుకి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ /డాక్టర్ జాబ్ / ఇతర స్టేట్స్‌లో జాబ్ చేస్తున్న హిందూ లేక క్రిస్టియన్ వరుడు కావలెను. డైరెక్ట్ : 9121191105. AJG-456758

★ చౌదరి విడో, 29సం॥, 5'5", ఫుల్ ఫెయిర్, MBA, 3సం॥పాప, కులప్రసక్తి లేదు. 24 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. Whats app 7075728579 AJG-1725

★ చౌదరి విడో, 34సం॥, 5'4", ఫుల్ ఫెయిర్, డిగ్రీ, సొంత బిజినెస్, పిల్లలు లేరు, కులప్రసక్తి లేదు. 20 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు 1,2 వరుడు కావలెను. Whats app 9700643195 AJG-1726

★ చౌదరి, 25సం॥, 5'4", ఫుల్ ఫెయిర్, B.Tech, కుల ప్రసక్తి లేదు. 19 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. Whats app 9492589598 AJG-1727

★ చౌదరి, 23సం॥, 5'4", ఫుల్ ఫెయిర్, MBA, ఏకైక కుమార్తె 26 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు సంప్రదాయమైన వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Whats app 7075751815 AJG-1728

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు / విడో / 60y / రిటైర్డ్ పెన్షనర్ / సొంత ఇల్లు / వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7093717220 AJH-134

★ SC మాదిగ / 38y / 5'4" / విడో / Govt. Job / సొంత బిజినెస్ /సొంత ఇల్లు / 5 Cr. ప్రాపర్టీ కలిగిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9502993350 AJH-134

★ చౌదరి / 34y / 5'4" / విడో / MBBS/ గైనకాలజిస్ట్ / ఆంధ్రాలో పండ్ల తోటలు / బిజినెస్ / 5LK P/M) / 6 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9885756781 AJH-134

★ చౌదరి / 35y / డైవర్సీ / 5'4" / MBA / Own బిజినెస్ / ఫ్యాషన్ డిజైనర్ / 2LK P/M) / విజయవాడలో Own House / 6 కోట్ల ప్రాపర్టీ ఉన్న పొలాలు, ల్యాండ్స్ ఉన్న వధువుకి FC/BC 1వ, 2వ వరుడు కావలెను. ఫోన్: 7331120914 AJH-134

అన్నపూర్ణ మ్యారేజెస్

● అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును ●

www.annapurnamarriages.com
గుంటూరు హెడ్ ఆఫీస్ - 9397979718,
విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ - 83673 44466, ఒంగోలు బ్రాంచ్ ఆఫీస్ - 93937 63666,
తెనాలి బ్రాంచ్ ఆఫీస్ - 99851 44113, నెల్లూరు బ్రాంచ్ ఆఫీస్-93979 79740

ఫ్రీగా పెళ్ళి కావలసిన వరుడు, వధువు మీ పూర్తి వివరములను ఇచ్చి IDగా రిజిష్టర్ చేసుకోగలరు.

వరుడు కావలెను

★ కమ్మ- (28639); A-24; 5'1"; MBA; ఆస్థి- 8Cr; ప్రాపర్టీ ఉన్న అందమైన సంప్రదాయమైన వధువుకి B.Tech చదివి Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 9397979718

★ హిందు మాదిగ - (26449); A-35; 5'3"; M.D (Medical); Doctor at USA; ఆదాయం- 55La/Pa ఉన్న అందమైన వధువుకు కుల పట్టింపు లేని Doctor at USA వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 9397979750

★ కమ్మ- (28546); A-29; 5'4"; M.S (Engg); SWE; ఆదాయం- 1.80La/pa; ఆస్థి- 2ఎకరాలు పొలం; ప్రాపర్టీ ఉన్న అందమైన వధువుకి B.Tech చదివి SWE/Govt. Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 9397979750

★ కమ్మ- (29418); A-27; 5'5"; B.E; ఆస్థి- 4Cr; ప్రాపర్టీ ఉన్న అందమైన సంప్రదాయమైన వధువుకి B.Tech చదివి SWE/Business చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 9397979718

★ యాదవ(29796); A-23; 5'3"; B.Com; ఆస్థి- 4Lakhs; ప్రాపర్టీ కలిగిన అందమైన సాంప్రదాయమైన వధువుకు B.Tech చదివి SWE/ Pvt. Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8886953666

★ కాపు- (29357); A-28; 5'; MBA; Pvt. Job; ఆదాయం- 3.60 La/pa; ఆస్థి- 1Flat; ప్రాపర్టీ ఉన్న అందమైన సాంప్రదాయమైన వధువుకి B.Tech చదివి SWE జాబ్ చేసే వరుడు కావలెను. 8184911555

★ హిందు మాల - (30669); A-27; 5'4"; B.Tech; Govt.Job; ఆదాయం- 4.80La/Pa ఉన్న అందమైన వధువుకి Govt. Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8367055566

★ గౌడ- (08169); A-25; 5'6"; Veternary Doctor; ఆదాయం- 6.24 La/pa; ఆస్థి- 50 Lakhs; ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకి Govt. Job చేసే వరుడు కావలెను. 7731011119

★ క్రిస్టియన్ మాదిగ - (13719); A-28; 5'5"; MBA; ఆస్థి- 2Lakhs ప్రాపర్టీ ఉన్న అందమైన వధువుకి డిగ్రీ చదివి Pvt. Job/ Govt. Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8886953666

వధువు కావలెను

★ కమ్మ-డైవర్సీ-(30598); A-34; 5'11"; MBA; SWE; ఆదాయం- 9 La/Pa; ఆస్థి- 5 Cr; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979750

★ కాపు - (28841); A-35; 5'4"; MBA; Pvt. Job; ఆదాయం- 14.50 La/Pa, ఆస్థి- 1 House and 3 sites ప్రాపర్టీ కలిగిన వరుడుకు B.Tech చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979750

★ కమ్మ - (29384); A-28; 5'10"; M.Pharmacy; Pvt. Job; ఆదాయం- 5.5 La/Pa, ఆస్థి- 5acres land, 2 Houses and 1 site ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8886953666

★ బలిజ-(30682); A-31, 5'9", B.Tech; Pvt. Job; ఆదాయం- 4.8La/Pa; ఆస్థి- 1House, 5 Sites & Cash ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8184911555

★ బ్రాహ్మణ-(30362); A-34, 5'5", MCA; Pvt.Job; ఆదాయం- 6.24La/Pa; ఆస్థి- 1House; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979718

★ ఆర్యవైశ్య-(30515); A-29, 5'5"; Intermediate; Pvt Job; ఆదాయం- 1.2 La/Pa; ఆస్థి- 1House & Site; ప్రాపర్టీ కలిగిన వరుడుకు 10th చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979720

★ క్షత్రియులు-(30450); A-28, 5'10", B.Tech; Business; ఆదాయం- 25 La/Pa; వున్న వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Com చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367055566

★ రెడ్డి-డైవర్సీ-(31143); A-31; 6'; B.Com; Business; ఆదాయం- 5 La/Pa; ఆస్థి- 1 House & Lands; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367022266

★ హిందు మాల - (30661); A-33; 5'3"; M.Tech; Pvt. Job; ఆదాయం- 7.2La/Pa, ఆస్థి- 1 House & Land; ప్రాపర్టీ కలిగిన వరుడుకు B.Com చదివిన అందమైన వధువు కావలెను. 8367055566.

★ పద్మశాలి / 40y / విడో / లేట్ మ్యారేజ్ / Govt. Job/ 60,000 P/M / వెల్ సెటిల్డ్ / Hyd.లో సొంత ఇల్లు / ఫైనాన్స్ / 9 కోట్ల ప్రాపర్టీగల వధువుకు కుల ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. ఫోన్: 7093467996 AJH-134

★ రెడ్డి / 30y / 5'3" /డైవర్స్ / కంప్లీట్ ఫెయిర్ / సొంత టూర్స్ & ట్రావెల్స్ బిజినెస్ 2L PM/ 4 కోట్ల ఆస్తి గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 7386494014 AJH-134

కళ్యాణ వేదిక

★ What's app your photo & Bio data to 9347262769. We will send the suitable matches, www.pellisandadi.com ESTD.1991 AJH-134

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే శ్రీ బాలజీ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. ఫోన్:8555980066 / 8328388014 AJH-134

★ శ్రీ గజలక్ష్మి మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల, అన్ని మతాల వారికి 1వ,2వ డైవర్సీ, దేశ, విదేశీ సంబంధాలు వెంటనే కుదుర్చబడును. ఫోన్: 9059900033 AJH-134

★ కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో 1వ,2వ, లేట్ మ్యారేజ్ డైవర్సీస్ విడో విడోవర్స్, పెన్షనర్లకు అన్ని కులాలు వారికి త్వరగా సంబంధాలు కుదుర్చబడును. (స్త్రీలకు ఫ్రీ రిజి.) ఫోన్: 7416303057 AJH-134

★ శ్రీ గణేష్ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల, మతాల వారికి 1వ, 2వ, దేశ, విదేశ సంబంధాలు వెంటనే కుదుర్చబడును. ఫీజు మగవారికి రూ. 1000/-, ఆడవారికి ఫ్రీ. Email:devirazia@gmail.com. 7396195102 AJH-134

★ కేవలం కమ్మ వారికి మాత్రమే / మొదటి / రెండవ / లేట్ / దేశ విదేశీ వివాహ సంబంధాలకై సంప్రదించండి ఫోన్ : 9849006361 AJH-16384

గమనిక: ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.


ఎగుమతులపై నీరవ్ మోదీ ప్రభావం ఉండదు : జిజెఇపిసి

ముంబై : నీరవ్ మోదీ కుంభకోణం ప్రభావం జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపించక పోవచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో దర్యాప్తు సంస్థలకు సహకరించడంతోపాటు, తప్పు చేసినట్టు తేలితే మోదీ, అతడి బంధువులందరిపైనా చర్యలు తీసుకుంటామని జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతి ప్రోత్సాహక మండలి (జిజెఇపిసి) చైర్మన్ ప్రమోద్ కుమార్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి కుంభకోణాలు తలెత్తకుండా బ్యాంకులు సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ఎప్పటి నుంచో కోరుతున్నట్టు చెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదిక ఆధారంగా మోదీ, అతడి కుటుంబ సభ్యులు, గీతాంజలి గ్రూపు జువెలరీ సంస్థల ప్రమోటర్ మెహుల్ చోక్సీలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అగర్వాల్ చెప్పారు.

మోసగాళ్ల చెరలో బ్యాంకులు

ఉద్యోగులు, వ్యాపారులు, దగాకోరుల కుమ్మక్కు

సామాన్యుల సొమ్ముకు భద్రత కరువు



దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని ముఖ్యంగా ప్రభుత్వరంగ (పిఎస్‌యు) బ్యాంకులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) స్కామ్ తీవ్రంగా కుదిపేస్తోంది. ఎన్‌పిఎల కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న బ్యాంకింగ్ రంగం ఈ స్కామ్ దెబ్బతో పూర్తి నిస్సహాయ స్థితిలో పడిపోయింది. విశ్వసనీయత, తమ సొమ్ముకు ఏం కాదన్న భరోసా కారణంగా ప్రజలు తమ కష్టార్జితాన్ని బ్యాంకుల్లో దాచుకోవడానికి ఇష్టపడతున్నారు. ప్రజల సొమ్మంతా బ్యాంకులకు చేరుతుండటంతో బ్యాంకులను కొల్లగొట్టడం వల్ల ఒకేసారి వందల కోట్లు సొంతం చేసుకోవచ్చన్న భావన దగాకోరు వ్యాపారుల్లో ఏర్పడింది. వ్యాపారులు, కంపెనీల ప్రమోటర్ల అవతారాల్లో మోసగాళ్లు యథేచ్ఛగా బ్యాంకులను దోచేస్తున్నారు. వారికి అవినీతిపరులైన ఉద్యోగులు తోడవుతున్నారు. ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన అన్ని బ్యాంకు కుంభకోణాల్లోనూ ఉద్యోగులు అందులోనూ బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న అధికారుల పాత్రనే ఎక్కువగా ఉండటం ఆందోళనకరంగా ఉంది. ఆర్థిక సంస్కరణలు ఆరంభమైన తొలినాళ్లలోని హర్షత్ మెహతా కుంభకోణం, కొత్త మిలీనియం ప్రారంభంలో మార్కెట్లను కుదిపేసిన కేతన్ పరేఖ్ కుంభకోణం.. ఈ రెండూ కూడా ఉద్యోగుల ప్రమేయంతో జరిగినవే. గత ఆరేడేళ్ల కాలంలో బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన పలు కుంభకోణాల్లోనూ బ్యాంకు ఉద్యోగులు పాత్ర బయటపడింది. 2012-16 మధ్యకాలంలో పిఎస్‌యు బ్యాంకులు 22,743 కోట్ల రూపాయలు నష్టపోయాయి. 2011-12 తర్వాతి నుంచి బ్యాంకింగ్‌రంగాన్ని కుదిపేసిన కుంభోకాణాల గురించి క్లుప్తంగా..

రూ. 8,000 కోట్లు

2014లో సిండికేట్ బ్యాంక్‌ను 8,000 కోట్ల రుణాల కేసు కుదిపేసింది. బ్యాంకు మాజీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కె జైన్ లంచాలు తీసుకొని ఈ భారీ రుణాన్ని మంజూరు చేసినట్టుగా ఆరోపణలు వచ్చాయి. తగినన్ని సెక్యూరిటీలు లేకుండా కేవలం అవినీతి కారణంగా మంజూరైన ఈ రుణం బ్యాంకు బ్యాలెన్స్ షీట్‌లో ఎన్‌పిఎలను పెంచింది. రెండేళ్ల తర్వాత 2016లో సిండికేట్ బ్యాంక్‌కు సంబంధించి మరో కుంభకోణం బయటపడింది. కేవలం నలుగురు వ్యక్తులు 380 బోగస్ ఖాతాలను ప్రారంభించి దొంగ చెక్కులు, ఎల్‌ఒయులు, ఎల్‌ఐసి పాలసీలను ఉపయోగించి బ్యాంకును 1,000 కోట్ల రూపాయల మేర దగాచేశారు. కోల్‌కతాకు చెందిన బిపిన్ వొహ్రా అనే పారిశ్రామికవేత్త 2014లో బోగస్ డాక్యుమెంట్లతో సెంట్రల్ బ్యాంక్ నుంచి దాదాపు 1,400 కోట్ల రూపాయలు కొట్టేశారు.

రూ. 7,000 కోట్లు

2016-17లో దేశంలోని అతిపెద్ద వజ్రాల వ్యాపార సంస్థ విన్సమ్ డైమండ్స్ కూడా రుణాల ఎగవేతలతో వార్తల్లోకి వచ్చింది. ఈ కేసు కూడా నీరవ్ మోదీ తరహా కేసేకావడం గమనార్హం. విన్సమ్ బకాయిల మొత్తం దాదాపు 7,000 కోట్ల రూపాయలు. ఎల్‌ఒయు, ఎల్‌ఒసిల మార్గంలో ఈ సంస్థ భారీ మొత్తాలను బ్యాంకుల నుంచి దండుకుంది.

రూ. 1,500 కోట్లు

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఐడిబిఐ వంటి బ్యాంకుల్లో కొందరు అధికారులు కుమ్మక్కై 10 వేలకు పైగా బోగస్ ఖాతాలను తెరిచినట్టు 2011లో సిబిఐ వెల్లడించింది. ఈ బోగస్ ఖాతాలను ఉపయోగించి రుణాల పేరుతో సుమారు 1,500 కోట్ల రూపాయలు వారు కొల్లగొట్టారు.

రూ. 5,000 కోట్లు

2018లో తాజాగా ఆంధ్రాబ్యాంక్ మాజీ డైరెక్టర్‌ను 5000 కోట్ల రూపాయల రుణ కుంభకోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఇటీవలనే అరెస్ట్ చేసింది. గుజరాత్‌కు చెందిన స్టెర్లింగ్ బయోటెక్ అనే సంస్థకు అక్రమంగా, లంచాలు తీసుకొని రుణాలు ఇచ్చినట్టుగా ఆయనపై ఇడి ఆరోపణలు చేస్తోంది.

రూ. 6,000 కోట్లు

2015లో జైన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ అనే సంస్థ ఉద్యోగులు సెంట్రల్ బ్యాంక్‌ను సుమారు 200 కోట్ల రూపాయల మేర దగా చేశారు. అదే ఏడాది వివిధ బ్యాంకుల ఉద్యోగుల ప్రమేయం ఉన్న 6,000 కోట్ల రూపాయల ఫారెక్స్ స్కామ్ కూడా బయటపడింది.

రూ. 2,223 కోట్లు

కోల్‌కతాకు చెందిన నీలేష్ పరేఖ్ శ్రీ గణేష్ జువెలరీ హౌజ్ ప్రమోటర్. ఏకంగా 20 బ్యాంకులను 2,223 కోట్ల రూపాయల మేర ముంచారు. 2016లో ముంబైలో అరెస్టయ్యారు. రుణాల సొమ్మును షెల్ కంపెనీల ద్వారా దారి మళ్లించినట్టు చెబుతున్నారు.



చిత్తూరు జిల్లా కలెక్టర్, కంపెనీ ఉద్యోగులతో కలిసి యునిక్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేస్తున్న సెల్‌కాన్ చైర్మన్ వై గురు

ధర రూ.7,999

సెల్‌కాన్ నుంచి 'యూనిక్' స్మార్ట్‌ఫోన్

తిరుపతి (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌కు చెందిన మొబైల్ ఫోన్ల కంపెనీ సెల్‌కాన్... తన తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా యునిక్ పేరుతో సరికొత్త స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.7,999. ఐఫోన్ లుక్‌తో ఉండే ఈ ఫోన్‌ను శనివారం చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, సెల్‌కాన్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ వై గురు ఆవిష్కరించారు. సెల్‌కాన్ మహిళా ఉద్యోగులే తొలి యూనిక్ ఫోన్ కొనుగోలు చేశారు. తిరుపతి సమీపంలోని యూనిట్‌లోనే ఈ ఈ స్మార్ట్ ఫోన్లు తయారు అవుతున్నాయి. 'ఇంత తక్కువ ధరలో ఇలాంటి అత్యాధునిక ఫీచర్స్ ఉన్న స్మార్ట్ ఫోన్ భారత మార్కెట్‌లో విడుదల చేయడం ఇదే మొదటిసారి. ఈ ధరల శ్రేణిలో యూనిక్ కొనుగోలుదారులకు అద్భుతమైన అనుభవాల్ని పంచుతుంది' అని వై గురు పేర్కొన్నారు.

'యునిక్' ఫీచర్లు

- సింగిల్ ఫ్లాష్, ఆటో ఫోకస్‌తో 16 ఎంపి వెనుక కెమెరా
- ఫిక్స్‌డ్ ఫోకస్‌తో 8 ఎంపి ముందు కెమెరా
- ఐదు అంగుళాల హెచ్‌డి స్ర్కీన్
- 2700 ఎంహెచ్ బ్యాటరీ
- 3 జిబి రామ్, 32 జిబి ఇంటర్నల్ మెమరీ
- 64 జిబికి విస్తరించుకునే సదుపాయం

పిఎన్‌బి స్కామ్‌లో ఇటలీ బ్యాంకు

న్యూఢిల్లీ : పిఎన్‌బి స్కామ్‌లో దేశీయ బ్యాంకులతో పాటు ఇటలీకి చెందిన ఒక బ్యాంకు కూడా ఇరుక్కుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు పేరుతో జారీ అయిన బోగస్ ఫారిన్ లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ ఆధారంగా ఇంటెసా సాన్‌పౌలో ఎస్‌పిఎ హాంకాంగ్ శాఖ గీతాంజలి జెమ్స్‌కు 14.08 కోట్ల రూపాయల విలువైన ఫారిన్ కరెన్సీని ముట్టజెప్పింది. ఈ మొత్తాన్ని ఇప్పుడు పిఎన్‌బి వచ్చే మార్చిలోగా ఇటలీ బ్యాంకుకు తిరిగి చెల్లించాలి. పంజాబ్ నేషనల్ బ్యాంకును బోగస్ ఎల్‌ఒసిల జారీ ద్వారా ముంచిన స్కామ్‌లో నీరవ్ మోదీతోపాటు ఆయన మేనమామ మెహుల్ చోక్సీ కూడా నిందితునిగా ఉన్నారు. చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ దాని అనుబంధ కంపెనీలు బోగస్ ఎల్‌ఒయుల ద్వారా దాదాపు 4,886 కోట్ల రూపాయల విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని కొల్లగొట్టాయి. పిఎన్‌బి ఉద్యోగులు అనధికారికంగా, మోసపూరితంగా జారీ చేసిన ఎల్‌ఒయుల ఆధారంగా విదేశాల్లోని భారతీయ బ్యాంకుల శాఖల నుంచి ఈ సొమ్మును గీతాంజలి గ్రూప్ కంపెనీలు నొక్కేశాయి. ప్రస్తుతం గీతాంజలి పాల్పడిన మోసానికి సంబంధించి పోలీసులు ఎఫ్‌ఐఆర్ దాఖలు చేశారు.

జీరవ్ మోదీ స్కామ్ 11,300 కోట్ల రూపాయలకు సంబంధించి ఇంకా ఎఫ్‌ఐఆర్ దాఖలు కాలేదు. నీరవ్ మోదీ కంపెనీలకు సంబంధించి 280 కోట్ల రూపాయల మోసం కేసులో జనవరి 31న సిబిఐ తొలి ఎఫ్‌ఐఆర్ దాఖలు చేసింది.



హైదరాబాద్‌లో శనివారం ప్రత్యక్ష పన్నులపై ఐసిఎఐ హైదరాబాద్ బ్రాంచ్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న జాయింట్ కమిషనర్ మినీ చంద్రన్

నాట్కో ఫార్మా ఎపిఐ ప్లాంట్‌కు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యుఎస్‌ఎఫ్‌డిఎ) నుంచి స్థానిక నాట్కో ఫార్మాకు పెద్ద ఊరట లభించింది. హైదరాబాద్ సమీపంలోని మేకగూడ వద్ద ఉన్న కంపెనీ ఎపిఐ ప్లాంట్‌లో యుఎస్‌ఎఫ్‌డిఎ తనిఖీలు పూర్తి చేసింది. ఈ నెల 12 నుంచి 16 వరకు ఈ తనిఖీలు జరిగాయి. తనిఖీల సందర్భంగా ఎఫ్‌డిఎ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని కంపెనీ పేర్కొంది. అమెరికాకు ఎపిఐలు, ఫార్ములేషన్లు ఎగుమతి చేసే అన్ని కంపెనీల ఉత్పత్తి యూనిట్లను ఎఫ్‌డిఎ ఎప్పటికపుడు తనిఖీ చేస్తుంటుంది. ఈ తనిఖీల సందర్భంగా ఉత్పత్తి ప్రమాణాలు, నాణ్యత విషయంలో ఏమైనా లోపాలు ఉంటే ఫారం-483 రూపంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. ఆ లోపాలు సరిదిద్దుకుని, ఎఫ్‌డిఎ మళ్లీ వాటిని ఆమోదించే వరకు ఆ కంపెనీలు తమ ఉత్పత్తులను అమెరికాలో మార్కెట్ చేసేందుకు అవకాశం ఉండదు. ఎఫ్‌డిఎ అభ్యంతరాలతో ఇటీవల అనేక ప్రముఖ భారత ఫార్మా కంపెనీలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మేకగూడ ఎపిఐ ప్లాంట్ ఉత్పత్తి, నాణ్యతా ప్రమాణాలపై ఎఫ్‌డిఎ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడంతో నాట్కో ఫార్మా ఊపిరి పీల్చుకుంది.

వ్యూహం మార్చి విజయపథంలో...



పిఎస్‌కె ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్. 1979లో సబ్‌కాంట్రాక్ట్‌లు చేసే కంపెనీగా మొదలై ఇప్పుడు ఇన్‌ఫ్రా రంగంలో ముఖ్య కంపెనీల్లో ఒకటిగా దూసుకుపోతోంది. ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పుట్ట మహేష్ కుమార్ తమ వ్యాపారాన్ని క్రమంగా విస్తరించుకుంటూపోతున్నారు. ఎప్పటికైనా ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు చేపట్టాలన్న డ్రీమ్‌తో ముందుకు వెళుతున్నారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ సాధించిన విజయాలు, విస్తరణ కార్యకలాపాల గురించి ఎబిన్ ఆంధ్రజ్యోతి 'బెస్ట్ ఇన్ ది బిజినెస్'తో పంచుకున్నారు.

మీరు కంపెనీలో బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎలాంటి మార్పులు చేపట్టారు?

మా నాన్న సుధాకర్ యాదవ్ 1974లో వ్యాపారాన్ని ప్రారంభించారు. 2009 వరకు కంపెనీలో చురుగ్గా వ్యాపార బాధ్యతలు నిర్వర్తించారు. 2009లో నేను కంపెనీలో బాధ్యతలు చేపట్టేనాటికి ఇన్‌ఫ్రా రంగం పరిస్థితి బాగాలేదు. మా కంపెనీ కూడా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. ఫైనాన్స్ తీసుకుని వస్తే గానీ కంపెనీ నడిచే పరిస్థితి లేదు. ఏడాదిన్నరపాటు క్షుణ్ణంగా ఇన్‌ఫ్రా రంగాన్ని గురించి అధ్యయనం చేసిన తర్వాత సబ్ కాంట్రాక్టర్ వ్యాపారం బదులుగా సొంతంగా వర్క్స్ తెచ్చుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చాం. 2010 నుంచి 2013 వరకు చాలా కష్టమైంది. 2013 చివర్లో ఒక టెండర్‌ను దక్కించుకున్నాం. విజయవంతంగా పనులు పూర్తిచేయడంతో లభించిన ప్రోత్సాహంతో దూకుడుగా ముందుకు వెళ్లాం. రహదారుల రంగానికే పరిమితం కావొద్దని నిర్ణయించి నీటి పారుదల రంగంపై దృష్టిసారించాం. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఎపి, తెలంగాణలో పోటీగా నీటి పారుదల ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. వీటిలో మేము పాల్గొన్నాం. ఇప్పుడు నాలుగు సొంత హైవేలు, మూడు ఇరిగేషన్ ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయి. మరో రెండు హైవే ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదరనున్నాయి. సబ్ కాంట్రాక్టులు చేసినప్పుడు మా నాన్న బిల్స్ కోసం పడినంత టెన్షన్ ఇప్పుడు లేదు.

మీరు చేస్తున్న ప్రాజెక్టుల విలువ ఎంత ఉంటుంది?

ఇప్పుడు టర్నోవర్ 800 కోట్ల రూపాయలు ఉంది. 4,000 కోట్ల రూపాయల ఆర్డర్లున్నాయి. మరో 1,500 కోట్ల రూపాయల వర్క్స్ తుది దశలో ఉన్నాయి. నేను బాధ్యతలు చేపట్టిన ప్రారంభంలో 100 కోట్ల రూపాయల వర్క్స్ ఉండేవి. ఇప్పుడు చేతినిండా పనులున్నాయి.

మీరు ఎదుర్కొన్న సవాళ్లేంటి?

అప్పుడు బిఒటి (బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాజెక్టుల్లో చాలా మంది పాలుపంచుకునే వారు. ఈ తరహా ప్రాజెక్టుల్లో కంపెనీ, బ్యాంకర్లు పెట్టుబడి పెట్టి ప్రాజెక్టును పూర్తి చేస్తారు. టోల్ గేట్ల ద్వారా రాబడి వస్తుంది. 15-20 ఏళ్ల కాలంలో రహదారిపై ఎన్ని వాహనాలు వెళతాయి. ఎంత రాబడి వస్తుందని ముందే లెక్కలు వేసేవారు. అయితే పరిస్థితుల్లో, ప్రభుత్వ విధానాల్లో ఎప్పుడైనా మార్పులు రావచ్చు. కాబట్టి బిల్ ఆధారితంగా ముందుకు వెళ్లాలని మేము నిర్ణయించుకున్నాం. ఇపిసి, ఐటమ్ రేటు ప్రాజెక్టులను ఎంచుకున్నాం. ప్రారంభంలో మా కంపెనీలో నలుగురైదుగురు ఉద్యోగులు ఉండే వారు. ప్రస్తుతం మా సంస్థలో 2,000 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు.

కంపెనీ విస్తరణ ఎలా ఉంది?

ఎపి, తెలంగాణతోపాటు తమిళనాడులో ప్రాజెక్టులు చేస్తున్నాం. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో ప్రాజెక్టులు చేశాం. ఉత్తరాది, ఈశాన్య ప్రాంతాల్లోనూ ప్రాజెక్టులు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించాం.

ఇన్‌ఫ్రాలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు తక్కువగా ఉండటానికి కారణం?

ఇన్‌ఫ్రా చాలా క్లిష్టమైన వ్యాపారం. సైట్ మేనేజ్‌మెంట్, పీపుల్ మేనేజ్‌మెంట్, కల్చర్ మేనేజ్‌మెంట్ చాలా ఉంటుంది. ఈ వ్యాపారం మహిళలు కూడా చేయగలరు. సైట్ విజిట్, లేబర్‌తో మేనేజ్ చేయడం కొంత కష్టంగా ఉంటుంది.

ఇన్‌ఫ్రా రంగంలో పరిస్థితి ఎలా ఉంది?

నరేంద్ర మోదీ ప్రభుత్వం మూలంగా ఇన్‌ఫ్రా రంగంలో బూమ్ వచ్చింది. 2014 నుంచి ఇన్‌ఫ్రా రంగంలో చాలా వర్క్స్ వస్తున్నాయి. బిజెపి ప్రభుత్వం వల్ల ఇన్‌ఫ్రా రంగానికి మేలు జరిగింది. గత మూడేళ్ల కాలంలో మాకు ఏడెనిమిది హైవే ప్రాజెక్టులు వచ్చాయి. అభివృద్ధి బాగా జరుగుతోంది. కొత్త వ్యాపారాల్లోకి విస్తరణలో భాగంగా డిస్టిలరీని ఏర్పాటు చేశాం. అసెట్ ఆధారిత వ్యాపారాలపై దృష్టిసారిస్తున్నాం.

మీ మామ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీకు బంధువు. ఈ నేపథ్యంలో మీకు రాజకీయాల్లోకి వెళ్లే ఆసక్తి ఏమైనా ఉందా?

నేను పూర్తిగా వ్యాపారంపైనే దృష్టిసారిస్తున్నాను. నాన్నకు సపోర్ట్‌కు నియోజకవర్గంలోని కార్యక్రమాల్లో పాల్గొంటాను. మైదుకూరు సమీపంలోని కొత్తపల్లి మా సొంత గ్రామం. సొంత ఊరిని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రోడ్డు అభివృద్ధి చేశాం. ఇంటింటికి నీటి సదుపాయం తదితరాలు కల్పించాం.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,790	---	---	31,370	30,960
క్రితం ముగింపు	31,670	31,500	31,780	31,400	30,870
22 క్యారెట్లు	29,440	---	---	29,070	29,490
క్రితం ముగింపు	29,330	29,150	29,230	29,070	29,400
వెండి (కిలో)	39,750	---	---	39,900	41,700
క్రితం ముగింపు	39,750	40,000	39,800	39,800	41,900

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	72.00	విజయవాడ	77.00
కరీంనగర్	73.00	గుంటూరు	77.00
వరంగల్	74.00	ఒంగోలు	79.00
మహబూబ్‌నగర్	72.00	చిత్తూరు	75.00
కర్నూలు	72.00	నెల్లూరు	75.00
విశాఖపట్నం	73.00	అనంతపురం	75.00
గోదావరి	76.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.40 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	380.00	చిత్తూరు	408.00
వరంగల్	382.00	చెన్నై	415.00
విజయవాడ	383.00	నమక్కల్	395.00
గోదావరి	383.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	385.00	ముంబై	435.00

బ్యాంకు లూటీ









దగా త్రయం

బ్యాంకులను బురిడీ కొట్టించారు.. కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు.. విదేశాలకు చెక్కేశారు. అక్కడ అమ్మాయిలతో చిందులేస్తూ.. విలాసవంతమైన జీవితాలను ఎంజాయ్ చేస్తూ.. స్టార్ హోటళ్లలో జల్సాలు చేస్తున్నారు. వారే ఈ ముగ్గురు.. లలిత్ మోదీ, విజయ్ మాల్యా, నీరవ్ మోదీ.

4 కోట్లకే వందెకరాలు!

సెజ్‌లో కొట్టేసిన గీతాంజలి..

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): వజ్రాలు సానబట్టి ఎగుమతి చేస్తానన్నాడు. మీ పిల్లలకు వజ్రాల కటింగ్ నేర్పిస్తానన్నాడు. 3000 మందికి ఉపాధి కల్పిస్తానని నమ్మబలికాడు. శంషాబాద్ విమానాశ్రయం పక్కన రావిరాల సెజ్‌లో వందెకరాలు అప్పనంగా నాలుగు కోట్లకే కొట్టేశాడు. ఉమ్మడి రాష్ట్రం విడిపోవడానికి ముందు హడావుడిగా భూమి బదలాయింపు జరిగిపోయింది. ఆ భూమిని ఎల్ఐసీకి తాకట్టుపెట్టి ఏకంగా రూ.120 కోట్ల రుణం తీసుకున్నాడు. ఉపాధి లేదు. నైపుణ్యాలు లేవు. మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వానికి టోపీ వేశాడు. ఎవరీ ఘనుడంటే పంజాబ్ నేషనల్ బ్యాంకును ముంచిన నీరవ్ మోదీ మామ, గీతాంజలి కంపెనీ అధినేత మెహుల్ చోక్సీ. రావిరాల సెజ్‌లో ఈడీ దాడులతో తాజా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. మహేశ్వరం మండలం రావిరాలలో 2005లో రాజీవ్ జెమ్స్ పార్క్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సెజ్‌ను ఏర్పాటు చేసింది. 2007లో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి దీనిని ప్రారంభించారు. విలువైన రంగురాళ్లను, వజ్రాలను కటింగ్ చేసి, సానబట్టి, పాలిషింగ్ చేసి, ఎగుమతి చేయడానికి ముందుకు వచ్చే సంస్థలకు ఇందులో స్థలాలను కేటాయించాలని నిర్ణయించారు. ఈ పార్క్‌లో వజ్రాల కటింగ్, పాలిషింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు గీతాంజలి జెమ్స్ ముందుకు వచ్చింది. అప్పటి ప్రభుత్వం ఈ సంస్థకు 95 ఎకరాల స్థలాన్ని కేవలం రూ 3.75 కోట్లకు కట్టబెట్టింది. రాష్ట్ర విభజనకు కొద్ది వారాల ముందు భూమి కేటాయింపు పూర్తయింది. ఎకరా సుమారు రూ. 4 లక్షల రేటుకే గీతాంజలి ఈ స్థలాన్ని దక్కించుకుంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో, ఆగాఖాన్ అకాడమీ పక్కనే ఉన్న ఈ స్థలం విలువ అప్పట్లోనే కనీసం 50 లక్షలు ఉంటుందని అంచనా. ప్రస్తుతం కోటిన్నర పైనే ఉంది. మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తామని, 1500 మందికి వజ్రాల కటింగ్, పాలిషింగ్, ఆభరణాల డిజైనింగ్ వంటి నైపుణ్యాల శిక్షణ ఇస్తామని హామీ ఇచ్చి గీతాంజలి సంస్థ ఈ భూమిని తీసుకుంది. కేటాయించిన స్థలంలో అత్యధిక భాగం ఇప్పటికీ ఖాళీగానే ఉంది. సాధారణంగా ఒప్పందాలను ఉల్లంఘించిన పక్షంలో స్థలాన్ని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది. ఈ స్థలాన్ని గీతాంజలి జెమ్స్ సంస్థ హామీగా పెట్టి ఎల్ఐసీ నుంచి 12 శాతం వడ్డీ రేటుతో కన్వర్టబుల్ డిబెంచర్లు జారీ చేసింది. డిబెంచర్ల జారీ ద్వారా 120 కోట్ల రూపాయలను సమీకరించినట్టు తెలిసింది.

పీఎంవో చెప్పినట్లు చేస్తాం: మంత్రి

ముంబయి, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంపై కేంద్ర ఆర్థిక శాఖ, ప్రధాని కార్యాలయం కలిసి పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివ్ ప్రతాప్ శుక్లా వెల్లడించారు. కుంభకోణం సూత్రధారి నీరవ్ మోదీని భారతదేశానికి రప్పించి, శిక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. ఈ విషయంలో ప్రధాని కార్యాలయం ఏం చెబితే ఆర్థిక శాఖ దాన్ని అమలు చేస్తుందన్నారు. కుంభకోణం దర్యాప్తు సాగుతోందని, దోషులెవరినీ వదిలే ప్రసక్తే లేదని చెప్పారు.


మోసం నిరుడే

▸▸ ఎల్ఓయూల జారీ, రెన్యువల్స్ అన్నీ 2017లోనే: సీబీఐ

న్యూయార్క్, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకులో మహామోసం సాగినది మీ హయాంలో అంటే మీ జమానాలోనే అని కాంగ్రెస్- బీజేపీ తీవ్రస్థాయిలో పరస్పర విమర్శలు చేసుకుంటున్న దశలో సీబీఐ ఓ విషయాన్ని బయటపెట్టింది. ఘరానా మోసగాడు నీరవ్ మోదీ చాలా ఏళ్లుగా పీఎన్‌బీతో పాటు చాలా బ్యాంకులతో లావాదేవీలు కొనసాగిస్తున్నప్పటికీ- ఈ 11, 515 కోట్ల రూపాయల కుంభకోణం గత ఏడాదే జరిగిందని తేల్చింది. గతంలో ఇచ్చిన ఎల్‌వోలయూలను భారీ సంఖ్యలో గత ఏడాది రెన్యువల్ చేశారని పేర్కొంది. ఇందుకు సంబంధించిన సమగ్రమైన ఎఫ్ఐఆర్‌ను సీబీఐ శనివారం నమోదుచేసింది. నీరవ్ మోదీ మేనమామ మెహుల్ ఛోక్సీ పైనా, మరో 16 మందిపైనా అభియోగాలు మోపింది. వీరిలో ఒక ఎండీ, పదిమంది డైరెక్టర్లు, ఇద్దరు పీఎన్‌బీ అధికారులు, మరికొందరు ఇతర వ్యక్తులు ఉన్నారు. ఛోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్, గిలి ఇండియా, నక్షత్ర అనే మూడు సంస్థలు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను 2017లో రూ.4887 కోట్ల మేర మోసం చేశాయని ఆరోపించింది. బ్యాంకు నుంచి 2017లోనే గరిష్ఠంగా 143 ఎల్‌వోయూలు తీసుకుని సొమ్ము మొత్తం గీతాంజలి గ్రూపు సంస్థలకు తరలించినట్లు తేలిందని తెలిపింది. కంపెనీల సీఈఓల పాత్ర ఇందులో కీలకమైనదని పేర్కొంది. ఛోక్సీ అక్రమంగా 224 విదేశీ రుణ హామీ పత్రాలు(ఫారెన్ లెటర్స్ ఆఫ్ క్రెడిట్) పొందినట్లు కూడా సీబీఐ ప్రకటించింది. పన్నెండు వేల కోట్ల కుంభకోణానికి సంబంధించి సీబీఐ మొత్తం ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసింది. బ్యాంకు మాజీ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టి, బ్యాంకు క్లర్కు (సింగిల్ విండో ఆపరేటర్)మనోజ్ ఖరత్‌లతో పాటు నీరవ్ మోదీ సంస్థల ఉద్యోగి హేమంత్ భట్‌ల నివాసాలపై సీబీఐ శుక్ర, శనివారాల్లో దాడులు జరిపి, తరువాత అరెస్ట్ చేసింది. కుంభకోణంలో వారి పాత్రపై ఆరా తీస్తోంది. నీరవ్ మోదీ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారన్నది గోకుల్‌నాథ్, మనోజ్ ఖరత్‌లపై ప్రధాన ఆరోపణ. లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్(ఎల్ఓయూ)ను, లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌ను- జారీ చేసినదీ, విదేశాల్లోని భారతీయ బ్యాంకులకు 'స్విఫ్ట్'(సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్‌బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్) ఆదేశాలను పంపింది వారేనని ప్రాథమికంగా తేల్చారు. ఉద్దేశపూర్వకంగానే నీరవ్ సంస్థలకు ఈ ఎల్ఓయూలను జారీ చేసి, బ్యాంకు ఖాతా పుస్తకాల్లో నమోదు చేయలేదని, నీరవ్‌తో వారు కుమ్మక్కయ్యారని నిర్ధారణకొచ్చారు. ముగ్గురినీ మార్చి 3 దాకా పోలీస్ కస్టడీకి తరలించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం మెహుల్ ఛోక్సీ సారథ్యంలోని గీతాంజలి గ్రూప్ దుకాణాలపై దాడులు చేసింది. ఇప్పటిదాకా నీరవ్, ఛోక్సీలకు చెందిన 35 షాపులు, వర్క్‌షాపులు, బొటీక్‌లపై దాడులు జరిగాయి. రూ. 5674 కోట్లవిలువైన ఆభరణాలు, ఇతర స్థిర, చరాస్తులను సీబీఐ, ఈడీ స్వాధీనం చేసుకున్నాయి. శనివారం జరిపిన దాడుల్లో సీబీఐ రూ 549 కోట్ల విలువైన వజ్రాభరణాలు, బంగారు నగలు స్వాధీనం చేసుకుంది. పీఎన్‌బీలోని ఉన్నతస్థాయి అధికారుల పాత్రను కూడా సీబీఐ దర్యాప్తు చేస్తోంది. 2015-17 మధ్య కాలంలో నీరవ్ మోదీతో పీఎన్‌బీ లావాదేవీల వ్యవహారాన్ని చూసిన ఛీఫ్ మేనేజర్ బచ్చు తివారీ, 2016 మే నెల నుంచి 2017 మే నెల దాకా నీరవ్‌తో వ్యవహారాలు నడిపిన బ్రాడీ హౌస్ బ్రాంచ్ డీజీఎం సంజయ్ కుమార్, మోదీ ఖాతాలను తనిఖీ చేసిన బ్యాంకు ఆడిటర్ మొహిందర్ శర్మలను ఇప్పటికే ఒక రౌండు ప్రశ్నించింది. జనవరి 31న నమోదైన తొలి ఎఫ్ఐఆర్‌లో సీబీఐ... ఈ కుంభకోణంలో ఎనిమిది ఎల్ఓయూల ద్వారా రూ.281 కోట్ల గోల్‌మాల్ జరిగినట్లు పేర్కొంది. ఇపుడు ఆ మొత్తాన్ని రూ.6498 కోట్లుగా పేర్కొంది. మొత్తం అన్ని ఎల్ఓయూల ద్వారా జరిగిన దగా రూ.11,515 కోట్లని తాజాగా వెల్లడించింది.

ఎల్ఐసీకి రూ 1400 కోట్ల నష్టం

పీఎన్‌బీ కుంభకోణం వల్ల లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా రూ.1400 కోట్ల మేర నష్టపోయింది. గత మూడు ట్రేడింగ్ సెషన్స్‌లో ఎల్ఐసీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఎల్ఐసీకి పీఎన్‌బీలో 13.93% షేర్లు ఉన్నాయి. అలహాబాద్ బ్యాంకులో 13.17% షేర్లు, యూనియన్ బ్యాంకులో 13.24% షేర్లు, మెహుల్ ఛోక్సీ సారథ్యంలోని గీతాంజలి జెమ్స్‌లో 2.88% షేర్లు ఉన్నాయి. పీఎన్‌బీలో రూ 11,515 కోట్ల కుంభకోణం జరిగిందన్న వార్త వెలువడిన వెంటనే ఆ మూడు బ్యాంకుల షేర్లు, గీతాంజలి షేర్లు పూర్తిగా పడిపోయాయి. దీనికి పీఎన్‌బీ జారీ చేసిన ఎల్ఓయూలను కొనుగోలు చేసి భంగపడిన వాటిలో ఆ మూడు బ్యాంకుల వాటా చాలా ఎక్కువ కావడమే కారణం.



'మేనేజర్' రిటైర్మెంట్‌తో నీరవ్ లీల బయటకు



ముంబై, ఫిబ్రవరి 17: ముంబైలోని పీఎన్బీ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్‌గా గోకుల్‌నాథ్ శెట్టి రిటైర్ కావడం నీరవ్ మోదీ ఆట కట్టించేలా చేసింది. గతంలో నీరవ్ కంపెనీకి బ్యాంకు నుంచి ఎప్పుడు హామీపత్రం (ఎల్‌వోయూ) కావాల్సివచ్చినా.. గోకుల్‌నాథ్‌శెట్టి గుడ్డిగా సహకరించేవారు. గత జనవరిలో మరోసారి ఎల్‌వోయూ కోసం దరఖాస్తు పెట్టుకోగా.. ఆ స్థానంలో ఉన్న డిప్యూటీ మేనేజర్.. డిపాజిట్‌గా వందశాతం మార్జిన్ సమర్పించాలన్నారు. గతంలో ఎన్నడూ ఇంతపెద్ద మొత్తంలో డిపాజిట్ చేయలేదని కంపెనీ చెప్పడంతో ఆయన బ్యాంకు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందించారు.

అవాక్కయిన సీబీఐ

నీరవ్‌కు చెందిన 3 సంస్థలు కాగితాల మీదే కానీ, భౌతికంగా ఉనికిలో లేవని సీబీఐ దర్యాప్తులో తేలింది. సోలార్ ఎక్స్‌పోర్ట్స్, స్టెల్లార్ డైమండ్స్, డైమండ్ ఆర్ యూఎస్ అనే సంస్థల చిరునామాల్లో వెతికితే అక్కడో మరాఠీ వ్యక్తి కూర్చుని సిగిరెట్ తాగుతున్నాడు... ఈ కంపెనీలు ఏమయ్యాయి? అని సీబీఐ అధికారులు అడిగినపుడు, తనకేమీ తెలియదని, ఆ కంపెనీల పేరిట ఏమైనా ఉత్తరాలొస్తే వాటిని భద్రపర్చడమే తన డ్యూటీ అనీ, కంపెనీలు, ఆఫీసులు గట్రా ఏవీ లేవని బదులిచ్చాడు. దీంతో వారు అవాక్కయ్యారు. డైమండ్ ఆర్ యూఎస్ అనే సంస్థ కార్యాలయం చిరునామాలో నీరవ్‌కు చెందిన ఓ ఛారిటీ సంస్థ తాలూకు బోర్డు కనిపించింది. ఓ ముగ్గురు ఉద్యోగులు అక్కడ మాట్లాడుకుంటున్నారు.

పరారీని నిలిపేసిన నోట్ల రద్దు

తన చుట్టూ ఉచ్చు బిగుస్తోందని నీరవ్‌కు రెండేళ్ల కిందటే తెలుసు. కిందటేడాది జనవరిలో పీఎన్‌బీలో జరిగిన కీలక సమావేశంలో నీరవ్ వ్యవహారంపై చర్చకు వచ్చింది. ఆర్థిక శాఖకు, రిజర్వ్ బ్యాంకుకు నివేదికలు వెళ్లాయి. ఇవన్నీ ఆయనకు ఉప్పందాయి. 2016లో తన సోదరుడు నిశాల్ వివాహ సమయంలోనే ఆయన దేశం విడిచి పారిపోదామని ప్లాన్ వేసుకున్నాడు. ఆ ఏడాది నవంబరు 8న ప్రధాని పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించడంతో నీరవ్ తన ప్రణాళికను తాత్కాలికంగా వాయిదావేసుకున్నాడు. డబ్బా కంపెనీలు పెట్టి వాటిలో పెట్టుబడి పెట్టినట్లు లెక్కలు చూపేవాడు. ఆ నగదును విదేశీ కరెన్సీలోకి మార్చడం, దేశం నుంచి తరలించడం.. ఆయనకు తలకుమించిన పని అయ్యిందని సీబీఐ తెలిపింది..

మోదీ.. జవాబు చెప్పు: రాహుల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: "మీ డబ్బంతా తీసుకొచ్చి బ్యాంకుల్లో పెట్టండి అని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిస్తున్నారు. బ్యాంకుల్లో పెట్టిన సొమ్మును మహా మోసగాడు నీరవ్ మోదీ దోచుకుంటున్నాడు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పీఎన్‌బీ స్కామ్‌కు సంబంధించి జాతికి ప్రధాని మోదీ జవాబు చెప్పాలని, ఎందుకంటే, ఈ కుంభకోణంలో 90 శాతం లావాదేవీలు ఆయన హయాంలోనే జరిగాయని వ్యాఖ్యానించారు. "ప్రధాని బయటకొచ్చి మాట్లాడాలి. ఈ కుంభకోణం ఎలా జరిగిందో ఎందుకు జరిగిందో చెప్పాలి' అని అన్నారు. రాజధానిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ పెద్ద నోట్లను రద్దు చేసిన 2016 నవంబరు 8వ తేదీనే నీరవ్ మోదీ స్కాం కూడా మొదలైందని ఆరోపించారు. పెద్దనోట్ల రద్దు వంటి చర్యల ద్వారా ప్రధాని మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. ఈ స్కామ్‌పై నిజంగా జవాబు చెప్పాలింది ఆర్థిక మంత్రి, ప్రధాని మోదీ అని అన్నారు. నీరవ్‌తో తనకు వ్యక్తిగత సంబంధాలు లేవని, సమస్యను పక్కదారి పట్టించడానికే ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్నానని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

చెన్నైలోనూ నీరవ్ ఎఫెక్ట్

చెన్నై, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు 11 వేల కోట్లకుపైగా కుచ్చు టోపీ పెట్టిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీతో సంబంధాలు కలిగిన చెన్నైలోని మూడు ప్రముఖ నగల దుకాణాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం(ఈడీ) అధికారులు శనివారం తనిఖీలు జరిపారు. ఆళ్వార్‌పేట, వేళచ్చేరి, తేనాంపేటల్లోని నగల దుకాణాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు తనిఖీలు నిర్వహించారు.

'వీజీఎన్' ఆస్తులు అటాచ్

చెన్నై, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): చెన్నైలో ఎస్‌బీఐను కోట్లాది రూపాయలు మోసం చేసిన కేసులో వీజీఎన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన రూ.115 కోట్ల విలువైన భూమిని అటాచ్ చేసినట్టు ఈడీ ప్రకటించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చెన్నైలోని గిండీలో ఉన్న వీజీఎన్ సంస్థకు చెందిన 10.46 ఎకరాల భూమిని అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపింది. ఆ భూమిని వీజీఎన్ 2013లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని హెచ్‌టీఎల్(హిందుస్థాన్ టెలిప్రింటర్స్ లిమిటెడ్) నుంచి కొనుగోలు చేసిందని తెలిపింది.

(6వ పేజీ తరువాయి)

				సీతాఫలం-5, కొబ్బరి-1, బొప్పాయి-2, కరివేపాకు-1	
175	576/2	173	కూరం సూర్య చంద్రరావు తండ్రి రాముడు	వేప-2,మామిడి -3,సీతాఫలం-4, జామ-3,నిమ్మ-1 కొబ్బరి-1	ఎసి షీట్ షెడ్, జిఐ షీట్‌బాత్ రూమ్, తాటాకు షెడ్, తాటాకు పందిరి
176	576/2	174	కారం సీతా రాముడు తండ్రి గంగులు	వేప-1, మామిడి-2, జామ-1, సీతాఫలం-1	ఆర్ సిసి బిల్డింగ్ జిఐ షీట్ బాత్ రూమ్, తాటాకుషెడ్
177	576/2	175	కూరం లక్ష్మణరావు తండ్రి రాములు	సీతాఫలం-2 బొప్పాయి-2,అరటి-3	ఆర్ సిసి బిల్డింగ్ జిఐ షీట్ బాత్ రూమ్, తాటాకు పందిరి
178	576/2	176	కూరం చిరంజీవి తండ్రి సుబ్బారావు	సీతాఫలం-5	ఆర్ సిసి బిల్డింగ్ ఓపెన్ ఎసి షీట్ షెడ్
179	576/2	177	సోయం గంగరాజు తండ్రి రాముడు	-	ఎసి షీట్ పైకప్పు
180	576/2	178	పూనెం ఆదిలక్ష్మి భర్త సత్యనారాయణ	మామిడి-1, కొబ్బరి-2, మునగ-1	ఆర్ సిసి బిల్డింగ్ తాటాకు షెడ్ ఎసి షీట్ పైకప్పు జిఐ షీట్ బాత్ రూమ్
181	576/2	181	కుంజ పోతురాజు తండ్రి లక్ష్మణుడు	-	తాటాకు పైకప్పు

సం/- **సి.హెచ్.భాను ప్రసాద్**, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

ఈ పాపం మీదే.. కాదు మీదే!



పీఎన్‌బీ స్కాంపై కాంగ్రెస్, బీజేపీ పోట్లాట.. ఒకరిపై మరొకరు దాడి.. ఎదురు దాడి

బ్యాంకు అంటే ఆధారపడదగ్గదని అర్థం. ఏ ఆసరా లేని వారికి బ్యాంకులు చాలా వరకు ఆలంబన ఇచ్చాయన్నది నిజం. అలాంటి బ్యాంకింగ్ వ్యవస్థ మీదే జన సామాన్యం నమ్మకానికి తూట్లు పొడిచే స్థాయిలో ఆర్థిక రంగంలో అలజడి సృష్టించిన నీరవ్ మోదీ కుంభకోణం, ఇప్పుడు రాజకీయంగా పెను తుపానుకు కేంద్ర బిందువైంది. పీఎన్‌బీ కుంభకోణం మీ హయాంలోనే జరిగిందంటే.. మీ హయాంలోనే జరిగిందంటూ కాంగ్రెస్, బీజేపీ పోట్లాడుకుంటున్నాయి. పోటాపోటీ ఆరోపణలు చేసుకుంటున్నాయి. మోదీ హయాంలో గత ఏడాదే లెటర్స్ ఆఫ్ అండర్ స్టాండింగ్ ఇచ్చారని కాంగ్రెస్ విమర్శిస్తే.. 2011లోనే స్కాం మొదలైందని, దీనికి అసలైన పాపం మీదేనని బీజేపీ ఎదురు దాడి చేస్తోంది. కాంగ్రెస్ ఆరోపణల్ని తిప్పికొట్టేందుకు కేంద్ర మంత్రులను మోదీ రంగంలోకి దించడం విశేషం.

ఈ మహా మోసంపై 2016లోనే ఉప్పందినా ప్రభుత్వం మౌన ప్రేక్షక పాత్ర వహించిందంటూ దుమ్మెత్తి పోసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సుర్జేవాలా, 'ఛోటా మోదీ' దేశం విడిచి పరారయ్యేందుకు ప్రధాని మోదీ సహకరించడం సిగ్గుచేటు అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాన్ని మోదీ వ్యవస్థీకృతం చేస్తున్నారని మరో నేత కపిల్ సిబల్ విమర్శించారు. ఇక, ముంబైలో నీరవ్ మోదీ జువెలరీ కంపెనీతో లావాదేవీలు నడిపిన ఒక ప్రైవేటు హోల్డింగ్ కంపెనీలో కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి భార్య అనితా సింఘ్వి డైరెక్టరుగా ఉన్నారంటూ రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర ఆరోపణ చేశారు. దీనిపై మండిపడిన సింఘ్వి.. ఈ ఆరోపణలు హాస్యాస్పదమని, నిర్మలపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. కాగా, రాహుల్ గాంధీకి సన్నిహితులైన కొంతమంది కాంగ్రెస్ ఉన్నతస్థాయి నాయకులకు ఈ స్కాంలో పాత్ర ఉందంటూ వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారం యావత్తూ రాజకీయ రంగు పులుముకొంది.

యూపీఏ హయాంలోనే స్కాం

▸▸ నీరవ్‌తో అభిషేక్ మను సింఘ్వి కుటుంబానికి లింకులు.. ఆయనతో వ్యాపార లావాదేవీలు కూడా

▸▸ ఫైర్‌స్టార్ ప్రమోషనల్ కార్యక్రమానికి రాహుల్

▸▸ దేశం నుంచి పారిపోయినా చర్యలు: నిర్మల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పీఎన్‌బీ స్కాం పాపమంతా యూపీఏ సర్కారుదేనని, 2011లోనే ఈ కుంభకోణం జరిగిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నీరవ్ మోదీతో కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి కుటుంబానికి వ్యాపార లావాదేవీలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. నీరవ్ కంపెనీకి చెందిన ఓ ప్రమోషన్ కార్యక్రమం 2013లో జరిగిందని, దానికి రాహుల్ గాంధీ హాజరయ్యారని నిర్మల తెలిపారు. ఆ కంపెనీని స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి ఆరు నెలలపాటు సస్పెండ్ చేసిన సమయంలో ఈ ఘటన జరిగిందని గుర్తు చేశారు. "ఫైర్ స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నీరవ్‌దే. దీనిని అద్వైత హోల్డింగ్స్ నుంచి కొన్నారు. అభిషేక్ మను సింఘ్వి భార్య అనితా సింఘ్వి 2002 నుంచీ అందులో షేర్‌హోల్డర్‌గా కొనసాగుతున్నారు. అనితా సింఘ్వి, ఆవిష్కార్ సింఘ్వి డైరెక్టర్లుగా ఉన్న అద్వైత భవనాన్ని ఫైర్ స్టార్‌కు అద్దెకు ఇచ్చారు. రెండు కంపెనీలూ రుణ లావాదేవీలు జరిపాయి. మీరు మీ భవనాలను అద్దెకు ఇస్తారు. గీతాంజలి జెమ్స్‌ను ప్రోత్సహిస్తారు. అందులో మీ భార్య డైరెక్టర్‌గా ఉంటుంది. ఆ తర్వాత తప్పు జరిగిందని మీరే ఆరోపిస్తారు. బీజేపీని వేలెత్తి చూపే హక్కు కాంగ్రెస్‌కు లేదు" అని నిర్మల వివరించారు. నీరవ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం అన్ని దర్యాప్తు సంస్థలకు స్పష్టం చేసిందన్నారు. నీరవ్ దేశం నుంచి పారిపోయినా.. తమ ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కాగా, అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీయే బ్యాంకింగ్ వ్యవస్థను నాశనం చేసిందని, పీఎన్‌బీ స్కాం ఆ పార్టీకే బూమెరాంగ్ అవుతుందని కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ విమర్శించారు. కాగా, నీరవ్ మోదీ కంపెనీతో తమ కుటుంబానికి ఎటువంటి వ్యాపార లావాదేవీలు లేవని కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి అన్నారు. తమపై ఆరోపణలు చేసిన రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌పై, ఆరోపణలను ప్రసారం చేసిన మీడియాపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావా వేస్తానన్నారు. "అద్వైత హోల్డింగ్స్‌కు పారెల్‌లో వాణిజ్య భవనం ఉంది. దానిని కొన్నేళ్ల కిందటే నీరవ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. అద్వైత హోల్డింగ్స్‌లో నా భార్య, కుమారులు డైరెక్టర్లు" అని సింఘ్వి వివరించారు. భవనాన్ని ఖాళీ చేయాలని గత ఏడాది ఆగస్టులో నోటీసు ఇచ్చామని, డిసెంబరులో ఖాళీ చేశారని తెలిపారు.

క్షణక్షణం జీఎస్టీ!

▸▸ మూడున్నర గంటలపాటు విచారణ.. పోలీసుల ప్రశ్నలకు వర్మ ఉక్కిరిబిక్కిరి

▸▸ కొన్ని ప్రశ్నలకు మౌనం.. దాటవేత.. ల్యాప్‌టాప్, పాస్‌పోర్ట్ స్వాధీనం



హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): రామ్ గోపాల్ వర్మ సినిమా అంటే.. సస్పెన్స్! థ్రిల్లర్! కిర్రుమని తలుపు శబ్ధమైనా.. తుర్రుమని పిట్ట ఎగిరినా కొన్నిసార్లు చెమటలు పట్టేస్తాయి! అచ్చంగా ఇదే స్టైల్‌ను ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు వర్మకే చూపించారు! ప్రశ్నలపై ప్రశ్నలు వేసి ఉక్కిరిబిక్కిరి చేశారు! రామ్ గోపాల్ వర్మ తీసిన 'జీఎస్టీ' ఇంటర్నెట్ సినిమా పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై టీవీల్లో జరిగిన చర్చల సమయంలో సామాజిక కార్యకర్త దేవిపై వర్మ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వర్మపై చర్యలు తీసుకోవాలంటూ ఆమె హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సీసీఎస్‌లోని సైబర్ క్రైం పోలీసుల ఎదుట వర్మ హాజరయ్యారు. అదనపు డీసీపీ రఘువీర్ బృందం దాదాపు మూడున్నర గంటలపాటు వర్మను ప్రశ్నించింది. ఆయనను దాదాపు 25 ప్రశ్నల వరకు అడిగినట్లు సమాచారం. మీరు జీఎస్టీ సినిమాను ఎక్కడ తీశారు? మియా మాల్కోవాతో అభ్యంతరకర సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు? మీ ట్విటర్‌లో పెట్టిన మాల్కోవా ఫొటోలు ఎక్కడివి?, ఐటీ చట్టం ప్రకారం మహిళలను అభ్యంతరకరంగా చూపించడం నేరమే కదా!? టీవీ చర్చల్లో దేవిపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలకు మీ సమాధానం ఏంటి?, దేవితో మీరు పోర్న్ సినిమా తీస్తాననడం ఎంతవరకు సమంజసం? భారతీయ చట్టాలు ఈ సినిమాకు వర్తించవన్న మీ వాదనకు ఆధారాలు ఏమిటి? సినిమాను అమెరికాలో తీశానంటున్నారు కదా! అక్కడి నుండే అప్‌లోడ్ చేశామంటున్నారు కదా! అలా ఎలా తీశారు? సినిమాకు పెట్టిన పెట్టుబడి ఎక్కడిది? దానిని విమియో వెబ్‌సైట్‌కు ఎంతకు అమ్మారు? మాల్కోవాకు డబ్బులు ఎవరు ఇచ్చారు? సినిమాకు వాడిన ఎక్విప్‌మెంట్ ఎక్కడిది?, అమెరికాలో మీకు ఎవరు డబ్బులిచ్చారు?, ఆ విమియో వెబ్‌సైట్లో సినిమా ఎలా అప్‌లోడ్ అయింది? అని ప్రశ్నించినట్లు తెలిసింది. 'మీరు జీఎస్టీ సినిమాను ఎక్కడ తీశారు' అని అడిగిన ప్రశ్నకు అసలు తాను ఆ సినిమానే తీయలేదని సమాధానమిచ్చారు. తాను అసలు షూటింగ్‌లోనే పాల్గొనలేదంటూ వర్మ ఇచ్చిన జవాబుకు ప్రతిగా ఆయనే తన ట్విటర్లో పోస్టు చేసిన ఫొటోలు, కామెంట్లు వర్మ ముందు పెట్టారు. అయితే... తాను స్కైప్‌లోనే డైరెక్షన్ చేశానని, నేరుగా చేయలేదని వర్మ చెప్పగా.. మాల్కోవాతో ఆయన ఉన్న ఫొటోలను ముందు పెట్టారు. భారతీయ చట్టాల ప్రకారం నగ్నత్వాన్ని చూపడం నేరమే కదా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేకపోయినట్లు తెలిసింది. "జీఎస్టీ సినిమాను ఇండియాలో తీయలేదు. నాది కేవలం కాన్సెప్ట్ మాత్రమే. సినిమాను అమెరికా, పోలెండ్, యూకేల్లో తీశారు. దానికి భారతీయ చట్టాలు ఎంత మాత్రం వర్తించవు. దానిని అమెరికన్ ప్రొడక్షన్స్ వారు తీశారు. ఆ సినిమాకు సంబంధించి నేను ఒక్క రూపాయి కూడా వారి నుంచి రెమ్యునరేషన్ తీసుకోలేదు." అని వర్మ బింకంగా చెప్పినట్లు సమాచారం. ఆయన చెప్పిన సమాధానాలపై సంతృప్తి చెందని పోలీసులు తదుపరి విచారణకు శుక్రవారం రావాలని ఆదేశించారు. విచారణ అనంతరం వర్మకు చెందిన ల్యాప్‌టాప్, పాస్‌పోర్టును స్వాధీనం చేసుకున్నారు.

సారీ చెప్పిన వర్మ: ఓ టీవీ చానల్ చర్చా కార్యక్రమంలో మహిళా సంఘం నేతలు దేవి, మణిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్మ.. శనివారం మరో చర్చా కార్యక్రమంలో వారికి క్షమాపణలు చెప్పారు. అయితే, వర్మ సారీని ఐద్వా నేత మణి స్వీకరించలేదు. కాగా, విచారణ సందర్భంగా తానో పోలీస్ ఆఫీసర్‌గా నటించినట్లుగా ఫీలయ్యానని, ఆ తరహా పాత్రకోసం తనను డైరెక్టర్లు సంప్రదించవచ్చని వర్మ తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్ట్ చేశారు.

మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ - పోస్ట్‌గ్రాడ్యుయేట్ (పీజీ) పరీక్షలో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ప్రకాశం జిల్లాకు చెందిన **విరించి యాదవ్, ఉమా మహేశ్వరి** జాతీయ స్థాయిలో వరుసగా 9, 16 ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరి విజయ ప్రస్థానం వారి మాటల్లోనే..

టాపర్స్ వాయిస్

విరించి.. విజయం

తల్లిదండ్రుల స్ఫూర్తి, సీనియర్ల సూచనలతో మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ - పోస్ట్‌గ్రాడ్యుయేట్ (పీజీ) పరీక్షలో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు సాధ్యమైంది అంటున్నారు ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన విరించి యాదవ్. ఈ నేపథ్యంలో విరించి సక్సెస్ స్టోరీ తన మాటల్లోనే..

రోజుకు ఐదు గంటలు

జాతీయ స్థాయిలో తొమ్మిదో ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. ప్రిపరేషన్‌లో తల్లిదండ్రులు, సీనియర్స్ సలహాలు, సూచనలు పాటించాను. దాంతో విజయం సులువైంది. మొదటి సంవత్సరం నుంచి చివరి సంవత్సరం వరకూ ఉన్న పుస్తకాలను తరచుగా రిఫర్ చేయడం అత్యధిక మార్కుల సాధనకు దోహదం చేసింది. కాలేజీ తరగతులతోపాటు రోజుకు ఐదు గంటలు కష్టపడే వాడిని. చదివిన అంశాలపై ఏ మేరకు పట్టు సాధించానో తెలుసుకునేందుకు ఎక్కువగా మాక్ టెస్ట్‌లు రాసేవాడిని మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేసే వాణ్ని. నీట్‌లో 1200 మార్కులకుగాను 877 మార్కులు వచ్చాయి. చదివేటప్పుడు ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు షటిల్ ఆడటం, సినిమాలు చూడటం వంటివి చేసే వాణ్ని. థియరీతోపాటు ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇస్తూ చదివితే నీట్‌లో ర్యాంక్ సాధించటం అంత కష్టమేమీ కాదు.



తల్లిదండ్రులే స్ఫూర్తి

చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని ఉండేది. అందుకే ఇంటర్మీడియెట్‌లో బైపీసీ గ్రూప్ తీసుకున్నాను. నాన్న డాక్టర్ బి.వి. రంగారావు, అమ్మ డాక్టర్ సావిత్రి. ఇద్దరూ ప్రభుత్వ వైద్యులే. డాక్టర్ చదివేందుకు ఒక రకంగా వారిద్దరే నాకు స్ఫూర్తి. ఇతర రంగాల్లో కంటే డాక్టర్‌కు మాత్రమే ప్రజలకు సేవ చేసే మార్గాలు ఎక్కువగా ఉంటాయి. సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. ఈ అంశాలు కూడా డాక్టర్ వృత్తిని ఎంచుకోవడానికి దోహదం చేశాయి.

విద్యాభ్యాసం

నేను పదో తరగతి వరకు పుట్టపర్తి సత్యసాయి స్కూల్‌లో చదివాను. పదో తరగతిలో 10కి 10 గ్రేడ్ పాయింట్లు వచ్చాయి. ఇంటర్మీడియెట్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాల నుంచి పూర్తి చేశాను. ఇంటర్మీడియెట్‌లో 983 మార్కులు వచ్చాయి. అప్పట్లో రాష్ట్ర స్థాయిలో నాది ఏడో ర్యాంకు. ఎంసెట్‌లో మూడో ర్యాంక్ వచ్చింది. బెనారస్ హిందూ యూనివర్సిటీ ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో కూడా మూడో ర్యాంక్ సాధించాను.

బెనారస్‌లో ఎంబీబీఎస్

వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేశాను. జవహర్‌లాల్ నెహ్రూ, మదన్‌మోహన్ మాలవ్య వంటి ప్రముఖులు చదివిన కాలేజీలో విద్యనభ్యసించాలనే ఉద్దేశంతో ఎంసెట్‌లో మూడో ర్యాంక్ వచ్చినప్పటికీ బెనారస్ హిందూ వర్సిటీలో చేరాను. ఎంబీబీఎస్‌లో చూపిన ప్రతిభకు గోల్డ్‌మెడల్‌తోపాటు మెరిట్ సర్టిఫికెట్లు, నగదు పురస్కారాలు ఎన్నో లభించాయి.

హౌస్ సర్జన్ చేస్తున్నప్పుడు

వారణాసిలోనే హౌస్ సర్జన్ చేస్తున్నప్పుడు లభించే ఖాళీ సమయంలోనే మెడికల్ పీజీ పరీక్షలకు ప్రిపేరయ్యాను. ఎక్కడా కోచింగ్ తీసుకోలేదు. ఆన్‌లైన్‌లో మాత్రం మాక్ టెస్ట్‌లు రాసే వాడిని. సర్జరీ మెడిసిన్ చాలా కష్టమైన సబ్జెక్ట్ కావడంతో తల్లిదండ్రులు, సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకునేవాణ్ని. ఈ విషయంలో ప్రొఫెసర్లు కూడా బాగా సహాయం చేశారు.

ఇద్దరికీ 9వ ర్యాంకే

అమ్మ సావిత్రి కర్నూలు మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అప్పుడు ఎస్వీ యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో తొమ్మిదో ర్యాంకు వచ్చింది (అప్పట్లో సావిత్రి రాష్ట్రంలో జనరల్ సర్జరీ విభాగం ఎంచుకున్న మొదటి మహిళగా గుర్తింపు పొందారు). ఇప్పుడు నాకు కూడా పీజీలో తొమ్మిదో ర్యాంక్ రావడం ఆనందంగా ఉంది.

- ఎస్. శ్రీనివాసులు, ఆంధ్రజ్యోతి, గిద్దలూరు.

ర్యాంకల పంట

నీట్ ఒక్కటే కాదు పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)- భోపాల్ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్, జిప్‌మర్ (జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్) - పాండిచ్చేరి పీజీ ఎంట్రెన్స్ టెస్ట్‌లో 15వ ర్యాంక్, చండీగడ్‌లోని పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) ప్రవేశ పరీక్షలో 6వ ర్యాంక్ వచ్చాయి. ప్రస్తుతం చండీగడ్‌లోని పీజీఐఎంఈఆర్‌లోనే పీజీ జనరల్ సర్జరీ కోర్సు చేస్తున్నాను. నీట్‌లో మంచి ర్యాంక్ వచ్చినప్పటికీ ఈ కోర్సునే కొనసాగించాలని నిర్ణయించుకున్నా.

నాన్నకు ప్రేమతో..



కూతురును డాక్టర్‌గా చూడాలన్నది నాన్న ఆశ.. కానీ ఆ ఆశ తీరకుండానే కన్నుమూశాడు. అయినా నాన్న ఆశయాన్ని బతికించుకోవాలని ఆ కూతురు రాత్రింబవళ్లు కష్టపడి చదివింది. నాన్న డాక్టర్‌గా చూడలేకపోయారనే దుఃఖం కలచి వేస్తున్నా.. ఆయన అనుకున్న లక్ష్యం నన్ను వెనక అడుగు వేయకుండా చూసేది. ఆ స్ఫూర్తే ఈ రోజు నీట్ - పోస్ట్‌గ్రాడ్యుయేట్ (పీజీ) ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 16వ ర్యాంక్‌ను సాధించేలా ప్రేరణగా నిలిచింది అంటున్నారు ఉమామహేశ్వరి. ఆ విజయం వెనుక ఉన్న తపన ఆమె మాటల్లోనే..

నీట్‌లో జాతీయ స్థాయిలో 16వ ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉంది. ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్‌తోనే ఈ విజయం సాధ్యమైంది. రెండు వారాల క్రితం ఫలితాలను స్కోరు రూపంలో తెలిపారు. ఫిబ్రవరి 15న ర్యాంక్‌లకు ప్రకటించారు. అప్పుడు తెలిసింది నా విజయం ఇదీ అని.

రోజుకు పదకొండు గంటలు

నీట్‌లో మొత్తం 19 సబ్జెక్ట్‌లు ఉంటాయి. అందులో ఫార్మకాలజీ, మైక్రో ఆప్తమాలజీ సబ్జెక్ట్‌లు చాలా కష్టమనిపించాయి. ఆ రెండు సబ్జెక్ట్‌లు ఆరు సార్లు చదివితే.. మిగిలిన సబ్జెక్ట్‌లను మూడు సార్లు మాత్రమే రిఫర్ చేశాను. దానికితోడు మాక్ టెస్ట్‌లు రాసేదాన్ని. గతేడాది ఏప్రిల్ నుంచి పీజీ దిశగా కసరత్తు మొదలుపెట్టా. హైదరాబాద్‌లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కోచింగ్ తీసుకున్నా. లెక్చరర్లు ఎంతో ప్రోత్సహించే వారు. దాదాపు రోజుకు పదకొండు గంటలకు పైనే కష్టపడేదాన్ని. ఉదయం తొమ్మిదికి కూర్చుంటే రాత్రి ఒంటి గంట వరకూ చదువుతూనే ఉండేదాన్ని. రాయడానికే ప్రాముఖ్యతనిచ్చేదాన్ని. చదివిన దానిలో తప్పు లేకుండా రాసేందుకు ప్రయత్నించేదాన్ని. సిలబస్‌ను విడగొట్టి.. ఏ రోజు ఏం చదవాలో ప్రణాళిక వేసుకునేదాన్ని. మధ్యలో రిలాక్స్ అయ్యేందుకు ఫేస్‌బుక్, నెట్, వాట్సాప్ చూస్తుండేదాన్ని. నీట్‌లో 1200 మార్కులకుగాను 864 మార్కులు వచ్చాయి.

అమ్మే ధైర్యం

ప్రిపరేషన్‌లో ఎప్పుడైనా ఒత్తిడికి లోనైతే అమ్మ ధైర్యం చెప్పి నిరంతరం స్ఫూర్తి నింపేది. కోచింగ్ తరవాత హైదరాబాద్‌లోని అక్క వాళ్ల ఇంట్లో ఉండి ప్రిపరేషన్ సాగించాను. ఆ సమయంలో అక్క, బావ కూడా బాగా ప్రోత్సహించారు. ఇవన్నీ నా విజయానికి దోహదం చేశాయి.



రేడియాలజీ లేదా జనరల్ మెడిసిన్

పీజీలో రేడియాలజీ లేదా జనరల్ మెడిసిన్ చేయాలనుకుంటున్నాను. నాన్న రేడియాలజీ చేయాలనేవారు. ఆయన కోరిక మేరకు నిర్ణయం తీసుకుంటా. నాన్న మరణానికి కారణమైన క్యాన్సర్ వ్యాధి మూలాలను తెలుసుకోవాలని ఉంది. వచ్చిన ర్యాంక్‌తో ఢిల్లీలో సీటు వస్తుందని భావిస్తున్నా.

అమ్మానాన్న కల

మాది ప్రకాశం జిల్లా దర్శి. అమ్మ లక్ష్మీరాజ్యం, నాన్న నాగిరెడ్డి. అమ్మానాన్నలిద్దరూ ఉపాధ్యాయులు. మేం ముగ్గురం ఆడపిల్లలం. ఎంతో క్రమశిక్షణతో పెంచారు. అమ్మ, నాన్న ఇద్దరికీ నన్ను డాక్టర్ చేయాలని ఉండేది. దాంతో డాక్టర్ చదవడం నా ఆశయంగా మారింది. దాంతోపాటు మా పెద్దమ్మ కూతురు, అల్లుడు ఇద్దరూ డాక్టర్లే. దాంతో వారిని కూడా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాను.

విద్యాభ్యాసం

ఒకటి నుంచి ఏడో తరగతి వరకు కురిచేడులోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివాను. 8 నుంచి 10వ తరగతి వరకు దర్శిలోని సిద్ధార్థ హైస్కూల్‌లో చదివాను. 2011లో విజయవాడలోని శ్రీచైతన్య కాలేజీ నుంచి ఇంటర్మీడియెట్ పూర్తి చేశాను. ఆ ఏడాది ఎంసెట్‌లో నాకు రెండో ర్యాంక్ వచ్చింది. తరవాత ఎంబీబీఎస్ కోసం ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో చేరాను. 74 శాతం మార్కులతో ఎంబీబీఎస్ పూర్తి చేశాను.

ఎక్కువగా కష్టపడాలి

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలు నీట్ నేషనల్ పూల్‌లో చేరాయి. కాబట్టి మన విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీని ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని హౌస్‌సర్జన్ నుంచే నీట్ దిశగా ప్రిపరేషన్ ప్రారంభించడం మంచిది. కాన్సెప్ట్ ఓరియెంటెడ్‌గా చదవాలి. గత ప్రశ్నపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయాలి. తద్వారా ప్రశ్నను ఏవిధంగా అడిగినా సమాధానం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రణాళికాబద్ధంగా చదవడంతోపాటు చదివిన దాన్ని ప్రాక్టీస్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

- పి.వెంకటేశ్వర్లు, ఆంధ్రజ్యోతి, దర్శి.

చాలా సమయం

2011 ఆగస్టులో నాన్న క్యాన్సర్‌తో చనిపోయారు. ఆ ఏడాదే నాకు ఎంసెట్‌లో రెండో ర్యాంక్ వచ్చింది. అదే నాన్న చూసిన మొదటి విజయం. ఆ ఆనందం ఎన్నో రోజులు లేదు. అదే సమయంలో నాన్నకి క్యాన్సర్ అని తేలింది. అప్పటికే సమస్య చివరి దశకు చేరుకుతుంది. ఫలితం లేదని వైద్యులు చెప్పారు. ఇంతలో నాకు ఉస్మానియా వైద్య కళాశాలలో సీటు వచ్చింది. హైదరాబాద్‌లో అక్క దగ్గరకు వచ్చేశా. కాలేజీలో చేరిన పది రోజులకే నాన్న చనిపోయారు. నామీద ఆ ప్రభావం బాగానే పడింది. నాన్న నన్ను డాక్టర్‌గా చూడలేకపోయారనే బాధ కలచి వేసేది. ఎంత ప్రయత్నించినా చదవలేకపోయేదాన్ని. మరో వైపు నాన్న అనుకున్న లక్ష్యం నన్ను వెనక అడుగు వేయకుండా చూసేది. ఎంబీబీఎస్ చాలా కష్టం. నాన్న లేరనే డిప్రెషన్‌లోంచి బయటకు వచ్చి చదవడానికి చాలా సమయమే పట్టేది.

మలేరియా నివారణలో వాడే ఆల్కలాయిడ్

విత్తనాల్లో బీజకవచం, బీజదళాలు ఉంటాయి. వివిధ రకాల విత్తనాలకు మొలకెత్తే సమయం వేర్వేరుగా ఉంటుంది. అలాగే ఒక పండులోగానీ కాయలోగానీ విత్తనాల సంఖ్య కూడా భిన్నంగానే ఉంటుంది.

విత్తనం	మొలకెత్తే సమయం
చిక్కుడు	నాలుగు రోజులు
పొట్ల, బెండ	అయిదు రోజులు
ఆవాలు, ధనియాలు	రెండు రోజులు
కాకర, సొర, దోస	నాలుగు రోజులు

పండు	విత్తనాల సంఖ్య
మామిడి	ఒకటి
వేరుశనగ	రెండు / మూడు
చింత	ఏడు నుంచి పది
ద్రాక్ష	ఒకటి / రెండు
పుచ్చకాయ	అనేకం



విత్తనాల వ్యాప్తి

విత్తనాల వ్యాప్తికి అనేక కారకాలు తోడ్పడతాయి.

- **గాలి:** గాలి ద్వారా వ్యాప్తి చెందే విత్తనాలు తేలికగా, చిన్నవిగా ఉంటాయి. కొన్ని విత్తనాలలో రెక్కలు/ వెంట్రుకలు / ఈకలు వంటి నిర్మాణాలు కనిపిస్తాయి. ఇవి తేలికగా ప్రయాణించడానికి తోడ్పతాయి. ఆర్కిడ్ మొక్కల విత్తనాలకు గాలితో నిండిన సంచులు ఉంటాయి. పత్తి గింజలకు వెంట్రుకల వంటి నిర్మాణాలు ఉంటాయి. జిల్లేడు మొక్క విత్తనాలు తేలికగా ఉంటూ ఒక భాగాన తెల్లని వెంట్రుకలతో ఉంటాయి.
- **నీరు:** నీటి మొక్కల విత్తనాలు కూడా తేలికగానే ఉంటాయి. విత్తన బాహ్య కవచంలో గాలితో నిండిన ఖాళీ స్థలాలు ఉంటాయి. కొబ్బరికాయ నీటిపై తేలుతూ ఒక చోటు నుంచి మరో చోటుకు ప్రయాణం చేసి నేలను చేరుకొని మొలకెత్తుతుంది. బరువైన విత్తనాలు నీటి అడుగుకు చేరి ప్రవాహంలో కొట్టుకుపోతాయి.
- **పక్షులు, జంతువుల ద్వారా వ్యాప్తి:** కొన్ని గింజలు పక్షులకు, జంతువులకు అంటుకొని దూరప్రాంతాలకు తరలి పోతుంటాయి. గోరింక, బుల్‌బుల్ పిట్ట, కాకులు, మొదలైన పక్షులు వేప వంటి రకరకాలైన పళ్లు తింటాయి. ఇవి పక్షుల రెట్టల ద్వారా వ్యాప్తి చెందుతాయి. జంతువులు తిన్న విత్తనాలు కూడా వాటి మలం ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఉడుతలు రకరకాలైన గింజలను, పెంకు ఉన్న విత్తనాలను సేకరించి భూమిలో దాస్తుంటాయి. వీటిని ఆహారంగా వాడుకుంటాయి. కొన్నిసార్లు వాటిని దాచిన స్థలాన్ని మరచిపోతుంది. దీనితో ఆ ప్రదేశాల్లో విత్తనాలు మొక్కలుగా పెరుగుతాయి.
- **మానవుల ద్వారా వ్యాప్తి:** టమాటా, గోబీ పువ్వు, జామ, పియర్ మొదలైనవాటిని ఐరోపా వర్తకులు మనదేశానికి చేర్చారు. అలాగే మనదేశానికి చెందిన చెరకు ప్రపంచమంతా వ్యాప్తి చెందింది. ఎగుమతి, దిగుమతుల ద్వారా ఎన్నో రకాల ఇతర విత్తనాలు ప్రపంచమంతా వ్యాపించాయి.
- **పేలుడు ప్రక్రియ:** చాలా రకాల పండ్లలో విత్తనాలు వాటి గుళిక/ కాయలో ఇమిడి ఉంటాయి. ఇవి ఎండినపుడు పేలి విత్తనాలు అధిక ఒత్తిడితో పరిసరాల్లోకి వెదజల్లినట్లు పడతాయి.
ఉదా: బెండ, ఆవ, బఠానీ.
ఒక ఆవాల చెట్టు తన జాబితాలో సుమారు పదివేలకు పైగా గింజలను ఉత్పత్తి చేస్తుంది. ఇవన్నీ మొలిస్తే కేవలం ఆరేళ్లలో భూగోళం మొత్తం నిండిపోతుంది.

మొక్కల్లో విసర్జన

మొక్కలు నేల నుంచి కొన్ని ద్రవాలను, నీటిని పీల్చుకోవడమే కాకుండా కొన్ని స్రావాలను నేలలోకి విసర్జిస్తుంటాయి అని బ్రుగ్‌మన్స్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. మొక్కల్లో వ్యర్థాలను విసర్జించడానికి ప్రత్యేకావయవాలు ఏమీ ఉండవు. మొక్కల శ్వాసక్రియలో కార్బన్‌డయాక్సైడ్, నీరు అనే వ్యర్థాలను విడుదల చేస్తాయి. కిరణజన్య సంయోగక్రియలో ఆక్సిజన్‌ని వ్యర్థ పదార్థంగా గాలిలోకి వదులుతాయి. మొక్కలు బాష్పోత్సేకం, బిందుస్రావం అనే విసర్జన ప్రక్రియల ద్వారా అధికంగా ఉన్న నీటిని విసర్జిస్తాయి.

మొక్కల్లో వ్యర్థాల నిర్వహణ: కొన్ని మొక్కలు పండ్లలో శిలాజకణాలను నిల్వ చేసుకుంటాయి. స్వీయ రక్షణకు ఉపయోగపడే పదార్థాలుగా మార్చుకుంటాయి. ఆకులు, పండ్లు, బెరడులో నిల్వ చేసి పక్వ స్థితిలో రాలుస్తాయి. వేర్లు, ఆకులు, విత్తనాల్లో విషపూరిత పదార్థాలుగా మారుస్తాయి.

మొక్కలు ప్రధానంగా రెండు రకాల జీవ రసాయనిక పదార్థాలు / ఉత్పన్నాలను విడుదల చేస్తాయి.

ప్రాథమిక జీవక్రియ ఉత్పన్నాలు: ఇవి మొక్కల సాధారణ పెరుగుదలకు, అభివృద్ధికి తోడ్పడతాయి. ఉదాహరణ: పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.

ద్వితీయ జీవక్రియ ఉత్పన్నాలు: పెరుగుదలకు, అభివృద్ధికి కాకుండా ఇతర విధులకు ఉపయోగపడతాయి. ఉదా: టానిన్లు, రెసిన్లు, జిగుర్లు, లెటెక్స్, ఆల్కలాయిడ్లు

టానిన్లు

ఇవి కర్బన సంయోగ పదార్థాలు. మొక్కల వివిధ భాగాల్లో నిల్వ ఉంటాయి. ఇవి ముదురు గోధుమ వర్ణంలో ఉంటాయి. టానిన్లను తోళ్లను పదును చేయడానికి (టానింగ్), మందుల తయారీలోను ఉపయోగిస్తారు. ఉదాహరణ: కేసియా (తంగేడు), అకేసియా (తుమ్మ)

రెసిన్లు: వీటిలో రెసిన్ నాళాలు ఉంటాయి. రెసిన్లలో అత్యధికంగా వివృత బీజాలు ఉంటాయి. వీటిని వార్నిష్‌ల తయారీలో ఉపయోగిస్తారు. ఉదాహరణ: పైనస్

జిగుర్లు: వేప, తుమ్మ మొదలైనవాటి చెట్ల శాఖలు, కాండంపై గాయాలైనపుడు అవి జిగురు వంటి పదార్థాలను స్రవిస్తాయి. ఈ జిగురు నీటిని పీల్చుకొని ఉబ్బుతుంది. ఇది మొక్క గాయాన్ని మాన్పుటకు దోహదం చేస్తుంది. జిగుర్లు ఆర్థిక పరంగా చాలా విలువైనవి. అతికించడానికి, బైండింగ్‌కు, మందుల తయారీలో, ఇతర ఆహార పదార్థాల తయారీలో కూడా ఉపయోగిస్తారు.

లేటెక్స్: జుగురుగా తెల్లగా పాలవలె ఉండే ద్రవ పదార్థాన్ని లేటెక్స్ అంటారు. ఇది మొక్కల్లోని లేటెక్స్ కణాలు లేదా లేటెక్స్ నాళాల్లో నిల్వ ఉంటాయి. హీవియా బ్రెజిలియన్సిస్ (రబ్బరు మొక్క) లేటెక్స్ నుంచి రబ్బరును, జట్రోప మొక్క నుంచి బయోడీజిల్‌ను తయారు చేస్తారు. ప్రస్తుతం చూయింగ్ గమ్ తయారీకి చికిల్ మొక్క సహజసిద్ధమైన లేటెక్స్‌ను వినియోగిస్తున్నారు.

కీటకాహార మొక్కల్లో ఆహార సేకరణ

కొన్ని మొక్కలు తమంతటతాము కావాల్సిన ఆహారాన్ని తయారుచేసుకోకుండా కీటకాలను తింటాయి. ఈ మొక్కల ఆకులకు కీటకాలను పట్టుకోవడానికి వీలుగా సంచి వంటి నిర్మాణాలు ఉంటాయి. నత్రజని తక్కువగా ఉన్న నేలల్లో కీటకాహార మొక్కలు పెరుగుతాయి. అవి కీటకాల నుంచి నత్రజని సంబంధ పదార్థాలను గ్రహిస్తాయి. ఉదాహరణ: డ్రాసిరా, యుట్రిక్యులేరియా, వీనస్ ఫ్లైట్రాప్.

ఆల్కలాయిడ్స్

ఆల్కలాయిడ్	మొక్క	మొక్క భాగం	ఉపయోగం
క్వినైన్	సింకోనా అఫిసినాలిస్ (సింకోనా)	బెరడు	మలేరియా నివారణ
నికోటిన్	నికోటియానా టొబాకమ (పొగాకు)	ఆకులు	క్రిమి సంహారిణి
మార్ఫిన్, కొకైన్	పపావర్ సోమ్నిఫెరమ్ (గంజాయి)	ఫలం	మత్తు మందు, నొప్పి నివారిణి
రిసర్పిన్	రవుల్ఫియా సర్పంటైన్ (సర్పగంధి)	వేరు	పాము కాటు నుంచి రక్షణ
కెఫెన్	కాఫియా అరాబికా (కాఫి మొక్క)	విత్తనాలు	నాడీ వ్యవస్థను ఉత్తేజిత పరుస్తుంది
నింబిన్	అజాడి రక్త ఇండికా(వేప)	విత్తనాలు బెరడు, ఆకులు	యాంటిసెప్టిక్
స్కోపాలమైన్	ఉమ్మెత్త	పండ్లు, పూలు	మత్తుమందు



కనుముక్కల నాగేంద్ర బాబు

జాబ్ కార్నర్

ఎయిమ్స్ రాయ్‌పూర్

ఖాళీలు 72

రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) - పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వారీగా ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్ 45, అసిస్టెంట్ ప్రొఫెసర్ 27
- అర్హత: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ / డిఎం / ఎంసిహెచ్ పూర్తిచేసి ఉండాలి. బోధన/ పరిశోధన రంగాల్లో నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 22 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
- వేతనం: అసిస్టెంట్ ప్రొఫెసర్లకు రూ.1,00,000; అసోసియేట్ ప్రొఫెసర్లకు రూ. 1,88,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1,000 (ఎస్సీ/ ఎస్టీ / దివ్యాంగులు / మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 26
- వెబ్‌సైట్: www.aiimsraipur.edu.in

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్

ఖాళీలు 5

చెన్నై సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ - పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ 2, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ 3
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా / బిఇ / బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: ట్రేడ్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 9
- దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు చివరి తేదీ: ఏప్రిల్ 23
- వెబ్‌సైట్: www.serc.res.in

ఎన్ఐఏబీలో సైంటిస్ట్‌లు

ఖాళీలు 6

హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఏబి) - పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: సైంటిస్ట్ - ఎఫ్ / సైంటిస్ట్ - ఇ 3, సైంటిస్ట్ డి 1, టెక్నికల్ ఆఫీసర్ 2
- అర్హత: సైంటిస్ట్ పోస్టులకు పిహెచ్‌డి ఉత్తీర్ణులై ఉండాలి. టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు బిఎస్సీ ఉత్తీర్ణతతోపాటు ఏడేళ్ల అనుభవం లేదా బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీతోపాటు మూడేళ్ల అనుభవం ఉండాలి.
- వయసు: సైంటిస్టులకు 50 ఏళ్లు, టెక్నికల్ ఆఫీసర్‌కు 35 ఏళ్లు మించరాదు.
- దరఖాస్తు ఫీజు: సైంటిస్టు పోస్టులకు రూ.500, టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు రూ. 200.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 19
- వెబ్‌సైట్: www.niab.org.in

ప్రేమికులం.. లేదు కులం!



ప్రపంచమే ప్రేమ వేదిక...

ఒకప్పుడు... ఒకే వీధిలో ఉన్న వారు, ఒకే కాలేజీలో చదువుకున్న వారు ప్రేమలో పడిపోయే వారు. కులాలతో సంబంధం లేకుండా పెళ్లిళ్లు చేసుకునే వారు! ఇప్పుడు... ప్రేమలకు వేదికలు పెరిగిపోయాయి. కాలేజీల నుంచి కొలువుల ప్రదేశాల వరకు చదువుకునే, పనిచేసే అమ్మాయిల సంఖ్య పెరిగిపోయింది. చదువులు, ఉద్యోగాలకోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకూ వెళ్తున్నారు. అక్కడ పరిచయాలు కాస్తా ప్రేమలుగా మారుతున్నాయి. అవి... పరిణయం దాకా వెళ్తున్నాయి. మరీ ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ కంపెనీల ఆఫీసులు అంతర్రాష్ట్ర వివాహాలకు చక్కటి వేదికలు అవుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అన్నా చెల్లెళ్లు లఖ్‌నవ్‌లోని ఒకే సాఫ్ట్‌వేర్ కంపెనీలు పని చేస్తున్నారు.



వీరిలో అబ్బాయి రాజస్థాన్‌కు చెందిన బ్రాహ్మణ యువతిని ప్రేమించి పెళ్లాడారు. అమ్మాయి లఖ్‌నవ్‌కు చెందిన క్షత్రియ యువకుడితో ఏడడుగులు నడిచారు. వీరి పెళ్లిళ్లకు పెద్దల నుంచి ఇసుమంతైనా అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడం విశేషం. విద్యావంతులు పెరగడం, ప్రపంచీకరణ తదితర పరిణామాల నేపథ్యంలో తల్లిదండ్రుల ఆలోచనలో కూడా మార్పు కనిపిస్తోంది. 'ప్రయోజకులైతే చాలు! కులానిదేముంది' అనే కోణంలో పెద్దలు ఆలోచిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా... గతంలో కులం ఒక సామాజిక హోదాగా ఉండేది. ఇప్పుడు మనం చేసే ఉద్యోగం లేదా వ్యాపారం, ఆర్థిక స్థితిగతులే సామాజిక హోదాకు గీటురాళ్లుగా మారాయి. ఉమ్మడి కుటుంబాలున్నప్పుడు ఇంట్లో మిగిలిన వారు ఏమనుకుంటారో అనే సంశయం కనిపించేది. ఊళ్లో ఏమనుకుంటారో అనే భయమూ ఉండేది. ఇప్పుడు... చిన్నకుటుంబాలు పెరిగిపోతున్నాయి. పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. "నా కుటుంబం, నా బిడ్డల సంక్షేమం ముఖ్యం. మిగిలిన వాళ్లు ఏమనుకున్నా ఎందుకు పట్టించుకోవాలి?" అనే కోణంలో ఆలోచిస్తున్నారు. దీనికి తోడు యువతలో ఆర్థిక స్వావలంబన పెరిగింది. ఇంజనీరింగ్ పూర్తికాగానే ఉద్యోగాలు... సంపాదన! ఆర్థికంగానే కాదు ఆలోచనా పరంగా కూడా తల్లిదండ్రుల కంటే ఓ అడుగు ముందున్నది యువత. కులాంతర, రాష్ట్రాంతర, దేశాంతర వివాహాల సంఖ్య పెరగడానికి ఇవన్నీ కారణమవుతున్నాయని సామాజికవేత్తలు చెబుతున్నారు.



పెరుగుతున్న కులాంతర వివాహాలు

ఆయన ఒక కంపెనీలో సీనియర్ ఉద్యోగి. ఇటీవలే రిటైర్ అయ్యారు. ఆయన ఇద్దరు కుమార్తెల్లో... పెద్దకూతురు మతాంతర వివాహం చేసుకుని విదేశాలలో స్థిరపడ్డారు. చిన్న కూతురు ఉత్తరాదికి చెందిన ఓ ఐఏఎస్ అధికారిని పెళ్లాడారు. కులాంతర వివాహాలను పెద్దగా ఇష్టపడని ఆయన కుటుంబ పెద్దలతో సహా అందరూ వచ్చి ఈ రెండు పెళ్లిళ్లను వైభవంగా జరిపించారు.

అది... కులం పేరు ఎక్కువగా వినిపించే విజయవాడ నగరం! ఒక సందర్భంగా జరిగిన కులం గొడవల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. విధ్వంసం సృష్టించి జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ప్రస్తుతానికి వస్తే... తన కుమార్తె వైరి వర్గపు వ్యక్తిని ప్రేమిస్తే ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా పెళ్లి చేసి పంపించారు. ఇదేమిటని తన కులపోళ్లు ప్రశ్నించగా... 'ఎప్పుడూ ఒకేలా ఉంటామా? మనం వద్దన్నా వారు పెళ్లి చేసుకుంటారు. అదేదో మనమే పెద్దరికం చూపితే పరువు నిలుస్తుంది' అని ఓ చిన్నసైజు ఉపన్యాసం ఇచ్చారు.

అయితే ఓకే...

రాజమండ్రికి చెందిన దివ్య ఇంజనీరింగ్ చదివి హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఆమె సహోద్యోగి అనిరుధ్ (పంజాబీ)ని ఇష్టపడింది. తన ప్రేమ విషయాన్ని ఇంట్లో చెప్పింది. "ఏడాదిగా అనిరుధ్ నాకు తెలుసు... అతని మంచి చెడ్డలూ తెలుసు. మీరు తెచ్చే ఎవరో ముక్కూముఖం తెలియని అబ్బాయి కంటే అనిరుధ్ బెటర్. మీరే ఆలోచించండి" అని తల్లిదండ్రులకు చెప్పింది! వారూ అర్థం చేసుకున్నారు. పెళ్లికి ఓకే అన్నారు. దివ్య, అనిరుధ్ పెళ్లి చేసుకుని ఆనందంగా ఉన్నారు.



హైసొసైటీలో 'ఆల్ ఈజ్ వెల్'

నటుడు జగతిబాబు తన కుమార్తెను ఆమె ఇష్టపడిన విదేశీ అబ్బాయికి ఇచ్చి అంగరంగ వైభవంగా పెళ్లి జరిపించారు. 'మనమేంటి... మన కులమేంటి... సంప్రదాయమేంటి!' అంటూ ఎవరెవరో వచ్చి గుండెలు బాదుకున్నా ఆయన పట్టించుకోలేదు. మహేశ్‌బాబు తన సహనటి, మరో రాష్ట్రానికి చెందిన నమ్రతను పెళ్లాడారు. యువతరం హీరోలు రామ్‌చరణ్ తేజ్, అల్లు అర్జున్, మంచు విష్ణు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే విషయంలో కులాన్ని పట్టించుకోలేదు. ప్రేమను, మంచినే చూసుకున్నారు. తండ్రి నాగార్జున దారిలోనే... ఆయన తనయుడు నాగచైతన్య ప్రయాణించారు. సహ నటి, కేరళ కుట్టి సమంతను మతాంతర వివాహం చేసుకున్నారు. సినీ స్టార్‌లే కాదు సంపన్న వర్గాలు, ఎగువ మధ్యతరగతి కుటుంబాల్లో కులాల పట్టింపులు సడలుతున్నాయి. ఇదే పరిస్థితి మధ్య తరగతిలోనూ కనిపిస్తోంది. సమస్యల్లా... దిగువ మధ్య తరగతి, పేద వర్గాల్లోనే! అసలు విషయం ఏమిటంటే... తమకంటే ఆర్థికంగా ఉన్నతమైన వారి నుంచి 'కులాంతర వివాహం ప్రతిపాదన' వస్తే అవతలి వారు మరింత ఈజీగా అంగీకరిస్తున్నారు.

ప్రోత్సాహ ఫలితమా...

కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ కులాంతర వివాహాలకు 2.5 లక్షల రూపాయలు నజరానా ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం రూ.50వేలు కానుక ప్రకటించింది. కాకపోతే... వధూవరుల్లో ఒకరు కచ్చితంగా దళితులై ఉండాలనే నిబంధన అమలులో ఉంది. దేశంలోనే అత్యధికంగా కులాంతర వివాహాలు జరుగుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. 2017-18 సంవత్సరంలో కేంద్రప్రభుత్వానికి 789 దరఖాస్తులు రాగా... అందులో 152 తెలంగాణ జంటలవే!

అమ్మాయి కావాలి!

కులాంతర వివాహాలు జరుగుతుండటానికి ప్రేమలు ఒక్కటే కారణం కావడం లేదిప్పుడు! అమ్మాయిలు దొరక్కపోవడమూ కారణంగానే కనిపిస్తోంది. మరీముఖ్యంగా... ఉన్నత కులాల్లో కొంతమంది పెళ్లికాని ప్రసాద్‌లుగా మిగిలిపోతుండటానికీ ఇదే కారణం! విజయవాడ తదితర ప్రాంతాలలో పెళ్లి కోసం ఇతర ప్రాంతాలకు సైతం వెళ్తుండటం బాగా పెరిగింది. "కట్టుబాట్ల పేరిట ఎన్నాళ్లని ఉంటాం! కాలంతోపాటు మారాల్సిందే! కులం కోసం పట్టుబడితే ఖర్చైపోయే ప్రమాదమే ఎక్కువ" అని ఇటీవలే ఇలాంటి పెళ్లి చేసుకున్న ఒక యువకుడు అన్నారు. 'కులం ఏదైనా ఫర్వాలేదు. మంచి సంబంధం చూడండి' అని అబ్బాయి తరపు వారే స్వయంగా మ్యారేజ్ బ్యూరోలను కోరుతున్నారు! "కులం పట్టింపులేదనే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే... పెళ్లి మాత్రం తమ సంప్రదాయం ప్రకారమే జరగాలనే పట్టింపులు కొందరిలో కనిపిస్తున్నాయి" అని విజయవాడలోని ఓ మ్యారేజీ బ్యూరో ప్రతినిధి రమాదేవి తెలిపారు.

ఇది మరో కోణం...

ఒకవైపు కులాంతర, మతాంతర వివాహాల సంఖ్య పెరుగుతుండగా... మరోవైపు పరువు హత్యలూ జరుగుతున్నాయి. గత రెండున్నరేళ్లలో 17కుపైగా పరువు హత్యలు జరిగాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ నివేదిక ప్రకారం పరువు హత్యలు అధికంగా జరుగుతున్న రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచాయి. ఇలాంటి దారుణాలు గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో అధికం. అసలు రికార్డుల్లోకి ఎక్కని పరువు హత్యలకు లెక్కేలేదు. దేశంలో జరుగుతున్న పరువు హత్యల్లో 30 శాతం యూపీలోనే జరుగుతున్నట్లు ఐద్వా జరిపిన సర్వేలో వెల్లడైంది. పంజాబ్, రాజస్థాన్, బిహార్, హరియాణా గ్రామాల్లో పరువు హత్యలు వందల సంఖ్యలో నేటికీ జరుగుతున్నాయి. సుప్రీం వద్దన్నా కుల పెద్దలు కులాంతర వివాహాల్ని రద్దుచేయడంతో పాటు వారికి శిక్షలు కూడా వేస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

సబితా తనయుడు...

మాజీ హోంమంత్రి సబితా ఇంద్రా రెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డిదీ కులాంతర ప్రేమ వివాహమే. కోస్తాంధ్ర నుంచి వచ్చి ఏపీలో స్థిరపడిన స్రవంతి, కార్తీక్ రెడ్డి బీటెక్ చదివే రోజుల్లో ప్రేమలో పడ్డారు. 2010లో సబిత హోంమంత్రిగా ఉన్నప్పుడే వీరి పెళ్లి జరిపించారు. "మా కులాలు, ప్రాంతాలు వేరైనప్పటికీ మా అమ్మగారు, మా అత్తామామలు పెద్ద మనసుతో అంగీకరించడంతో పెళ్లికి ఎటువంటి ఇబ్బంది రాలేదు. ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉన్నాం" అని కార్తీక్ రెడ్డి తెలిపారు.





పోచారం సురేందర్ రెడ్డి దంపతులు

పోచారం పుత్రుడి ప్రేమపెళ్లి

తెలంగాణ రాష్ట్ర మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి రెండో కుమారుడు సురేందర్ రెడ్డి... ప్రియతమను ప్రేమ వివాహం చేసుకున్నారు. హైదరాబాద్‌లో చదువుకుంటున్న వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. కులాలు వేరు కావడంతో పెద్దలు తొలుత వీరి పెళ్లికి అంగీకరించలేదు. దీంతో 2003లో సురేందర్ రెడ్డి, ప్రియతమ స్నేహితుల సహాయంతో హైదరాబాద్‌లో పెళ్లి చేసుకున్నారు. తర్వాత కొద్దిరోజులకు పెద్దలే మారి... పిల్లలను అక్కున చేర్చుకున్నారు.



ప్రేమ.. 3 రోజుల్లో పెళ్లి

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావుదీ ప్రేమ వివాహమే. 1993లో తిరుపతిలో చదువుకుంటుండగా సుజాతతో ప్రేమలో పడ్డారు. ఒకరినొకరు ఇష్టపడిన మూడో రోజే పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. బొండా ఉమ కాపు సామాజిక వర్గానికి చెందినవారు కాగా... ఆయన సతీమణిది కమ్మ సామాజిక వర్గం.



భార్య రీనా, కొడుకుతో బోడ ధర్మేందర్

రాష్ట్రాంతర ప్రేమ...

మంచిర్యాల పట్టణానికి చెందిన మాజీ మంత్రి బోడ జనార్దన్ తమ్ముడు బోడ ధర్మేందర్ బెంగాలీ యువతి రీనారాణిని పదేళ్ల క్రితం పెద్దల అంగీకారంతో ప్రేమవివాహం చేసుకున్నారు. బోడ ధర్మేందర్‌ది దళిత సామాజిక వర్గం. రీనారాణి తండ్రి సింగరేణిలో ఉద్యోగం చేసేవారు. ఈ క్రమంలో మంచిర్యాలలోని ఒకే కాలనీలో నివసిస్తున్న ధర్మేందర్, రీనారాణి మధ్య ప్రేమ చిగురించి, పెళ్లి దాకా వెళ్లింది. వీరి పెళ్లి సమయంలో బోడ జనార్దన్ చెన్నూర్ శాసనసభ్యునిగా ఉన్నారు.

వికసించిన ప్రేమలు

మనసున్న మా'రాజు'

'ఏడాది తర్వాత కూడా మీ ప్రేమ ఇలాగే ఉంటే... తప్పకుండా పెళ్లి చేస్తాం'... ఇది సినిమా డైలాగ్ కాదు. ఏపీ బీజేపీ శాసనసభాపక్ష నేత, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తన కుమార్తె శ్యామల దీపికతో చెప్పిన మాట! శ్యామల దీపిక విశాఖపట్నం గాయత్రీ ఇంజనీరింగ్ కాలేజీ బీటెక్ ఫైనలియర్ చదువుతుండగా, బీకామ్ చదువుతున్న సునీల్ అగర్వాల్‌ను ఇష్టపడ్డారు. ప్రేమ వివాహం కోసం తండ్రి ఆమోదం కోరారు. అప్పటికీ విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే కాదు. వ్యాపారవేత్తగా, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా సమాజంలో పెద్ద పేరుంది. భిన్నమైన కులం, సంప్రదాయానికి చెందిన యువకుడిని పెళ్లాడతానని కుమార్తె చెప్పగానే ఆయన కోప్పడలేదు! "ఓ ఏడాది ఆగిన తర్వాత దీనిపై చర్చిద్దాం. అప్పుడు కూడా మీరిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావిస్తే... తప్పకుండా దగ్గరుండి జరిపిస్తా" అని హామీ ఇచ్చారు. సరిగ్గా ఏడాది తర్వాత సునీల్ అగర్వాల్ తల్లిదండ్రులే వచ్చి విష్ణు కుమార్‌ను కలిశారు. వారిద్దరికీ వివాహం చేస్తే తాము కూడా సంతోషిస్తామని చెప్పారు. దీనిపై తమ వర్గం నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినా విష్ణు కుమార్ రాజు లెక్క చేయలేదు. "నా కుమార్తెకు మాట ఇచ్చాను. దానిని నిలబెట్టుకోకపోతే తండ్రిగా ఆమె దగ్గర తల ఎత్తుకోలేను" అని చెప్పి విశాఖలోని తాజ్ హోటల్‌లో వైభవంగా పెళ్లి జరిపించారు. "పిల్లలకు ఒక వయసు వచ్చాక అన్ని విషయాలపై అవగాహన ఏర్పడుతుంది. ఒకరినొకరు అర్థం చేసుకుంటామని వారికి నమ్మకం కలిగాక.. పెద్దలు అడ్డు చెప్పడంలో అర్థం లేదు. అయితే... ఈ కాలం పిల్లల విషయంలో కాసింత జాగ్రత్తగా ఉండాలి. ఫేస్‌బుక్, వాట్సాప్‌లు అంటూ చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉంటున్నారు. అమ్మాయిలు " అని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.



సీపీఐ నారాయణ ఇద్దరు పిల్లలకూ...

సీపీఐ సీనియర్ నేత నారాయణ పిల్లలిద్దరూ ప్రేమ పెళ్లిళ్లే చేసుకున్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆయన కూతురు స్పందన తమిళ బ్రాహ్మణుడైన దేవంత్‌ను వివాహమాడారు. నారాయణ కుమారుడు ధీరజ్... తెలుగు బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సంతోషిని ప్రేమించి పెళ్లాడారు.

మొదట అమ్మ భయపడినా, ఇప్పుడు హ్యాపీ!

బెంగళూరులో పని చేస్తుండగా ఆఫీసులో కలిసి పని చేసే ఓ తమిళ అమ్మాయిని ప్రేమించాను. మా ఇద్దరి మనసులు కలిసి, ఒకటవ్వాలనుకోగానే ఇద్దరమూ ఇళ్లలో చెప్పాం. వాళ్లు, మా వాళ్లు ఎడ్యుకేటెడ్ కావడంతో పెద్దగా సమస్య రాలేదు. అదీగాక ఆమె ఫాదర్ గతంలో నన్ను చూడడం, నా వ్యక్తిత్వం కూడా నచ్చడంతో వెంటనే అంగీకరించారు. మా అమ్మ మాత్రం కాస్త భయపడింది! చివరికి ఆమె కూడా అంగీకరించింది. వాళ్లకు తెలుగు రాదు. మాకు తమిళం రాదు. ప్రస్తుతానికి ఇంగ్లీష్‌లోనే మాటలు కలుపుతున్నాం. ఈ ఏడాది మే నెలలో మా వివాహం! భిన్న సంప్రదాయాలకు చెందినప్పటికీ... వివాహం ఎలా చేయాలనే దానిమీద ఇద్దరికీ క్లారిటీ ఉంది. అమ్మాయి మీ ఇంటికి వస్తుంది కాబట్టి మీ సంప్రదాయాల ప్రకారమే చేద్దామని వారే అన్నారు.

- శరత్, ఐటీ ఉద్యోగి

'గోరా' కుటుంబానికి కులం లేదు

కులాంతర, కుల రహిత వివాహాలను ప్రోత్సహించిన వారిలో ప్రముఖుడు గోపరాజు రామచంద్రరావు (గోరా). ఆయన కులంతో సంబంధంలేకుండా వివాహం చేసుకున్నారు. అంతేకాదు.. తన ఐదుగురు కుమార్తెలు, నలుగురు కుమారుల వివాహాలన్నీ కుల రహితంగానే చేశారు. ఈ కుటుంబంలో మూడో తరంలోనూ కులం, కట్నం, మంత్రాలతో సంబంధంలేకుండానే పెళ్లిళ్లు జరుగుతున్నాయి. విజయవాడలో గోరా ఏర్పాటు చేసిన నాస్తిక కేంద్రంలో ఇప్పటిదాకా 2వేలకుపైగా కులాంతర, ఆదర్శ వివాహాలు జరిగాయి.

ఓ నిశ్చితార్థం ఆగింది.. ప్రేమపెళ్లి జరిగింది!

- వేరే యువతితో నిశ్చితార్థానికి సిద్ధపడ్డ ప్రేమికుడు
- ప్రేమికురాలి రంగప్రవేశంతో ఆగిన ఘట్టం



శివాలయంలో దండలు మార్చుకుంటున్న వినయ్, వాణి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రేమించిన అమ్మాయిని కాదని మరో యువతితో పెళ్లికి సిద్ధపడ్డాడు. నిశ్చితార్థానికి అంతా సిద్ధం చేసుకున్నాడు. ఇంతలో పోలీసులను వెంటబెట్టుకొని ప్రేమికురాలు రంగప్రవేశం చేసింది. అంతే.. సీన్ మారిపోయింది. అక్కడే యువకుడితో ప్రేమికురాలికి పెళ్లి చేసి కథను సుఖాంతం చేశారు పెద్దలు. జనగామ జిల్లా చిలుపూర్ మండలం చిన్నపెండ్యాలకు చెందిన శాగ వినయ్.. వరంగల్‌కు చెందిన కానుగంటి వాణి నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే వాణికి తెలియకుండా మరో యువతితో వినయ్ పెళ్లి కుదుర్చుకున్నాడు. శనివారం యువతి ఇంటి వద్ద నిశ్చితార్థానికి ఏర్పాట్లు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న వాణి స్థానిక పోలీసుల సాయంతో అక్కడికి చేరుకుంది. దీంతో వినయ్ వాస్తవాన్ని అంగీకరించాడు. వెంటనే గ్రామ పెద్దలు అక్కడి శివాలయంలో వినయ్, వాణికి వివాహం జరిపించారు.

రగిలిన పగలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య, రాజేశ్వరిల ఒక్కగానొక్క కుమారుడు నేదూరి హరీశ్ (22). అతను ఇదే గ్రామంలో ఎదిరింట్లో ఉండే రచన(20)ను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. రచన తల్లిదండ్రులు మరణించడంతో మేనమామ ఇంట్లోనే ఉండేది. ఆమె ప్రేమ పెళ్లిని మేనమామలు సహించలేకపోయారు. పెళ్లైన రెండు నెలలకే హరీశ్, రచనలను గొంతుకోసి చంపేశారు.

కిరాయి హత్య...

వరంగల్‌కు చెందిన అనిత, దివాకర్ ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటామంటే అమ్మాయి తల్లిదండ్రులు ససేమిరా అన్నారు. అగ్రకులంలో పుట్టి దళితుడిని ఎలా పెళ్లాడతావన్నారు. పెద్దల్ని ఒప్పించలేమనుకుని, వాళ్లే గుళ్లో పెళ్లి చేసుకుని హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. కూతురు తమ పరువు తీసిందని అనిత తల్లిదండ్రులు రగిలిపోయారు. కిరాయి గూండాలను పెట్టి కన్న కూతురిని, ఆమె ప్రేమించి పెళ్లాడిన యువకుడిని దారుణంగా చంపించారు.



ముంబైలో స్వాతి- నరేష్ పెళ్లినాటి ఫొటో (ఫైల్)

నమ్మించి చంపారు!

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్లకు చెందిన ఆంబోజు నరేశ్ (24), అక్కడికి సమీప గ్రామమైన లింగరాజుపల్లికి చెందిన స్వాతి(22) కాలేజీ రోజుల్లో ప్రేమించుకున్నారు. వీరి కులాలు వేరుకావడంతో స్వాతి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి వీరి పెళ్లికి అంగీకరించడని తెలిసి.. ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. 2017 మార్చి 22న స్వాతితో కలిసి నరేశ్ ముంబైలోని తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. అక్కడ పోలీసులు, కోర్టును ఆశ్రయించి ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత... స్వాతి తండ్రి బెదిరింపులకు భయపడి ఆమెను పోలీసుల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే నరేశ్‌పై ప్రేమను చంపుకోలేకపోయిన స్వాతి మళ్లీ పది, పదిహేను రోజులకే తిరిగి ముంబైలో నరేశ్ వద్దకు చేరుకుంది. దీంతో శ్రీనివాస రెడ్డి సినిమా ఫక్కీలో హత్యకు పథకం రచించాడు. 'సంప్రదాయం ప్రకారం మళ్లీ పెళ్లి చేస్తాం' అని నమ్మబలికి ఇద్దరినీ రప్పించారు. నరేశ్‌ను చంపేశారు. స్వాతి సొంత ఇంట్లోనే 'ఆత్మహత్య'కు పాల్పడింది.

కన్నతండ్రే కాలయముడు

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన జయదీపిక సమీప గ్రామంలోని మణి అనే వ్యక్తిని ప్రేమించింది. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే. అయినప్పటికీ... జయ దీపిక తండ్రి సూర్య నారాయణ రాజు సహించలేకపోయారు. గత ఏడాది అక్టోబరు 16వ తేదీన కూతురిని కిరాతకంగా హత్య చేశాడు.



మైదాన్
MYDAN
విజయవాడ • ఆదివారం 18 ఫిబ్రవరి 2018





తల్లిదండ్రులతో..

అల్లరి పిల్ల ఆటలో మిన్న..

జెమీమా రోడ్రిగ్స్

జెమీమా రోడ్రిగ్స్..భారత మహిళా క్రికెట్‌లో నయా సంచలనం..రెండు నెలల కిందట ఇంటర్ స్టేట్ అండర్-19 వన్డే టోర్నీలో సౌరాష్ట్రపై అజేయ డబుల్ సెంచరీతో 17 ఏళ్ల ఈ ముంబై టీమ్ కెప్టెన్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. ఇదే టోర్నీలో అంతకుముందు గుజరాత్‌పై 178 రన్స్ స్కోరు చేసిన ఆమె అందరి దృష్టినీ ఆకర్షించింది. స్మృతి మంధాన తర్వాత అండర్-19 టోర్నీలో డబుల్ సెంచరీ కొట్టిన రెండో ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. ఇక ఆ రెండు అసమాన ఇన్నింగ్స్‌తో జెమీమా టీమిండియాకు ఎంపికవడం ఖాయమని తేలిపోయింది. అందుకు ఎంతోకాలం పట్టలేదు. మిథాలీరాజ్ నేతృత్వంలో సౌతాఫ్రికా పర్యటన కోసం భారత జట్టుకు జెమీమా ఎంపికైంది. ఆ జట్టుతో తొలి టీ-20లో తుది జట్టులోకి వచ్చిన ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. దాంతో, 21వ శతాబ్దంలో పుట్టిన భారత తొలి అంతర్జాతీయ క్రికెటర్‌గా కూడా రికార్డు సృష్టించింది.! ఎంతో పటిష్ఠంగా ఉన్న సఫారీల బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొని జమీమా తొలి మ్యాచ్‌లోనే మెప్పించింది..! చిన్నతనంలో బాగా అల్లరి చేసి.. హాకీ, క్రికెట్ రెండు ఆటల్లోనూ మెప్పించిన ఈ ముంబై టీనేజర్ జీవితం ఎంతో ఆసక్తికరం...!

ఎక్కడా కుదురుగా కూర్చొనే అలవాటు జమీమాకు చిన్నప్పటినుంచీ లేదు. నాలుగేళ్ల వయస్సులో ఇల్లుపీకి పందిరి వేసేది. సోదరుడు క్రికెట్ ప్లేయర్ కావడంతో తాను ఆ ఆట ఆడతానని ఒకటే మారాం చేసేది. అలా క్రికెట్‌వైపు ఆమె బుడిబుడి అడుగులు పడ్డాయి. అప్పట్లో రోడ్రిగ్స్ కుటుంబం ముంబైలోని భందూప్‌లో ఉండేది. కానీ ఆమె, సోదరుడు ప్రాక్టీస్ చేసే బాంద్రా గ్రౌండ్ వారింటికి 25 కి.మీ.దూరం. ఉదయాన్నే ఐదు గంటలకు లేచి ఏడింటికి ప్రాక్టీస్ మొదలయ్యే సమయానికి బాంద్రా చేరుకొనేవారు. అక్కడ సాధన అయ్యాక ఇంటికొచ్చి కొద్దిసేపు నిద్రపోయి స్కూల్‌కు వెళ్లేవారు. రోజు అంతదూరం వెళ్లిరావడం ఇబ్బందిగా ఉండడంతో జెమీమా కుటుంబానికి సన్నిహితుడైన బ్రదర్ మాన్యుయెల్ బంద్రాలోని తన ఇంట్లో ఉండాలని వారికి సూచించాడు. అలా బాంద్రాకు మారడంతో రోడ్రిగ్స్‌కు క్రికెట్ ప్రాక్టీస్ చేసేందుకు మరింత ఎక్కువ సమయం లభించింది.

హాకీ ప్లేయర్ కూడా..

జెమీమా అద్భుత క్రికెటరేకాదు.. మంచి హాకీ ప్లేయర్ కూడా. మహారాష్ట్ర అండర్-17, ముంబై అండర్-19 హాకీ జట్లకూ ఆమె ప్రాతినిధ్యం వహించింది. ఎనిమిదేళ్ల వయస్సులో ఓ హాకీ టోర్నీలో 'మోస్ట్ ప్రామిసింగ్ ప్లేయర్'గా దిగ్గజం ధన్‌రాజ్ పిళ్లై నుంచి అవార్డు తీసుకోవడం జీవితంలో ఎప్పటికీ మరువలేనిదని రోడ్రిగ్స్ గర్వంగా చెబుతుంది. అలా ఒకే సమయంలో రెండు క్రీడల్లో రాణించడం ఆషామాషీకాదు. కానీ ఆటలంటే ప్రాణం కాబట్టే తాను అలా రెండు క్రీడల్లో సత్తా చాటడానికి కారణమంటుంది ఆమె. ఎనిమిదేళ్లకే ముంబై సమ్మర్ క్యాంపు మ్యాచ్‌లకు జెమీమా మీడియం పేస్ బౌలర్‌గా ఎంపికైంది. ఆ మ్యాచ్‌ల్లో తొలుత 6,7 నెంబర్లలో అనంతరం వన్‌డౌన్‌లో బ్యాటింగ్ చేసి సత్తా చాటింది. దరిమిలా బ్యాటింగ్‌పైనే దృష్టి పెట్టాలని తండ్రి ఇవాన్ సూచించాడు. దాంతో అప్పటినుంచి ఇక బ్యాట్స్‌వుమన్‌గా మారాలని నిశ్చయించుకున్నట్టు రోడ్రిగ్స్ తెలిపింది. అలా 12 ఏళ్ల వయస్సులో ముంబై అండర్-19 జట్టులో ప్రవేశించింది. అండర్-19 జట్టుకు ఎంపికకాకముందు వరకూ తన వయస్సులోని అందరు పిల్లల మాదిరిగానే జీవితాన్ని ఎంజాయ్ చేయాలని రోడ్రిగ్స్ భావించేది.. కానీ తండ్రి మాత్రం క్రికెట్ తప్ప రెండో ధ్యాస వద్దేవద్దనడంతో ఆమె బాధపడిపోయేది. అండర్-19 జట్టుకు సెలక్టయినా తొలి టోర్నీలో విఫలమైంది. తీవ్ర ప్రాక్టీస్ లేకపోవడమే అందుకు కారణమని గ్రహించిన జెమీమా ఆ తర్వాత క్రికెటే లోకంగా మారిపోయింది. అలా క్రికెట్ తప్ప మరో ధ్యాసలేకుండా గడిపిన ఆమె అందుకు తగ్గ ప్రతిఫలమే పొందింది.

ఆ డబుల్ సెంచరీ..

అది అహ్మదాబాద్‌లో సౌరాష్ట్రతో అండర్-19 వన్డే మ్యాచ్. ముంబై కెప్టెన్‌గా బరిలో దిగిన ఆమెకు..ఆ బాధ్యతలేవీ భారంగా అనిపించలేదు. దిగీదిగడంతోనే శివాలెత్తినట్టు ఆడిన ఆమె..202 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ఒక్కసారి దేశ మహిళా క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. అయితే ఈ డబుల్ సెంచరీ జెమీమా కెరీర్‌ను మలుపు తిప్పినా అంతకుముందు ఆమె గుజరాత్‌పై 178 పరుగులు చేసింది. అయితే బాగా ఆడావంటూ ప్రశంసించిన తండ్రి..ఇన్నింగ్స్ ఆసాంతం నాటౌట్‌గా ఉంటే బావుండేదన్నాడట. ఆ మాటలు రోడ్రిగ్స్‌లో బలంగా నాటుకుపోయాయి. అంతే..సౌరాష్ట్రతో మ్యాచ్‌లో ఆమె డబుల్ సెంచరీ చేయాలన్న తలంపుతో కాకుండా 50 ఓవర్లపాటు క్రీజ్‌లో నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2017-2018 సీజన్ జెమీమాకు చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఇంటర్ స్టేట్ అండర్-19 వన్డే టోర్నీలో 11 మ్యాచ్‌ల్లో 1013 పరుగులు చేసింది. గత ఏడాది అండర్-23 టోర్నీలో గుజరాత్‌పై సెంచరీ,



సెంట్రల్ జోన్‌పై అజేయంగా 71 పరుగులు సాధించింది. 2016 అండర్-19 సీజన్‌లో అయితే రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలతో కదం తొక్కింది. ఈ టోర్నీలో అమోఘంగా రాణించిన జెమీమా బంగ్లాదేశ్‌తో తలపడిన ఇండియా-ఎ జట్టులో చోటు దక్కించుకుంది. ఆ మధ్య జరిగిన చాలెంజర్ టోర్నీలో ఇండియా గ్రీన్‌కు ప్రాతినిధ్యం వహించిన రోడ్రిగ్స్ మూడు మ్యాచ్‌ల్లో 179 పరుగులతో ఆ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్‌గా ఘనత వహించింది.

పూనమ్ రౌత్ ఫోన్‌తో..

కొద్దిరోజుల కిందట హఠాత్తుగా పూనమ్ రౌత్‌నుంచి జెమీమాకు ఫోన్ వచ్చింది. ఎందుకు చేసిందా..అని ఆమె ఆలోచిస్తుండగా 'కంగ్రాట్స్' అంది పూనమ్. అలా ఎందుకు చెప్పిందో అర్థంకాని రోడ్రిగ్స్..అదే విషయాన్ని అడిగింది. అప్పుడు 'నువ్వు టీమిండియాకు సెలెక్ట్ అయ్యావు' అని బదులిచ్చింది. అంతే..జెమీమా ఎగిరి గంతేసింది. ఇక ఆమె తల్లిదండ్రులైతే సంతోషంతో ఏడ్చేశారు !

రోహిత్ శర్మ ఐడల్

రోహిత్ శర్మ తన ఆరాధ్య దైవంగా చెప్పే రోడ్రిగ్స్..సౌతాఫ్రికా పర్యటన సందర్భంగా అతడిని కలుసుకొనేందుకు ఉద్విగ్నంగా ఎదురుచూస్తున్నానని సఫారీ పర్యటనకు బయల్దేరు ముందు చెప్పింది. ఇక లెజెండరీ ప్లేయర్లు మిథాలీ రాజ్, జులన్ గోస్వామి తదితరులతో కలిసి ఆడడం గొప్పగా అనుభూతి అంటోంది. క్రికెట్‌లో అత్యున్నత స్థాయికి చేరుకోవడంతో హాకీని వదిలేసిన రోడ్రిగ్స్‌కు ఇప్పటికీ ఆ ఆటంటే ఎంతో ఇష్టం.


వివక్ష ఎదుర్కొన్నా..

అమ్మాయి కావడంతో అందరిలాగే చిన్న తనంలో జమీమా కూడా వివక్ష ఎదుర్కొన్నది. ఓ క్లబ్‌లో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లగా.. బాలికవంటూ ఆమెకు అనుమతి నిరాకరించారు. దేశ క్రీడా రంగంలో కొద్దికాలం కిందటి వరకూ పురుషులు, మహిళల మధ్య వివక్ష ఉండేదన్న జమీమా.. మిథాలీ రాజ్ సారథ్యంలో భారత్.. వన్డే వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచాక ఆ పరిస్థితిల్లో మార్పు వచ్చిందంటోంది. 'అయినా మనం ఎంత బాగా రాణిస్తే పురుషులు, మహిళల నడుమ భేదం చూపించకూడదని వారు అర్థం చేసుకుంటారు' అని అంటోంది.

తల్లిదండ్రుల పాత్ర అనన్య సామాన్యం

జమీమా నేడు ఈ స్థాయికి చేరుకోవడంలో ఆమె తల్లిదండ్రులు ఇవాన్, లవిత కృషి ఎంతగానో ఉన్నది. అలాంటి తల్లిందుడ్రులు దొరకడం తన అదృష్టం అంటోందామే. 'ఆడపిల్లలేంటి క్రికెట్ ఆడడమేమిటి అని ఎంతో మంది నన్ను నిరుత్సాహపరిచారు. కానీ ఆ సమయంలో వారు వెన్ను తట్టి ప్రోత్సహించి నేను ముందుకు సాగేలా తోడ్పడ్డారు' అని జెమీమా చెప్పింది.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)



కుంబ్లే

నల్లత్రాచు పిచ్చుక, పావురం..

- ఆటగాళ్ల 'ప్రత్యేక' పేర్లు

క్రీడాకారులను అభిమానులు ముద్దుపేర్లతో పిలుచుకోవడం సహజం. ఆటలో ఆయా ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా తమకు నచ్చిన విధంగా ప్రశంసిస్తుంటారు. కొందరికి జంతువుల పేర్లు పెడితే.. మరికొందరిని పక్షులు, కార్టూన్ క్యారెక్టర్లతోనూ సంబోధిస్తుంటారు. అలా ప్రఖ్యాతిగాంచిన వారిలో కొంతమంది ఆటగాళ్లను చూద్దాం.

జంబో..: ఎంతో ఆకర్షణీయమైన ఈ పేరు సంపాదించుకున్న ఆటగాడు అనిల్ కుంబ్లే. లెగ్ స్పిన్నర్ అయిన కుంబ్లే.. బంతిని పెద్దగా గింగిరాలు తిప్పడు. కానీ వేగం, బౌన్స్‌తో బ్యాట్స్‌మెన్‌ను గందరగోళంలో పడేసి వికెట్ సాధించడం కుంబ్లే స్టైల్. అనిల్‌ను సహచరులు, అభిమానులు ముద్దుగా 'జంబో' అని పిలుచుకుంటారు. అయితే ఈ నిక్‌నేమ్ పెట్టింది నవ్‌జోత్ సింగ్ సిద్ధూ అని కుంబ్లే ఓ సందర్భంగా చెప్పాడు. 'ఫిరోజ్ షా కోట్లా స్టేడియంలో ఇరానీ ట్రోఫీలో రెస్టాఫ్ ఇండియాతో మ్యాచ్ సమయంలో ఒక బంతిని వేగంగా విసిరాను. మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సిద్ధూ ఒక్కసారిగా 'జంబో జెట్' అన్నాడ'ని కుంబ్లే చెప్పాడు. 'జెట్'ను వదిలేసి 'జంబో' అని తనను పిలవడం అలవాటైందని తెలిపాడు. ఎక్కువగా ఏనుగులను 'జంబో' అని సంబోధిస్తుంటారు. ఆకారం భారీగా ఉన్నా.. ఏనుగులు ఎంతో శాంతంగా ఉంటాయి. భారత క్రికెట్‌లో కూడా అనిల్ ఇలాంటి గుర్తింపే సొంతం చేసుకున్నాడు. మైదానంలో పోరాట యోధుడిగా, మర్యాదస్తుడిగా కుంబ్లేకు మంచి పేరుంది. ఇలా అభిమానుల గుండెల్లో 'జంబో'గా సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు.



మెక్‌గ్రాత్

పావురం..: ఆస్ట్రేలియా పేసర్ మెక్‌గ్రాత్.. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి గుండెల్లో రైళ్లు పరిగెత్తించేవాడు. అయితే కెరీర్ కొత్తల్లో అతడి కాళ్లు సన్నగా ఉండేవట. అందుకే అతడిని 'పీజియన్ (పావురం)' అని నిక్‌నేమ్‌తో పిలిచేవారట.

పిచ్చుక..: క్రికెట్‌లో ఫీల్డింగ్‌కు గ్లామర్ తీసుకొచ్చిన ప్లేయర్ జాంటీ రోడ్స్. ఫీల్డింగ్ విన్యాసాలతో ఫ్యాన్స్‌ను అలరించిన దక్షిణాఫ్రికా ప్లేయర్ రోడ్స్‌ను ముద్దుగా స్పారో (పిచ్చుక) అని పిలుస్తారు. మైదానంలో జాంటీ విన్యాసాలు ప్రత్యర్థులనే కాదు సహచరులను కూడా ఒక్కోసారి ఆశ్చర్యంలో పడేస్తాయి. 1992 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ బ్యాట్స్‌మన్ ఇంజమామ్‌ను రోడ్స్ రనౌట్ చేసిన ఫీట్ ఇప్పటికీ బెస్ట్‌గా నిలుస్తుంది. లిప్తపాటులో బంతిని అందుకున్న రోడ్స్.. అంతే వేగంగా బంతిని పట్టుకుని గాల్లోకి దూసుకెళ్లి వికెట్లను పడగొట్టడం క్రికెట్ అభిమానులకు ఎప్పుడూ తాజానే..!


కుంగ్ ఫూ పాండా..: శాన్‌ఫ్రాన్సిస్కో బేస్‌బాల్ ప్లేయర్ పాబ్లో సండోవాల్‌ను అభిమానులుకార్టూన్ క్యారెక్టర్ 'కుంగ్ ఫూ పాండా' అంటూ ముద్దుగా పిలుచుకుంటారు. రూపంలో లావుగా ఉన్నా.. అనూహ్యంగా చెలరేగి జట్టును గెలుపు బాటలో నడిపిస్తాడు పాబ్లో.



బ్రయాంట్

పాము..: అమెరికన్ ఫుట్‌బాల్ లెజెండ్ కెన్నీ స్టాబ్లర్‌కు 'పాము' అనే నిక్‌నేమ్ ఉంది. స్కూల్ డేస్‌లో ప్రాక్టీస్ సమయంలో ఎవరికీ చిక్కకుండా దూసుకెళ్తున్న కెన్నీని కోచ్ 'స్నేక్' అనే ముద్దుగా పిలిచేవాడు. అంతర్జాతీయ స్థాయిలో కూడా అదే ఆటతీరును ప్రదర్శించి 'పాము'గా నిలిచిపోయాడు.

నల్లత్రాచు..: అమెరికా బాస్కెట్‌బాల్‌లో 'నల్లత్రాచు'గా కోబ్ బ్రయాంట్ ఫేమస్. విచిత్రమేమిటంటే 'బ్లాక్ మాంబా' అనే పేరును కోబీయే పెట్టుకున్నాడు. లాస్ ఏంజిల్స్ లేకర్స్ మూడుసార్లు ఎన్‌బీఏ టైటిల్ సాధించడంలో బ్రయాంట్ కీలకపాత్ర పోషించాడు. కానీ తర్వాత లైంగిక ఆరోపణల నేపథ్యంలో తీవ్ర అవమానాలకు గురయ్యాడు. ఈ దశలో పరిస్థితులతో 'నల్లత్రాచు'లా పోరాడానని కోబీ చెప్పుకొన్నాడు.



మీకు తెలుసా?


బాస్కెట్ బాల్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో వంద పాయింట్లు సాధించిన ఏకైక ఆటగాడిగా విల్ట్ చాంబర్లేన్ పేరు తెచ్చుకున్నాడు. 1962, మార్చి 2న పెన్సిల్వేనియాలో జరిగిన ఓ ఎన్‌బీఏ మ్యాచ్‌లో తను ఫిలడెల్ఫియా వారియర్స్ తరఫున బరిలోకి దిగి న్యూయార్క్ నిక్స్‌పై ఈ చరిత్రాత్మక ఫీట్ సాధించాడు. మ్యాచ్ మరో 46 సెకన్లలో ముగుస్తుందనగా అతడి స్కోరు 98 పాయింట్లు. చివర్లో వచ్చిన అవకాశాన్ని మెరుపులా ఒడిసిపట్టుకుని సెంచరీ మార్కునందుకున్నాడు. అంతే ఒక్కసారిగా 200 మంది వరకు ప్రేక్షకులు ఫ్లోర్ మీదికి వచ్చి చాంబర్లేన్‌ను అభినందించారు. ఆ తర్వాత 2006లో కోబ్ బ్రయాంట్ అత్యధికంగా 81 పాయింట్లు సాధించగలిగాడు.



సన్నాఫ్ బిర్లా.. కేరాఫ్ క్రికెట్

కుమార మంగళం బిర్లా.. దేశంలోనే ప్రముఖ బిజినెస్ టైకూన్. అలాంటి పారిశ్రామికవేత్త కుమారుడు అంటే.. ఎండ కన్నెరగకుండా ఏసీ రూముల్లో ఉంటూ.. లగ్జరీ కార్లలో తిరుగుతూ.. బిజినెస్ మీటింగుల్లో బిజీబిజీగా గడుపుతుంటాడని అనుకుంటాం. కానీ కుమార మంగళం కుమారుడు ఆర్యమన్ విక్రమ్ బిర్లా రూటే సెపరేటు..! వేల కోట్ల వ్యాపారానికి వారసుడైనా బోర్డు గేమ్‌లో ఆడే వ్యాపార ఆటను కాదని.. చాలెంజింగ్ స్పోర్ట్ క్రికెట్‌వైపే మొగ్గు చూపాడు. ఎర్రటి ఎండలో మైదానంలో చెమట చిందిస్తూ ప్రతిభకు సానబెడుతున్నాడు. ఇప్పుడు మధ్యప్రదేశ్ అండర్-23 జట్టుకు ఆర్యమన్ సారథ్యం వహిస్తున్నాడు. ఆరంభంలో వైఫల్యాలు చవిచూసినా ఏమాత్రం వెరవకుండా రోజు అతడి పరిణతికి నిదర్శనం. 20 ఏళ్ల ఆర్యమన్ గత నవంబరులో రంజీల్లో అరంగేట్రం చేశాడు. అయితే అండర్-23 కల్నల్ సీకే నాయుడు ట్రోఫీలో ఛత్తీస్‌గఢ్‌తో మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో అదరగొట్టి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఆ తర్వాత ఒడిశా, యూపీపై కూడా శతకాలు బాదాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతూ ఆల్‌రౌండర్‌గా ఎదగాలనుకుంటున్నట్టు చెప్పాడు. అన్ని ఫార్మాట్లలోనూ రాణించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు బిర్లా చెప్పాడు. అంతిమంగా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యమన్నాడు. తనను ఇప్పుడంతా క్రికెటర్‌గా గుర్తిస్తున్నారని..తనకు కావాల్సింది అదేనని ఆర్యమన్ సంతోషం వ్యక్తం చేశాడు.

రోజుకూ తన ఆటను మెరుగుపరచుకుంటున్నాడు. నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి మూడు టోర్నీల్లోనూ ఎంపీ జట్టు చిత్తుగా ఓడింది. కానీ విక్రమ్ మాత్రం ఎంతో పరిణతి ప్రదర్శిస్తూ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాడు. 'తగినట్టుగా సన్నద్ధం కాకపోవడం వల్లే ఓటములు చవిచూడాల్సి వచ్చింది. వైట్‌బాల్‌తో క్రికెట్ ఆడిన అనుభవం లేదు. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటామ'ని ఆర్యమన్ చెప్పడం





విరాట్ ఆటకు పాక్ మహిళా క్రికెటర్లు ఫిదా

విరాట్ కోహ్లీపై భారత్‌లోనే కాదు పొరుగుదేశమైన పాకిస్థాన్‌లోనూ ప్రశంసల జల్లు కురుస్తోంది. పాక్ మహిళా క్రికెటర్లు సయ్యదా నైని అబిద్, కైనత్ ఇంతియాజ్.. విరాట్ ఆటకు ఫిదా అయిపోయారు. 'ఇలాంటి ఆటతోనే బ్యాట్స్‌మెన్‌కు అమితమైన గుర్తింపు. 35 సెంచరీలతో అమోఘమైన రికార్డు. కోహ్లీ ఓ జీనియస్' అని సయ్యదా ట్వీట్ చేయగా.. 'వావ్.. ఎంత గొప్ప ఆటగాడు. అద్భుతమైన శతకం' అని ఇంతియాజ్ ట్విట్టర్‌లో పొగిడింది.

కైనత్ ఇంతియాజ్



సయ్యదా నైని అబిద్

సఫారీ గడ్డపై తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకొని పాతికేళ్ల నిరీక్షణకు తెరదించిన భారత జట్టు.. ఇక పర్యటనలో ఆఖరుగా ధనాధన్ పోరులో దుమ్మురేపేందుకు సిద్ధమైంది. కోహ్లీ భీకర ఫామ్‌తో పాటు స్పిన్నర్లు కుల్దీప్, చాహల్ అండతో ఈ సిరీస్‌లోనూ భారతే ఫేవరెట్‌గా ఉంది. నేడు జరిగే తొలి టీ20లో డుమిని నేతృత్వంలో సరికొత్త రూపుతో బరిలోకి దిగుతోన్న ప్రొటీస్ జట్టుతో విరాట్ సేన తలపడనుంది.

- దక్షిణాఫ్రికాతో నేడు తొలి టీ20
- ఫుల్ జోష్‌లో భారత జట్టు
- సురేశ్ రైనాపై అందరి దృష్టి

SONY TEN 1 సాయంత్రం 6 గంటల నుంచి



ధనాధన్‌లోనూ దంచేయాలి!

జొహాన్నెస్‌బర్గ్: చరిత్రాత్మక వన్డే సిరీస్ విజయంతో ఎనలేని ఉత్సాహంతో ఉన్న భారత జట్టు ఇప్పుడు టీ20 సిరీస్‌లో విరుచుకుపడాలని చూస్తోంది. దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల్లో భాగంగా తొలి మ్యాచ్ ఆదివారం న్యూవాండరర్స్ మైదానంలో జరగనుంది. గతేడాది చాంపియన్స్ ట్రోఫీ అనంతరం భారత్ పది టీ20లు ఆడితే ఏడు నెగ్గింది. అలాగే ఏడాది విరామం తర్వాత మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ సురేశ్ రైనా జట్టులోకి రావడంతో అందరి దృష్టి అతడిపైనే ఉంది. అతడితో పాటు కేఎల్ రాహుల్, ఉనాద్కట్ కొత్తగా జట్టులోకి వచ్చారు. బ్యాటింగ్, బౌలింగ్ బలంగా ఉండడంతో ఈ సిరీస్‌లో భారత్‌కు దక్షిణాఫ్రికా ఏమేరకు పోటీనిస్తుందో చూడాలి. భారత జట్టు విజయాల ఊపులో ఉండడంతో ఆటగాళ్లపై ఎలాంటి ఒత్తిడి లేదు. జట్టులోకి కొత్తగా చేరిన రైనా, రాహుల్, ఉనాద్కట్ శుక్రవారం చివరి వన్డేకు ముందు రెండు గంటల పాటు నెట్ ప్రాక్టీస్ చేశారు. శనివారం ఆటగాళ్లకు ఆప్షనల్ ప్రాక్టీస్ ఉండడంతో పాల్గొనలేదు. వన్డే సిరీస్‌లో అయ్యర్ నిరాశపరచడంతో ఈ సిరీస్‌కు అతని స్థానాన్ని ఆల్‌రౌండర్‌గా ఉపయోగపడే రైనాకు అప్పగించే అవకాశముంది. 2015 నుంచి రైనా వన్డేల్లో ఆడలేదు. చివరి టీ20 కూడా ఏడాది క్రితం ఇంగ్లండ్‌పై ఆడాడు. లంకతో జరిగిన టీ20 సిరీస్‌లో ఉనాద్కట్ అద్భుతంగా రాణించి ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగితే భువీ, బుమ్రాతో పాటు తనూ ఉంటాడు. ఓపెనర్లుగా రోహిత్, ధవన్ ఖాయమవడంతో రాహుల్ పరిస్థితి ప్రశ్నార్థకమే. కోహ్లీ, ధోనీ, పాండ్యాలతో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్ఠంగానే ఉంది. స్పిన్నర్లు కుల్దీప్, చాహల్ ఈ సిరీస్‌లోనూ సత్తాచాటే చాన్సుంది.



రైనా

ప్రతీకారేచ్ఛలో సఫారీలు

డుప్లెసిస్ గాయంతో డుమిని నేతృత్వంలో బరిలోకి దిగుతున్న ఆతిథ్య జట్టు ఈ సిరీస్ ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటోంది. డుమినితో పాటు డివిల్లీర్స్, మిల్లర్, క్లాసెన్, మోరిస్ అండతో బ్యాటింగ్‌లో చెలరేగాలని చూస్తోంది. అద్భుత ఫామ్‌లో ఉన్న భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీసేందుకు పెహ్లుక్వాయో, మోరిస్, షంసి, ఫంగిసో ఎదురుచూస్తున్నారు. జోంకర్, పేసర్ జూనియర్ డాలా కొత్తగా జట్టులోకి వచ్చారు.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్, ధవన్, కోహ్లీ (కెప్టెన్), మనీష్ పాండే, రైనా, ధోనీ, పాండ్యా, భువనేశ్వర్ కుమార్, బుమ్రా, కుల్దీప్, చాహల్.

దక్షిణాఫ్రికా: హెండ్రిక్స్, స్మట్స్, డివిల్లీర్స్, డుమిని (కెప్టెన్), మిల్లర్, క్లాసెన్, మోరిస్, పెహ్లుక్వాయో, డాలా, పీటర్సన్, ఫంగిసో.

క్రికెట్ సామ్రాట్

'ముప్పై ఐదో సెంచరీనా.. ఇది నిజం.. వన్డేల్లో కోహ్లీనే అత్యుత్తమ ఆటగాడు'

ఇది ఇంగ్లండ్ దిగ్గజం మైకేల్ వాన్ మాట.

'కేవలం కోహ్లీని అలా చూస్తుంటే చాలు నేనెంతో నేర్చుకోగలను'

దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ మార్‌క్రమ్ వ్యాఖ్య.

'మంచి ఆటగాడు కావాలంటే ప్రతిభ ఉండాలి. అత్యుత్తమ ఆటగాడిగా ఎదగాలంటే మాత్రం విరాట్ లాంటి దృక్పథం ఉండాలి'

భారత దిగ్గజం సునీల్ గవాస్కర్ ఒక సందర్భంలో అన్న మాటిది!

'కోహ్లీని ఏమని పొగడాలి. నా దగ్గర మాటలు లేవు. వెంటనే కొత్త ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కొనుక్కొని నా పదజాలాన్ని మెరుగుపరుచుకోవాలి'

సౌతాఫ్రికాలో కోహ్లీ ఆట గురించి అడిగినప్పుడు రవిశాస్త్రి అన్న మాటలివి. అనేక విశేషణాలు జోడిస్తూ వ్యాఖ్యానానికే కొత్త అర్థం తీసుకొచ్చిన శాస్త్రినే ఇలా అన్నాడంటే.. దక్షిణాఫ్రికాపై కోహ్లీ చూపిన పరాక్రమం అలాంటిది. భారత క్రికెట్‌కు ఎదురులేని సామ్రాట్ అతనే మరి..!

సెంచరీ...! క్రికెట్‌లో ఈ పదానికి ఎనలేని ప్రాముఖ్యత ఉంటుంది. మూడు ఫార్మాట్లలోనూ మూడంకెల స్కోరు చేయాలని ప్రతీ క్రికెటర్ కోరుకుంటాడు. తమ అభిమాన క్రికెటర్ కొట్టిన ప్రతీ సెంచరీని అభిమానులు తమ మస్తిష్కాల్లో పదిలంగా దాచుకుంటారు. సెంచరీల సెంచరీ చేసిన భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఈ ఆటలో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు చేరుకున్నాడు..! ఇప్పుడు అతని బాటలో నడుస్తున్న విరాట్ కోహ్లీ కూడా మంచినీళ్ల ప్రాయంలా శతకాలు బాదేస్తున్నాడు. మన దేశం.. పరదేశం అన్న తేడా లేకుండా.. పిచ్‌ల స్వభావంతో పని లేకుండా.. ప్రత్యర్థి బౌలింగ్ ఎలాంటిదైనా ఊచకోత కోసేస్తూ.. పరుగుల మోతెక్కిస్తున్నాడు. 200 ఇన్నింగ్స్‌ల్లోనే వన్డేల్లో 35 సెంచరీలు కొట్టేసి మరోసారి విస్మయపరిచాడు! అందుకే క్రికెట్ ప్రపంచం మొత్తం కోహ్లీకి సలాం అంటోంది..!

వాస్తవానికి సౌతాఫ్రికా పర్యటనకు బయల్దేరే ముందు టీమిండియాపై, కెప్టెన్‌గా కోహ్లీపై భారీ అంచనాలే ఉన్నాయి. గత రెండున్నరేళ్లుగా టెస్టుల్లో కోహ్లీసేన జైత్రయాత్రను చూసిన వాళ్లంతా.. దక్షిణాఫ్రికా గడ్డపై భారత్‌కు కలగా మారిన టెస్టు సిరీస్ విజయాన్ని ఈ సారి అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కోహ్లీ అండ్ కో సత్తాకు ఈ పర్యటనే గీటురాయి అన్నారు మరికొందరు! కానీ, తొలి రెండు టెస్టుల్లో ఓడి సిరీస్ కోల్పోవడంతో 'షరా మామూలే' అని అందరూ నిట్టూర్చారు. విదేశాల్లో గత కెప్టెన్లకు కోహ్లీకి పెద్ద తేడా ఏమీ లేదని విమర్శకులు పెదవి విరిచారు. కానీ, పక్షం తిరిగేలోపు తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. టెస్టు సిరీస్ కోల్పోయినా.. వన్డేల్లో సౌతాఫ్రికాను దంచికొట్టిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు. సఫారీల గడ్డపై సిరీస్ గెలిస్తేనే పదివేలు అనుకుంటే.. 5-1తో కలలో కూడా ఊహించని విజయం సొంతం చేసుకుంది భారత్. ఈ విజయంలో మిగతా ఆటగాళ్ల కృషి ఉన్నా.. కోహ్లీదే సింహభాగం. ఆరు వన్డేల్లో 186 సగటుతో 558 పరుగులు చేయడం మామూలు విషయమా!. కోహ్లీ రాణిస్తాడనుకున్నాం కానీ, ఈ స్థాయిలో అదరగొడతాడని ఊహించి ఉండరు.

అంచనాలకు అందని ఆటే కోహ్లీని ప్రత్యేకంగా నిలుపుతుంది. సవాళ్లు ఎదురైన ప్రతీసారి తనలోని అత్యుత్తమ ఆటతీరును బయటకు తీయడంతోనే విరాట్ ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ ప్లేయర్‌గా కితాబందుకుంటున్నాడు. లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని అందుకోవడంలో విరాట్‌ను మించిన క్రికెటర్ లేడనే చెప్పాలి. టెస్టు సిరీస్ కోల్పోవడంతో ఎలాగైనా సరే వన్డేలు నెగ్గాలని కోహ్లీ నిశ్చయించుకున్నాడు. ఆ దిశగా కంకణబద్ధుడై పోరాడాడు. తొలి వన్డేలోనే ఛేదనలో అద్భుత సెంచరీతో జట్టును గెలిపించి ఆ దిశగా అడుగు వేశాడు. ఇక, మూడో వన్డేలో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విరాట్ చేసిన భారీ శతకం గురించి ఎంత చెప్పినా తక్కువే. దూకుడుకు మారుపేరైన అతడు ఇన్నింగ్స్‌లో సగం కంటే ఎక్కువ బంతులు ఓపిగ్గా ఎదుర్కోవడం... 160 పరుగుల ఆ ఇన్నింగ్స్‌లో వంద పరుగులు వికెట్ల మధ్య పరుగెత్తి సాధించాడంటే అతని తపన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. పరిస్థితులకు తగ్గట్టు ఆట తీరును మార్చుకోవడంలో తనకు తానే సాటి అనేలా చేశాడు. ఇక, ఆఖరు వన్డేకు వచ్చేసరికి తన దైన శైలిలో రెచ్చిపోయాడు. 129 పరుగుల్లో బౌండ్రీల రూపంలోనే 88 రన్స్ రాబట్టిన విరాట్.. సెంచూరియన్‌లో ఆడిన షాట్లు నభూతో అనిపించాయి. అప్పటికే సిరీస్‌ను గెలిచినా తనలో.. జట్టులో ఎలాంటి ఉదాసీనత లేకుండా చూశాడు. గెలుపే తమ లక్ష్యం అని ముందుగా చెప్పినట్టుగానే విజయంతో సిరీస్‌ను ముగించాడు. అంతకు ముందు భారత్ టెస్టు సిరీస్ కోల్పోయినా.. ఆటగాడిగా విరాట్ మాత్రం నెగ్గాడు. ఎందుకంటే ఆ సిరీస్‌లో రెండు జట్లలో టాప్ స్కోరర్ అతడే. సెంచరీ కొట్టింది అతనొక్కడే.



బ్యాట్స్‌మన్‌గానే కాదు కెప్టెన్‌గా కూడా వన్డే సిరీస్‌లో కోహ్లీ నూటికి నూరు మార్కులు అందుకున్నాడు. జట్టు ఎంపిక దగ్గరి నుంచి వ్యూహాలు రచించడం.. వాటిని అమలు చేయడంలో సంపూర్ణ విజయం సాధించాడు. ఆటగాళ్లపై విశ్వాసం ఉంచి వారి నుంచి అత్యుత్తమ ఆటను రాబట్టడంలో సఫలీ కృతుడయ్యాడు. ఇద్దరు మణికట్టు స్పిన్నర్లు కుల్దీప్, చాహల్‌తో బరిలోకి దిగిన అతను పేస్‌కు అనుకూలించే వికెట్లపై సఫారీలను స్పిన్‌తో దెబ్బకొట్టాడు. ఈ మధ్యే జట్టులోకి వచ్చిన ఈ ఇద్దరికీ సౌతాఫ్రికా పరిస్థితులు కొత్త. అయినా కూడా వారి సామర్థ్యం తెలిసిన విరాట్ అన్ని వన్డేల్లోనూ ఆడించి ఫలితం రాబట్టాడు. అలాగే, వరుసగా విఫలమవుతున్నా రోహిత్‌పై నమ్మకం ఉంచాడు. ఐదో వన్డేలో సెంచరీ కొట్టిన రోహిత్ కెప్టెన్ నిర్ణయం సరైనదే అని చెప్పాడు. సిరీస్‌లో సత్తా చాటిన ధవన్‌కూ పరోక్షంగా సహకరించాడు. ఇద్దరూ క్రీజులో ఉన్నప్పుడు అతను స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేలా చూశాడు. ఆఖరి వన్డేలో శార్దూల్‌ను బరిలోకి దింపాలన్న నిర్ణయం కూడా ఫలించింది. సౌతాఫ్రికా గడ్డపై కలల విజయం సొంతం అయింది..!

మొత్తంగా విదేశాల్లో గెలిస్తేనే గెలుపు అనేవాళ్లకు ఈ విజయం గట్టి సమాధానం. అయితే, కోహ్లీ.. అతని జట్టు జోరు ఇక్కడితో ఆగకూడదు. విదేశీ గడ్డపై టీమిండియా ఆధిపత్యానికి ఇది నాంది అవ్వాలి. మున్ముందు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ పర్యటనల్లోనూ 'విరాటపర్వం' కొనసాగాలి. అప్పుడు భారత్‌కే కాదు ప్రపంచ క్రికెట్‌లోనే కోహ్లీ అత్యుత్తమ నాయకుడు అవుతాడనడంలో సందేహం లేదు..! అయితే, అతనిలా వరుసపెట్టి సెంచరీలు చేస్తుంటే.. ఎదురైన రికార్డులన్నా బద్దలుకొట్టేస్తుంటే.. అతని పరాక్రమాన్ని పొగిడేందుకు పదాల కొరత రావడమే కాస్త ఇబ్బందిగా మారింది.! అందుకోసం కోచ్ రవిశాస్త్రి చెప్పినట్టు మనం కూడా కొత్త నిఘంటువు కొనుక్కోవాలేమో..!

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

ఎవరికీ కాదు.. నాకు నేనే పోటీ

నాకు ఎలాంటి బిరుదులు అవసరం లేదు. నేను ప్రధానవార్తలో ఉండాలని ఎప్పుడూ అనుకోను. నా పని నేను చేసుకుంటూ పోతుంటా. నా గురించి ఎవరేం రాసినా పట్టించుకోను. ఇప్పుడు బాగా ఆడానని పొగుడుతారు. రేపు ఏదో చెత్తషాట్‌కు ఔటైతే, కోహ్లీ ఫామ్ కోల్పోయాడని రాస్తారు. ఎవరికోసమో నేను క్రికెట్ ఆడడం లేదు. నేనెవరితోనూ పోటీపడట్లేదు. నాకు నేనే పోటీ అనుకుంటా. ఇతరులతో పోటీ గురించి ఆలోచిస్తే ఎక్కువకాలం కొనసాగలేం. ఆటపైనే నా దృష్టంతా.

- మీడియా సమావేశంలో విరాట్ కోహ్లీ

'కోహ్లీ ఇన్నింగ్స్ ఎప్పటికీ మరిచిపోలేనిది. సఫారీ గడ్డపై తొలి సిరీస్ విజయాన్ని నమోదు చేయించిన విరాట్‌కు అభినందనలు. గొప్ప ప్రదర్శన'
- సచిన్ టెండూల్కర్

పరుగుల యంత్రం + శతకాల యంత్రం + ఛేజింగ్ యంత్రం = కోహ్లీ
- రషీద్ ఖాన్, అఫ్ఘానిస్థాన్ క్రికెటర్

'విరాట్ కెరీర్ ముగిసేసరికి అతను 62 వన్డే సెంచరీలు సాధిస్తాడు'
- ట్విట్టర్‌లో ఓ అభిమాని ప్రశ్నకు సెహ్వాగ్ సమాధానం

'సిరీస్ గెలిచిన టీమిండియాకు కంగ్రాట్స్, సిరీస్‌లో విరాట్ అద్భుత ప్రదర్శన చేశాడు'
- వీవీఎస్ లక్ష్మణ్

'ఇది విరాట్ కోహ్లీ సిరీస్. ఒక బ్యాట్స్‌మన్ ప్రత్యర్థిపై ఇంత ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఇంతవరకు చూడలేదు. కింగ్.. కోహ్లీ'
- మహమ్మద్ కైఫ్



హర్మన్ ప్రీత్

సిరీస్ లక్ష్యంగా..

- దక్షిణాఫ్రికాతో భారత మహిళల మూడో టీ20 మ్యాచ్ నేడు

జొహాన్నెస్‌బర్గ్: విరాట్ కోహ్లీ సేనకు దీటుగా దూసుకెళుతున్న భారత మహిళల క్రికెట్ జట్టు ఇప్పుడు టీ20 సిరీస్‌పై కన్నేసింది. రెండు వరుస విజయాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న భారత్ వాండరర్స్ మైదానంలో ఆదివారం దక్షిణాఫ్రికాతో మూడో మ్యాచ్‌కు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు టీ20ల సిరీస్‌లో మహిళల జట్టు 2-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ కూడా నెగ్గితే మరో రెండు టీ20లు ఉండగానే సిరీస్ వశమవుతుంది. ఇదివరకే భారత్ 2-1తో వన్డే సిరీస్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. మిథాలీ, స్మృతి తమ ఫామ్‌ను కొనసాగిస్తుండడంతో భారీ విజయాలు సొంతమవుతున్నాయి. బౌలింగ్‌లో శిఖా పాండే, స్పిన్నర్ పూనమ్, అనూజ, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ రాణిస్తున్నారు. మరోవైపు సిరీస్‌లో నిలవాలంటే సఫారీ మహిళలకు ఈ మ్యాచ్ నెగ్గడం తప్పనిసరి కావడంతో తమ శక్తిమేరా రాణించాలని భావిస్తున్నారు.

'36'లో టాప్ లేపాడు!

నంబర్‌వన్ ర్యాంక్‌తో ఫెడరర్ రికార్డు



రోటెర్‌డామ్ (హాలెండ్): తన పనైపోయిందని విమర్శకులంతా అభిప్రాయపడిన వేళ..అద్భుతంగా పుంజుకొని ఏడాదిలో ఏకంగా మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో రికార్డులపై రికార్డులు నెలకొల్పిన స్విస్ దిగ్గజం రోజర్ మరో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. 36 ఏళ్ల వయస్సులో వరల్డ్ నంబర్ వన్ అయి ఔరా అనిపించాడు. రోటెర్‌డామ్ టోర్నీ సెమీఫైనల్స్‌కు చేరడం ద్వారా నడాల్ నుంచి రోజర్ నంబర్‌వన్ కిరీటం చేజిక్కించుకొన్నాడు. 'మళ్లీ నంబర్‌వన్ స్థానం కైవసం చేసుకోవడం నిజంగా అద్భుతం' అని 20 గ్రాండ్‌స్లామ్‌ల విజేత ఫెడరర్ స్పందించాడు. అతిపెద్ద వయస్సులో టాప్ ర్యాంక్ పొందిన ఆటగాడి రికార్డు అమెరికాకు చెందిన ఆండ్రీ అగస్సీ (33 ఏళ్లు) పేరిట ఉంది. రోజర్ ఇప్పుడు ఆ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. 2003లో 33 ఏళ్ల అగాసీ 131 రోజులపాటు నెంబర్‌వన్‌గా ఉన్నాడు. ఇక 2012 అక్టోబరు తర్వాత ఫెడరర్ టాప్ ర్యాంక్‌కు చేరడం ఇది తొలిసారి.



ఫైనల్లో యుకీకి నిరాశ

చెన్నై: చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ సిరీస్‌లో ఆరంభం నుంచి అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన భారత స్టార్ యుకీ భాంబ్రీ తుదిమెట్టుపై బోల్తా పడ్డాడు. అసమాన ఆటతీరుతో తుదిపోరులో నిలిచిన ఈ ఢిల్లీ యువ సంచలనం ఫైనల్లో పోరాడి ఓడాడు. ఆస్ట్రేలియాకు చెందిన టాప్‌సీడ్ జోర్డాన్ థాంప్సన్ టైటిల్‌పోరులో 7-5, 3-6, 7-5తో రెండోసీడ్ యుకీని ఓడించి చాంపియన్‌గా నిలిచాడు.

పీసీబీ బ్రాండ్ అంబాసిడర్‌గా అక్తర్

కరాచీ: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీరును విమర్శించే మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌కు రెండు కీలక పదవులు దక్కాయి. పీసీబీ బ్రాండ్ అంబాసిడర్‌గా, క్రికెట్ వ్యవహారాల్లో చైర్మన్ సలహాదారుగా అక్తర్ నియమితుడయ్యాడు.

వచ్చే సీజన్‌లో 63 మ్యాచ్‌లు

న్యూఢిల్లీ: టీమిండియా రానున్న 2018-19 సీజన్‌లో 63 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడనుంది. తాజా సీజన్‌లా కాకుండా దీంట్లో స్వదేశీ, విదేశీ మ్యాచ్‌ల్లో సమతూకం పాటించారు. మొత్తంగా 30 వన్డేలు, 21 టీ20లు, 12 టెస్టు మ్యాచ్‌లను ఆడనుంది. ప్రస్తుత సీజన్ (2017-18) మార్చిలో శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో జరిగే ముక్కోణపు సిరీస్‌తో ముగుస్తుంది. ఐపీఎల్ ముగిశాక జూన్‌లో ఐర్లాండ్‌తో జరిగే రెండు టీ20ల సిరీస్‌తో కొత్త సీజన్ ఆరంభమవుతుంది. అదే నెలలో అఫ్ఘానిస్థాన్‌తో ఏకైక టెస్టు జరుగుతుంది. అలాగే ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియాలతో టెస్టులు, వన్డే, టీ20ల సిరీస్‌లను కూడా ఆడుతుంది. వచ్చే ఏడాది మార్చిలో జింబాబ్వేతో స్వదేశంలో జరిగే మూడు టీ20ల సిరీస్‌తో సీజన్ ముగుస్తుంది.

అయినా ప్రమాదకర జట్టే !

(కృష్ణమాచారి శ్రీకాంత్)

భారత్ 5-1తో వన్డే సిరీస్ కైవసం చేసుకుంటుందని అంతా ఊహించిందే. కానీ జట్టును కోహ్లీ ముందుండి నడిపించిన తీరే అసాధారణం. అతడి బ్యాటింగ్ తీరు చూస్తే.. సెంచరీ చేసేందుకే బరిలో దిగుతున్నాడా అని అనిపించింది. బ్యాటింగ్ సమయంలో విరాట్ ఆత్మవిశ్వాసం, ఆశావహ దృక్పథం అద్భుతం. చివరి వన్డేలో బుమ్రా, కొత్త పేసర్ శార్దూల్ ఠాకూర్ సత్తా చాటిన వైనం వన్డేల్లో విజయాలకు మనం కేవలం స్పిన్నర్లపైనే ఆధారపడిలేమని నిరూపించింది. ఇప్పుడిక అభిమానుల చూపంతా టీ20లపైకి మళ్లింది. కేఎల్ రాహుల్, సురేష్ రైనా, పేసర్ ఉనాద్కట్‌ల చేరికతో కోహ్లీ సేన మరింత బలపడింది. మరోవైపు కొత్త ముఖాలతో దక్షిణాఫ్రికా బరిలో దిగుతోంది. దాంతో పాటు వన్డే సిరీస్‌లో టీమిండియా చేతిలో చవిచూసిన వరుస ఓటములతో ఆ జట్టు మానసికంగా బలహీనపడింది. అయితే సఫారీల బ్యాటింగ్ ధనాధన్ క్రికెట్‌కు పెట్టింది పేరు. వర్షం బారిన పడిన నాలుగో వన్డేలో చాహల్, కుల్దీప్‌ల బౌలింగ్‌లలో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ విరుచుకుపడిన వైనం పొట్టి క్రికెట్‌లో ఆ జట్టు ఎంత ప్రమాదకరమో తెలియజేస్తుంది. అయితే భారత్‌తో పోలిస్తే సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. ఏమైనా టీ20 సిరీస్‌లో భారతే ఫేవరెట్. అందువల్ల వారు సిరీస్ గెలుచుకోవాలి. (టీసీఎం)

కలిసి నడుద్దాం!

ఉగ్రవాదం, తీవ్రవాదంపై భారత్-ఇరాన్ ఉమ్మడి పోరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని భారత్, ఇరాన్ నిర్ణయించాయి. వ్యాపారం, ఇంధనం, భద్రతా రంగాల్లో సహకారం పెంచుకోవాలని, ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి అంశాలపై ఉమ్మడిగా పోరాడాలని అంగీకారానికి వచ్చాయి. భారత పర్యటనకు వచ్చిన ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహని... ప్రధాని మోదీతో శనివారం హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరుదేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేసేలా 9 ఒప్పందాలు కూడా చేసుకున్నారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. భారత్, ఇరాన్ పరస్పర గౌరవంతో వ్యవహరిస్తున్నాయని, రౌహని నేతృత్వంలో ఇరాన్‌తో భారత సంబంధాలు బలపడ్డాయని మోదీ కొనియాడారు. అఫ్ఘాన్‌లో వాణిజ్యం కోసం చాబహార్ పోర్టును అభివృద్ధి చేసే విషయంలో ఇరాన్ సహకారం మరువలేనిదని చెప్పారు. రౌహని మాట్లాడుతూ... భారత్, ఇరాన్ మధ్య సంబంధాలు కేవలం వాణిజ్య, దౌత్య విషయాలకే పరిమితం కాలేదని, ఇరుదేశాల మధ్య చారిత్రకంగా నాగరికతతో కూడిన సంబంధాలున్నాయని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని అంతమొందించాల్సిందేనని, ఈ విషయంలో భారత్, ఇరాన్ ఏకాభిప్రాయంతో ఉన్నాయని రౌహని ప్రకటించారు. ఇరాన్ నుంచి భారత్ భారీ స్థాయిలో ఆయిల్, గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటోంది. అక్కడి ఫర్జద్-బీ అయిల్, గ్యాస్ క్షేత్రంపై భారత్ ఆసక్తి చూపుతోంది. కానీ, దీనిపై చర్చలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో... భారత్ అభివృద్ధి కోసం చమురు వనరులను ఇరాన్ పంచుకుంటుందని రౌహని ప్రకటించారు. ఆయిల్, ఇతర వాణిజ్య కార్యకలాపాలను పర్యవేక్షించే 'ఆసియన్ క్లియరింగ్ యూనియన్'ను పునరుద్ధరించడానికి, 'ప్రిఫరెన్షియల్ ట్రేడ్ అగ్రిమెంట్'కు సాధ్యాసాధ్యాలనూ పరిశీలించడానికి ఇరువురూ అంగీకరించారు.



రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి రౌహనీ నివాళి

3రోజుల పర్యటనలో చివరి రోజైన శనివారం రౌహనికి రాష్ట్రపతిభవన్‌లో మోదీ, రాష్ట్రపతి కోవింద్ స్వాగతం పలికారు. విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ఆయనతో పలు అంశాలపై చర్చించారు.

ఇవీ ఒప్పందాలు

పోర్టు లీజు: ఇరాన్‌లో ఆగ్నేయ ప్రాంతం చాబహార్‌లోని షాహిద్ బెహెష్తి పోర్టులోని కొంత భాగాన్ని 18 నెలలపాటు భారత్‌కు లీజుకు ఇవ్వడానికి ఇరాన్ అంగీకారం.

ద్వంద్వ పన్నుల నివారణ: ఇరుదేశాల మధ్య పెట్టుబడులు, సేవలను విస్తృత పర్చడానికి వీలుగా... ద్వంద్వ పన్నులను నివారించేలా ఒప్పందం కుదిరింది.

వీసాలు: దౌత్యపరమైన పాస్‌పోర్టులు కలిగిన వారు ఈ రెండు దేశాల్లో పర్యటించడానికి వీసా కలిగి ఉండాల్సిన అవసరం లేకుండా మినహాయింపు లభిస్తుంది.

ఖైదీల అప్పగింత: ఖైదీల అప్పగింత విషయమై ఇరుదేశాల మధ్య 2008లోనే అవగాహన కుదిరింది. దాన్ని అమల్లోకి తేవాలని తాజాగా నిర్ణయించారు.

సంప్రదాయ వైద్యం: వైద్య బోధన, పరిశోధన, చికిత్స, మందులు, ఇతర ఔషధ పరికాలు, వైద్య విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు వంటి విషయాల్లో సహకారం.

ఆరోగ్యరంగం: ఆరోగ్యరంగంలో పరిశోధన, అనుభవాలను పంచుకునేందుకు ఇరుదేశాల మధ్య సహకారం పెరగాలి.

వాణిజ్యం: వాణిజ్యరంగంలో పరస్పర విశ్వాసం పెరిగేలా, దిగుమతులు, కౌంటర్ వెయిలింగ్ వంటి విషయాల్లో ఎలాంటి అపోహలకు తావు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు సూచించడానికి ఓ నిపుణుల కమిటీ ఏర్పాటు.

వ్యవసాయ, అనుబంధ రంగాలు: వ్యవసాయ పంటలు, ఉద్యానవనం, యంత్రాలు, విత్తనాలు, పశు, పాడి పరిశ్రమ అభివృద్ధికి సాంకేతికంగా,సిబ్బందిపరంగా సహకారం.

పోస్టల్ సహకారం: అనుభవం, పరిజ్ఞానం, ఈ-కామర్స్/లాజిస్టిక్స్ సేవల్లో సహకారం పెరగాలి. ఈ విషయాలపై నిపుణులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు.



ఇరాన్ అధ్యక్షుడు రౌహానీతో ప్రధాని మోదీ







మొరార్జీ దేశాయ్‌తో ఇరాన్ రాజు

నెహ్రూతో ఇరాన్ యుద్ధ మంత్రి జనరల్ అహ్మద్

ఇందిరాగాంధీతో షా మహ్మద్ రేజా పెహల్వీ

మొగల్ సే మోదీ తక్..

భారత్-ఇరాన్ బంధం అత్యంత ప్రాచీనం.. 1950లో మొగ్గ తొడిగిన దౌత్యం

భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇరాన్‌తో 1950 మార్చి 15న అధికారికంగా దౌత్య సంబంధాలు ఏర్పాడ్డాయి. అయితే ప్రచ్ఛన్న యుద్ధం, అలీనోద్యమ ప్రభావం వల్ల రెండు దేశాల సంబంధాలు అంతగా కలవలేదు. ఇరాన్ అమెరికాకు, భారత్ సోవియట్ రష్యాకు మద్దతుగా నిలవడంతో ఆనాటి రాజకీయ పరిస్థితులు రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా కనిపించాయి. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం పరిస్థితులను మరింత జఠిలం చేసింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు ఇరాన్ అనుకూలంగా ఉండటం మొదలుపెట్టింది. భారత్ ఇరాక్‌కు మద్దతుగా ఉండేది. ఇరాన్-ఇరాక్ మధ్య యుద్ధం కూడా ప్రభావితం చేసింది. నెహ్రూ కాలం నుంచి భారత్‌లో అనేక మంది ఇరాన్ ప్రముఖులు ఢిల్లీ పర్యటనకు వచ్చినా.. చేతులు కలిశాయి తప్ప దౌత్య, ద్వైపాక్షిక సంబంధాలు అంతంత మాత్రంగానే ఉండేవి.

> **భారత్-ఇరాన్ రెండూ ప్రాచీన సంస్కృతి కలిగిన దేశాలు. రెండింటి మధ్య వేల ఏళ్ల అనుబంధం ఉంది. ఆధునికకాలంలో సంబంధాలు దెబ్బ తిన్నా ఐదేళ్లుగా పూర్తిస్థాయిలో గాడిన పడ్డాయని చెప్పక తప్పదు. మొగలాయిల కాలంలో భారత్‌పై పర్షియన్ ప్రభావం ఎక్కువగా ఉండేది. ఉర్దూ-హిందూస్థానీ భాషల కలయికే పర్షియన్. 8వ శతాబ్దంలోనే జొరాస్ట్రియన్లు భారత్ వచ్చి స్థిరపడినట్లు చరిత్ర కారులు చెబుతుంటారు. వారినే పార్సీలుగా పరిగణిస్తుంటాం.**

అలా కలిశారు!

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్నట్లు అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల అరాచకం భారత్-ఇరాన్‌ను దగ్గర చేశాయని చెప్పక తప్పదు. తాలిబన్ల దురాగతాలకు వ్యతిరేకంగా రెండు దేశాలూ ఒకే స్వరం వినిపించాయి. అలా 2002 నాటికి ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి. 2003లో ఇరాన్ అధ్యక్షుడు మహ్మద్ ఖతామీ భారత్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా ఢిల్లీ డిక్లరేషన్‌పై సంతకాలు జరిగాయి. వ్యూహాత్మక సంబంధాల విషయంలో సహకరించుకున్నా విదేశీ దౌత్యనీతి విషయంలో విభేదించుకుంటూ వచ్చాయి. ఇరాన్ అణుపరీక్షలు నిర్వహించడాన్ని భారత్ వ్యతిరేకించింది. అఫ్ఘాన్‌లో నాటో బలగాలను భారత్ స్వాగతించగా ఇరాన్ మండిపడింది.

రవాణాలో కీలక అడుగులు

ఇరాన్‌తో వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని అమెరికా హెచ్చరించినా భారత్ లొంగలేదు. 2012 నుంచి వ్యాపార లావాదేవీలు పెంచుకుంటూ వెళ్లింది. 2016లో ప్రధాని మోదీ ఇరాన్ పర్యటన మలుపు తిప్పింది. త్రైపాక్షిక రవాణా ఒప్పందం కుదిరింది. సాంస్కృతిక, వ్యాపార, ఇంధన రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు బలపడ్డాయి. 213 కిలోమీటర్ల పొడవైన జరంగ్, డెలరామ్ మధ్య జాతీయ రహదారి నిర్మాణంలో భారత్ పాలు పంచుకుంటోంది. అక్కడి కీలకమైన చాబహార్ పోర్టును కూడా అభివృద్ధి పరుస్తోంది. చాబహార్ పోర్టును అఫ్ఘాన్‌తో జోడిస్తున్నారు. ఈ పోర్టు అభివృద్ధి చేస్తే ఇరాన్ నుంచి భారత్‌కే కాకుండా మధ్య ఆసియా దేశాలకు చమురు, సహజవాయు సరఫరా సులభతరం అవుతుంది.

ఉత్తర-దక్షిణ కారిడార్

అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ నిర్మాణంలో రెండు దేశాలూ కీలకంగా ఉన్నాయి. దీనిని భారతే ప్రతిపాదించింది. ఈ కారిడార్‌లో నౌక, రైలు, రోడ్డు మార్గం ద్వారా సరుకు రవాణా చేస్తారు. ఈ మార్గం పొడవు దాదాపు 7 వేల కిలోమీటర్లు. భారత పశ్చిమ తీరం నుంచి ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ తీరానికి వెళ్తుంది. ఇక్కడ నుంచి అంజలీ తీరం నుంచి రష్యా తీరంలోని అస్త్రఖాన్ పోర్టు వరకూ రవాణా కారిడార్ నిర్మిస్తున్నారు.

చమురులో మెండైన సాయం!

భారత్‌కు చమురు సరఫరాలో ఇరాన్‌ది రెండో స్థానం. రోజుకు 4.25 లక్షల బ్యారెళ్ల చమురు ఇరాన్ నుంచి దిగుమతి అవుతోంది. అక్కడి చమురు సహజ వాయువు వెలికితీతలో పెట్టుబడి పెట్టిన దేశాల్లో భారత్ టాప్‌లో ఉంది. 2005లో బీబీసీ నిర్వహించి సర్వే ప్రకారం ఆ దేశంలో భారత్‌ను అభిమానించే వారి సంఖ్య 71%గా ఉంది.

-సెంట్రల్ డెస్క్

చదువు కోసం 7వేల మంది


ఏటా 7 వేల మంది ఇరానీ విద్యార్థులు చదువు కోసం భారత్‌కు వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. మనదేశంలో మొహర్రంను జాతీయ సెలవు దినంగా ప్రకటించడంతో అది టెహరాన్‌లోని మతపెద్దలకు సానుకూలంగా కనిపించింది. అందుకే ఏటా 40వేల మంది ఇరానీయులు భారత్ పర్యటనకు వస్తున్నారు.

కావేరీ తీర్పు.. కాంతిరేఖ!

ట్రైబ్యునల్ అవార్డులు ఫైనల్ కాదు.. సుప్రీంకోర్టులో సవరణలు పొందొచ్చు

రివర్ బేసిన్ దాటి తాగునీరు ఇవ్వొచ్చు.. పలు అవార్డుల మార్పునకు అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు కృష్ణా జలాలపై తెలుగు రాష్ట్రాల ఆశలను సజీవం చేసింది. ఇప్పటిదాకా నదీ జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పే ఫైనల్ అనే భావన ఉండేది. శాస్త్రీయ ప్రాతిపదికన నీటిని పంచలేదని, తమకు అన్యాయం జరిగిందని నిరూపిస్తూ బాధిత రాష్ట్రం తగినంత డేటాను సుప్రీంకోర్టు ముందు ప్రవేశపెడితే ట్రైబ్యునల్ తీర్పును సవరించే అవకాశం ఉందని కావేరీ తీర్పు నిరూపించింది. 2007లో కావేరీ ట్రైబ్యునల్ తీర్పు ఇవ్వగా బెంగళూరు నీటి అవసరాలపై ట్రైబ్యునల్ తప్పుడు లెక్కలు వేసిందంటూ కర్ణాటక అభ్యంతరం వ్యక్తం చేసింది. అప్పటి నుంచి సుదీర్ఘ న్యాయపోరాటం చేసింది. అవసరమైన డేటాను సమర్పించి చివరకు విజయం సాధించింది. సుప్రీం తీర్పులో బెంగళూరుకు కావేరీ జలాల్లో వాటా పెరిగింది. నగరంలో చాలాభాగం కావేరీ నదీ బేసిన్ కిందకు రాదన్న వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. బెంగళూరు నగర కమ్యూనిటీని బేసిన్ల వారీగా విడదీయలేమని చెప్పింది. తద్వారా సామాజిక అవసరాల పేరుతో ఒక బేసిన్ నుంచి మరో బేసిన్‌కు నీటి తరలింపును అనుమతించింది. గతంలో ఇలా అనుమతించే వారు కాదు. ఒక నదీ బేసిన్ నుంచి ఇంకో నదీ బేసిన్‌కు నీటిని తరలించే విషయంలో రాష్ట్రాలకు గట్టి ప్రాతిపదిక దొరికింది. కావేరీ తీర్పులో నదిలో లభించే నీళ్లలో భూగర్భ జలాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఇంతవరకు ఏ నదీ జల ట్రైబ్యునల్ కూడా భూగర్భ జలాలను పరిగణనలోకి తీసుకోలేదు. ఇది కూడా కృష్ణా ట్రైబ్యునల్ అవార్డుపై భవిష్యత్తు వాదనల్లో కీలక అంశం కానుంది. కావేరీ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంటే, తమిళనాడుకు నీటిని విడుదల చేయడం ఇక కర్ణాటక దయ మీద ఆధారపడి లేదు. అన్ని నదులకు సంబంధించి ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేస్తే నదీజల వివాదాలు రాజకీయ ఉద్రిక్తతలకు దారితీయకుండా ఉంటాయి. కావేరీ తీర్పు నదులను జాతీయ సంపదగా గుర్తించింది. పరోక్షంగా జాతి విశాల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పింది. నగరాల తాగునీటి అవసరాలకు పెద్ద పీట వేసింది. ఇవన్నీ భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య పలు జల వివాదాల పరిష్కానికి ప్రాతిపదిక కానున్నాయి.



బాహుబలికి మహాభిషేకం

బెంగళూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఇది వింధ్యగిరుల్లో మహా వైభవం... చరిత్రాత్మక మహామస్తకాభిషేక ఘట్టం కర్ణాటకలోని హాసన్ జిల్లా శ్రావణబెళగొళలో శనివారం నేత్రపర్వంగా ప్రారంభమైంది. వైరాగ్యమూర్తిగా జైనులు భక్తితో కొలుచుకొనే బాహుబలి గోమతేశ్వర స్వామి పుష్కరకాలం తర్వాత జలాభిషేకంతో ప్రసన్నుడయ్యారు. తొలిరోజు 108 కలశాలతో బాహుబలికి అభిషేకం జరిగింది. శ్రావణబెళగొళ పీఠాధిపతి చారుకీర్తి భట్టారక స్వామీజీ సారథ్యంలో ప్రధాన పూజారి వర్ధమాన సాగర మహరాజ్ తొలిరోజు అభిషేక వేడుకల్లో పాల్గొన్నారు. తొలి కలశాన్ని రాజస్థాన్‌కు చెందిన ఆర్కే మార్బల్స్ అధినేత అశోక్ జీ పాట్నీ రూ.11.61 కోట్లు చెల్లించి తన సొంతం చేసుకున్నారు. ఆయన పన్నెండేళ్ల క్రితం జరిగిన మస్తకాభిషేక సమయంలోనూ తొలి కలశాన్ని రూ.1.61 కోట్లకు దక్కించుకున్నారు. జైన మహాశిల్పి అరిష్టనేమి- ఈ 58.8 అడుగుల ఏకశిలా విగ్రహాన్ని చెక్కాడు.. ఇందుకు అతనికి పన్నెండేళ్లు పట్టింది. దానికి గుర్తుగా బాహుబలికి మహామస్తకాభిషేకం చేస్తారు. క్రీస్తు శకం 1398 నుంచి ఈ అభిషేకం జరుగుతున్నట్లు ఆధారాలున్నాయి. ఇటీవలి చరిత్రలో ఇది 88వ మహామస్తకాభిషేకం. కర్ణాటక సీఎం సిద్దరామయ్య బాహుబలి దర్శనం చేసుకున్నారు. ఈ నెల 25 వరకు జరిగే మహామస్తకాభిషేకాలకు 30 లక్షల మందికి పైగా భక్తులు హాజరు కావచ్చునని అంచనా వేస్తున్నారు. ఉత్సవాల తొలిరోజే ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. ముంబైకు చెందిన జైనముని లచలానంద స్వామి బాహుబలి దర్శనం చేసుకున్న కొద్దిసేపటికే దేహత్యాగం చేశారు. ఆయనకు బాహుబలి పాదాల చెంతే అంతిమ సంస్కార ప్రక్రియ జరిగింది.



కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో రాహుల్, సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్

సీడబ్ల్యూసీకి ఎన్నికలుండవ్

రాహులే సభ్యులను ఎంపిక చేస్తారు.. నిర్ణయాధికారమిచ్చిన స్టీరింగ్ కమిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో సభ్యులను ఖరారు చేయడానికి ఆ పార్టీ ఎన్నికలు నిర్వహించడం లేదు. సీడబ్ల్యూసీ సభ్యులను పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీయే నిర్ణయించనున్నారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాహుల్ అధ్యక్షతన జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సాధారణంగా పార్టీ రాజ్యాంగం ప్రకారం 24 మంది సభ్యులతో సీడబ్ల్యూసీ ఏర్పాటు అవుతుంది. అందులో ఒకరు పార్టీ అధ్యక్షుడు. మిగతా 23 మందిలో 12 మందిని ఎన్నుకోవాలి. మరో 11 మందిని అధిష్ఠానం నామినేట్ చేస్తుంది. ఎన్నికలు నిర్వహించి సభ్యులను ఎన్నుకునే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించదు. ఒక్క పీవీ నరసింహారావు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తప్ప ఎప్పుడూ సభ్యులందర్నీ నామినేట్ చేయడమే జరిగింది. పీవీ సమయంలో కూడా ఎన్నికలు నిర్వహించిన తర్వాత తీవ్రంగా గొడవలు జరగడంతో సీడబ్ల్యూసీకి ఎన్నికైన వారితో రాజీనామా చేయించి... మళ్లీ వారినే అధిష్ఠానం నామినేట్ చేసింది. ప్రస్తుతం రాహుల్ సారథ్యంలో ఏర్పాటు కాబోతున్న సీడబ్ల్యూసీలో సభ్యులుగా ఎవరు ఉండాలో ఆయనే నిర్ణయించనున్నారు. ఆయనకే నిర్ణయాన్ని వదిలేయడానికి స్టీరింగ్ కమిటీ అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈ ప్రక్రియ సజావుగా సగడానికి ఎవరూ అభ్యంతరం చెప్పకుండా ఉండేందుకు పార్టీ ఇప్పటికే పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. రాహుల్‌కే నిర్ణయం వదిలేస్తూ... సీడబ్ల్యూసీకి ఎన్నికలు నిర్వహించొద్దని ఆయా రాష్ట్రాల పీసీసీ కమిటీల నుంచి అధిష్ఠానం లేఖలు తీసుకున్నట్లు తెలిసింది. సీనియర్లు, యువకులను చెరి సగం నామినేట్ చేయాలని రాహుల్ భావిస్తున్నట్లు సమాచారం. యువతను పార్టీ ప్రోత్సహిస్తోందన్న సంకేతాలివ్వాలని ఆయన ఆలోచనగా ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్లీనరీలో సీడబ్ల్యూసీని ప్రకటిస్తారు.

మార్చి 16 నుంచి ప్లీనరీ

పార్టీ స్టీరింగ్ కమిటీ శనివారం సమావేశమై ప్లీనరీ తేదీలను ఖరారు చేసింది. మార్చి 16 నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీలో ప్లీనరీ నిర్వహించాలని నిర్ణయించింది. ప్లీనరీలో అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ ఎన్నికను ఆమోదిస్తారు. భవిష్యత్తులో పార్టీ నిర్మాణం, విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలు, ఇతర రాజకీయ పార్టీలతో ఎన్నికల పొత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారు. ఏఐసీసీ సభ్యులంతా ప్లీనరీలో పాల్గొంటారు. పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్లీనరీ వేదికగా రాహుల్ నియమిస్తారు.

ఏఐసీసీలో రిజర్వేషన్లు: ఖుంతియా

అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో అధ్యక్షుడు రాహుల్ గాంధీ రిజర్వేషన్లు అమలు చేయనున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఖుంతియా వెల్లడించారు కమిటీలో 33 శాతం మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తానని స్టీరింగ్ కమిటీ సమావేశంలో చెప్పారని విలేకరులకు తెలిపారు. పార్టీలో కీలకంగా వ్యవహరించే యువ నాయకులకు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారని, కమిటీలో పెద్ద ఎత్తున మార్పులు ఉంటాయన్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.